సంపుటి-V, సంచిక 5
15వ శాసన సభ-సమావేశము-III
(రెండవ సమావేశం)

వెల : రూ. 14.00
22 జనవరి, 2020
బుధవారం (మూడవ రోజు)
(శక సంవత్సరం-1941
పుష్యం -27)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం. 10.00 లకు)	....	01-01
2.	రైతు భరోసా కేంద్రాలపై చర్చ కొనసాగింపు	....	01-70
3.	ప్రభుత్వ తీర్మానం ప్రవేశం, ఆమోదం (Review major policies, projects and key administrative dicisions by the Government since bifurcation of A.P. on June 02, 2014)	....	70-76
4.	గత శాసనసభ సమావేశంలో ఆమోదం పొందిన బిల్లుకు శాసనపరిషత్తు చేసిన సవరణలపై చర్చ (The Andhra Pradesh Education Act 1/1982 (Amendment) Bill, 2019 (L.A. Bill No. 62 of 2019)	....	76-110
5.	సభ వాయిదా (రా. గం. 7.48 ని.లకు)	....	110-110

J.No. 93/20

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోన రఘుపతి
కార్యదర్శి(ఇన్‌చార్జ్)	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
ఉప కార్యదర్శి	:	శ్రీ ఎం. విజయరాజు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీమతి కె. భారతి
		శ్రీమతి డి. విజయకుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీమతి ఆర్.ఎస్. శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

బుధవారం, జనవరి 22, 2020

* * *

(THE HOUSE ASSEMBLED AT 10.00 AM WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రైతు భరోసా కేంద్రాల మీద, నిన్న మంత్రిగారు ప్రవేశపెట్టిన అంశాల పైన చర్చను ప్రారంభిస్తున్నాము. అబ్బయ్య చౌదరి గారూ..

(టీడీపీ పార్టీ సభ్యులు వారి స్థానాల్లో నిలబడి తామిచ్చిన అడ్జెర్న్‌మెంటు మోషన్ పైన చర్చకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) (రాజమండ్రి గ్రామీణం): (మైక్ లేకుండా) అడ్జెర్న్‌మెంటు మోషన్ ఇచ్చాం సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): చూశాము దానికి సమాధానం చెబుతాను. మీరు స్పీకర్‌ని డిమాండ్ చేసి చెప్పమంటే ఈ చైర్ అందుకు సిద్ధంగా లేదు. ఎప్పుడు చేయాలో అప్పుడు చేస్తాము. దయచేసి కూర్చోండి. సభను నడిపించే పరిస్థితి చూడండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): (మైక్ లేకుండా) చాలా ఇంపార్టెంటు ఇష్యూ సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీకు ప్రతిదీ ఇంపార్టెంటే.. సభను సాగనివ్వడం కూడా ఇంపార్టెంటే.. కూర్చోండి సార్.. కూర్చోండి. అబ్బయ్య చౌదరి గారూ..

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): (మైక్ లేకుండా) స్పీకర్ సార్ అడ్జెర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం సార్.

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి (SRI KOTHARI ABBAYYA CHOWDARY)(దెందులూరు): నమస్కారం అధ్యక్షా ఈరోజు మాట్లాడే అవకాశాన్ని నాకు కల్పించినందుకు తమరికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. అదేవిధంగా జగన్‌మోహన్‌రెడ్డి గారికి, మా ఛీఫ్ విప్‌గారికి కూడా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): (మైక్ లేకుండా) స్పీకర్ సార్, అడ్జెర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం సార్.

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి(SRI KOTHARI ABBAYYA CHOWDARY): ఈ రాష్ట్రానికే కాదు మొత్తం దేశానికే వెన్నెముక రైతన్న. అటువంటి రైతన్నలు బాగుంటేనే ఈ రాష్ట్రం బాగుంటుందని మా జగన్‌మోహన్‌రెడ్డి గారు భావించారు. It is impossible to have a healthy and sound society without proper respect to soil. Agriculture plays a crucial role in the life of the economy. It is backbone of our economic system. Agriculture not only provided food and raw materials but also employment opportunities.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): బుచ్చయ్య చౌదరి గారూ, మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని చూశాను. నేను ఎలౌ చేయాలా లేక డిజాల్వ్ చేయాలా అనేది మీకు నేను చెబుతాను దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి(SRI KOTHARI ABBAYYA CHOWDARY): అధ్యక్షా, వాళ్లు రైతు ద్రోహులు. రైతుల పైన ఏనాడూ శ్రద్ధ చూపించలేదు. మేము రైతుల గురించి మాట్లాడుతుంటే కూడా ఈరోజు అడ్డు పడుతున్నారంటే ఎట్లా అధ్యక్షా..

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు మాట్లాడండి.

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి(SRI KOTHARI ABBAYYA CHOWDARY): అధ్యక్షా, చిత్తశుద్ధితో ఈరోజు రైతన్నలకు అండగా నిలబడాలని మొట్టమొదట ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లోనే రూ.28,866 కోట్లను కేటాయించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గారని తమరికి తెలియజేస్తున్నాను. దానిని బట్టే మా ప్రభుత్వం టాప్ ప్రయారిటీ ఏ విధంగా ఉండబోతోందనేది తెలుస్తుంది. ఇంతకు ముందు ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ల కంటే 67.35 శాతం ఎక్కువ ఈసారి అగ్రికల్చర్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టామంటే అక్కడే మా చిత్తశుద్ధి తెలుస్తుంది. రైతు భరోసా సెంటర్లను ఏర్పాటు చేయడమనేది చాలా గొప్ప నిర్ణయం. ఎందుకంటే ఆనాడు గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలని సచివాలయ వ్యవస్థను తీసుకొస్తూ ఆ సచివాలయాల్లోనే ఈరోజు రెండు వేల పైచిలుకు రైతు భరోసా కేంద్రాలను కూడా ఏర్పాటుచేసి రైతన్నకు అండగా నిలబడాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకెళుతోంది. అంతేకాదు రైతులకు అండగా నిలబడుతూ రైతు భరోసాను ప్రకటించాము. రైతు భరోసా క్రింద రూ.12,500 ఇస్తామని ఆ రోజు మేనిఫెస్టోలో చెప్పాము. నాలుగు సంవత్సరాల పాటు రూ.12,500 చొప్పున ఇస్తామని ప్రకటించిన మేము ఈరోజు ఒక సంవత్సరం ముందుకు తీసుకొచ్చాము. ఆనాడు రైతన్నలకు అండగా నిలబడిన రాజశేఖరరెడ్డి గారు ఒక్కడుగు ముందుకేస్తే అదే రైతన్నలకు అండగా ఈరోజు జగన్‌మోహన్‌రెడ్డి గారు రెండడుగులు ముందుకేస్తూ ఈరోజు రైతు భరోసా పథకాన్ని తీసుకొచ్చారు.

ఉ.10.10

ఆ పథకం క్రింద రూ.12,500/-లు ఒక్కో రైతుకు ఇవ్వడం కాదు ఆ మొత్తాన్ని రూ.13,500/- లకు పెంచుతాను, ఆ విధంగా నాలుగు సంవత్సరాలు కాకుండా ఐదు సంవత్సరాల పాటు ఆ మొత్తం ఇచ్చే విధంగా చేయడం జరుగుతుందని, ఆ మొత్తం రూ.50 వేలు కాదు, ఐదు సంవత్సరాలకు కలిపి ఆ మొత్తం రూ.67,500/- లు ప్రతి రైతుకు ఇస్తానని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి గారు మా జగనన్న అని తెలియజేస్తున్నాను. అంత చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం ముందుకుపోతోంది.

(ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ వాసుపల్లి గణేష్ కుమార్, మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు), గోరంట్ల బుచ్చయ్య చౌదరి, డా.డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, గద్దె రామ్మోహన్, వి.జోగేశ్వరరావు, ఏలూరి సాంబశివరావు, శ్రీమతి ఆదిరెడ్డి భవాని, కె. అచ్చెన్నాయుడు, నిమ్మకాయల చినరాజప్ప, డా.నిమ్మల రామానాయుడు, వెలగపూడి రామకృష్ణబాబు, కరణం బలరామకృష్ణ మూర్తి పోడియం దగ్గర నిల్చొని, ప్రజాస్వామ్యం ***చేయబడింది, ఛానల్స్ కట్టి సొంత ఛానల్ పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని *** చేస్తోంది, అడ్జర్న్‌మెంట్ మోషన్ చర్చకు తీసుకోవాలని కోరుతూ సభా కార్యక్రమానికి అంతరాయం కల్గించసాగారు)

ప్రతిపక్షం సహకరించకపోగా పోడియం దగ్గరకు చేరి సభా కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం దురదృష్టకరం. అధ్యక్షా, రైతులపై వాళ్లకు ఏ మాత్రం శ్రద్ధ లేకుండా ఉన్న వాళ్ల గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం ఉంది. వాళ్లు పోడియం దగ్గరకు చేరి గోల చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు గారి హయాంలో వాళ్లంతా రైతు ద్రోహులుగా మిగిలిపోయారు. రైతులకు వాళ్లు ఏనాడు కూడా అండగా నిలబడలేదు. విభజించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో **1,500**మంది రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారంటే అది వాళ్ల పాపమే. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో అత్యధికంగా రైతన్నలు రికార్డ్ స్థాయిలో మృతి చెందారు. అదే విధంగా ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో కూడా రైతు ఆత్మహత్యలు కొనసాగాయి.

(ప్రతిపక్ష సభ్యులచేత పోడియం వద్ద నుంచి సభకు అంతరాయం)

రైతన్నల గురించి అధికారపక్ష సభ్యులు మాట్లాడుతుంటే ప్రతిపక్ష సభ్యులు పోడియం దగ్గరకు చేరి గొడవ చేస్తూ సభా కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం వాళ్లకు నిత్యం ఒక అలవాటుగా మారిపోయింది. భారతదేశానికే వెన్నెముకగా ఉన్న రైతన్నల గురించి మాట్లాడుతున్నప్పుడు ప్రతిపక్ష సభ్యులు ఆటంకం సృష్టించడం దురదృష్టం. వాళ్ల హయాంలో ఏమి చేశారు? భారతదేశానికి రైతన్నలు

*** Expunged as ordered by the Chair

వెన్నముక అయితే కోఆపరేటివ్ సొసైటీలు ఆ రైతన్నలకే వెన్నెముకగా నిలబడ్డాయి. అలాంటి కోఆపరేటివ్ సొసైటీలను కూడా వాళ్లు నిర్వీర్యం చేస్తూ వాటిని రాజకీయ పార్టీ ఆఫీసులుగా మార్చి ఆ విధంగా కోఆపరేటివ్ సొసైటీ వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారు. వాళ్లు మళ్లీ ఈరోజున పోడియం దగ్గరకు చేరి రైతన్నల గురించి మాట్లాడుతుంటే అడ్డుపడుతున్నారు. ఇది ఎంత అన్యాయం?

అధ్యక్షా, ఆనాడు సహకార వ్యవస్థను పూర్తిగా ట్రాక్‌లోకి తీసుకుని వచ్చి వాటిని బలోపేతం చెయ్యడం రాజశేఖరరెడ్డి గారి హయాంలో జరిగితే, వాటిని ప్రతిపక్షం వారి హయంలో నిర్వీర్యం చేశారు. వాళ్లే ఇంకా మాట్లాడుతున్నారు. వారి హయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాద్‌లో ఏమి చేశారు? హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సెంటర్లో రైతన్నలపైన జరిపిన కాల్పుల సంగతిని వాళ్లు మర్చిపోయినట్టున్నారు. అదే విధంగా పశ్చిమ గోదావరి జిల్లాలో కూడా రైతులను ఏ విధంగా కాల్చి చంపారో మర్చిపోయినట్టున్నారు. వాళ్లకు మాట్లాడే నైతిక హక్కు లేనే లేదు. శివరామకృష్ణన్ కమిటీ రిపోర్ట్‌లో కూడా ఏమి చెప్పబడిందో ఆ విషయాన్ని కూడా మనం చెప్పుకోవాలి. **Eye on Capital, loss in vision** చంద్రబాబు నాయుడు గారిది అని శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టులో చెప్పారు. ముఖ్యంగా ఆయన చెప్పింది. ఏమిటంటే **“the entire Vijayawada-Guntur-Tenali-Mangalagiri(VGTM) area is regarded as the rice bowl of Andhra Pradesh; for that matter, it is without doubt, one of India’s important granaries. You are taking away about 30,000 acres of land from Tulluru, Tadepalli and Mangalagiri mandals which are double crop and triple crop.”** ఇది **short-sighted policy** అని చెప్పారు. అయినా కూడా వాళ్లు అక్కడికే వెళ్లి **rice bowl of Andhra Pradesh** ను పాడుచేశారు. ఇదొక **suicidal move** అని కూడా కమిటీ పెద్దలు చెప్పారు. అయినా కూడా వాళ్లు ఆ విధంగా మాట్లాడటం చాలా అన్యాయం.

అధ్యక్షా, ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారు మాత్రమే రైతన్నలకు అండగా ఉంటున్నారు. ఆ దిశగానే వారి ఆలోచనలున్నాయి. ఇంకో విషయం చెప్పుకోవాలి. చంద్రబాబు నాయుడు గారు సచివాలయానికి వస్తున్నారనే విషయంలో హెలికాప్టర్ పార్కింగ్ అరేంజ్‌మెంట్స్ చేయాలని ప్రక్కనే హెలీపాడ్ నిర్మాణం చేయడం నిజం కాదా అని నేను అడుగుతున్నాను. వాళ్ల గుండెల మీద చెయ్యి వేసుకుని ఆలోచించమని చెప్పండి. ఇక్కడే కొత్తపాలెం గ్రామంలో, కొండవీడు గ్రామంలో, కొండవీడు ఫోర్ట్ దగ్గర చంద్రబాబు నాయుడు గారి హెలికాప్టర్ దిగేందుకు అనువుగా భూములను తీసుకున్న మాట వాస్తవం కాదా! ఆరోజున భూమిని లాక్కున్న కారణంగా రైతన్నలు చనిపోయినారు. అది మర్చిపోయి రూ.**5**లక్షలు పరిహారం క్రింద ఇచ్చామని వాళ్లు మాట్లాడటమనేది దురదృష్టకరం. వాళ్లే మళ్లీ ఈరోజు పోడియం దగ్గర నిల్చొని మాట్లాడుతున్నారు. రైతన్నలపై వాళ్లకు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు. ఎల్లప్పుడు రైతన్నలకు అండగా నిలబడే ప్రభుత్వం కేవలం జగనన్న ప్రభుత్వం మాత్రమే అని మరొక్కసారి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి, రైతుల సంక్షేమం గురించి ఆలోచిస్తోంది. ఆ దిశగా ప్రభుత్వం అడుగులు ఉన్నాయి. వాళ్ల హయాంలో ఎప్పుడూ రైయిన్‌గన్స్ గురించి మాట్లాడేవాళ్లు. ఆ విధంగా వాళ్లు రైయిన్‌గన్స్ గురించి మాట్లాడారు కాబట్టే వాళ్లకు నేడు 23 సీట్లు మాత్రమే వచ్చాయి. రైతులకు అండగా నిలబడింది కేవలం జగన్మోహన్ రెడ్డి గారేనని మరొకసారి తెలియజేస్తున్నాను. 2014-15 లో వాళ్లకు పశ్చిమ గోదావరి జిల్లాలో 15 సీట్లు వచ్చాయంటే అందుకు కారణం వాళ్లు పూర్తిగా రైతు రుణమాఫీ చేస్తామని చెప్పిన మాయమాటల వల్లనే అనే విషయాన్ని గ్రహించాలి. ఆ విధంగా మాయమాటాలు చెప్పి 15 కు 15 సీట్లు తీసుకుని రైతులను విస్మరించింది, అన్యాయం చేసింది చంద్రబాబు నాయుడు గారు కాదా అని వాళ్లు గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పాలి. అందుకే మా పశ్చిమ గోదావరి జిల్లా వాసులందరు కూడా వాళ్లను రెండు సీట్లకే నిలువరించారు, పరిమితం చేశారు. మా పార్టీకి 13 సీట్లు ఇచ్చి మా జిల్లా ప్రజానీకం ఆదరించింది. మేం అన్ని సీట్లు గెలిచామంటే నీతికి, న్యాయానికి నిలబడటమే కాకుండా రైతన్నలకు అండగా నిలబడ్డాం కాబట్టే మేం ప్రజల మన్ననలు పొందామని నేను తెలియజేస్తున్నాను. ఆ విషయాన్ని వాళ్లు మరవకుండా గుర్తుపెట్టుకోవాలని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మా ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలబడుతూ అనేక విషయాల్లో కూడా ముందుకు వెళ్లడం జరుగుతోంది. బడ్జెట్ కేటాయింపుల్లోనే రైతుల సంక్షేమం విషయంలో ఇన్సూరెన్స్ స్కీమ్ క్రింద రూ.1,163 కోట్ల నిధులు కేటాయించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం. అదే విధంగా వై.ఎస్.ఆర్. రైతు బీమా క్రింద రూ.100 కోట్లు బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరిగింది. ఎక్కడైనా రైతన్న చనిపోతే రూ.7 లక్షలు ఎక్స్‌గ్రేషియా క్రింద ఇవ్వడం జరుగుతుందని చెప్పిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమనే విషయాన్ని వాళ్లు గుర్తుపెట్టుకోవాలి. గత ప్రభుత్వ హయాంలో చనిపోయిన రైతన్నలకు కూడా మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించడం జరుగుతోందనే విషయాన్ని కూడా వాళ్లు గుర్తుపెట్టుకోవాలి. వాళ్లకు ఎంత సేపు హైటెక్ మాత్రమే కనబడుతుంది గానీ రైతన్నలు కనబడరు. వాళ్లు పోడియం దగ్గరకు వచ్చి గోల చేస్తూ అంతరాయం కల్గించడమనేది అలవాటుగా మారిపోయింది.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం Price Stabilization Fund క్రింద రూ.3వేల కోట్లు బడ్జెట్ కేటాయింపులు చేయడం జరిగింది. అదే విధంగా Natural Calamity Relief Fund క్రింద రూ.2వేల కోట్లు బడ్జెట్‌లో ఈ ప్రభుత్వం కేటాయించడం జరిగింది. అంతేకాదు failed bore wells is another basic reason for suicides అని చెప్పారు. ఎందుకు ఆంధ్ర రాష్ట్రంలో రైతన్నలు చనిపోతున్నారు అనే విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధపెట్టడం జరిగింది. తుదకు రైతన్నలు ఎందుకు చనిపోతున్నారని ఆలోచిస్తే బోర్‌వెల్స్‌లో నీళ్లు అడుగంటడం వల్ల, బోర్ వెల్‌ను వేయించుకునే ఆర్థిక స్థోమత లేకపోవడం వల్ల రైతన్నలు చనిపోతున్నారనే విషయాన్ని జగనన్న గారు పాదయాత్ర ద్వారా

తెలుసుకుని ఈరోజున మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక అందు నిమిత్తం రూ.200 కోట్లు నిధులు మంజూరుచేసి ప్రతి నియోజకవర్గ పరిధిలో నిరుపేద రైతులకు ఉచిత బోర్‌వెల్‌ను వేయిస్తోన్న ఘనత జగనన్నకు దక్కింది. నియోజకవర్గంలో ఏ రైతన్నకు కావాలన్నా కూడా ప్రభుత్వ ఖర్చుతో ఉచిత బోర్‌వెల్‌ను వేయించడం జరుగుతోంది. ఆ ఘనత కేవలం జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుందని మరొకసారి తెలియజేస్తున్నాను. అనేక విషయాల్లో ఈ ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలబడుతోంది. Horticulture Departmentకు కూడా బడ్జెట్‌లో రూ.1,531 కోట్లు కేటాయించడం జరిగింది. అదేవిధంగా మత్స్యకారులకు, మెరైన్ ఫిషింగ్ చేసుకునే బ్యాన్ పిరియడ్‌లో వాళ్లకు కూడా రూ.4వేల నుంచి రూ.10 వేలకు పెంచి ప్రభుత్వం పెన్షన్ క్రింద ఇవ్వడం జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 96,662 మంది మత్స్యకారులకు రూ.10 వేల చొప్పున పెన్షన్ ఇస్తోన్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని తెలియజేస్తున్నాను. ఈ విధంగా ప్రతి విషయంలో కూడా ప్రభుత్వం ఎంతో శ్రద్ధతో ముందుకు వెళుతోంది. అదే విధంగా వారి హయాంలో interest free loans అనే పేరుతో మాయ మాటలు చెప్పారు. కానీ ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన సత్వరమే చిత్తశుద్ధితో interest free loans క్రింద రూ. 100 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడమే కాకుండా వచ్చే బడ్జెట్‌లో ఆ మొత్తాన్ని ఇంకా పెంచబోతోందనే విషయాన్ని మా ఫైనాన్స్ మినిస్టర్ గారు చెప్పడం జరిగింది. ఆ విధంగా ప్రతి విషయంలో కూడా రైతులకు అండగా నిలబడుతుంది జగనన్న ప్రభుత్వమే అని తెలియజేస్తున్నాను. అదే విధంగా పశ్చిమ గోదావరి జిల్లాలో పామాయిల్ రైతన్నలు ఎక్కువగా ఉన్నారు. ఎందుకంటే పామాయిల్ edible oil. మన భారతదేశం మొత్తంలో edible oil పంటను పండించే పరిస్థితి లేనందున బయట ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న పరిస్థితి ఉంది. అలాంటి edible oil పంటను పండిస్తోన్న పామాయిల్ రైతన్నలకు ఈ ప్రభుత్వం అండగా నిలబడాలని భావించింది. పామాయిల్ రైతన్నల ప్రయోజనాల కోసం రూ.84కోట్లు బడ్జెట్‌లో కేటాయించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని మీకు తెలియజేస్తున్నాను. అదే విధంగా దెందులూరు నియోజకవర్గ పరిధిలో పామాయిల్‌కు సంబంధించిన గవర్నమెంట్ ఫ్యాక్టరీ ఉంది కానీ పామాయిల్ రైతన్నలకు గిట్టుబాటు ధర రావడంలేదనే కారణంగా పరిశీలించే నిమిత్తం ఒక కమిటీని ఏర్పాటుచేసి రైతన్నల ద్వారానే ఆ పామాయిల్ ఫ్యాక్టరీని నడిపిస్తానని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి మన జగన్మోహన్‌రెడ్డి గారని తెలియజేస్తున్నాను. అదే విధంగా మా అగ్రికల్చర్ మినిస్టర్ కన్నబాబు గారికి నిజంగా మేము ధన్యవాదాలు చెప్పాలి. మా దగ్గర పామాయిల్ ఫ్యాక్టరీ సరిగ్గా నడవడం లేదని మేము చెప్పగానే వారితో పాటు గౌరవ ముఖ్యమంత్రి గారి అడ్వైజర్ అజేయ కల్లం గారితో పాటు సంబంధిత అధికారులంతా అక్కడకు వచ్చి దెందులూరులో ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీలో జరుగుతున్న అవకతవకలు తెలుసుకుని వెనువెంటనే రైతన్నలే ఈ ఫ్యాక్టరీని ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని చెప్పడం వలన పామాయిల్ రైతులు ఎంతో ఆనందపడుతున్నారు. రూ.84కోట్ల నిధులు కేటాయించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అని మీకు తెలియజేస్తున్నాను. ఈ విధంగా రైతన్నలకు అండగా నిలబడుతుంది ఎవరనేది ప్రజానీకం చూస్తోంది. రైతన్నలకు అండగా నిలబడుతోంది కేవలం జగనన్న

గారు మాత్రమే అని మరొకసారి మీకు తెలియజేస్తున్నాను. ఈరోజున మా ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలబడటమే కాకుండా **Decentralization** వ్యవస్థను తీసుకువచ్చి **inclusive development of all regions** అనే నినాదం తీసుకువచ్చి అన్ని ప్రాంతాలను కూడా అభివృద్ధి చేద్దామనే ఏకైక ఆశయంతో ఈ ప్రభుత్వం ముందుకు వెళ్లుతోంది. **Social infrastructure, human development** కావాలి లేకపోతే ఒక **super Capital** కావాలి అనేదే ప్రధానం అయినప్పటికీ కూడా సూపర్ కేపిటల్ కడితే ఏమవుతుందంటే కేవలం ఒక ఆర్కిటెక్ట్ సంతోషంగా ఉంటాడు తప్ప ఈ రాష్ట్రంలో ఉండే రైతన్నలు, ప్రజలు ఆనందంగా ఉండరు. అందుకే ఈరోజున ఈ ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలబడుతూ అదే కోవలో విద్యావ్యవస్థ, వైద్య వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తోంది. అందులో భాగంగానే ఈరోజున రూ.26వేల కోట్లతో విద్యావ్యవస్థను అదే విధంగా ఆరోగ్యం విషయంలో కూడా పూర్తిగా ప్రక్షాళన చేసే దిశగా ప్రభుత్వం అడుగులు పడుతున్నాయి. ముఖ్యంగా విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని ప్రభుత్వం భావించి నాడు-నేడు అనే కార్యక్రమం, అమ్మఒడి పథకం ద్వారా అనేక కార్యక్రమాలతో విద్యా వ్యవస్థ రూపురేఖలు పూర్తిగా మార్చుతూ ఈ రాష్ట్రంలో ఉన్న 37 శాతం నిరక్షరాస్యులు కూడా చదువుకోవాలనే ఆశయంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ప్రతి విషయంలో కూడా ప్రజలకు అండగా నిలబడుతోంది కేవలం జగన్మోహన్ రెడ్డి గారని తెలియజేస్తున్నాను. ప్రతిపక్ష సభ్యులు డా. నిమ్మల రామానాయుడు గారు పోడియం పైన సభాపతి గారి స్థానం వైపున నిల్చున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా వాసిగా అడుగుతున్నాను. వారి హయాంలో జిల్లాకు ఆయనేమి తెచ్చాడు? ఉభయ గోదావరి జిల్లాల్లో ప్రక్కన నీరు కనబడుతూ ఉంటుంది గానీ తాగడానికి మంచి నీరు ఉండదు, నీరు ఉనప్పటికి కూడా విద్యార్థులకు పాఠశాలల్లో శుద్ధి చేసిన నీటిని అందించే పరిస్థితి ఉండదు. అలాంటిది **Water Grid Project** ఏర్పాటును గోదావరి జిల్లాలకు మంజూరు చేసిన జగన్మోహన్ రెడ్డి గారికి నిజంగానే మేమంతా ఈ అసెంబ్లీ సాక్షిగా గోదావరి జిల్లాల ప్రజానీకం తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాము. తద్వారా ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటుచేయడంతో పాటు అందరికీ తాగునీరు అందిస్తోన్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మాత్రమే అని తెలియజేస్తున్నాను.

(పోడియం వద్ద నుంచి ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

వాళ్లు అలాగే పోడియం పైకి చేరి గొడవ చేస్తుంటారు. వాళ్లకు పిల్లలు చదువుకోవాలనే ఆలోచన ఉండదు. విద్యా వ్యవస్థ రూపురేఖలు మార్చాలని ఉండదు. అక్కడే మీ ప్రక్కన పశ్చిమ గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారు. వాళ్లను నేను అడుగుతున్నాను. **Water Grid Project** మీకు వద్దా? అక్కడ రామానాయుడు గారిని అడుగుతున్నాను. గోదావరి నది నీళ్లు వారికి కనబడుతుంటాయి కానీ ప్రజలకు మనం ఇప్పటిదాకా తాగునీటిని అందించలేకపోతున్నామని గమనించమనండి.

ఉ.10.20

పోడియం మీద ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులను వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు వద్దా అని మీ ద్వారా అడుగుతున్నాను.

(పోడియంపైకి చేరిన ప్రతిపక్ష తెలుగుదేశం సభ్యులు శాసనసభ్యుల హక్కులను కాపాడండి, మాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి అంటూ గౌరవ సభాపతిని కోరసాగారు.)

కనిపిస్తున్న గోదావరి నీటిని ఇంటికి తీసుకువచ్చి తాగు నీరుగా ఇవ్వలేకపోతున్నాం. అలాంటిది ఈరోజు స్పీకరు పోడియంపై చేరి మాట్లాడుతున్నారు. మాజీ హోం మంత్రి గారు కూడా అక్కడ ఉన్నారు, మా జిల్లా శాసనసభ్యులు కూడా ఉన్నారు, వారిని కూడా అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నది. గోదావరి జలాలను ప్రతి ఇంటికి తాగునీరుగా ప్రభుత్వం అందిస్తున్నది. రైతన్నలకు, చదువుకునే పిల్లలకు అండగా నిలబడుతున్నది. పాఠశాలలు, ఆసుపత్రుల రూపురేఖలను మార్చడంతోబాటు ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం అందిస్తున్నది. ఉగాది నాటికి ఇళ్ల స్థలాలు ఇస్తామనీ, ఇళ్లు నిర్మిస్తామనీ, సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తామని ప్రభుత్వం చెబుతున్నది. ఎంత గొప్పగా పనిచేస్తున్నదో ఆలోచించాలి. వీరంతా రాజధాని, రాజధాని అంటున్నారు. లక్ష కోట్ల రూపాయలతో రాజధాని నిర్మిస్తే అది పరిపక్వతకు రావడానికి ముప్పై సంవత్సరాలు పడుతుంది. అప్పుడు కేవలం రూ.80 వేల కోట్ల నుండి 120 వేల కోట్ల మాత్రమే ఆదాయం వస్తుంది. అదే పోలవరం పూర్తి చేస్తే అదనపు భూమి సాగులోకి తీసుకురావచ్చు. మన రాష్ట్ర ఖజానాకు రూ.150 వేల కోట్లు ఆదాయం తీసుకు రావచ్చు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఈ విధంగా ముందుకు వెళుతుంటే వీళ్ల అల్లరి ఏంటి? మేము కొత్తగా శాసనసభకు వచ్చాం, సభలో అనుభవజ్ఞులు ఉన్నారు వారి నుండి పాఠాలు నేర్చు కుందాము అని అనుకుంటే వీళ్లను చూసి నేర్చుకుంటే రాబోయే తరాలు మనలను చూసి సిగ్గుపడతాయి.

(పోడియంపైన ఉన్న ప్రతిపక్ష తెలుగుదేశం సభ్యులు మాట్లాడుతూ, రైతు భరోసాతో రైతులను ప్రభుత్వం మోసం చేస్తుంది అన్నారు)

గోదావరి జిల్లా వాసిగా, అసెంబ్లీ సాక్షిగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయమని కోరుతున్నాను. ఉభయ గోదావరి జిల్లాలో అక్వా సాగు ఎక్కువగా ఉన్నందున ఆక్వా హబ్‌గా ఏర్పాటు చేసి ఆక్వా యూనివర్సిటీని మా జిల్లాకు తీసుకురావల్సిందిగా కోరుతున్నాను. పామాయిల్, కొబ్బరి అధికంగా మా జిల్లాలలో ఉత్పత్తి అవుతుంది, భారతదేశంలో కోకో చాక్లెట్ ఉత్పత్తులు బినామీల చేతుల్లో ఉన్నాయి. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధపెట్టి కోకో ఫ్యాక్టరీలను మా పశ్చిమ గోదావరి జిల్లాల్లో ముఖ్యంగా దెందులూరు వంటి ప్రాంతాల్లో ఏర్పాటు చేయవల్సిందిగా కోరుతున్నాను. వారిలో గోదావరి జిల్లాలకు సంబంధించిన వారు చాలా మంది మీ చుట్టూ చేరి అల్లరి చేస్తూనే ఉన్నారు. గోదావరి జిల్లాలకు మంచి జరగాలని వారికి

ఉందా లేదా అని వారిని అడుగుతున్నాను. గోదావరి జిల్లాలలో ఆక్వా, వ్యవసాయ, టూరిజం హబ్‌లను ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. రైతన్నలకు అండగా నిలబడేది ఈ ప్రభుత్వమే అని తెలియజేస్తున్నాను.The way Jaganmohan Reddy garu leading the Government itself shows the difference between the previous government and people's government. Our Government believes, that if agriculture goes wrong nothing else will have chance to go right in this country. అందుకనే వ్యవసాయమే కాదు అన్ని రంగాలపై ఈ ప్రభుత్వం పూర్తి శ్రద్ధ వహిస్తుంది. Farmers are people who work in the acres not in hours. రాష్ట్రంలోని రైతన్నల గురించి మాట్లాడుతున్నా కూడా రైతన్నలపై ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రద్ధ లేకపోవడం చాలా బాధాకరం నిన్న గౌరవ మంత్రి వర్యులు కొడాలి నాని గారు సభలో చక్కగా వివరణ ఇచ్చారు అయినప్పటికీ వారు ఒక కులం గురించి పేటెంట్ లాగా మాట్లాడటం టీవీల్లో చూశాను. నేను గర్వంగా చెబుతున్నాను. మా కుటుంబం 1985వ సంవత్సరం నుండి రాజశేఖరరెడ్డి గారికే అండగా ఉన్నాం. విలువలు, విశ్వసనీయతనీయతకు మారుపేరు అయిన రాజశేఖరరెడ్డి గారికి మాత్రమే మేము అండగా నిలబడ్డామన్న విషయాన్ని వారు గుర్తుంచుకోవాలి. ఒక కులం ఒక పార్టీలోనే ఉన్నారన్న భావన వారు కలిగిస్తున్నారు. ఓసీలు అయిన కమ్మ, రెడ్డి, కాపులలో నిరుపేదలు లేరా, వారికి వారు ఏమి చేశారు అని ప్రశ్నిస్తున్నాను. ఈ ప్రభుత్వం అటువంటి వారికి కూడా అండగా నిలబడి అమ్మఒడి పథకాన్ని అమలు చేస్తున్నది. ఇళ్లు నిర్మిస్తున్నది, కాపు కార్పోరేషన్‌తోపాటుగా కమ్మ కార్పోరేషన్ ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలియజేసుకుంటున్నాను. ఆ విషయాన్ని చంద్రబాబు నాయుడు గారు గుర్తించాలని కోరుకుంటున్నాను. ప్రతి పేదవానికి, ప్రతి కులానికి అండగా నిలబడేది జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వమే. ఐదు కాదు ముప్పై సంవత్సరాల పాటు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండేది వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు మాత్రమే అన్న విషయాన్ని వారు గుర్తుపెట్టుకోవల్సిందిగా తెలియజేసుకుంటున్నాను. జగన్మోహన్ రెడ్డి గారి టీమ్‌లో పనిచేస్తున్నందుకు గర్వపడుతూ సెలవు తీసుకుంటున్నాను.

(పోడియంపై ఉన్న ప్రతిపక్ష సభ్యులు ఒక్క మంత్రి కూడా సభలో లేరు సార్, సభ దేనికి పెట్టారు సార్, డబ్బాకొట్టుకోటానికా సార్ అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): దయచేసి కూర్చోండి. ఇక్కడకు వచ్చి మాట్లాడకూడదు. You are violating the rule. You must give respect to the Chair. దయచేసి కూర్చోండి. మీరు వెళ్లండి, ఏంటి ఇది? బుచ్చయ్య చౌదరి గారు మీరు వెళ్లి కూర్చోండి మీకు మాట్లాడే అవకాశం ఇస్తాను. అవకాశం ఇస్తానంటున్నాను కదా !

(పోడియంపై ఉన్న ప్రతిపక్ష సభ్యులు " జైఅమరావతి, జైజై అమరావతి " అంటూ నినాదాలు చేయసాగారు)

(అధికారపక్ష సభ్యులు వెల్‌లోకి వచ్చి ప్రతిపక్ష సభ్యులను పోడియం దిగి వారి స్థానాలకు చేరుకోవాల్సిందిగా కోరారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): జగ్గిరెడ్డి గారు ప్లీజ్.. బాబూరావు గారూ, విష్ణు గారు ప్లీజ్.. మీరంతా వెనక్కు వెళ్లి మీ మీ స్థానాలలో కూర్చోండి. మీరు ఏమి చెప్పదలచుకున్నారో అక్కడ నుండి చెప్పండి.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU) : అధ్యక్షా, ఈ తెలుగుదేశం సభ్యులకు బెదిరించడం ప్రతిరోజు అలవాటు అయ్యింది. గౌరవ సభాపతి స్థానం వద్దకు చేరి అచ్చెన్నాయుడు, రామానాయుడు గారు కానీ మీ దగ్గర చేరి చేతులు ఊపుతూ సభాస్థానాన్ని అవమానకరంగా మాట్లాడటం సిగ్గుచేటు. ఇది చాలా దారుణం. దయచేసివారిపై చర్యలు తీసుకోండి. వీరికి కనీసం సభా సంప్రదాయం, పద్ధతులు లేవు. ఏమి చేస్తారో వారికే తెలియదు. వీరికి మైండ్ బ్లాక్ అయిపోయింది.

ఉ.10.30

(అప్పటికే పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులు రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేస్తోన్న ప్రభుత్వం షేమ్ షేమ్, ఒక్క మంత్రి కూడా సభలో లేరు అని, జై అమరావతి జైజై అమరావతి, రైతు గుండెల మీద తంతున్నారంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలుగజేశారు.)

వాళ్ల నాయకుడు నిన్నంతా సభలో కనపడలేదు. ప్రతిపక్షనాయకుడు నిన్న సభకు రాలేదు. నిన్నటినుంచి రైతు భరోసా మీద, రైతు భరోసా కేంద్రాల మీద చాలా కీలకమైన చర్చ జరుగుతోంది. రైతుల మీద ఎలాగూ ప్రేమ లేదు. ఎవరిమీదా ప్రేమ ఉండదు, కేవలం వాళ్ల రియల్‌ఎస్టేట్, వాళ్ల వ్యాపారాలు, వాళ్ల గోల, ఆ రియల్‌ఎస్టేట్ ధరలు పడిపోతున్నాయనే బాధే తప్ప రైతుల గురించి, మహిళల గురించి, యువత గురించి, విద్యార్థుల గురించి గానీ పట్టించుకోలేదు.

నిన్న “అమ్మఒడి” కార్యక్రమం మీద చర్చ జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఏవిధంగా విధానాలు తీసుకొస్తున్నాము, ఏవిధంగా మనం చేస్తున్నామనేది చెప్పారు. అది వాళ్లకు పట్టదు. ఇవాళ రైతు భరోసా కేంద్రాల మీద ఇంత మంచి చర్చ జరుగుతోంటే వాళ్లకు రైతులు పట్టరు. వాళ్లకు కావలసింది రియల్‌ఎస్టేట్. వాళ్లు కొనుక్కున్న భూములకు ధరలు పడిపోకూడదు, వాళ్ల వ్యాపారాలు పడిపోకూడదు, వాళ్ల ఆస్తులకు విలువ తగ్గిపోకూడదు, ఇవి తప్ప వాళ్లకు వేరే అజెండా లేదు. సిగ్గు ఉండాలి. ఉత్తరాంధ్రకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, విశాఖ జిల్లా ప్రజాప్రతినిధులు పోడియం వద్ద ఉన్నారు. అంటే వారికి విశాఖపట్టణం అభివృద్ధి వద్దు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వద్దు, రాయలసీమ అభివృద్ధి వద్దు. వారికి ఏ అభివృద్ధీ వద్దు. వాళ్లకు కావలసిందంతా కేవలం రియల్‌ఎస్టేట్. వారి ఆస్తులు పెరిగాయా,

వారి భూముల విలువలు పెరిగాయా, వారు బాగున్నారా, వారి పార్టీ బాగుందా, వారి బంధువులు బాగున్నారా అని తప్ప ప్రజలు బాగుండాలి, ప్రజా సంక్షేమం చూడాలి, అన్ని వర్గాలు బాగుండాలన్న కోరిక వారికి ఉండదు. చాలా దారుణం. రైతు భరోసా కేంద్రాలకు సంబంధించి ఇంత మంచి చర్చ జరుగుతుంటే దాంట్లో రెండు సలహాలు చెబుదాం, మంచి సూచనలు చేద్దాం అని వారికి లేదు.

అధ్యక్షా, సభాపతి స్థానాన్ని గత మూడు రోజుల నుంచి చాలా దారుణంగా అవమానపరుస్తున్నారు. విశాఖపట్టణం శాసనసభ్యులు మీస్థానం వద్ద ఉన్నారు, వాసుపల్లి గణేశ్‌కుమార్‌గారిని, మిగతావారిని అడగండి. వాళ్లకు విశాఖపట్టణం అభివృద్ధి వద్దా? పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా అక్కడ ఎగ్జిక్యూటివ్ కేపిటల్ వద్దా, చెప్పమనండి. విశాఖపట్టణం శాసనసభ్యులు, ఉత్తరాంధ్ర శాసనసభ్యులు పోడియం వద్ద ఉన్నారు. అచ్చెన్నాయుడుగారు సీనియర్ నాయకులు. ఏ మొహం పెట్టుకుని మళ్లీ వెళ్లి ఆ ప్రాంతంలో తిరుగుతారు? అక్కడ వద్దూ వద్దూ అని గొడవ చేసి ఏ మొహం పెట్టుకుని మళ్లీ రేపు ఉత్తరాంధ్రలో తిరగగలుగుతారు? ఇక్కడేమో అభివృద్ధి వద్దు, అమరావతే కావాలని, అమరావతే ముద్దు అంటున్నారు. రేపు వెళ్లి ఆ మాట విశాఖపట్టణంలో, శ్రీకాకుళంలో అచ్చెన్నాయుడుగారు చెప్పగలుగుతారా? ఏంటి ఈ గొడవ? పోడియం నుంచి కిందికి రమ్మనండి. మీరు మైకు ఇస్తామన్నారు కదా, మాట్లాడమనండి. అది వదిలేసి వారి ఇష్టానుసారం..

(పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులు కౌన్సిల్‌లో మంత్రులు పోడియంలోకి వెళ్లారన్నారు.)

కౌన్సిల్‌లో మంత్రులు ఉండడం తప్పా? కౌన్సిల్ సభకు మంత్రులు వెళ్లక్కర్లేదా? ఇవాళ నేను ఇక్కడ ఉన్నాను, కొడాలి నానిగారు ఉన్నారు. అధ్యక్షా, నా తరవాత కొడాలి నానిగారు మాట్లాడతారు, ఒక్కసారి వారికి అవకాశం ఇవ్వండి.

(పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులు జై అమరావతి, జైజై అమరావతి అంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO (NANI)): అధ్యక్షా, రోజూ వాళ్లు ఇలా చేయటం ఏంటి? ఈరోజు రైతు భరోసా మీద, రైతులు ఈ రాష్ట్రంలో పడుతున్న ఇబ్బందుల మీద ముఖ్యమంత్రిగారు ఏరకమైన సహాయసహకారాలు అందిస్తున్నారు, ఇంకా రైతులకు ఏమి చేయాలని ఇక్కడ చర్చ జరుగుతుంటే, వ్యవసాయం దండగ అని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి సారథ్యంలో నడిచేవాళ్లు అమరావతి అంటున్నారు. వైజాగ్‌కు సంబంధించిన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబుగారు పోడియం పైకి ఎక్కారు. ఎంత దారుణం? ఆయన కృష్ణా జిల్లాలో పుడితే పుట్టి ఉండొచ్చు, ఇక్కడ ఆస్తులు ఉంటే ఉండి ఉండొచ్చు.

(అప్పటికే పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులు కౌన్సిల్‌లో గూండాల్లా పోడియంలోకి మంత్రులు వెళ్లిన మంత్రులు సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేయసాగారు)

అయితే ఆయన విశాఖపట్టణం వెళితే మూడుసార్లు ఆయన్ని శాసనసభ్యుడిగా గెలిపిస్తే కనీసం ఆ కృతజ్ఞత కూడా ఆ ప్రాంత ప్రజల మీద లేకుండా ఆయన పోడియంవద్దకు వచ్చి అమరావతిలోనే సెక్రటేరియేట్ ఉండాలి, విశాఖపట్టణం రావడానికి వీళ్లేదు అని ఆ ప్రాంతంలో ఆయనకు ఓటు వేసిన ప్రజలకు అవమానకరంగా, ఈరకంగా గొడవ చేయవచ్చా? కనీసం ఒకపూట అన్నం పెట్టినా కూడా కృతజ్ఞతగా ఉంటాము. మూడుసార్లు శాసనసభ్యుడిగా, గత ఎన్నికల్లో అయితే వాళ్ల నాయకుడు చంద్రబాబునాయుడు కన్నా ఎక్కువ మెజారిటీతో గెలిపిస్తే *** లేకుండా ఈరకంగా ప్రవర్తించవచ్చా? ఇటువంటి తిన్నింటి వాసాలు లెక్కబెట్టే ఈ సభ్యుల్ని ఏం చేయాలన్నది విశాఖపట్టణం ప్రజలు నిర్ణయం తీసుకుంటారు. అదేవిధంగా రైతుల కోసం జగన్మోహన్‌రెడ్డిగారు రైతు భరోసా పెట్టారు.

(అప్పటికే పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు రైతు భరోసా కాదు-రైతు రాబంధు పథకం అన్నారు)

వారికి ప్రత్యేకంగా రూ.3,000కోట్లు స్థిరీకరణ కోసం నిధులు పెట్టి వారికి గిట్టుబాటు ధర కల్పిస్తున్నారు. అదేవిధంగా ఈరోజు ఈ రాష్ట్రంలో రైతాంగం బాగుండాలని అనేక ప్రాజెక్టుల ద్వారా రాయలసీమలోని నాలుగు జిల్లాలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు నీళ్లు ఇవ్వాలని మనదగ్గర డబ్బులు లేకపోయినా కూడా గోదావరి నుంచి, కృష్ణానుంచి నీళ్లు పైకి తరలించి ఆ ప్రాంతాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తుంటే, *** లేకుండా వ్యవసాయం దండగ అన్న చంద్రబాబునాయుడుగారి సారథ్యంలో నడిచే వాళ్లని ఈ రాష్ట్రం ప్రజలు ఏ రకంగా క్షమిస్తారు? 23 సీట్లు వచ్చినా కూడా *** లేకుండా ఇంకా నేను మనిషినే అని చెప్పి ఈ రకంగా ప్రవర్తించవచ్చా? చంద్రబాబునాయుడుగారు ఏదోఒకవిధంగా సభను వాయిదా వేయించాలి, జోలె పట్టుకుని రోడ్ల వెంట తిరిగి ***. ఆయన చందాలు వసూలు చేసుకోడానికి అలవాటుపడి ఈ సభలో ఏదో ఒక రకంగా గందరగోళం చేసి సభను వాయిదా వేయించాలనేది వాళ్ల ప్రయత్నం. మామూలుగా కొత్త బిచ్చగాడు పొద్దు ఎరుగడు అంటారు. ఆయనకు గత 15, 20 రోజుల నుంచి జోలె పట్టుకుని *** అలవాటు అయింది. మొన్న ఇక్కడ గొడవ చేయించాడు. వాళ్లందర్నీ సస్పెండ్ చేసి బయటికి వెళితే, ఆయన వెళ్లి ఏమి చేశాడు, అడుకున్నవాళ్లు మెట్లు ఎక్కడైనా కనపడితే ఆ మెట్లు దగ్గర గుడ్డ వేసుకుని కూర్చుండిపోతారు. అట్లాగే చంద్రబాబునాయుడుగారు ఏమి చేశారంటే, అసెంబ్లీలో మెట్లు కనపడగానే ఆ మెట్లు దగ్గర ఒక నల్ల గుడ్డ వేసుకుని అక్కడ కూర్చున్నారు. సెక్యూరిటీవాళ్లు, మావాళ్లు అందరూ అక్కడ చంద్రబాబునాయుడుగారు కూర్చున్నారు అంటే కాస్త చిల్లర పడేయండి, లేచి వెళ్లిపోతాడు అని

*** Expunged as ordered by the Chair

చెప్పాను. కాబట్టి ఇటువంటి చిల్లర రాజకీయాలు చేసే ఈ చిల్లర పార్టీని ప్రజలు *** పెట్టినా కూడా వాళ్లు ఇంకా బ్రతికున్నామని కొన ఊపిరితో ఉన్న ఆ 21మంది సభ్యులు సభాపతి స్థానం వద్దకు వచ్చి అల్లరి చేస్తున్నారు.

(ప్రతిపక్ష సభ్యులు ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్లాలంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలుగజేశారు.)

విశాఖపట్టణానికి సంబంధించిన ఇద్దరు శాసనసభ్యులు ఇది కరెక్ట్ కాదు అని ఈరోజు సభకు రాలేదు. ఒక ఇద్దరు శాసనసభ్యులు మాత్రం చంద్రబాబునాయుడుగారు ఇచ్చిన ప్యాకేజీలకు అలవాటు పడి, అక్కడున్న ప్రజల్ని దారుణంగా మోసం చేసే పరిస్థితి ఉంది. కాబట్టే, బుచ్చయ్య చౌదరిగారికి అయితే 75సంవత్సరాల వయసు వచ్చింది. మొన్న ఆయన పేరు చెబితే ఇక్కడ తొడలు కొట్టుకుంటూ తిరిగారు. మరి ఆరోజు ఆయనేమీ మాట్లాడలేదు. ఈరకంగా *** లేని చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో పనిచేస్తున్న ఈ సభ్యుల్ని పోడియం ఎక్కకుండా మార్షల్స్‌ని పెట్టి వారిని అరికట్టాలని సభాపతిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

(పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులు ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్లాళి, జై అమరావతి జైజై అమరావతి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలుగజేశారు.)

(అధికార పార్టీ సభ్యులు కూడా పోడియం వద్దకు వచ్చి ప్రతిపక్ష సభ్యులు ముందు పోడియం నుంచి కిందికి దిగి వారి సీట్లలోకి వెళ్లాలన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) దయచేసి ముందు మీ సీట్లలోకి మీరు వెళ్లండి, మీరు మీ సీట్లలోకి వెళ్లడం లేదనే అధికార పార్టీ సభ్యులంతా వచ్చారు. మీరు ప్రతిసారి స్పీకర్ పోడియం వద్దకు వచ్చి don't create pandemonium. No, what is this? ఏం తమాషాగా ఉందా మీరు చేస్తుంది ఏంటి? పోడియం వద్దకు రాకూడదు.

(ప్రతిపక్ష సభ్యులు దౌర్జన్యం ఏంటి సార్, నిరసన మా హక్కు అన్నారు)

ఎవరిది దౌర్జన్యం? మీ సీట్ల వద్దకు వెళ్లండి. (పోడియం వద్దకు వచ్చిన అధికార పార్టీ సభ్యులను ఉద్దేశించి) మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి.

(పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులు నిరసన మా హక్కు అన్నారు)

*** Expunged as ordered by the Chair

కరెక్టే. మిగిలిన సభ్యులకు కూడా హక్కులు ఉన్నాయి. మిగిలిన సభ్యుల హక్కులు కూడా కాపాడాల్సిన బాధ్యత సభాపతిగా నామీద ఉంది.

(గౌరవ సభాపతితో ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఏలూరి సాంబశివరావు వాగ్వాదానికి దిగారు)

(గౌరవ సభాపతి ఆగ్రహం వ్యక్తం చేస్తూ) కూర్చోవయ్యా, గౌరవ సభాపతిగా మిగిలిన సభ్యుల హక్కులను కూడా కాపాడాలి.

(అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యులు తోసుకుంటూ వాగ్వాదం చేసుకున్నారు)

(పోడియం వద్దకు వచ్చిన అధికార పార్టీ సభ్యులను ఉద్దేశించి) దయచేసి ఒక్క నిమిషం ఆగండి. జగ్గిరెడ్డిగారూ, రాజా, ఒక్క నిమిషం. సంయమనం పాటించండి. నేను డైరెక్షన్ ఇస్తాను. దయచేసి వినండి.

(ప్రతిపక్ష సభ్యులు నినాదాలు కొనసాగింపు)

దయచేసి ఒక్క నిమిషం నాకు అవకాశం ఇవ్వండి.

(ప్రభుత్వ ప్రధాన సచేతక్ శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి వచ్చి తమ సభ్యులను వారించి వారి సీట్ల వద్దకు పంపించేందుకు ప్రయత్నం చేశారు)

శ్రీకాంత్‌రెడ్డిగారూ, there is a procedure. (పోడియం వద్దకు వచ్చిన అధికార పార్టీ సభ్యులను ఉద్దేశించి) దయచేసి మీ సీట్లలోకి వెళ్లండి.

(అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యులు పరస్పరం వాగ్వాదం చేసుకున్నారు)

ఉ.10.40

(ఇరు పక్షాల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం)

శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి (SRI Y.S. JAGANMOHAN REDDY): అధ్యక్షా, అసలు పోడియం మెట్ల పైకెక్కి స్పీకర్ చైర్ ప్రక్కనే చేరి..

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు. దయచేసి మీరు వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి.

శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి (SRI Y.S. JAGANMOHAN REDDY): అధ్యక్షా..

MR.SPEAKER: When Leader of the House is on his legs, everyone has to respect.

(గౌరవ సభాపతి స్థానం వద్ద నిలబడిన టీడీపీ పార్టీ సభ్యులు జై.. అమరావతి.. జైజై అమరావతి.. అంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీవై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి (SRI Y.S. JAGANMOHAN REDDY): అధ్యక్షా, ఇంత దారుణంగా డెమోక్రసీని అపహాస్యం చేస్తున్న పరిస్థితి చూస్తున్నాము. మొత్తం కలిపి అక్కడ పది మంది కూడా లేరు, ఇటుప్రక్క అధికారపక్షం వైపు 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అయినా ఈ 151 మంది ఎంతో ఓపికగా ఇక్కడే కూర్చొని వింటున్నారు. అక్కడ వాళ్లు కామెంట్స్‌ని పాస్ చేస్తున్నారు. పూర్తిగా అక్కడ పోడియం మీదకు వచ్చారు. స్పీకర్ పోడియం చుట్టూ గుమికూడారు. స్పీకర్‌ను అగౌరవపరుస్తున్నారు అగౌరవ పరచడమే కాకుండా అక్కడి నుంచి రెచ్చగొట్టే మాటలను మాట్లాడుతున్నారు. అంత దారుణంగా రెచ్చగొట్టే మాటలను మాట్లాడుతుంటే ఇటువైపున కూర్చున్న సభ్యులందరికీ రెచ్చిపోయే పరిస్థితులు లేకుండా ఎలా ఉంటాయని నేను అడుగుతున్నాను. ఇప్పటికైనా నేను ఒకటే తెలియజేస్తున్నాను. సంస్కారం లేని ఇటువంటి వ్యక్తులు, అసలు వీళ్లక్కడ ఎందుకు ఉన్నారో తెలియదు.

(గౌరవ సభాపతి స్థానం వద్ద నిలబడిన టీడీపీ పార్టీ సభ్యులు జై.. అమరావతి.. జైజై అమరావతి.. అంటూ నినాదాలు చేయసాగారు)

అసెంబ్లీకి ఎందుకు వస్తున్నారో వీళ్లకు తెలియదు. ప్రజల సమస్యల మీద చర్చ జరుగుతున్న నేపథ్యంలో వీళ్లకు చేతనైతే సలహాలు ఇవ్వాలి. అలా ఇవ్వడం చేతకాకపోతే అసెంబ్లీకి రాకుండా బయటే ఉండాలి. కానీ ఇక్కడికి వచ్చి మీ చుట్టూ గుమిగూడి అక్కడి నుంచి రెచ్చగొట్టే కామెంట్లు చేస్తున్నారు. ఆ కామెంట్లు తర్వాత మా సభ్యుడేమైనా రెచ్చిపోయి ఆ పది మంది మీద దాడి చేస్తే దాడి చేశారని దానిని కూడా వాళ్లకు అనుకూలమైన మీడియాలో వక్రీకరించుకుని దాంతో కూడా రాజకీయ లబ్ధిపొందాలనే దిక్కుమాలిన ఆలోచన చేసే దిక్కుమాలిన ఎమ్మెల్యేలు, దిక్కుమాలిన పార్టీ అది. నేను ఇప్పటికైనా ఒక్కటే చెబుతున్నాను. ఆ మెట్ల దగ్గర్నే, ఆ రింగు దాటి ఎవరైనా లోపలికి వస్తే – మా ఎమ్మెల్యేలు వాళ్ల పైన దాడి చేయడం కాదు, రింగు దాటి లోపలికి వస్తే అక్కడి నుంచి వాళ్లను ఎత్తుకొని బయటకు తీసుకుపోయే విధంగా మార్షల్స్‌ను ఏర్పాటు చేయకపోతే ఈ సభలో ప్రజా సమస్యలకు విలువనిచ్చే పరిస్థితి ఉండదు. వెంటనే మార్షల్స్‌ని పిలవండి వెంటనే వాళ్లను అక్కడ కూర్చోబెట్టి, అక్కడ పూర్తిగా రింగ్ ఫామ్ చేయమని చెప్పండి. వాళ్లు ఒక వేళ అక్కడికి వస్తే అక్కడి నుంచి అక్కడే ఎత్తుకునిపోయే కార్యక్రమం చేయమని చెప్పండి. లేకపోతే ఏమిటధ్యక్షా ఇది? పది మంది ఉన్నారు మొత్తం రౌడీల్లాగా బిహేవ్ చేస్తున్నారు. వీధి రౌడీలు కూడా వీళ్లకన్నా బెటరు. అంత దారుణంగా బిహేవ్ చేస్తున్నారు. నిజంగా ఒక వ్యవస్థ నిలబడాలంటే, ఆ వ్యవస్థలో వీధి రౌడీలు ఎక్కడైనా కనిపిస్తే వారిని ఏరివేసే కార్యక్రమం చేయకపోతే ఈ వ్యవస్థ బాగుపడదు. దయచేసి మార్షల్స్‌ని పిలిపించండి.

(గౌరవ సభాపతి స్థానం వద్ద నిలబడిన టీడీపీ సభ్యులు జై.. అమరావతి.. జైజై అమరావతి.. అంటూ నినాదాలను చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): వీళ్లు (గౌరవ సభాపతి స్థానం ప్రక్కన నిలబడి వారితో వాదిస్తున్న టీడీపీ పార్టీ సభ్యులను ఉద్దేశించి) ఉదయం శాసనసభకు వచ్చినప్పటి నుంచే కాదు, సెషన్ ప్రారంభమైన గత రెండ్రోజుల నుంచి స్పీకర్ పోడియం దగ్గరకు రావడం ప్యాండిమోనియం చేయడం వీళ్లకు నిత్యకృత్యంగా మారిపోయింది. టీడీపీ సభ్యుల వలన మిగిలిన సభ్యుల హక్కులు హరించుకుపోతున్నాయి.

ఉ.10.50

(గౌరవ సభాపతిస్థానంలోనున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులు జై అమరావతి జై జై అమరావతి అంటూ నినాదాలు కొనసాగింపు)

దయచేసి మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మీ సీట్లలో కూర్చోవాలి. సెక్రటరీ గారూ, మార్షల్స్‌ని పిలవండి.

(మార్షల్స్ సభలోకి ప్రవేశించారు)

(గౌరవ సభాపతి స్థానవద్ద నున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ నిమ్మకాయల చినరాజప్పను మార్షల్స్ ఎత్తుకొని బయటికి తీసుకువెళ్లారు.)

(డా.నిమ్మల రామానాయుడు స్పీకర్ గారు ఈ దౌర్జన్యం ఏమిటి సర్ అన్నారు)

ఇప్పుడు ఎవరు దౌర్జన్యం చేస్తున్నారో జనం చూస్తున్నారు. మార్షల్స్, సభ్యులను కిందకు దించండి.

(కొంతమంది ప్రతిపక్ష సభ్యులు మేము కోర్టుకు వెళతాం అని అన్నారు)

(Addressing the Opposition Members) You don't have any right to interfere in the process of the Assembly. శాసనసభలో, శాసనసభ ప్రోసిడింగ్సు మీదనో you don't have any right to interfere. దయచేసి ప్రతిపక్ష సభ్యులు కిందకి వెళ్లాలి.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్‌ను, శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబును మార్షల్స్ పోడియం పైనుంచి కిందకు దింపారు)

(మార్షల్స్ వచ్చి దౌర్జన్యం చేస్తే మాపార్టీ సభ్యులకు రక్షణ లేదు సర్ అని గౌరవ సభాపతితో డా.నిమ్మల రామానాయుడు అన్నారు)

మీరు వెళ్లండి. What is this?

(ప్రతిపక్ష పార్టీ సభ్యులను ఒకొక్కరిని గౌరవ సభాపతి పోడియం నుంచి కిందకు పంపించారు)

ప్రతిపక్ష సభ్యులు మీ మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. మీరు ఏమనుకుంటున్నారు? ఇది మీ ఇల్లు అనుకుంటున్నారా? శాసనసభ అనుకుంటున్నారా? Being a senior Legislator, it is shame on you.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు మీ స్థానానికే సిగ్గు చేటు, తీర్మానం పెట్టండి, దమ్ముంటే సస్పెండ్ చేసి బయటకు పంపించండి అని అన్నారు.)

Being a senior Legislator, it is shame on you. తప్పైతే మాట్లాడండి. తప్పైతే మీకున్న మార్గాలను అన్వేషించుకోండి.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు ఎందుకు మమ్మల్ని పట్టుకుంటున్నారని మార్షల్స్‌ని అడిగారు, చినరాజప్పగారిని సస్పెండ్ చేశారా, ఎందుకు మార్షల్స్ ఎత్తుకొని బయటికి తీసుకెళ్లారని అన్నారు)

(వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కురసాల కన్నబాబు, ప్రధాన సచేతక్ శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి వెల్‌లోకి వచ్చి మార్షల్స్‌తో ప్రతిపక్ష సభ్యులను వారి వారి స్థానాల్లో కూర్చొబెట్టండి అన్నారు)

మార్షల్స్ ప్రతిపక్ష సభ్యులను వారి వారి స్థానాల్లో కూర్చొపెట్టండి.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మీకు ఏ రైటు ఉందీ అని మార్షల్స్‌తో అన్నారు. దమ్ముంటే తీర్మానం పెట్టుకోండి. మార్షల్స్‌కి ఉన్న హక్కు ఏమిటి? తీర్మానం లేకుండా సభలోకి మార్షల్స్ ఎలా వస్తారు? మీకెవరిచ్చారు ఈ హక్కు అని మార్షల్స్‌తో అనసాగారు. దమ్ముంటే సస్పెండ్ చేయండి అని గౌరవ సభాపతితో అన్నారు)

(శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, శ్రీ కొలుసు పార్థసారథి ఇద్దరు ఎదురెదురు నిలబడి వాగ్వాదం చేసుకోసాగారు)

(బుచ్చయ్యచౌదరిగారితో కొలుసు పార్థసారథిగారు స్పీకర్ గారి సీటు వద్దకు వెళ్లడం మీ హక్కా అని అన్నారు)

డా.మేరుగు నాగార్జున (DR.MERUGU NAGARJUNA) (వేమూరు): అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో ఉన్నామో, లేదో అర్థం కావడం లేదు. మేము ఎన్నికైన తరువాత ఇక్కడకి వచ్చి, రాజ్యాంగంపైన ప్రజాస్వామ్యం కోసం కట్టుబడి ఉంటామని ప్రమాణం చేశాం. నిజంగా ప్రజలందరూ చూస్తున్నారు. మేమే కాదు. ఉద్యోగులు ఉన్నారు. మా సహనాన్ని, ఓపికను, మా నెమ్మదిని పరీక్షిస్తున్నారు. ఎంత అగౌరవం? ఒక బీసీ వర్గానికి చెందిన మిమ్మల్ని ఆవిధంగా అవమానపరుస్తారా? చంద్రబాబునాయుడు గారికి ఆయన పార్టీ సభ్యులకు రాజ్యాంగం మీద గౌరవం లేదు. స్పీకర్‌గారిని ఎలా గౌరవించుకోవాలో, చట్ట సభల్లో ఎలా ఉండాల్లో నిజంగా వాళ్లకు ఏమీ తెలియని పరిస్థితి. వారి స్కిన్ వారు కాపాడుకోవడం, వారి ఆస్తులను వారు కాపాడుకోవడం, వారి పార్టీని వారు రక్షించుకోవడం,

చంద్రబాబునాయుడుకి *** లాగా వ్యవహరిస్తున్నారు గానీ నిజంగా వారు ఐదు కోట్ల ప్రజానీకానికి అకౌంటబిలిటీగా ప్రవర్తించడం లేదు. ఈరోజు వ్యవసాయం మీద బ్రహ్మాండమైన చర్చ జరుగుతోంది. మన ప్రభుత్వం మీద ప్రజలంతా ఆధారపడి ఉన్నారు. రైతు సంక్షేమం, ప్రజా సంక్షేమం, రైతుల కోసం, వ్యవసాయం కోసం మాట్లాడుతుంటే ఈ లొల్లి ఏమిటి? వాళ్లు మొదటి నుంచే అసెంబ్లీ జరగకూడదని, జగన్మోహన్‌రెడ్డిగారిని అభాసుపాలు చేయాలని అనుకునే వచ్చారు. వాళ్ల కుప్పిగంతులకు ఎవరూ బయపడరూ. మా ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం. మా ప్రభుత్వం, మా నాయకుడు ప్రజల ఆలోచనలకు అనుకూలంగా పని చేస్తున్నారు. మేము ఈ రాష్ట్రంలో నలుమూలలా ప్రజానీకానికి ఉపయోగపడాలనే ఆలోచనతో పనిచేస్తున్నాం. బుచ్చయ్య చౌదరిగారికి ఎన్ని ఏళ్లు? ఆ బుచ్చయ్య చౌదరి గారు ఎన్నిసార్లు గెలిచారు? బుచ్చయ్య చౌదరిగారికి *** ఉందా? బుచ్చయ్య చౌదరిగారు రాజకీయ నాయకుడైతే, సీనియర్ అయితే నిజంగా అలా ప్రవర్తిస్తారా? చిన్న పిల్లవాడిలాగా కప్పగంతులు వేస్తున్నారు. బ్రహ్మాండంగా పరిపాలన సాగుతుంటే కళ్లుకుట్టాయా? నిన్న ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన కమీషన్ విడగొడతామంటే గొడవ, అమ్మఒడి కార్యక్రమం పెడితే గొడవ, వ్యవసాయం కోసం మాట్లాడుతుంటే గొడవ, వారు దేనికోసం ఈ సభకు వచ్చారు? వారిని బయటికి వెళ్లి *** కాసుకోమనండి.

(శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి దమ్ముంటే తీర్మానం పెట్టుకోండి, మార్షల్స్‌కు ఉన్న హక్కు ఏమిటి ఇది చాలా దుర్మార్గం అని అన్నారు)

(సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి నీ బూతుల పురాణం పెట్టుకుందాం, బయటికి రమ్మని పౌరసరఫరాల శాఖా మంత్రి అన్నారు. *** లేకపోతే సరే. నిన్న *** లేక పోడియం ఎక్కావా అని పౌరసరఫరాల శాఖా మంత్రిని అన్నారు.)

(కొత్త చట్టాలు రాయండి, చరిత్రలో మాయని మచ్చగా మిగిలిపోతారని ప్రతిపక్షసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు)

ఆ రామానాయుడు గారు, అచ్చెన్నాయుడుగారు చట్టాన్ని అగౌరవ పరిచే వ్యక్తులు.

(మార్షల్స్‌కు, ప్రతిపక్ష సభ్యులకు మధ్య తోపులాట జరుగుతోంది)

ఆ గొడవ చూడండి. ఆ తోపులాట చూడండి. ఉద్యోగుల మీద దాడి చేస్తున్నారు. బుచ్చయ్యచౌదరి గారిని చూడండి. ఇది ప్రజాస్వామ్యమా?

(సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మార్షల్స్‌ను నన్ను ఎందుకు పట్టుకుంటున్నావ్ అని అన్నారు)

*** Expunged as ordered by the Chair

(ప్రతిపక్షపార్టీ సభ్యులు డా.నిమ్మల రామానాయుడు కొంతమంది సభ్యులు మార్షల్స్ మా మీదకు వచ్చి దౌర్జన్యం చేస్తే మాకు రక్షణ లేదు. రెండు చేతులు జోడించి మీకు నమస్కారం అని అన్నారు)

నిండు అసెంబ్లీలో ఉద్యోగుల మీద కలబడుతుంటే ఇంకెక్కడ న్యాయం ఉంది. ఈ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డిగారులాగా పరిపాలన చేతకాని చంద్రబాబునాయుడు గారు ఈ కుయుక్తులు చేస్తున్నారు. నిజంగా పేదవారు, బడుగు, బలహీన వర్గాల వారు రైతులు, వృద్ధులు, వికలాంగులు, మైనారిటీల కోసం పాటుపడుతున్న ప్రభుత్వానికి సహాయం చేయాలనే ఆలోచన ప్రతిపక్షానికి లేదు. ప్రజలకు మంచి చేయాలని మా నాయకుడు అహర్నిశలు కృషి చేస్తున్నందున వాళ్లకు కళ్లుకుట్టి ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ మనుగడ ఉండదనే ఆలోచనతో ఈరోజు ఈ గొడవ చేస్తున్నారు. ఉదయం నుంచి వారి ప్రవర్తన మీరు గమనించారు. వారికి బుద్ధి వచ్చే విధంగా వారిపైన చర్య తీసుకోండి. మీరు చట్టాన్ని ఉపయోగించాలి. మీలాంటివారు శాసనసభాపతిగా ఉంటే వారు వచ్చి గొడవ చేస్తుంటే, రాజ్యాంగానికి ఇక్కడ విలువ ఎక్కడుంటుంది? చేతకాని దద్దమ్మల్లాగా పరిపాలన సౌలభ్యాన్ని వినియోగించకుండా, అవినీతికి పాల్పడి, ఆశ్రిత పక్షపాతానికి పాల్పడి, ఈ రాష్ట్రాన్ని కొల్లగొట్టేటువంటి వారు ఈరోజు జగన్మోహన్ రెడ్డిగారి పరిపాలన కోసం ఏమీ చేయలేని దద్దమ్మల్లాగా చేతులు ఎత్తేశారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యులతో సభలో గందరగోళం నెలకొంది)

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు సభ నుంచి బయటికి వెళ్లిపోయారు)

ఈరాష్ట్రం సువిశాలంగా ఉండాలని, ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలని, ఈ రాష్ట్రంలో కుల, మత ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి జరుగుతుంటే ఓర్వలేకపోతున్నారు.

ఉ.11.00

అధ్యక్షా, ఏమిటి ఈ గొడవ. ఒక ప్రక్క ఆయనేమో రూమ్‌లో కూర్చుని, వాళ్లని పోడియం వద్దకు పంపించారు. పోడియం చుట్టూ ఎక్కి వాళ్ల ఇష్టం వచ్చినట్టు గొడవ చేస్తుంటే పరిపాలన ఎలా ఉంటుంది? ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం ప్రతీ ఇంటి తలుపు తట్టే అనేక కార్యక్రమాలు మా నాయకుడు ప్రవేశపెడితే వాటిపై చర్చ జరగకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు వ్యవసాయం మీద చర్చించుకుంటున్నాం. వీళ్ల చెవులలో సీసం పోసుకున్నట్టున్నారు. వాళ్లు ఏకంగా పైకి వచ్చి గొడవచేస్తున్నారు. ఈ రాష్ట్రాన్ని సువిశాలంగా ముందుకు తీసుకువెళుతున్న జగన్మోహన్‌రెడ్డి గారి పరిపాలన గురించి ఇంత మంచి పరిపాలన జరుగుతోందని ప్రజాస్వామ్యవాదులు, మేధావులంతా చర్చించుకుంటున్నారు. వాళ్లకి ఏమీ తెలియడం లేదు. అందుకనే ఈ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డిగారి ప్రజారంజకమైన పరిపాలన జరుగుతోంది, వాటి మీద చర్చలు జరుగుతున్నాయి, వాటిమీద చట్టాలు తీసుకువస్తున్నారు అని వాటిపై అభ్యంతరకరంగా ప్రవర్తిస్తున్నారు. ఈరోజు జరిగిన సంఘటన మీద తప్పకుండా మీరు పునరాలోచన చేయాలి. వారిమీద చర్య తీసుకోవాలి. ఇలాంటి చర్య ఖచ్చితంగా

రాబోయే రోజులలో చిరస్థాయిగా నిలబడే విధంగా ఉండాలని కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికారపక్షసభ్యులు శ్రీ చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి మాట్లాడడానికి అవకాశం ఇమ్మని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఒక్కనిమిషం భాస్కర్‌రెడ్డిగారూ. సీదిరి అప్పలరాజు గారూ, మీరు మాట్లాడండి

డా. సీదిరి అప్పలరాజు (DR. SEEDIRI APPALARAJU)(పలాస): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు చాలా ఆవేదనతో, చాతా బాధతో నేను మాట్లాడుతున్నాను. ఈ సభలో సభా నాయకుడు అయిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి తీవ్రమైన అన్యాయం జరిగింది. సభలోకి మార్షల్స్ వచ్చి వాళ్లను నిలువరించే ప్రయత్నం చేశారు. వాళ్లు గొడవ చేసి బయటికి వెళ్లిపోయారు. ఇంతటితో అయిపోయిందా? ఇది మాకు సరిపోదు. నిజంగా ఇది మాకు సరిపోదు. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన సభలోని పరిస్థితిని మనం ఒకసారి గుర్తు చేసుకోవాలి. ఇదే శాసనసభ ఆరోజు శ్రీమతి రోజా గారిని ఒక సంవత్సరం పాటు సస్పెండ్ చేసింది. అప్పుడు జరిగిన పరిణామాలు ఏమిటి అంటే రోజా గారు చంద్రబాబునాయుడు గారిని '***' అన్నారని ఒక సంవత్సరం సస్పెండ్ చేశారు. అందులో తప్పు ఏమి ఉంది అని నేను ఈరోజు అడుగుతున్నాను. చంద్రబాబునాయుడు అంటే సిబిఎన్ అని అంటున్నారు. 'సిబిఎన్' అంటే చంద్రబాబునాయుడే కదా! 'కాల్‌మనీ సీఎం' అంటే ***. అందులో తప్పు ఏమి ఉంది? మాలాంటి గ్రామాలలో చాలామందికి ఆ పేర్లు ఉన్నాయి. కాముడు, కామయ్య, కామేశ్వరరావు, కామరాజు అని అందులో తప్పు ఏమి ఉంది? దానికి ఒక సంవత్సరం సస్పెండ్ చేశారు. ఇలాంటి ఈ సభలో మా ముఖ్యమంత్రి గారి మీద అనుచితమైన వ్యాఖ్యలు చేస్తే తీవ్రమైన చర్యలు తీసుకోవలసిన అవసరాన్ని శాసనసభ వ్యవహారాల మంత్రిగారికి, సభాధ్యక్షులుగా మీకు ఒకసారి గుర్తు చేస్తున్నాను. అధ్యక్షా మేము కుర్రవాళ్లం. నేర్చుకోవలసినటువంటి వాళ్లం. మాకు ఆవేశాలు ఉంటాయి. సభలో ఉంటే మేము కొద్దిగా కంట్రోల్‌లో ఉంటాం కానీ బయటికి వెళితే మా ఆవేశాలు కంట్రోల్ చేయడానికి వీలు పడదు. మీరు ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించాలి. వాళ్లు మాట్లాడిన మాటలు మేము మర్చిపోలేకపోతున్నాం. చేయెత్తి మీకు చూపించడం, పోడియం వద్దనే మా ముఖ్యమంత్రిగారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మాకు చాలా తీవ్రమైనటువంటి ఆవేదనను కలిగిస్తోంది. మీరు దీనిమీద స్పందించాలని కోరుతున్నాను. ధన్యవాదాలు.

*** Expunged as ordered by the Chair

శ్రీ దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి (SRI DUDDUKUNTA SRIDHAR REDDY)(పుట్టపర్తి): ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు రాష్ట్రంలో రైతులకు సంబంధించి మొదలుపెట్టే ముందు మనందరి పెద్దాయన ఈ రాష్ట్రానికి పెద్ద దిక్కుగా ఉండి మన మధ్య నుంచి వెళ్లిపోయిన డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారిని మొట్టమొదటగా గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. రాష్ట్రం పూర్తిగా వెనుకబడిపోయి, కరవుకాటకాలతో అల్లాడుతున్నప్పుడు రాజశేఖర్‌రెడ్డిగారు 2003వ సంవత్సరంలో చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకూ పాదయాత్ర చేస్తూ రైతులందరికీ నేను ఉన్నాను, మీరు ఎవరు భయపడవద్దండీ ఖచ్చితంగా మంచి రోజులు వస్తున్నాయి అని ధైర్యాన్ని నూరిపోసి 2004లో అధికారంలోకి వచ్చిన తరవాత ఈ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తూ, రాష్ట్రంలో రైతుల కోసం పెద్దయెత్తున ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టిన రాజశేఖర్‌రెడ్డిగారికి మొట్టమొదటగా ప్రత్యేకంగా ఈ సభా వేదిక నుంచి నేను ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే మా రాయలసీమ ప్రాంతం పూర్తిగా వెనుకబడిన ప్రాంతం.

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు(SRI T.J.R. SUDHAKAR BABU) (సంతనూతలపాడు): (మైకు లేకుండా) అధ్యక్షా, రైతుభరోసాపై చర్చ సాగిద్దురుగానీ, రాజ్యాంగపరమైన అత్యున్నత స్థానానికి అగౌరవం జరిగినది. దానిపై ఈ నిండు సభలో మేము స్ఫురణకు తెచ్చుకుంటున్నాం. దానిగురించి మీరు ఖడించకుండా దయచేసి ఈ చట్టసభను అవమానపరచవద్దు. 151ఎమ్మెల్యేలతో ఒక నాయుకుడు.

(మైకు కనెక్ట్ చేయబడింది)

ఒక అఖండమైన విజయాన్ని సాధించారు. ప్రపంచంలో ఏ రాజకీయ నాయకుడికి దక్కనంత విజయం మా నాయకుడికి దక్కింది. మా నాయకుడి ఆధ్వర్యంలో ఈ సభలో సభాపతిగా ఉన్న మీ మీదకు పదేపదే వ్యక్తిగత దాడులు చేసే కార్యక్రమం జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్టు వాళ్లు ఉన్నది 23మందే. మేము 151 మంది ఉన్నాము. ప్రతీ సభలో ఎందుకో వారు వ్యక్తిగతంగా మీ మీదకు వచ్చి, చంద్రబాబునాయుడు గారి వైఖరి అయితే నువ్వు రా, నువ్వు రా అని మిమ్మల్ని ఏకవచనంతో సంబోధించారు. Who are you అని చెప్పి అడిగారు. నీకు ఏ అధికారాలు ఉన్నాయని పదేపదే మిమ్మల్ని ఏకవచనంతో మిమ్మల్నే అడుగుతున్నారు. ఈరోజున మీ ఛైర్ పక్కన నిలబడి ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధి అయిన గౌరవ ముఖ్యమంత్రి గారిని, ఈ రాష్ట్ర ప్రజలు ఒక దేవుడిగా కొలుస్తున్న వ్యక్తికి ఒక చిన్న అవమానం జరిగినా, వారి వైపు ఒక వేలు ఎత్తి చూపించినా, ఈ రాష్ట్రంలోని అత్యధిక జనాభా, వారిని ఎనుకొన్న జనాభా హృదయాలు వేదన పడతాయి. ఎమ్మెల్యేగా గెలిచి ఈ చట్టసభలోకి వచ్చిన మేము వారి మీద మాటల పరంపర జరుగుతున్నప్పుడు, వారిని పదేపదే అవమానపరుస్తున్నప్పుడు ఈ చట్టసభలో ఉండడం కూడా వ్యర్థమని మేము భావిస్తున్నాం. దయచేసి మీరు ఈ సభలో దీనిని తీర్మానించాల్సిందే. పదేపదే ఆ పోడియం మీదకు వచ్చి

గౌరవముఖ్యమంత్రిగారిని వ్యక్తిగతమైన దూషణలు చెయ్యడాన్ని మీరు ఖండించకుండా ఈ సభను కొనసాగించడం అంటే మమ్మల్నందరినీ అవమానపరచడమే. దయచేసి దీనిమీద చర్చించాలి. పదేపదే స్పీకర్‌గారి మీద దాడులు చేయడం, ఇంగ్లీష్ మీడియం స్కూళ్లకు సంబంధించి, అమ్మఒడికి సంబంధించి, నాడు-నేడుకు సంబంధించి, ఈరోజు రైతు భరోసాకు సంబంధించి అన్నీ కూడా ప్రజలకు సంబంధించిన సమస్యలే. అన్ని ప్రజలకు లబ్ధి చేకూర్చే కార్యక్రమాలు జరుగుతుంటే వాళ్లు కేవలం అమరావతి అనే చిన్న పదాన్ని పట్టుకుని నిన్న రైతులను మోసం చేశారు. ఆ అమాయక రైతుల 33,000 ఎకరాలు దోచుకుని తిని ఈరోజు దానిని కప్పిపుచ్చుకునే దానికి జరుగుతున్న ఈ డ్రామాలో మళ్లీ వీళ్లను మావైపుకు తిప్పి గౌరవ ముఖ్యమంత్రిగారిని వ్యక్తిగతంగా దూషించే ఈ సభలో మీరు చర్చకు అనుమతించకపోతే మా మనోభావాలు దెబ్బతింటాయి. మేము బాధపడతాం. మేం నియోజకవర్గాలలోకి వెళ్లి తిరగలేం. మమ్మల్ని ఎన్నుకొన్న ప్రజలు మా ముఖాలు చూసో, మా రంగువంగులు చూసో, లేకపోతే మా వెనుక ఉన్న చరిత్రను చూసో ఓట్లు వేయలేదు. కేవలం మేం గెలిచింది, ఈ చట్టసభలోకి వచ్చింది డా.రాజశేఖర్‌రెడ్డిగారి కుమారుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారి వల్ల.

(అధికారపక్షపార్టీ సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఆయన వల్లనే ఇక్కడికి వచ్చాం. ఆయనకే అవమానం జరిగినప్పుడు ఆయన మీద మాట పడితే ఈ సభ ఊరుకోదని మీరు సంకేతాలు పంపాలి. వాళ్లు పదేపదే ముఖ్యమంత్రిగారిని వ్యక్తిగతంగా దూషిస్తున్నారు. సోషల్ మీడియాలో మీరు చూశారో, లేదో యూట్యూబ్‌లో చూస్తే మా గుండెలు రంపపు కోతలకు గురవుతున్నాయి. "పనికిమాలిన వాళ్లు, దేనికి కొరగాని వాళ్లు, ఊరు ఏమిటో తెలియని వాళ్లు, బజారు వాళ్లతో బజారులో తిరిగిన వాళ్లు" అని గౌరవ ముఖ్యమంత్రిగారిని అవమానపరుస్తున్నారు. ఇది అంతా కూడా తెలుగుదేశంపార్టీ పెయిడ్ ఆర్టిస్ట్‌లతో సోషల్ మీడియాలో జరుగుతున్న కుట్రను ఖండించాలి. ఇది ఒక్కరోజుతో జరుగుతున్నది కాదు. ఇది పదేపదే జరుగుతోంది. వాళ్లకి ఉన్న మీడియా ద్వారా, వారికి ఉన్న మీడియా శక్తిసామర్థ్యాల ద్వారా, వాళ్లకి ఉన్న సోషల్ మీడియా పెయిడ్ ఆర్టిస్ట్‌ల ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని అవమానపరుస్తున్నారు. దయచేసి మీరు దీనిని ఖండించాలి. ఇలాంటి వాయిస్‌లు బయటికి వెళ్లకూడదు. గౌరవ ముఖ్యమంత్రిగారిని మీ చెవులో పడేటట్టు పదినిమిషాలు పాటు నినాదాలు చేస్తూ అవమానపరచారు. మా గుండెలు రగిలిపోయాయి. మేము ఈరోజు శాసనసభలో కాకుండా బయట ఉండి ఉంటే పరిస్థితి వేరే విధంగా ఉండేదని సవినయంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మీకు అవమానం జరిగినా, గౌరవ ముఖ్యమంత్రిగారికి అవమానం జరిగినా ఈ చట్ట సభకు విలువ ఉండదు. దాని మీద చర్చ జరిపించమని వేడుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI)(చోడవరం): అధ్యక్షా ఈ శాసనసభలో అత్యున్నతమైనటువంటి స్థానం సభా నాయకులు అయిన ముఖ్యమంత్రిగారి స్థానం, అలాగే స్పీకర్‌గా

మీ స్థానం. కేవలం నిండా పదిమంది లేని వాళ్లు ***గా వ్యవహరించి అక్కడ మిమ్మల్ని, ఒకపక్క ముఖ్యమంత్రిగారిని వ్యక్తిగతమైన దూషణలతో మాట్లాడుతున్నారు. నిజంగా నాకు సాధారణంగా కోపం రాదు.

ఉ.11.10

కానీ వారు చేసిన రగడ చూసిన తరవాత మా పొగరేమిటో చూపించే కార్యక్రమం చేద్దామనుకున్నాం గానీ మీరు మమ్మల్ని నిలువరించారు. సభా సంప్రదాయాలు తెలిసిన వ్యక్తిగా అధ్యక్షస్థానంలో మీరు నియంత్రిస్తున్నారు. శ్రీకాంత్‌రెడ్డిగారు, రాజా, నాయుడు తదితరులు వచ్చినపుడు అడ్డుకోకుంటే మా తడాఖా చూపించేవారం. నేను నాలుగు సార్లు పోటీచేసి రెండుసార్లు శాసనసభ్యునిగా గెలిచిన నాకు సభా సంప్రదాయాలు తెలుసు. ముఖ్యమంత్రిగారి మీద, మీమీద ఉన్న గౌరవంతో ఒక అడుగు వెనక్కు వేశాం. రంగా హత్యకేసులో ఐదో నిందితుడిగా ఉన్నవాడు మీపక్కకు వచ్చి మీసాలు దువ్వుతుంటే మరొకడు గడ్డం పెంచుకొని అడ్డంగా నిలబడ్డాడు. శిఖండి మాదిరిగా ఒక దళిత సోదరుడిని ముందుకు పెట్టి ఒక మహిళను వెనుకపెట్టి వారిష్టం వచ్చినట్లు వారు చేసిన విన్యాసం చూస్తే కడుపు రగలిపోతుంది. వారు అధికారంలో ఉన్న గత అయిదు సంవత్సరాలలో వారు చేసిన ఆగడాలు చూసినపుడు ఇలాంటి శాసనసభలో సభ్యునిగా ఉండకపోవడం కూడా మంచిదనిపించింది. వారు సంప్రదాయలన్నీ మరచిపోయారనిపించింది. కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లో బ్రహ్మాండమైన కార్యక్రమాలు చేస్తూ ముందుకుపోవడంవలన, వారికి అవకాశం ఇవ్వవలసిన అవసరం లేకపోయినా గౌరవ ముఖ్యమంత్రిగారు వారికి అవకాశం ఇవ్వాలని చెప్పడంతో వారికి మాట్లాడే భాగ్యం కలిగించినపుడు వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే, చట్టాలను తూట్లు పొడుస్తుంటే ఈ సభలో గౌరవ ముఖ్యమంత్రిగారి ఆశీర్వచనాలతో గెలిచిన 151మంది శాసనసభ్యులు ప్రజలందరికీ మేలు చేయాలని చూస్తుంటే ఈరోజు మమ్మల్ని అగౌరవపరచే కార్యక్రమం ఈ సభలో జరిగింది. భావితరాలకు మంచి సందేశం ఇచ్చేలా ఇలా వ్యవహరించిన వారిపై మీరు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మీరు అలా చర్యలు తీసుకోకపోతే శాసనసభను అగౌరవపరచినవారవుతారు. ఆ పార్టీ నుంచి గూండాలుగా ఉన్నటువంటివారు చట్టసభలలోకి వచ్చారు. ఒకోపక్క మా ఉత్తరాంధ్రకు రాజధాని వస్తుంటే ఆ ప్రాంతం నుంచి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనవారు అక్కడ రాజధాని రాకూడదనే ఉద్దేశంతో ఈరోజు శాసనసభనే అగౌరవపరచే విధంగా చేసిన కార్యక్రమాన్ని పూర్తిగా ఖండిస్తున్నాం. కావున వారిపై తక్షణమే చర్యలు తీసుకొని మంచి నిర్ణయం, ఆదేశాలు ఇచ్చినచో భావితరాలకు మంచి సూచనలు అందించినవారవుతారు. వారిపై చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రాజా(SRI JAKKAMPUDI RAJA)(రాజానగరం): అధ్యక్షా, ఇంతకు ముందు సభలో జరిగిన సంఘటన చూస్తే మా రక్తం మరిగిపోతున్నది. కేవలం నోటిలోనుంచి వస్తున్న

*** Expunged as ordered by the Chair

మాటలు కాదు, కడుపులోనుంచి వస్తున్న మాటలు. గడచిన అయిదు సంవత్సరాలు ప్రతి నియోజకవర్గంలో ఇసుకలో, ప్రాజెక్టులలో, మద్యంతోబాటు అన్ని రకాలుగా కోటానుకోట్ల రూపాయలు ***ల్లాగా, *** ల్లాగా పడి తిని వారు ఇవాళ మాట్లాడిన మాటలు చూస్తుంటే మాకు కడుపు మండిపోతున్నది. ముఖ్యమంత్రిగారిని పట్టుకొని వ్యక్తిగతంగా దూషించడంతోబాటు పోడియం పైకి వచ్చి మీతో వాగ్వాదానికి దిగుతున్నారు. శుక్రవారం, శుక్రవారం మా నాయకుడు కోర్టుకు వెళుతున్నారని అంటున్నారు. అవును, ప్రతి శుక్రవారం మా నాయకుడు కోర్టుకు వెళ్తున్నాడు కాబట్టే మా నాయకుడికి 151 సీట్లు వచ్చాయి. శుక్రవారం కోర్టుకు ఎందుకెళ్తున్నారో ప్రజలు ఆలోచించారు. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్‌లాంటి పలు సంక్షేమ పథకాలు పెట్టి ప్రజలలో సుస్థిరమైన స్థానం సంపాదించుకున్నారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ, చంద్రబాబునాయుడుగారి తెలుగుదేశం పార్టీ కుట్రలు పన్ని జగన్మోహన్‌రెడ్డిగారి మీద కేసులు పెట్టడం, జైలుకు పంపించడం, ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్లేలా చేశారు. వారి పనిని చూసే జగన్మోహన్‌రెడ్డిగారికి 151 సీట్లు ఇచ్చి అధికారం ప్రజలు అప్పగించి ఈ స్థానంలో కూర్చోపెట్టారు. వారు మాట్లాడిన మాటలు వింటే కడుపు రగలిపోతున్నది. ఇందాక సోదరులు సుధాకర్‌బాబు చెప్పినట్లు ఇది శాసనసభ కాకపోతే కథ వేరేలాగా ఉండేది. ఈ విషయాన్ని మీరు సీరియస్‌గా తీసుకొని వారిపై తక్షణం చర్యలు తీసుకోకపోతే కచ్చితంగా బయట మాత్రం పర్యవసానాలు వేరేగా ఉంటాయి. సభ, సభా సంప్రదాయలు, బిజినెస్ రూల్స్ మాకు తెలియవు కానీ మాకు కడుపు మండిపోతున్నది కాబట్టి మీరు సీరియస్‌గా చర్యలు తీసుకోవాలి. మాకు మామూలుగా లేదు. వారు మాట్లాడిన మాటలు విన్నప్పుడు మాకు కడుపు మండిపోతున్నది. రోజూ ఇదే విధంగా వారు చేస్తున్నారు. సభలో చేయవలసిన పనులు చేయకుండా వారు చేస్తున్న పనులేమిటి? కాబట్టి దీనిమీద ఇతరత్రా చర్చించడం కాకుండా వెంటనే వారిమీద తగిన చర్యలు తీసుకున్నాకనే ఇతర బిజినెస్ తీసుకోవాలని కోరుతున్నాను.

డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి (DR.GOPIREDDY SRINIVASA REDDY) (నరసరావుపేట): అధ్యక్షా, గత శాసనసభలో కూడా మాలో చాలామందిమి సభ్యులుగా ఉన్నాం. కానీ పోడియంపైకి వెళ్లి అక్కడనుంచి సభ్యులు మాట్లాడుతూ అక్కడ నుంచి క్రాస్ టాకింగ్ చేయడం గతంలో ఎపుడూ జరగలేదు. ఇక్కడే కాదు ఏ సభలోనూ లేదు. అక్కడనుంచి సభానాయకుడిని కామెంట్ చేయడం చాలా దురదృష్టకరం. సభలో ఒక్క మంత్రిగారు కూడా లేరని మాట్లాడుతున్నప్పుడే మంత్రి కన్నబాబుగారు సభలోకి వస్తున్నారు. ఒక్కడు వస్తున్నారని పైనుంచి మాట్లాడుతున్నారు. సభానాయకుడనే గౌరవం లేకుండా, మంత్రిగారు అనే గౌరవం లేకుండా, సభాపతి అన్నా గౌరవం లేకుండా మీపక్కన నిలుచుని మాట్లాడుతున్నారు. మనకు సభలో ఉన్న మైకులు పక్కన మాట్లాడుతున్న మాటలు కూడా లాగుతున్నాయి. ఆవిధంగా మీ మైకును వాడుకుని అక్కడనుంచి క్రాస్ టాకింగ్ చేయడం, సభ్యులేదైనా

*** Expunged as ordered by the Chair

మాట్లాడితే అక్కడనుంచి క్రాస్ టాకింగ్ చేయడం గతంలో ఈ సభలో ఎపుడూ చూడలేదు. వారు నిరసన తెలియజేయవచ్చు, మాట్లాడవచ్చు కానీ ఈవిధంగా మీ పోడియం పైకివచ్చి మీ మైకును ఉపయోగించుకొని క్రాస్ టాకింగ్ చేయడం ఈ సభలో చాలా అభ్యంతరకరం. సభానాయకుడిని కామెంట్ చేయడం ఎపుడూ చూడలేదు. ఈ విషయంలో కఠినమైన చర్యలు తీసుకొనేందుకు ఈ సభలో తీర్మానం చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ బియ్యపు మధుసూదన్‌రెడ్డి(SRI BIYYAPU MADHUSUDHAN REDDY) (శ్రీకాళహస్తి): అధ్యక్షా, నమస్కారం. నేను సభకు రావడం ఆలస్యమైనది. ఇక్కడ వాతావరణం చూస్తుంటే ఏమి జరిగిందో నాకు తెలియదు, మా సభ్యులందరూ బాధపడుతున్నారు. మామూలుగా నవ్వుతూ ఉండే సభ్యులు ఏదో ఒక ఫీలింగ్‌లో ఉన్నారు. ఏమైందని మా సభ్యులను అడిగితే, పాత రోజులలో బోరుల దగ్గర ఆడవారు బిందెలతో గలాటా అవుతుంది కదా అన్నారు. ప్రతిరోజూ ఆడవారిలాగా పైకి వస్తారు, అక్కడ ఒక స్పీకర్ ఉన్నారా, నలుగురు స్పీకర్లు ఉన్నారా అని మాకు సందేహం కలుగుతున్నది. వారి నాయకుడు చంద్రబాబునాయుడుగారు ఎవరు ఎంతదూరం వెళ్తున్నారు, ఎంత బాగా అరిస్తే వారికి అన్ని ఎక్కువ మార్కులు సాయంత్రం వేస్తున్నట్లు ఉంది. వారు అక్కడనుంచి మమ్మల్ని రచ్చకు పిలుస్తున్నారు. శాసనసభ అంటే దేవాలయం. వారు అధికారంలో ఉన్నప్పుడు మా పార్టీ శాసనసభ్యులను తిట్టారు. ఇపుడు ప్రజల ప్రభుత్వం వచ్చింది. మమ్మల్ని ప్రతిపక్ష నాయకులు తిడుతుంటే మేం తిడతామంటే మా నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు తిట్టవద్దని చెబుతారు. వారు చేసినట్లు మనం చేసినచో *** ఉన్న తేడా ఉంటుందని చెబుతారు. గుర్రానికి అనవచ్చు. వారిని ***తో పోల్చవచ్చు. వారిని అన్నింటితో పోల్చలేం కాబట్టి కొన్నింటితోనే పోల్చాలి. జగన్మోహన్‌రెడ్డిగారు ఈ సభలో ప్రభుత్వ వాణిని వినిపించడానికి లేచారు. చంద్రబాబు నాయుడుగారి కేరక్టర్ తెలుసు కాబట్టి వారికి అవకాశం ఇవ్వడంలో జగన్మోహన్‌రెడ్డిగారి తప్పు కూడా ఉంది. ఒకసారి లేచినపుడు, తరవాత లేచినపుడు కూడా పెద్దాయన చంద్రబాబునాయుడుగారు కాబట్టి మాట్లాడడానికి అవకాశం కల్పించారు. ఆయన మనస్తత్వం తెలుసు కానీ మరలా మూడోసారి కూడా అవకాశమిచ్చారు. ఆయనేమో వారి సభ్యులను రెచ్చగొట్టి పోడియంపైకి పంపిస్తున్నారు. రాత్రి తొమ్మిదిన్నర దాకా ఏడిపించారు. వారు ప్రజలవలన గెలవలేదు. పెరుక్కున్న పార్టీ అది కావున వారి ఆలోచనలు అలాగే ఉంటాయి. ఈరోజు అసెంబ్లీలో వస్తే రేపు ఏమి వస్తుంది? నేను కాసేపు నిన్న జగనన్న వెనుక కూర్చున్నాను. చంద్రబాబు నాయుడుగారు రాష్ట్రానికి మూడు లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిపోయారు కాబట్టి మేం భయపడుతున్నాం. అయినా రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలా అని కొత్త కొత్త పథకాలు వేస్తున్నారు. చంద్రబాబు నాయుడుగారికి ఒకే కొడుకు ఉన్నాడు కాబట్టి ఒకే రాజధాని అంటున్నారు. ఆయనకు ఒకే రాజధాని కావాలి, ఆయనొక్కరికే డబ్బు కావాలి. జగన్మోహన్‌రెడ్డిగారికి ఇద్దరున్నారు కాబట్టి నలుగురూ బాగుపడాలని, నాలుగు పక్కలా పెరగాలని, హైదరాబాదు లాంటి

*** Expunged as ordered by the Chair

పరిస్థితి మనకు ఎపుడూ రాకూడదని, వస్తే చాలా సమస్యలు వస్తాయని, ఇపుడు మనం అడవిలో వచ్చి ఉంటున్నాం. మనం ఈ శాసనసభకు వస్తుంటే బ్రేక్ ఇన్‌స్పెక్టర్ కనపడడు, ఆవులు, ఎనుములు వస్తుంటాయి. ఎక్కడికి తీసుకొచ్చి రాజధాని పెట్టాడో చూడండి. ఒక తండ్రికి ముగ్గురు పిల్లలు ఉంటే ముగ్గురూ సమానంగా ఎలా ఉంటారో అలా ఆలోచించి జగన్మోహనన్న రాబోయే తరాలకు వరాలిస్తున్నారు. అలాచేయడం కొందరికి ఇష్టం లేకుండా పోతున్నది. నిన్నటినుంచి చంద్రబాబు నాయుడుగారు అసలు స్పృహలో లేరు. ఆయనకు అందరూ బినామీలే. నిన్న సభలో కేశవ్‌గారు ఎంత స్పష్టంగా తప్పు చేసినా కూడా నేను కరెక్ట్ అని చెప్పుకున్నారు. అలా చెప్పడం మనవల్ల కాదు.

ఉ.11.20

అధ్యక్షా, వాళ్లకు ట్రైనింగ్ మాస్టర్ ఉన్నాడు. సత్యదూరమైన కోటకు చైర్మన్ ఆయన ఉన్నాడు. రోజు వాళ్లకు ఇదే పని. రోజూ వాళ్ల టీవీల్లో, పేపర్లలో చూపిస్తారు. వారికి ఇంకేమీ కనబడవు. రాజధాని ఒకే దగ్గర ఉండాలని చూపించారు. ప్రతీ రోజూ అబద్ధాలతో వచ్చిన గవర్నమెంటు వాళ్లది. కాబట్టి దయచేసి కచ్చితంగా స్పీకర్ గారు వాళ్ల మీద యాక్షన్ తీసుకోవాలి. మనింట్లో కుక్క దగ్గర కూర్చుంటే ఏమి చేస్తుంది? మూతి అంతా నాకుతుంది. ప్రతిపక్ష సభ్యులు రోజూ పోడియం దగ్గరకు వెళుతున్నారు. కుక్కను ఎక్కడ కట్టేయాలో అక్కడ కట్టేయాలి. అదేమాదిరిగా ఇక్కడుండే మనందరం ప్రజలచేత ఎన్నుకోబడ్డాం. ప్రజలకు ఏదో సేవ చేయాలి, వాళ్లను బాగు చేయాలనే ఉద్దేశంతో ఇక్కడకు వచ్చాము. కానీ ప్రతిపక్ష సభ్యులకు కడుపు మండుతుందంటే మండదా? జగనన్న రోజుకు ఒక స్కీము పెడుతుంటే వాళ్లకు కడుపు మండిపోతోంది. జగన్మోహన్ రెడ్డి గారు చిరస్థాయిగా 20 సంవత్సరాలు అధికారంలో ఉండిపోతారు కాబట్టి ఏదో ఒక రచ్చ చేయాలి, ప్రజల్లోకి మంచి పని తీసుకుని పోకూడదని రచ్చ చేస్తున్నారు. కాబట్టి దయచేసి మీరు వాళ్ల మీద యాక్షన్ తీసుకోవాలి. ఇంకోసారి ఈ విధంగా ప్రవర్తన చేయకుండా చూడాలని స్పీకర్ గారిని మరొకసారి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు (SRI SAMBANGI VENKATA CHINA APPALANAIDU) (బొబ్బిలి): అధ్యక్షా, ఈరోజు ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తన చూస్తుంటే ఈరోజే కాదు దాదాపుగా ఈ సెషన్ మొదలైనప్పటి నుండి కూడా వాళ్లు చాలా దారుణమైన పరిస్థితిలో ప్రవర్తిస్తున్నారు. పూర్తిగా సహనం కోల్పోయి మీపైన, గౌరవ సభా నాయకుడు ముఖ్యమంత్రి గారిపైన అనుచితమైన వ్యాఖ్యలు చేయడం సభ్య సమాజంలో రాజ్యాంగం తెలిసిన ప్రతి ఒక్కరూ కూడా తలదించుకోవలసిన పరిస్థితులున్నాయి. కాబట్టి ఈ విధానానికి స్వస్తి చెప్పాల్సిన అవసరం ఉంది. కాబట్టి తమరు దీనిని సీరియస్‌గా తీసుకుని ఈ విధమైన ప్రవర్తనకు ఇకనైనా ముగింపు చెప్పకపోతే దీనిని ఆదర్శంగా తీసుకుని ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని వ్యవస్థలు శాసనసభలోనే ఈ విధమైన పరిస్థితులు జరుగుతున్నాయి, మనం చేస్తే తప్పేమిటి అనే పరిస్థితులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకూడదు. ప్రతి ఇన్సిడెంట్‌ని కూడా సొంతం చేసుకోవాలనే మనస్తత్వం కలిగిన వ్యక్తి వాళ్ల నాయకుడు కాబట్టే ఈ విధంగా వాళ్లు

ప్రవర్తిస్తున్నారు. వాళ్లు ప్రతిదీ క్యాష్ చేసుకోవాలని చూస్తుంటారు. కాబట్టి ఒక ఇష్యూని తీసుకుని ఈ రాష్ట్ర, ప్రజల మనోగతాన్ని వాళ్ల వైపు తిప్పుకోవాలనేది వాళ్ల తాపత్రయం తప్ప మనం మంచి చేస్తున్నామా, చెడు చేస్తున్నామా అనే విషయంలో ఏ మాత్రం వాళ్లకు ఇంగిత జ్ఞానం లేదు. సభా నాయకుడి పైన గానీ, సభాపతిని గానీ చట్ట సభల్లో ఏ విధంగా గౌరవించాలని కనీస జ్ఞానం లేకుండా సీనియర్ శాసనసభ్యులు అనేది కూడా వాళ్లు మరచిపోయి ప్రవర్తిసున్నారు కాబట్టి తప్పనిసరిగా వాళ్లపై చర్యలు తీసుకుని భవిష్యత్తులో పోడియం పైకి రాకుండా చూడవలసిన బాధ్యత ఈ శాసనసభకు ఉందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ.వి.ఎస్.ఎస్.అమర్‌నాథ్ గుడివాడ(SRI A.V.S.S. AMARNATH GUDIVADA) (అనకాపల్లి): నమస్కారం అధ్యక్షా. నేను సభకు కాస్త ఆలస్యంగా రావడం జరిగింది. ఫోన్‌లో లైవ్‌లో చూస్తున్నాను. ఇంకా అక్కడున్న వాళ్లకు కొంత ఫరవాలేదు గానీ వాళ్లు లేనప్పుడు మీరు మావైపు చూస్తూ ఉండండి. ఈ మధ్యలో ఏదైనా పెద్ద గోడ లాంటిది కడితే బాగుంటుంది. వాళ్లకు ఫరవాలేదు గానీ మాకైతే వాళ్లు తిడుతున్న తిట్ల వలన మా చెవులు చాలా ఇబ్బందిపడుతున్నాయి. మీరు వారికి మైకులో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు గానీ, మైకులో మాట్లాడిస్తే ఆ తిట్లు భరించే పరిస్థితి ఎవరికీ ఉండదు. ఏమన్నా అంటే వాళ్లు మీరు 151 మంది ఉన్నారు కదా, మీరు ఏమన్నా చెల్లుతుంది, మీకేదైనా ఫరవాలేదు అని మాట్లాడుతున్నారు. 151 మంది మా బరువులు చూసో, మా శరీరాలు చూసో మమ్మల్ని గెలిపించలేదు. గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వాన్ని చూసి, రాజశేఖర్ రెడ్డి గారి ఆశయాలను ముందుకు తీసుకువెళతామని నమ్మి ఈ రాష్ట్ర ప్రజలు మాకు 151 మందికి అవకాశం ఇచ్చి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో ఇక్కడ కూర్చునే అవకాశం ఇచ్చారు. లేదంటే ఎత్తో, బరువో చూస్తే లోకేశ్‌ను తీసుకుని వచ్చి ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టేవారు. అచ్చెన్నాయుడు గారిని ఉపముఖ్యమంత్రిగా కూర్చోబెట్టేవారు. 151 మందిమి ఉన్నాము కదా మాకు నచ్చినట్లుగా మేము చేస్తున్నాము అనే అభిప్రాయంతో, ప్రజలకు ఆరకమైన అపోహ కలిగించే కార్యక్రమాలు చేస్తున్నారు.

అధ్యక్షా, మిమ్మల్ని గౌరవ ముఖ్యమంత్రి గారు స్పీకర్‌గా ఎంపిక చేసిన తరువాత ఆ రోజు మీరు స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టిన తరుణంలో చంద్రబాబు నాయుడు గారు ముందుకు రాలేదు. ఈ ప్రత్యేకమైన సమావేశం విశాఖపట్టణం కేంద్రంగా కార్యనిర్వాహక రాజధాని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్న తరుణంలో దానిని వారు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. అసలు తెలుగుదేశం పార్టీకి 1983 తరువాత ఉత్తరాంధ్ర ప్రాంతం ఏ రకంగా కొమ్ముకాసిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ప్రతీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర నుంచి ప్రజలు తెలుగుదేశం పార్టీకి అవకాశాలు ఇచ్చిన సందర్భాలు కూడా గుర్తుండి కూడా ఈరోజు ఈరకంగా ఉత్తరాంధ్ర మీద విషం కక్కుతున్న సందర్భాలను కూడా ఈ సభలో చూస్తున్నాం. తీరా దానిమీద చర్చ జరుగుతున్న తరుణంలో గానీ, నిన్న, ఈరోజు వారు చేస్తున్న చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. వాస్తవంగా మొన్న శ్రీకాకుళం వచ్చినప్పుడు ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ 151

మంది గొర్రెలట, 23 మంది పులులు అని పోల్చిన సందర్భాలను కూడా చూశాము. ఈ సందర్భంగా ఒక సినిమాలో డైలాగ్ చెబుతాను. ప్రతి కుక్కకు సింహం అవ్వాలనే కోరిక ఉంటుంది. కానీ అడవిలో గర్జించే సింహానికి వీధుల్లో మొరిగే కుక్కకు చాలా వ్యత్యాసం ఉంటుంది. కనీసం వాళ్లకు వచ్చే జన్మకైనా తెలిస్తే బాగుంటుందనేది నా అభిప్రాయం. రాష్ట్ర ప్రజలకు సింహం ఎవరో, కుక్క ఎవరో చెప్పాల్సిన అవసరం కూడా లేదని నా అభిప్రాయం. తప్పకుండా వాళ్లమీద రానున్న కాలంలో మీరు తీసుకోవలసిన చర్యలను తీసుకోకపోతే, నియమ నిబంధనలు మీరు పెట్టకపోతే ఇక్కడ కూర్చోవడం మాకు చాలా ఇబ్బందిగా ఉంది. కనీసం ఇక్కడ కేజీల్లాంటివైనా కట్టండి. వాటిల్లో వాళ్లను కూర్చోబెడదాము. బయటకు రాకుండా అందులో కూర్చోబెట్టి అందులో మాట్లాడమనండి. అక్కడైనా కూర్చుని మాట్లాడమనండి తప్ప వాళ్లను ఆ విధంగా రోడ్ల మీదకు వదిలేసి మీమీదకు వచ్చి చివరకు రేపో, ఎల్లుండో మీ ఒళ్లో కూడా కూర్చుండిపోతారు. ఆ రకమైన ఇబ్బందికరమైన పరిస్థితుల్లో అసెంబ్లీ జరుగకుండా ఈ శాసనసభ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో చేసిన చట్టాలు, తీసుకు వచ్చిన కొన్ని చారిత్రాత్మకమైన బిల్లులు నాకు తెలిసీ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఎప్పుడూ కూడా ఇలాంటి బిల్లులు ప్రవేశ పెట్టలేదు. అటువంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకున్న ఈ శాసనసభకు అటువంటి వారు రావడం దురదృష్టకరమని తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గొల్ల బాబూరావు (SRI GOLLA BABU RAO) (పాయకరావుపేట): అధ్యక్షా, నిజంగా ఈరోజు ఒక దురదృష్టకరమైన సంఘటన చూశాను. నేను మూడోసారి శాసనసభ్యుడిగా వచ్చాను. సమైక్యాంధ్ర పోరాటాల్లో అసెంబ్లీ ఏ రకంగా ఉందో చూశాను. కానీ ప్రత్యేకంగా ఈ మూడు రోజుల నుంచి జరుగుతున్న దారుణమైన సంఘటనల వెనుక అసలైన కర్త, కర్మ, క్రియ, నీచమైన బుద్ధి ఉన్నటువంటి చంద్రబాబు నాయుడు. చంద్రబాబు నాయుడు గారికి అధికారం లేకపోయినా, ధనం లేకపోయినా, లంచాలు లేకపోయినా ఒక్కరోజు కూడా ఆయన నిద్రపోడు. నిజంగా వారి భయం ఏమిటంటే మా గౌరవ ముఖ్యమంత్రి అద్భుతమైన, సాహసోపేతంగా తీసుకువచ్చిన ఈ సంక్షేమ పథకాలు చారిత్రాత్మకమైన బిల్లులు ఇవన్నీ చూసిన తరువాత వారికి, వారి పార్టీకి ఉనికి ఉండదేమోనని భయపడుతూ వారు చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రిపై, అలాగే గౌరవ స్పీకర్ గారిపైన వ్యక్తిగతమైన దూషణలు చేయడం రాజ్యాంగ వ్యవస్థకే చాలా బాధాకరమైన రోజుగా నేను భావిస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా వారు ఎట్టి పరిస్థితుల్లో కూడా పోడియం మెట్లు ఎక్కకుండా ఉండేలా ఒక తీర్మానం చేయడం, కనీసం వారు మాట్లాడే మాటలలో ఎప్పుడైనా ఇక మీదట వ్యక్తిగత దూషణలు చేస్తే తమరు కఠినమైన చర్యలు తీసుకుని ఈ సభా గౌరవాన్ని కాపాడాలి. రాజ్యాంగం ద్వారా వచ్చిన ఈ సభ, గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ స్పీకర్ వ్యవస్థలను తమరు కాపాడతారని కోరుతున్నాను. నేను ఒక విషయం అడుగుతున్నాను. ఇక్కడ 151 మంది ఎంఎల్ఏలను కోట్లాది మంది ప్రజలు ఈ పవిత్రమైన సభకు పంపించారు. గౌరవ ముఖ్యమంత్రి గారిని గానీ ఎవరైనా వ్యక్తిగత దూషణలు చేస్తున్నారు. ఇదివరకు టీవీలు తక్కువ మంది చూసేవాళ్లు.

ఉ.11.30

ఎక్కువ మంది అసలు టీవీలు చూసేవాళ్లు కాదు. కానీ ఇప్పుడు మాత్రం గౌరవ జగన్‌మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత, ఈ మూడు రోజులలో కోట్లాది మంది టీవీలను చూస్తూ గౌరవ ముఖ్యమంత్రిగారు అమలుచేస్తున్న ఈ గొప్ప పథకాల గురించి వారెంతో ఆనందంతో సంతోషిస్తున్న తరుణంలో ఇలాంటి దుర్ఘటనలు జరగడం చాలా బాధాకరం. మేము ఎలా ఉన్నా మా గ్రామాల్లోని ప్రజలు మాత్రం ఉడికిపోతున్నారు. రాబోయే రోజుల్లో వాళ్లకు డిపాజిట్లు కాదు కదా, వాళ్ల పార్టీ కూడా నామరూపాలు లేకుండా పోయే అవకాశం తొందర్లో ఉందని ఈ సభ ద్వారా ప్రజలందరికీ తెలియజేస్తూ తప్పనిసరిగా ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా కఠినమైన చర్యలను తీసుకోవాల్సిందిగా తమరిని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ (SRI CHELLUBOINA SRINIVASA VENUGOPALA KRISHNA) (రామచంద్రాపురం): అధ్యక్షా మేము కొత్తగా ఈ శాసనసభలో ప్రవేశించాము. ఈ సభా నాయకుడు బలహీనవర్గాలకు చెందిన తమరిని సభాధ్యక్షుడిగా కూర్చోబెట్టారు. ప్రతిరోజు ఈ సభలో నేను చాలా గర్వపడతాను. మా ప్రతినిధి అయిన సభానాయకుడు అక్కడ ఉన్నారు. బలహీన వర్గాలకు సంబంధించిన సమస్యలను అనేక సందర్భాల్లో చర్చించవచ్చు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు బడుగు బలహీనవర్గాల వారికి అండగా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నారు. వాటిని ప్రజలకు సవివరంగా ఈ సభ ద్వారా తెలియజేసే అవకాశాలు వస్తాయని ఆశిస్తున్నాము. ఈ రోజు జరిగిన ఘటన చాలా దురదృష్టకరం. మీకు ఒక అవకాశం ఇస్తున్నాను, మీరు మీ స్థానాల్లోకి వెళ్లి చర్చించమని తమరు చెప్పారు. వారి ఉద్దేశం ఏమిటి? బలహీనవర్గాలకు చెందిన వ్యక్తి సభాపతిగా ఉంటే మనం ఏం మాట్లాడినా చెల్లుతుంది. సభా నాయకుడ్ని ఉద్దేశించి – శుక్రవారం, శుక్రవారం కోర్టు – అనే పదం ఈ సభలో ఏదైతే వాడారో పుట్టిన బిడ్డ నుంచి ముదుసలి వరకు ఐదు కోట్ల మంది ఆంధ్ర ప్రజలు ఆరాధ్య దైవంగా భావిస్తూ మమ్మల్ని రక్షించడానికి మా బిడ్డ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నాడని కొనియాడుతున్న తరుణంలో ఆయన్ని టార్గెట్ చేసి మాట్లాడటం, ఇరిటేట్ చేయడం, వాళ్లకు నోళ్లున్నాయని, పెద్దపెద్ద ఆకారాలు స్వరూపాలున్నాయని, కేకలేయడం, అనుభవమని ఉపయోగించుకోవడం ఈ సభా సంప్రదాయాలను పూర్తిగా తుంగలో తొక్కుతున్న పరిస్థితుల్లో ఇవాళ మా సోదరుడు సుధాకర్‌బాబు చర్చకు దారి తీశాడు. ఇటువంటి సంప్రదాయాలను కొనసాగించడానికా మనం ఈ సభలోకొచ్చాం. వాళ్లకు తగిన గుణపాఠం చెప్పే శక్తి ఈ సభకు ఉంది. మీరు ఖచ్చితంగా వారి పై చర్యలు తీసుకోవాలి. అధ్యక్షా వారు మాట్లాడారు వెళ్లిపోతారు, వస్తారు. వాళ్లకి ఒక సంప్రదాయమనేది లేదు. ఏదో విధంగా ప్రజల్ని మభ్యపెట్టి ఇంత కాలం పబ్బం గడుపుకున్నారు. ఈ రాష్ట్ర ఖజానాను, రాష్ట్ర ప్రజల ఆస్తులను దోచుకుని కోట్లు సంపాదించారు. ఇప్పుడే మా సోదరుడు రాజా చెప్పాడు. రక్తం ఉడికిపోతోంది. ఏమిటి అధ్యక్షా ఈ దారుణం? అధికారం ఇస్తే వారి ఇష్టానుసారంగా ఈ రాష్ట్రాన్ని దోచుకున్నారు. ఇప్పుడు ప్రజలు ఒక తీర్పునిచ్చారు. వారి దోపిడీ

విధానాన్ని మేము అడ్డుకట్ట వేస్తాం, మమ్మల్ని రక్షించే నాయకుడు, మా గురించి ఆలోచించే మనసున్న మహరాజు జగన్‌మోహన్‌రెడ్డి గారిని ముఖ్యమంత్రిని చేస్తే ఏమిటి అధ్యక్షా వీళ్లు చేసేది? ఇవాళ ఈ ప్రజలకు చేరువైన పథకాలను అడ్డుకోవడమే వాళ్ల లక్ష్యమా? వాళ్లు చేసిన తప్పిదాలను శాసనసభలో సాక్ష్యాధారాలతోసహా నిరూపిస్తుంటే, బయటకుపోయి మళ్లా వచ్చి, వాళ్లకు కావాల్సిన తీరులో ప్రవర్తిస్తే ఈ సభ చూస్తూ ఊరుకోవడానికి వీల్లేదు. దీని పైన మీకున్న విశేషాధికారాలను ఉపయోగించి ఈ సభ ఆమోదంతో, ఈ తరహాలో ఎవరు ప్రవర్తించినా, ఈ సభను ఎవరు అవమానపరచినా, సభానాయకుడ్ని గానీ, సభాపతిని గానీ ఎవరు అవమానించినా వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందే. ఇది నా మనోగతం, ఎంతో ఆవేదనతో ఈ మాటలు మాట్లాడుతున్నాను. రైతుల పట్ల ఏ మాత్రం గౌరవం లేకుండా ఇవాళ అమరావతిని తీసుకొచ్చారు. మూడు పంటలు పండే భూములను పాడు చేశారు. ఆ రోజు వ్యవసాయం దండగ అన్నారు. రాజశేఖరరెడ్డిగారు ఉచితంగా విద్యుత్‌ను ఇస్తానన్న సమయంలో తీగల పైన బట్టలు ఆరేసుకోవాలని హేళన చేశారు. జలయజ్ఞం అంటే ధనయజ్ఞం అన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు భరోసాను ఇచ్చే నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి గారు ఈ సభ నుంచి ఏమి చెబుతారా అని ఆలోచిస్తున్న తరుణంలో వారు ప్రవర్తించిన తీరు అత్యంత బాధాకరం. మేమందరం వైఎస్ఆర్ కుటుంబ సభ్యులం. వైఎస్ఆర్ కుటుంబం గురించి ఈ రాష్ట్రంలో ఎవరు మాట్లాడినా సహించేది లేదని, మేమందరం ఘంటాపథంగా చెప్పగలం. ఇది సభ కాబట్టి తమరు కుర్చోమంటే కూర్చుంటున్నాం. మా సభానాయకుడు వెనక్కు వెళ్లమంటే వచ్చాం. కానీ వాళ్లు ప్రవర్తించిన తీరు, మాట్లాడిన మాటల విషయంలో ఈ సభ చాలా తీవ్రంగా ఖండిస్తూ మీరు కఠినమైన చర్యలను వారి పైన తీసుకోవాల్సిందిగా కోరుతూ, అమలు చేయమని తమరికి నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి (SRI ALLA RAMAKRISHNA REDDY) (మంగళగిరి): ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు శాసనసభలో జరిగిన ఈ సంఘటనలు చాలా దురదృష్టకరం. ఎందుకంటే ఇవాళ ఉదయం అందరం గమనించాం. తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు ఏదన్నా మిమ్మల్ని అడగాలంటే వాళ్ల స్థానాల్లో నిలబడి, వాళ్లు వాళ్ల స్థానం నుంచి అడిగి మీ పర్మిషన్ తీసుకుని వాళ్ల వాదనను వినిపించడమనేది సంప్రదాయం. అలాంటిది చేయకుండా డైరెక్ట్‌గా వెల్‌లోకి వచ్చి, వెల్ నుంచి పోడియం పైకొచ్చి మీ ప్రక్కన నిలబడి వాళ్లు ఏం అడుగుతున్నారో, ఏం చెప్పదల్చుకున్నారో కనీసం ఎవరికీ అర్థం కావడం లేదు. రెండో వైపు ఈరోజు రైతుల సంక్షేమం కోసం, వైఎస్ఆర్ రైతు కేంద్రాలను ఏర్పాటు చేస్తూ వాటి ఆవశ్యకతను వివరించే ప్రయత్నం గౌరవ సభ్యులందరూ చేస్తుంటే, ఇవాళ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు ప్రవర్తించిన తీరును అందరూ ఖండించాల్సిందే. ఎందుకంటే శాసనసభలో మేమందరం అడుగుపెట్టి ప్రమాణస్వీకారం చేసిన రోజున మీరు మాకొక బ్యాగ్ ఇచ్చారు. ఆ బ్యాగ్‌లో మాకు రూల్స్ బుక్ ఇచ్చారు. ఆ రూల్స్ బుక్‌లో 368 రూల్స్ ఉన్నాయి. ఈ 368 రూల్స్‌లో ప్రతి ఒక్క రూలు కూడా ఏదో ఒక రకంగా శాసనసభ్యుల హక్కులను కాపాడటానికో, లేదా మా

ప్రవర్తన గురించో లేదా ఈ రాష్ట్ర ప్రజల మేలు కోసం మేము శాసనసభను వేదికగా చేసుకుని చర్చించాల్సిన విషయాల గురించో ఈ రూల్స్‌లో చాలా స్పష్టంగా పేర్కొన్నారు. అంతేకాదు నేను కూడా గతంలో 2014 నుంచి 2019 వరకు శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు, హైదరాబాద్‌లో శాసనసభను నిర్వహించినప్పుడు మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిగారు మాకందరికీ చెప్పిన సంగతి ఏమంటే, లైబ్రరీకి వెళ్లండి, పుస్తకాలను చదివి మీరు తెలుసుకోండని మాకందరికీ చెప్పారు. ప్రత్యేకంగా హైదరాబాద్‌లో చాలా పెద్ద లైబ్రరీ ఉంది. మా విధివిధానాలను తెలుసుకోవడానికి మేమందరం వెళ్లి పుస్తకాలను చదువుకుని తెలుసుకున్నాము. ఆ రోజున నేను కూడా అక్కడ కానివ్వండి, ఇక్కడ కానివ్వండి పోడియం ఎక్కిన సంఘటనలున్నాయి. కానీ నేను గానీ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులు గానీ అతి తక్కువ సమయాల్లోనే మేము పోడియం మీదకు ఎక్కాము. కానీ ఆ పోడియం ఎక్కడానికి దారి తీసిన సంఘటనలు ఏమంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆ రోజున 67 మంది శాసనసభ్యులం గెలిస్తే, ఆ 67 మంది శాసనసభ్యుల తరఫున ప్రధాన ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిగారికి కేటాయించాల్సిన సమయాన్ని చంద్రబాబు నాయుడుగారు ఇవ్వడం లేదు. ఆ రోజున సాక్షాత్తు స్పీకర్ గారికి చంద్రబాబు నాయుడు గారు ఆదేశాలిచ్చిన సంగతి మనందరికీ తెలిసిందే. శాసనసభకు అధ్యక్షులు స్పీకర్‌గారు, సభానాయకుడు ముఖ్యమంత్రిగారు. అలాంటిది ముఖ్యమంత్రిగారే శాసనసభా అధ్యక్షుణ్ని నియంత్రిస్తూ చంద్రబాబు నాయుడు గారు అప్పటి గౌరవ ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి గారిని గొంతు నొక్కినప్పుడు ఆయన 67 మంది శాసనసభ్యుల బలం ఉండి కూడా ఆయనకు మైక్ పర్మిషన్ ఇవ్వనప్పుడు నేను పోడియం ఎక్కడం జరిగింది.

ఉ.11.40

కానీ ఎప్పుడైతే మాకు స్పీకర్ గారు ఆదేశాలిచ్చారో అప్పుడే మేం తిరిగి పోడియం దిగి వెళ్లిపోయాం తప్ప ఇంత అన్యాయంగా, దారుణంగా ఈరోజున తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రవర్తించినట్టుగా మేము ఎప్పుడూ ప్రవర్తించలేదు. ఇంకొక సంఘటనలో కూడా నా ప్రమేయం ఉంది. ఆరోజుల్లో స్పీకర్ గారి మైక్‌ను కూడా నేను లాగడం జరిగింది. అది తప్పే. నేను ఒప్పుకున్నాను. దాని మీద ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ నన్ను పిలిచి అడిగినప్పుడు ఆ కమిటీ ముందు నేను చెప్పుకున్నాను. నేను స్పీకర్ గారి మైక్ లాగింది తప్పు కానీ ఏ పరిస్థితుల్లో ఆనాడు నేను మైక్ లాగాల్సి వచ్చిందో కూడా నేను వివరణ ఇస్తానని చెబుతూ ప్రత్యేక హోదా కోసం చంద్రబాబు నాయుడు గారు రెండు సార్లు శాసనసభ సాక్షిగా ఆయన ఏకగ్రీవ తీర్మానాలు చేయించిన సంగతి మాకందరికీ బాగా గుర్తు ఉంది. ప్రత్యేక హోదా కోసం చంద్రబాబు నాయుడు గారు తీర్మానం ప్రవేశపెడితే ఒక్క మాట కూడా మాట్లాడకుండా ఆంధ్రరాష్ట్ర హక్కులను కాపాడేందుకు ప్రత్యేక హోదా కోసం మనమందరం కూడా ఆ తీర్మానాన్ని సమర్థించాలి అని చెప్పినప్పుడు మేమందరం కూడా రెండుసార్లు ఏకగ్రీవ తీర్మానాలు సభ ద్వారా చేసి పంపిస్తే చంద్రబాబు నాయుడు గారు హఠాత్తుగా అర్ధరాత్రి ప్యాకేజీకు ఒప్పుకుని ఈ రాష్ట్ర హక్కులను, ఈ రాష్ట్రానికి వర్తించాల్సిన విధి విధానాలను తాకట్టుపెట్టి ఆయనకు

సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రత్యేక ప్యాకేజీకి ఒప్పుకుని వచ్చిన రోజున నేను పోడియం దగ్గర ఉన్న స్పీకర్ గారి మైక్ లాగడం జరిగింది. దానికి కూడా క్షమాపణ చెప్పుకున్నాం. అలాంటి సంఘటనలు జరిగినాయే తప్ప ఎప్పుడైతే శాసనసభ స్పీకర్ గారు మాకు ఆదేశాలిచ్చారో ఆ క్షణమే మేము పోడియం వదిలి మా స్థానాల్లో కూర్చోవడం జరిగింది.

అధ్యక్షా, ఇంకొకటి కూడా చెప్పుకోవాలి. హైదరాబాద్ నుంచి మనం అమరావతి నందలి వెలగపూడికి వచ్చిన తరవాత కూడా ఒక సంఘటన జరిగింది. శాసనమండలి సచివాలయంలో ఉన్న లైబ్రరీని పర్యవేక్షించే మేడం గారు కూడా ఈ సభలోనే బాక్స్‌లో కూర్చున్నారు. ఇక్కడెక్కడ లైబ్రరీ ఉంది అని నేను శాసనమండలి సచివాలయ ప్రాంగణం అంతా తిరిగి వెతుక్కున్నాను. విషయమేమిటంటే శాసనమండలి సచివాలయం నందలి ఒక చిన్న గదిలో లైబ్రరీ ఏర్పాటు చేయబడి ఉంది. చంద్రబాబు నాయుడు గారి హయాంలోనే ఈ తాత్కాలిక భవనాన్ని నిర్మించడం జరిగింది. లైబ్రరీ గదికి కనీసం కిటికీలు కూడా లేవు. నేను మేడం గారిని అడిగాను. అమ్మా, పుస్తకాలైనా ఉన్నాయా తల్లీ అంటే కనీసం 10 శాతం పుస్తకాలు కూడా ఉమ్మడి మన హైదరాబాద్‌లో ఉన్న శాసనమండలి సచివాలయం నుంచి ఇక్కడకు రాలేదంటే ఇక మేము ఏ హక్కుల గురించి తెలుసుకుంటాం, ఏ విధి విధానాల గురించి తెలుసుకుంటాం, మాకు ఏ విధి విధానాలు తెలుస్తాయని కూడా నేను ఆరోజున శాసనమండలి సచివాలయ కార్యదర్శి గారితో, మేడం గారితో మాట్లాడటం జరిగింది. ఇవాళ్టికైనా సరే శాసనసభ్యులు తెలుసుకోవాలి. వెల్ అంటే ఏమిటి, పోడియం అంటే ఏమిటనేది తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అసలుకే కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు చాలా మంది ఉన్నారు. ఆ విధంగా పోడియం పైకి పోవచ్చా, ఆ విధంగా స్పీకర్ గారిని, ఆయన చైర్‌ను సభ్యులు తాక వచ్చా అనే విషయాలన్నీ తెలుసుకోకుండా అనుచితంగా స్పీకర్ గారిని, సాక్షాత్తు గౌరవ ముఖ్యమంత్రి గారిని ఉద్దేశించి మాట్లాడటం దారుణం. మనం ఒక మాట అనేటప్పుడు మనమేమిటి అనేది కూడా తెలుసుకోవాలి. జగన్మోహన్ రెడ్డి గారి గురించి ఇవాళ వాళ్లు మాట్లాడుతున్నారు.

అధ్యక్షా, ప్రజలందరికీ తెలిసిందే. సోనియా గాంధీ గారు, చంద్రబాబు నాయుడు గారు ఇద్దరూ కుమ్మక్కై జగన్మోహన్ రెడ్డి గారిని ఆనాడు ఇబ్బందులకు గురిచేస్తే ఈ రాష్ట్ర ప్రజలందరు కూడా ఆయనకు మా జీవితాంతం అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. సోనియా గాంధీ గారు, చంద్రబాబు నాయుడు గారు ఇద్దరూ మీకు అన్యాయం చేసినా కూడా మా గుండెల్లో మీకు స్థానం ఇస్తామన్నా అని చెప్పడమే కాకుండా చేతల్లో కూడా చూపించారు. ఈరోజున మా పార్టీకి 151మంది శాసనసభ్యులను ఇచ్చారంటే ఎంత గొప్పగా జగన్మోహన్ రెడ్డి గారిని ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారో తెలుస్తోంది. ఆ విషయం గమనించుకోకుండా ఇవాళ వాళ్లు మాట్లాడుతున్నారు.

అధ్యక్షా, ఇంకొకటి కూడా చెబుతున్నాను. నేను చంద్రబాబు నాయుడు గారికి రెండు కోర్టు కేసుల్లో మూడు సార్లు నోటీస్ ఇప్పించడం జరిగింది. రెండుసార్లు గౌరవ హైకోర్టు ద్వారా, ఒకసారి గౌరవ సుప్రీమ్ కోర్టు ద్వారా నోటీస్‌లు చంద్రబాబు నాయుడు గారికి ఇప్పిస్తే, కనీసం ఇప్పటి వరకు రిప్లై రాలేదు. నాలుగైదు సంవత్సరాలైంది. కనీసం పంపిన నోటీస్‌లకు సంబంధించి కౌంటర్ కూడా దాఖలు చేయలేనటువంటి హీన స్థితిలోకి చంద్రబాబు నాయుడు గారి దిగజారిపోయి వ్యవస్థలను మేనేజ్ చేసుకుంటూ ఇవాళ ఆయన వారి పార్టీ సభ్యులతో సభలో మాట్లాడిస్తున్నాడు. ఇంకొకటి కూడా గమనించాలి. 23 కేసుల్లో ఆయన స్టేలు తెచ్చుకుని బతుకుతున్నాడు. సమాజం మరచిపోయింది కానీ మేము మరచిపోలేదు. గౌరవ సుప్రీమ్ కోర్టు ఈ మధ్యనే ఒక తీర్పు ఇచ్చింది. ఆరు మాసాలకు మించి ఏ కేసులోనైనా సరే స్టే ఉండదు, అన్ని తీసివేయాల్సిందేనని తీర్పు ఉంటే ఇంకా నేటికి కూడా వ్యవస్థలను మేనేజ్ చేసుకుని చంద్రబాబు నాయుడు గారు బతుకుతూ నిన్న, ఇవాళ వాళ్ల సభ్యులతో మాట్లాడిస్తున్నారు.

అధ్యక్షా, శాసనసభ సంవత్సరానికి ఎన్ని సార్లు జరుగుతుంది, ఎన్ని రోజులు జరుగుతుంది, గతంలో ఎన్ని రోజులు సంవత్సరానికి చంద్రబాబు నాయుడు గారి హయాంలో జరిపారు, దాంట్లో ఎన్ని గంటలు శాసనసభ సమావేశాలను నడిపించారు, అందులో ప్రధాన ప్రతిపక్ష నాయకుడికి ఎన్ని గంటల సమయం ఇచ్చాడు, ప్రధాన ప్రతిపక్షానికి ఎన్ని గంటల సమయం ఇచ్చాడనేది చూడండి. ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి గారు చంద్రబాబు నాయుడు గారికి, తెలుగుదేశం పార్టీ సభ్యులకు, జనసేన పార్టీ సభ్యుడిగా ఎంత సమయం పాటు ప్రజల సమస్యలు చర్చించడానికి మైక్ ఇస్తున్నాడనే విషయాన్ని గమనించాలి. ఇంత వెసులుబాటు ఉన్నా, ఇన్ని సౌలభ్యాలు జగన్మోహన్ రెడ్డి గారు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్ష పార్టీ సభ్యులకు కల్పించినా కూడా ప్రతిపక్ష సభ్యులు ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతూ ఆ విధంగా ప్రవర్తించడమనేది దారుణం. ఇప్పటికైనా సరే, ఇవాళ గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మీరు రూలింగ్ ఇవ్వాలి. అసలు రింగ్ అంటే ఏమిటో తెలుసుకోవాలి, వెల్ అంటే ఏమిటో తెలుసుకోవాలి, కనీసం ఏ శాసనసభ్యుడైనా సరే పోడియం దగ్గరకు రావాలంటే కూడా భయపడాలి. గత ప్రభుత్వ హయాంలో గౌరవ ఆర్థిక శాఖ మంత్రి గారు ఉండే వారు. వారు సభకు వచ్చేటప్పుడు ప్రతి సారీ Kaul and Shakdher పుస్తకాన్ని తీసుకుని వచ్చేవారు. చాలా పెద్ద సైజ్‌లో పుస్తకం ఉండేది. దాంట్లో ఉండేది చూసి మాకు చెప్పేవారు. మేము నిజంగా ఆయన గొప్ప వ్యక్తి అని అనుకునే వాళ్లం. కానీ ఆయనే ఆనాడు ఎన్.టి.రామారావు గారు కన్నీళ్లు పెట్టుకున్నా కూడా ఆయనకు కనీసం మాట్లాడేందుకు అవకాశం కూడా కల్పించలేదు. ఆరోజున ఆయనకు Kaul and Shakdher పుస్తకం గుర్తుకు రాలేదా, శాసనసభ రూల్స్ పుస్తకం గుర్తుకు రాలేదా అని మేము అడిగాం. ఇంత దారుణంగా వారి హయాంలో వారి ప్రవర్తన ఉండేది. అది ఇప్పుడు కూడా కొనసాగించడానికి వాళ్లు ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఇవాళ్టికైనా శాసనసభలో సభ్యులు ఎవరైనా వెల్‌లోకి రావాలన్నా, రింగ్ దాటి రావాలన్నా, పోడియం దగ్గరకు రావాలన్నా కూడా ఏ విధంగా అనుసరించాలనే విషయంలో మీరు విధి విధానాలను

తెలియజేయవల్సిన అవసరం ఉంది. మా అందరికీ కూడా ముందుగా మా హక్కులు, విధి విధానాలు రూల్స్ పుస్తకం ద్వారా సంక్రమించినటువంటి, ప్రజలిచ్చినటువంటి బాధ్యతను మాకు గుర్తు చేసే విధంగా దయచేసి రూలింగ్ ఇవ్వవల్సిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి (SRI KOTAMREDDY SRIDHAR REDDY) (నెల్లూరు గ్రామీణం): ధన్యవాదాలు అధ్యక్షా. గతంలో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రతిపక్షంలో ఎమ్మెల్యేగా ఉన్నాను. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎప్పుడు కావాలంటే అప్పుడు పోరాడి ఏదో ఒక విధంగా మైక్ సాదించే వాళ్లమే. మైక్ రానప్పుడు పోడియం ముందుకు వచ్చి గొంతులు పోయేటట్లు అరచి, అరచి తుదకు నిరసన తెలియజేసే వాళ్లం. అదేమి విచిత్రమో గానీ అధికార పక్ష ఎమ్మెల్యే అయిన తరవాత మాట్లాడవల్సిన సభ్యుల జాబితాలో నా పేరు వ్రాసేందుకు మా చీఫ్ విప్ గారికి చేతులు వస్తున్నట్టుగా లేదు. తొమ్మిది నెలలుగా నేను చెయ్యి ఎత్తి, ఎత్తి నొప్పి పుడుతోంది గానీ నాకు మాట్లాడే అవకాశం రావడం లేదు. ఆరేడు మంది ఎమ్మెల్యేలు మాట్లాడే ముందు నుంచి కూడా నేను చెయ్యి ఎత్తుతూనే ఉన్నాను, మాట్లాడే అవకాశం ఇవ్వడం కోసం అడుగుతూనే ఉన్నాను. ఎందుకో కారణం తెలియదు. మాట్లాడే అవకాశం రావడం లేదు. ఎట్టకేలకు మీరు స్పందించి మైక్ ఇచ్చి మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ శాసనసభలో మేం ఈనాడు ఎమ్మెల్యేలుగా ఉన్నామంటే దానికి కారణం ముగ్గురు. మొట్టమొదటి కారణం మా నాయకుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు ఆయన చేతులతో మాకు బి.ఫారం ఇస్తే మేం వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులం అయినాం. మా కోసం పార్టీ కార్యకర్తలు రేయింబవళ్లు కష్టం చేస్తే మేము ఎమ్మెల్యేలం అయినాం. నెల్లూరు రూరల్ ప్రజలు ఓటు వేస్తే ఎమ్మెల్యే అయ్యాను. మేము ఎమ్మెల్యేలుగా ఉన్నప్పుడు మాకు బి.ఫారం ఇచ్చినటువంటి మా నాయకుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారికి, మాకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు, మా కోసం పనిచేసిన పార్టీ కార్యకర్తలకు విధేయులుగా ఉండాలి, వాళ్ల మనోభావాలకు అనుగుణంగా నడుచుకోవాలి, అడుగడుగునా కూడా నెల్లూరు రూరల్ ప్రజల కోసం, పార్టీ కార్యకర్తల కోసం, అధినేత కోసం నడుచుకోవాలి. ఎందుకంటే మేము ఎమ్మెల్యేలమే కాదు, మీరు ఆ స్థానంలో స్పీకర్‌గా కూర్చున్నారంటే దానికి కారణం కూడా సభా నాయకుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి దయార్థ్ర హృదయమని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మేము గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్నప్పుడు ఇదే శాసనసభలో మా నాయకుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారిని ఆనాడు మంత్రులుగా ఉన్న అచ్చెన్నాయుడు గారు, దేవినేని ఉమామహేశ్వరరావు గారు మాట్లాడిన మాటలు రికార్డుల్లో ఉన్నాయి. మగాడివైతే, రాయలసీమ రక్తం ఉంటే, రా చూసుకుందాం, తేల్చుకుందాం అని అంటే ఆ స్థానంలో ఉండే ఆనాటి స్పీకర్ గారు

చిరునవ్వులు చిందిస్తూ ఉన్నారు, అక్కడ కూర్చున్న చంద్రబాబు నాయుడు గారు చెయ్యి చూపించి అభినందించినట్టుగా వ్యవహరించే వారు. ఒకసారి మా నాయకుడిని ఉద్దేశించి దేవినేని ఉమామహేశ్వరరావు గారు మంత్రి స్థానంలో ఉంటూ తను కూర్చున్న సీట్లో నుంచే ***, ***, *** అని హెచ్చరిస్తూ ఉంటే ఆనాటి స్పీకర్ గారికి నోరు రాలేదు, ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూడా చెయ్యి చూపించి అభినందించినట్టుగా వ్యవహరించేవారు. ఇదంతా రికార్డుల్లో నిక్షిప్తమై ఉంది. నేనేమి మభ్యపెట్టడానికి మాట్లాడటం లేదు. అదంతా కూడా మా మనస్సులో ఉంది. ఆనాడే మా సీట్లల్లో కూర్చోని, మా జగన్మోహన్ రెడ్డి గారికి మద్దతుగా ఆనాటి ముఖ్యమంత్రి గారి నియంతృత్వ పరిపాలనకు నిరసనగా గొంతులు పోయేట్టుగా అరిచాం. కానీ రికార్డుల్లోకి రాలేదు. ఆ సంఘటన నా మనస్సులో ఉండబట్టే అధికార పార్టీ ఎమ్మెల్యే అయిన తరవాత ఒకసారి మీ అనుమతితో మైక్ తీసుకుని ఆనాటి అనుభవాలు గుర్తుకు తెచ్చుకుని చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి అదే మాట అయినటువంటి *** అని, అచ్చెన్నాయుడు గారిని ఉద్దేశించి రా తేల్చుకుందాం అనే మాటలు మాట్లాడానే తప్ప మరో ఉద్దేశం కాదు. ఆనాడు నేను మాట్లాడినప్పుడు చంద్రబాబు నాయుడు గారిని *** అని అన్నానంటే కడుపు మండి మాట్లాడాను. గత సంఘటనలు ఆనాడు నాకు గుర్తుకు వచ్చాయి కానీ మా పార్టీలో ఒక ప్రబుద్ధుడు నన్ను పిలిచి నాకు నీతులు చెప్పాడు.

ఉ.11.50

అందుకే అధ్యక్షా ఇంతకు మునుపు సభలో కూడా పెద్ద గలాభా జరుగుతున్నా కూడా ఏమి మాట్లాడాలో, మాట్లాడకూడదో తెలియక నా స్థానంలో నేను ఉండిపోయాను. ఎందుకంటే నాకు కొంత ఆవేశం ఎక్కువగా ఉంటుంది. ఆవేశపరులు ఎప్పుడూ కుట్రదారులు కారు, ఆవేశానికి అర్థం ఉంటుంది. ఆవేశపరులు ఏ పార్టీలో పనిచేస్తున్నా పార్టీ నాయకత్వానికి అధినేతలకు విధేయులుగా ఉంటారు. లోపలా, బయట, మీడియా ముందు ఎక్కడైనా ఒకే మాట. కుట్రదారులు ఏమి చేస్తారంటే ఒక పార్టీలో ఉండి మరో పార్టీ నాయకుని దగ్గరకు వెళ్లి కాళ్లకు దండం పెడుతారు, లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ప్రతిపక్ష సభ్యులు పోడియంపైకి చేరి చేతులు చూపిస్తూ మా నాయకుడిని గురించి నీచంగా మాట్లాడుతున్న సందర్భంలో అక్కడవరకు నేను వచ్చి ఉంటే ఏమి చేస్తానో తెలియక, చేసిన తరవాత ఎన్ని మాటలు పడాల్సి వస్తుందో అన్న బాధతో అక్కడవరకు రాలేదు. నేను చెప్పేది ఒక్కటే, మాటమాటకు తెలుగుదేశం నాయకులు శుక్రవారం కోర్టు అంటున్నారు. శుక్రవారం కోర్టు ఎందుకు వచ్చింది దివంగత మహానేత ప్రపంచంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమ పథకాలు పెట్టి దురదృష్ట వశాత్తు మరణిస్తే, మరణించిన తరవాత 500లకు పైగా గుండెలు ఆగితే ఆ మరణించిన కుటుంబాలను ఓదార్చాలని మాట చెప్పారు. ఆ ఓదార్పుయాత్రను నిలిపివేయమని సోనియా గాంధీ గారు చెప్పారు. ఆ యాత్ర ఆపిన వెంటనే కేంద్ర మంత్రి పదవి, మరో తొమ్మిది నెలల్లో రాష్ట్ర

*** Expunged as ordered by the Chair

ముఖ్యమంత్రి పదవిని సోనియా గాంధీ గారు ఇస్తామని చెబితే ఆరోజు జగన్మోహన్ రెడ్డి గారు చెప్పిన మాట ఏమంటే నేను మాట చెబితే తప్పను, మడమ తిప్పను, ఆ మాట నా కంఠం తెగిపోయినా నిలబెట్టుకుంటాను. నేను మాట తప్పితే రాజశేఖరరెడ్డి కడుపున ఎందుకు పుట్టారు అని ప్రజలు భావిస్తారు అని మాట తప్పలేదు. అధ్యక్షా జగన్మోహన్ రెడ్డి గారు మాట తప్పి ఉంటే రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి శ్రీ కె.రోశయ్య గారి సమయంలో కేంద్రమంత్రి అయ్యేవారు. తరవాత ముఖ్యమంత్రిగా పనిచేసిన శ్రీ ఎన్. కిరణ్ కుమార్‌రెడ్డి గారి స్థానంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యేవారు. కానీ కళ్లముందటే కేంద్ర మంత్రి పదవి, రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి వస్తుందని తెలిసినా కూడా ఇచ్చిన మాట ప్రకారం ఓదార్పు యాత్ర చేశారు. సోనియా గాంధీ గారి మాటను ధిక్కరించినందుకు సోనియాగాంధీ గారి ఆదేశాల మేరకు ఆనాటి సీబీఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ గారు, రాష్ట్రంలోని కొన్ని మీడియా సంస్థలు, చంద్రబాబు నాయుడు గారు మొత్తం చేతులు కలిపి జగన్మోహన్ రెడ్డి గారిపై అక్రమ కేసులు బనాయించారు. తప్పులు చేసిన వారు కోర్టులకు వెళ్లి స్టే తెచ్చుకుంటారు, లోపాయికారీ ఒప్పందాలు చేసుకుంటారు, చీకట్లో కాళ్లు పట్టుకుంటారు. తప్పు చేయని వారు ఒక మగాడిగా, మగధీరునిగా, ధీరోదాత్తునిగా ముందుకు సాగుతారు తప్ప ఎవరికీ సాష్టాంగ ప్రమాణం చేయరు. మా నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు తప్పు చేయలేదు కాబట్టే ఎన్ని కేసులు బనాయించినా, జైలులో పెట్టినా కడిగిన ముత్యంలా బయటకు వస్తాను అన్న నమ్మకంతో అచంచల విశ్వాసంతో ఆనాడు పోరాటం సాగించారు. ఈ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు చేసిన పాదయాత్ర, జగన్ గారికి వ్యతిరేకంగా సాగించిన కుట్రలు ప్రజలంతా గమనించారు కాబట్టే 151 శాసనసభ స్థానాలు 22 పార్లమెంట్ స్థానాలు, యాభై శాతం ఓట్లతో ఆంధ్రప్రదేశ్ చరిత్రలో విజయం సాధించారు. అందుకే అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యుల మాటలను తీవ్రంగా తీసుకోండి. ఒక గౌరవ సభ్యులు కూడా కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అధ్యక్షా, ఈ రాష్ట్రంలో అత్యున్నత పదవిలో ఉన్న మీరు సభానాయకునికి వ్యతిరేకంగా మాట్లాడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోకుండా మరేమి చేపట్టరాదనీ, ఒక్క అడుగు కూడా ముందుకు వేయకూడదనీ కోరుకుంటున్నాను. రాష్ట్ర ప్రజలు 151మంది శాసనసభ్యులను, 22మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించుకున్నారు. ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డి గారిని సభాపతి అయిన మీ చెవులకు వినిపించే విధంగా మాట్లాడిన వ్యక్తులను ఒక్కొక్కరినీ గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవల్సిందిగా కోరుకుంటున్నాను. ఎందుకంటే గతంలో స్పీకర్ స్థానం ముందు నిల బడి ఫ్యాక్షన్ వైఖరి అని మేము అంటే మమ్మల్ని సస్పెండ్ చేసి ఈ సభ నుండి బయటకు పంపించి వేశారు. నిన్నటి రోజు మీ వద్దకు చేరి మీరు వినేటట్లుగా రోజమ్మ గారిని నీచాతి నీచంగా మాట్లాడారు మీ మీద కాగితాలు చింపి విసిరారు. నిన్న వారిపై చర్యలు తీసుకోలేదు కాబట్టి అలుసై ఈరోజు పోడియం మీదకు వచ్చి మీకు హెచ్చరికలు జారీ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని నీచంగా మాట్లాడారు. ఆ సభ్యులపై ఆషామాషీ చర్యలు కాకుండా కఠిన చర్యలు తీసుకున్న తరవాతనే ఈ సభ అడుగు ముందుకు వేయాలి. అలా జరగని పక్షంలో ఈ సభను ముందుకు జరగనిచ్చే ప్రశ్నే లేదని తేల్చి చెబుతూ మీ వద్ద సాదరంగా, సవినయంగా సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఈరోజు శాసనసభలో జరిగినటువంటి ఉదంతం చాలా దురదృష్టకరం. శాసనసభ్యునిగా సభలో అడుగుపెట్టినప్పుడు సభ నియమ నిబంధనలకు, సంప్రదాయాలకు కట్టుబడి ఉండాలని ఎవరికి వారు అర్థం చేసుకుని వ్యవహరించవలసి ఉంటుంది. చాలా సందర్భాలుగా సభ నియమ నిబంధనలు ఉల్లంఘించి గత మూడు రోజులుగా సభ జరుగుతున్న తీరు చాలా ఆక్షేపణీయం. అయినా మీరు ఎందుకు సహిస్తున్నారు అన్న ప్రశ్న సభనుండి ఉత్పన్నం అయింది. సహించాల్సి ఉంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏర్పడిన చట్ట సభకు రాజ్యాంగ పరంగా వచ్చిన శాసనసభ్యుల ప్రవర్తనపై నియమావళి, ఎవరైతే ఆక్షేపణీయంగా సభా సంప్రదాయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారో వారిపై చర్యలు తీసుకునేందుకు సభా సంఘాలు ఉన్నాయి. అటువంటి వారిపై నేరుగా చర్యలు తీసుకునే ముందు పాటించాల్సిన కొన్ని సంప్రదాయాలు ఉన్నాయి. కొన్ని నియమాలు పాటించాలి. సీనియర్ సభ్యులు మాట్లాడుతూ అధ్యక్షా, మార్షల్స్‌ను పిలిపించి ఆ సభ్యులను ఆదుపులో ఉంచండి అంటే మార్షల్స్‌ను పిలిపించడానికి రెజల్యూషన్ ఏది అన్నారు. సభనుండి సస్పెండ్ చేసేటప్పుడు కచ్చితంగా రెజల్యూషన్ మూవ్ చేస్తాం కానీ సభలోనే కూర్చోపెట్టమన్నాం. దానికి రెజల్యూషన్ మూవ్ చేయాల్సినట్లుగా ఉంటే గౌరవ సభ్యులు ఊటంకించాలి. ఉదయం నుండి చాలా సహనంతో వెళ్లి కూర్చోండి, కూర్చోండి మీకు అవకాశం ఇస్తాను అంటున్నాను. మాకు మైకు ఇస్తే మేము వెళ్లి కూర్చుంటాము అంటే ఇదేమన్నా బేరసారాలా, ఒప్పందమా? ఇది శాసనసభ. ఈ సభకు నియమావళి ఉంటుంది మీరు వెళ్లి కూర్చోండి నేను అవకాశం ఇస్తాను అంటూ ఒక సభాపతిగా ఇక్కడనుండి చెప్పినా కానీ వారు ఇస్తేనే వెళతామని అన్నారు. వారు మానసికంగా తయారు అయ్యి వచ్చారని నేను అనుకున్నాను. నిన్న కూడా అలాగే చేశారు. పైగా మమ్మల్ని సెస్పెండ్ చెయ్యండి, వెళ్లిపోతాము అంటున్నారు. సస్పెన్షన్ చేయడం అనేది నాకు చాలా బాధాకరం, మీరు గౌరవ సభ్యులు, వెళ్లి మీ స్థానాలలో కూర్చోని మీమీ అభిప్రాయాలను చెప్పమని అన్నాను.

మ.12.00

తప్పనిసరిగా అందులో సహేతుకమైన వాదన ఉంటే ప్రభుత్వం నుంచి, సభ నుంచి పూర్తిగా మీకు అనుకూలమైన వాదన వస్తుంది అని చాలా సందర్భాలలో చెప్పి విసిగిపోయి చివరికి మరి ఏం చేస్తాం? కానివ్వండి. వాళ్ల విజ్ఞతకు విడిచిపెట్టి, కంటిన్యువస్‌గా స్లోగన్స్ ఇస్తూ సభను డిస్టబ్ చేసే ప్రయత్నం చేశారు. చివరికి మరి ఏమైందో నాకు అర్థంకాలేదు. వాళ్లకు అలుపు వచ్చిందో, అలసిపోయారో..

(బయటి నుంచి పిలుపు వచ్చి ఉంటుందని అధికార పార్టీ సభ్యులు అన్నారు)

సరే, వాళ్లు వాకౌట్ చేసుకుని వెళ్లిపోయారు. స్పీకర్ **attitude** కు నిరసనగా వెళ్లిపోతున్నామన్నారు. ఎప్పుడూ, రెండు గంటల పాటు ప్రతిపక్షం సభలో గందరగోళం సృష్టించినా సహనంతో మీరు

కూర్చోండి, కచ్చితంగా నేను మీకు అవకాశం ఇస్తాను అని చెప్పినప్పటికీ కూడా కూర్చోకుండా వాళ్లు ఈవిధంగా బిహేవ్ చేసి చివరికి స్పీకర్ attitude కు ప్రొటెస్ట్ చేస్తూ మేము వెళ్తున్నాము అని అంటే ఏమి అనుకోవాలి? ఇది కచ్చితంగా ఏదో ఒకపూట ప్రజలకు తెలియాలి. ఈ సభలోకి వచ్చి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల మీద వారికి భిన్నమైన అభిప్రాయాలు ఉంటే తెలియజేయడంలో తప్పేమీ లేదు. You have every right. You got every opportunity. పైగా ఛైర్ నుండి మీరు వెళ్లి కూర్చోండి, మీకు అవకాశం ఇస్తామంటున్నాం. పదే పదే పదిసార్లు రెక్వెస్ట్ చేసినప్పటికీ అదే వాదనతో వాళ్లు ఇక్కడ సభలో గందరగోళం సృష్టిస్తే ఏమనాలి? Pre occupied mind అంటారా, కాదంటారా? ఇవాళ స్ట్రెయిట్‌గా పోడియం వద్దకు వచ్చి వాయిదా తీర్మానం ఇవ్వగా దానిమీద ఏమిటి, చెప్పండి అని అడిగారు. నేను అప్పటికే చెప్పాను. నేను చూశాను, I have gone through the contents of your Adjournment Notice, సరైన టైంలో దానిమీద మీకు చెబుతాను అన్నాను. అయినప్పటికీ కూడా వినకుండా, కనీసం వాళ్ల స్థానాల్లో కూడా కూర్చోలేదు. Straight away they approached to the podium. Is it a fair practice? నేను ఆ సభ్యుల్నే అడుగుతున్నాను. మీరు అక్కడ కూర్చొని అడిగితే నేను మళ్లీ మీకు అవకాశం ఇస్తాను, ఇక్కడికి వచ్చిన తరవాత కూడా మీకు అవకాశం ఇస్తానయ్యా కూర్చోండి, మీరు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని చూశాను అన్న తరవాత కూడా వాళ్లు అలా మాట్లాడుతున్నారు. ఈ సభలో 151మంది వైఎస్సార్‌సిపి సభ్యులు, జనసేన పార్టీ నుంచి ఒక సభ్యులు ఉన్నారు. వాళ్లందరూ కూడా వారి వారి నియోజకవర్గాల నుంచి ప్రజలు ఎన్నుకున్న గౌరవ శాసనసభ్యులు. వాళ్లు అనేక సమస్యలతో, అనేక ఆలోచనలతో ఈ సభకు వస్తారు. ప్రజల సమస్యలు మేము చెప్పుకోవాలి, శాసనసభ ద్వారా ప్రజలకు వినిపించాలి, ప్రభుత్వానికి చెప్పాలి, అధికార యంత్రాంగానికి తెలియాలన్న ఆలోచనతో, ఎన్నో ఆశలతో వచ్చిన శాసనసభ్యుల హక్కులను హరించే హక్కు ప్రతిపక్షానికి లేదు అని మనవి చేస్తున్నాను. ప్రతిపక్షం వాళ్ల వాదన చెప్పాలి. అంతే తప్ప, మరొక గౌరవ సభ్యుల హక్కును హరించే అధికారం ఎవరికీ లేదు. ప్రతిపక్షానికే కాదు, ఈవెన్ రూలింగ్ పార్టీకి కూడా లేదు. గౌరవ సభ్యుల హక్కులను పరిరక్షించాలి, వారి అభిప్రాయాలు చెప్పుకోవడానికి సభలో సభానాయకుడు వింటారు, దాంట్లో సాధ్యాసాధ్యాలను చూసి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఎన్నికైన ప్రజా ప్రభుత్వానికి కొన్ని ప్రాధాన్యతలు, బాధ్యతలు, కర్తవ్యాలు ఉంటాయి. వాటిని నిర్వర్తించే దిశగా ఈనాడు ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

ఇవాళ మూడు రాజధానుల మీద చర్చ జరిగింది. అంటే Decentralization of Administration. అది ప్రభుత్వ నిర్ణయం. Let people decide whether it is a good stand or bad stand? దానికి వారి అభిప్రాయం కూడా చెప్పారు. అది శాసనసభలో ఆమోదం పొందింది. సభ ఆమోదించిన తర్వాత ఇంకా దానిని పట్టుకుని కూర్చోవడమన్నది సరికాదు. వారి అభిప్రాయం వారు మరో సభ (కౌన్సిల్)లో చెబుతున్నారు. ప్రజలందరూ మన వైఖరిని గమనిస్తున్నారన్నది మాత్రం మర్చిపోకండి. ఇది దురదృష్టకరమైన పరిణామం. ఈ పరిణామం దృష్ట్యా చాలా క్లియర్‌గా సభ నాకు

ఇచ్చిన సూచనల మేరకు, ఇచ్చిన అధికారం మేరకు, అభిప్రాయాల మేరకు I understood. The agitating mood of the House, with regard to the untoward incidents that took place today is against the spirit of the Parliamentary democracy and derogatory to the honour of the Chair. I therefore refer the matter to the Committee on Ethics to examine and submit the report as early as possible.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఈ సభ నాకు ఒక అవకాశం ఇచ్చింది. నేను బలహీనవర్గాలకు చెందిన వ్యక్తినే గానీ బలహీనుడిని మాత్రం కాదు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

దయచేసి ప్రతిపక్ష సభ్యులు గుర్తుపెట్టుకోవాలి. నేను బలహీనుడినో, బలవంతుడినో ఆ ప్రతిపక్ష నాయకుడి దగ్గర అనుభవం ఉంది. దయచేసి ఇలాంటి పరిస్థితి మరొక్కసారి పునరావృతం కాకూడదు, పునరావృతం అవుతుందని కూడా నేను అనుకోవడం లేదు. మంచి మనసుతో ఈరోజు కూడా వాళ్ల అభిప్రాయాలను స్వాగతిస్తున్నాను. కానీ బలహీనవర్గాలు, దళితవర్గాలు, నిమ్నవర్గాలు, మైనారిటీలు శక్తిహీనులు కాదు అని రుజువు చేసేందుకు ఒక బ్రహ్మాండమైన అవకాశం ఈరోజు నాకు ఇచ్చారు. కాబట్టి అందులో భాగంగా మొట్టమొదటి దశగా Ethics Committee కి దీనిని రిఫర్ చేస్తున్నాం, Later we will decide the things. I thank this House for giving me the opportunity to express my opinion.

శ్రీ దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి (SRI DUDDUKUNTA SRIDHAR REDDY): అధ్యక్షా, ఈరోజు సభ ప్రారంభమైన తరవాత 10గంటల నుంచి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు సభాపతి పోడియం వద్దకు వచ్చి స్పీకర్‌గారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, మా నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి జగనన్నగారి మీద కూడా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు చింతిస్తూ, ఈరోజు ఐదు కోట్ల ఆంధ్రప్రజల మనోభావాలను దెబ్బతీశారు. ఈ విధంగా ప్రవర్తిస్తున్న ఈ తెలుగుదేశం పార్టీకి ఆల్‌రెడీ ప్రజలు గుణపాఠం చెప్పారు. ఈరోజు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపుగా 90శాతం వ్యవసాయం మీద ఆధారపడి జీవించే కుటుంబాలు ఉన్నాయి. నేను 2004 నుంచి 2009మధ్య కాలంలో రైతుల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ ఆంధ్ర రాష్ట్రం, తెలంగాణ అయితేనేమి, ఉత్తరాంధ్ర అయితేనేమీ, కోస్తాంధ్ర అయితేనేమి, రాయలసీమ అయితేనేమీ దాదాపుగా లక్ష కోట్ల రూపాయలు వెచ్చించి బ్రహ్మాండంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు అభివృద్ధి చేసి పెద్ద ఎత్తున రైతులకు మేలు చేసే కార్యక్రమాన్ని, రైతులకు సాగునీరు ఇచ్చే కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లిన ఘనత రాజశేఖరరెడ్డిగారికే దక్కుతుంది. ఒక రాయలసీమ బిడ్డగా, ఒక అనంతపురం బిడ్డగా, పుట్టపర్తిలో జన్మించిన నాకు ఈరోజు ఈ సభా వేదిక నుంచి నేను ఒక్కటే కోరుతున్నాను. ఈరోజు ఈ తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ ఈ సభను ఎందుకు డిస్టబ్ చేస్తున్నారంటే దాదాపుగా కొన్ని కోట్లమంది రైతుల ప్రయోజనాలను ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరవాత కాపాడుతున్నారు. రైతుల

శ్రేయోభిలాషి, రాజశేఖరరెడ్డిగారి కుటుంబం అంటేనే రైతు కుటుంబం. రాజశేఖరరెడ్డిగారివలనే ఈరోజు రాయలసీమ జిల్లాల్లో, ఉత్తరాంధ్రలో, కోస్తాంధ్రలో పెద్దఎత్తున ప్రాజెక్టులు కట్టి రైతులకు సాగునీరు ఇవ్వగలిగాం. కాబట్టి, స్పీకర్ సార్ ఈ సందర్భంగా నేను ఈ సభకు తెలియజేస్తునాను. ఈరోజు పూర్తిగా వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో కృష్ణాజలాలు మాకు కొద్దిగా వస్తున్నాయంటే రాజశేఖరరెడ్డిగారి పుణ్యాన వస్తున్నాయి. ఈరోజు హంద్రీనీవా సుజల స్రవంతి పథకం కూడా మా పెద్దాయన రాజశేఖరరెడ్డిగారి మానసపుత్రిక. ఇదే చంద్రబాబునాయుడుగారు 2014 నుంచి 2019వరకు అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు, అంతకుముందు కిరణ్‌కుమార్‌రెడ్డిగారు గాని, రోశయ్యగారు గాని 9సంవత్సరాలు రాజశేఖరరెడ్డిగారి హయాంలో 90శాతం పూర్తిచేసిన ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేకపోవడం ఒకటైతే, ఈ తొమ్మిది సంవత్సరాల్లో ఆయన అక్కడక్కడ కొంత నీటిని తీసుకొచ్చి ఈ ప్రాజెక్టును నేనే చేశాను, నేనే మొత్తం పూర్తిచేశాను అనేవిధంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.

రాయలసీమ జిల్లాల్లో జగన్మోహన్‌రెడ్డిగారు మొన్నటికి మొన్న అనంతపురం జిల్లాకు "కంటివెలుగు" ప్రోగ్రామ్ ప్రారంభించడానికి వచ్చినప్పుడు అనంతపురం జిల్లా రైతుల మనోభావాలను మనసులో పెట్టుకుని అనంతపురం జిల్లాకు హంద్రీ-నీవా కాలువను వెడల్పు చేసి 6,000క్యూసెక్కులు మొదటి దశలో, రెండవ దశలో 6,000క్యూసెక్కులు ఇస్తానని మాట చెప్పారు.

మ.12.10

ఈ సభా వేదిక నుంచి అనంతపురం జిల్లా ప్రజల తరఫున జగన్మోహన్ రెడ్డి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. అనంతపురం జిల్లాలో రైతులు పూర్తిగా చితికిపోయారు.

మనదేశంలో రాజస్థాన్‌లో జైసల్మీర్ జిల్లా తరవాత అత్యల్ప వర్షపాతం ఉన్నది అనంతపురం జిల్లా. ఆనాడు రాజశేఖర్ రెడ్డి పుణ్యమా అని మా ప్రాంతానికి కృష్ణా జలాలు రావడం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ఆశీస్సులతో 6,000 క్యూసెక్కులు ప్రవాహానికి అనువుగా కాలువలు వెడల్పు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

రాష్ట్రంలో రైతులు పడుతున్న బాధలు, కష్టాలు, నష్టాలు రాజశేఖర్ రెడ్డి గారి కుటుంబానికే ఒక్కరికే తెలుసు. 2003 నుంచి 2004 మధ్యకాలంలో రాజశేఖర్ రెడ్డి గారు పాదయాత్ర చేసినపుడు రైతులందరికీ ఒక భరోసా ఇచ్చారు. ఆనాడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు, వారు రైతుల గురించి, వారి ప్రయోజనాల గురించి మాట్లాడిన దాఖలాలు లేవు. మరలా 2014 నుంచి 2019 మధ్యకాలంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రైతులందరినీ పూర్తిగా విస్మరించారు.

(ఉప సభాపతి గారు అధ్యక్ష స్థానాన్ని వహించారు)

మా నాయకుడు 2017 నుంచి 2018 వరకు పాదయాత్రలో భాగంగా ప్రతి గ్రామంలో, ప్రతి టౌన్లో వెళ్లినా రైతులందరినీ నేనున్నాను అని అక్కున చేర్చుకొని, మీకు కచ్చితంగా మంచి రోజులు వస్తాయి, దయచేసి భయపడొద్దు మన ప్రభుత్వం వచ్చిన తరవాత మన ప్రాంతాన్ని యుద్ధప్రాతిపదికన సస్యశ్యామలం చేస్తానని, ఆంధ్ర రాష్ట్రాన్ని రైతు రాజ్యంగా స్థాపిస్తానని చెప్పిన ఏకైక నాయకుడు మన జగన్మోహన్ రెడ్డి గారని తెలియజేస్తున్నాను.

ఈ సందర్భంగా రెండు చిన్న మాటలు చెబుతాను. Decentralization Growth అనేది చాలా ఉన్నతమైనది. మా నాయకుడికి దూరదృష్టి ఉంది. వందమంది చంద్రబాబు నాయుడు గార్లు పుట్టినా కూడా మా నాయకుడి విజన్ రాదు. మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందాలి, ప్రతి జిల్లా బాగుండాలి, ప్రతి పౌరుడు బాగుండాలి, సమాజంలో అందరూ బాగుండాలని మా నాయకుడు ఆలోచిస్తున్నాడు. అప్పుడే Decentralization Growth వస్తుంది.

చంద్రబాబు నాయుడు గారు 2014 నుంచి 2019 మధ్యకాలంలో ఆయన కార్పోరేట్ కల్చర్‌ను అభివృద్ధి చేశాడు గానీ సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రైతుల ప్రయోజనాలు కాపాడిన దాఖలాలు ఎక్కడా లేవు.

2017లో అనంతపురం జిల్లాలో రైతులందరూ కరవుతో అల్లాడుతున్న సందర్భంలో, దాదాపు నాలుగున్నర లక్షల ఎకరాల్లో వేరుసెనగ వేసిన మా ప్రాంతాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నిద్రపోతున్నారని, మేల్కోండి, సాయం చేయండి అని ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి గారు చెప్పారు. కానీ చంద్రబాబు నాయుడు గారికి మా ప్రాంతం ఏనాడూ గుర్తుకు రాలేదు. న్యూస్‌పేపర్లు కోడైకూసిన తరవాత ఆయనకు ఫేవర్‌గా ఉన్న తోకపత్రికలో పతాక శీర్షికలో రాస్తే అప్పటికప్పుడు పుట్టపర్తి ఎయిర్‌పోర్ట్‌లో దిగి, అమడగూర్ మండలానికి వచ్చి రెయిన్ గన్స్ పేరు చెప్పి, రైతు ప్రయోజనాలు అని దాదాపు రూ.450 కోట్లు లూటీ చేశారు. పుట్టపర్తి నుంచి విజయవాడకు వచ్చి నేను అనంతపురం జిల్లాలో రక్షక తడులు ఇచ్చి రైతాంగాన్ని పూర్తిగా ఆదుకున్నానని ప్రెస్‌మీట్ పెట్టి చెప్పారు. చంద్రబాబు నాయుడు గారికి రైతులపట్ల ఎలాంటి ప్రేమ లేదు. రైతుల పేరు చెప్పి రూ.450 కోట్లు దోచుకున్న మాట వాస్తవం. రెయిన్ గన్స్ ఎక్కడున్నాయని అడిగితే ఎవరికీ తెలియదు. వాటిని రేషన్ కోటా మాదిరి తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పంచుకున్నారు. అదేవిధంగా పైపులు కూడా పంచుకున్నారు. నీటి ట్యాంకర్లల్లో నీరు సప్లై చేశామని బిల్లు పెట్టుకున్న మాట వాస్తవం.

Decentralization Growth దానిపై ఒక చిన్న విషయాన్ని చెప్పదలచుకున్నాను. ఇంజనీరింగ్, మెడిసిన్ చదువుకు దూరమైన రైతుల పిల్లలకు ఆయన ఆనాడు ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇచ్చారు. ఈనాడు బెంగళూర్, చెన్నై, హైదరాబాదు, ఇతర ప్రాంతాల్లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. మా ప్రాంతంలో రైతుల పిల్లలు మంచి మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థానంలో ఉన్నారని ఈ సభా వేదిక నుంచి రాజశేఖర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

జగనన్న అధికారంలోకి వచ్చిన తరవాత సెప్టెంబర్ మాసం నుంచి మా ప్రాంతానికి వద్దంటే బ్రహ్మాండంగా వర్షాలు పడ్డాయి. రాజు బాగుంటే రాజ్యం బాగుంటుంది. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న ఐదు సంవత్సరాలు మా ప్రాంతమంతా కరవే. ఏ రోజూ మా ప్రాంత రైతులను పట్టించుకొన్న పాపాన పోలేదు. 2014 సంవత్సరానికి ముందు చంద్రబాబు నాయుడు గారు రైతు రుణ బకాయిలు పూర్తిగా మాఫీ చేస్తానని, తాకట్టుపెట్టిన బంగారం మీ ఇంటికి వస్తుందని అక్కచెల్లమ్మలకు చెప్పారు. రైతులందరినీ మోసం చేసిన చంద్రబాబు నాయుడు గారు రైతు ద్రోహి అని ఈ సభా వేదికగా తెలియజేస్తున్నాను.

Decentralization Growth వల్ల కచ్చితంగా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి, రైతాంగానికి కూడా మేలు జరుగుతుంది. Rural areas లో Social Infrastructure develop అయి ప్రతి ప్రాంతానికి మంచి జరుగుతుంది. దీనిని మేము స్వాగతిస్తున్నాం.

రైతులకు బాగా పని చేసుకొనే ఆలోచన సరళి, కష్టపడే గుణం ఉంది. మా ప్రాంతం Horticulture Hub గా ఉంది, ఏ సీజన్‌లో ఎటువంటి పంట వేస్తే మంచి దిగుబడి, ధర వచ్చే పంట పండించవచ్చు అని సూచనలు, సలహాలు ఇవ్వడానికి Dr.YSR Farmers Knowledge Hubను పుట్టపర్తిలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరాను. దీని గురించి చర్చిద్దామన్నారు.

మా ప్రాంతంలో బ్రహ్మాండమైన పండ్లు పండుతాయి. మా అనంతపురం అతి తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా. రాజశేఖర్ రెడ్డి గారి చలువతో హంద్రీ-నీవా కాలవలు రావడం వల్ల స్టోరేజ్ ట్యాంకుల్లో నీళ్లు నిండుకోవడం, గ్రౌండ్ వాటర్ కొంత రీఛార్జ్ అయింది, బిందు సేద్యం ద్వారా హార్టీకల్చర్ పంటలకు కాస్తోకూస్తో నీళ్లు వస్తున్నాయి. రాజశేఖర్ రెడ్డి గారు తీసుకొచ్చిన ఇజ్రాయిల్ టెక్నాలజీతో మా ప్రాంంతంలో హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దడం జరుగింది.

అక్కడక్కడ ప్రైవేటు భాగస్వామ్యంలో మెగా ఫుడ్ పార్కులను ఏర్పాటుచేసి ప్రాసెసింగ్ ఇండస్ట్రీలను తీసుకొచ్చి రైతుల్ని ఆదుకుంటే దాదాపు 15 నుంచి 20 శాతం దళారీల కమీషన్‌ను మనం తగ్గించవచ్చు. ప్రతి జిల్లాలో ఒక మెగా ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్‌ను తీసుకొచ్చి దానిని రైతులకు అనుసంధానం చేసి మూడు వేల నుంచి ఐదు వేల మందికి డైరెక్టుగా ఉద్యోగాలు ఇవ్వవచ్చు, పరోక్షంగా all farmers produce groups అన్నింటినీ అనుసంధానం చేసి 30,000 నుంచి 50,000 కుటుంబాలకు ప్రత్యేక్షంగా సహాయం చేయడానికి అవకాశం ఉంటుంది.

వైఎస్సార్ రైతు భరోసాలో (రూ.6,000+రూ.7,500) రూ.13,500 ప్రకటించారు. రైతులు చాలా సంతోషపడ్డారు. రాబోయే రోజుల్లో వ్యవసాయాన్ని ఒక పండుగగా చేసుకోవాలంటే జగనన్నతో మాత్రమే సాధ్యమవుతుంది.

కృష్ణా, గుంటూరు, తూర్పు గోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో దాదాపు ఐదారు లక్షల ఎకరాల్లో వరిని పండించేవారు.

మ.12.20

రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో రైతుల శ్రేయస్సు, రైతుల అభిమాని అయిన రాజశేఖర్ రెడ్డి గారి చొరవతో ఉత్తరాంధ్రలో ఈరోజు బ్రహ్మాండంగా వరి పండిస్తున్నారు. నేను ఈ సందర్భంగా ఒక్కటే కోరుకుంటున్నాను. ప్రతీ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే డీసెంట్రలైజేషన్ గ్రోత్ రైతులకు ఉపయోగపడుతుంది. ఖచ్చితంగా ఈ సభావేదిక నుంచి మా జగనన్నకు నేను ఒక్కటే విన్నవించుకుంటున్నాను. ప్రతీ జిల్లాలో ఒక మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు చేసి, ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ ఏర్పాటు చేసి రైతులు దళారీల బారిన పడకుండా మార్కెట్ రేటు ఫిక్స్ చేసి ఏ రేటుకి అయితే కొనాలనుకున్నారో ఆ రేటుకు మెగా ఫుడ్ పార్కులో కొనే విధంగా ఏర్పాటు చేస్తే ఖచ్చితంగా రైతులకు కనీసం 20నుంచి 25శాతం వాళ్లకు డబ్బులు వచ్చేందుకు అవకాశముంటుంది. అనంతపురం జిల్లా నుంచి ప్రతీరోజు దాదాపుగా 10 టన్నుల నుంచి 15టన్నుల బెండకాయలు విదేశాలకు పంపిస్తారు. బెంగళూరు, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ద్వారా ఇతర దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. అదేవిధంగా అనంతపురం జిల్లాలో పండించే దానిమ్మ పండ్లు కూడా విదేశాలకు ఎక్స్‌పోర్టు అవుతున్నాయి. ఇవన్నీ జరుగుతున్నాయంటే రాజశేఖర్ రెడ్డిగారి చొరవ, వారు తీసుకున్న నిర్ణయాల వల్ల ఈరోజు రాష్ట్రం అభివృద్ధి మార్గంలోకి పయనిస్తోంది. ఖచ్చితంగా రాబోయే రోజుల్లో జగనన్న ఆశీస్సులతో ఖచ్చితంగా బ్రహ్మాండంగా ఉండబోతుంది. రైతు రాజ్యాన్ని స్థాపించిన రాజశేఖర్ రెడ్డిగారి అడుగుజాడల్లో మేమందరం నడుస్తూ, జగనన్నకు బాసటగా నడుస్తూ, రైతుల సంక్షేమం కోసమే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జై జగనన్న, జై వైస్సార్. (బల్లలు చరిచారు)

డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (DR.CHEVIREDDY BHASKAR REDDY): అధ్యక్షా, ఈరోజు రైతు భరోసా కేంద్రాలపైన ఒక పల్లె నుంచి వచ్చిన వ్యక్తిగా ఈ పథకం ఉపయోగాలు ఈ రాష్ట్ర ప్రజలకు ఉంటాయనే అంశంపైన మాట్లాడే అవకాశం ఇచ్చిన మా నాయకుడికి, మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆరోజు రాజశేఖర్ రెడ్డిగారు రైతులు బాగుండాలని, రైతులకు మేలు చేయాలని, విద్యుత్ పాత బకాయిలు రద్దు చేయడం, ఉచిత విద్యుత్ ఇవ్వడం, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు ఏది కొనుగోలు చేసినా 90శాతం వరకు సబ్సిడీకి ఇచ్చారు. రైతుల పక్షపాతి రాజశేఖర్ రెడ్డి గారు ప్రతి రైతు బాగుండాలని అనుకున్నారు. రాజశేఖర్ రెడ్డిగారు ఒక్కడుగు ముందుకు వేస్తే జగనన్న వంద అడుగులు ముందుచూపుతో ఆలోచించి, రైతుల ద్వారా ఈ రాష్ట్రంలో సంపద సృష్టించాలి, పంట పండాలి, దుక్కి దున్నాలనే లక్ష్యంతో రైతు భరోసా కేంద్రాలకు శ్రీకారం చుట్టారు. ఇది ఒక రాత్రికి రాత్రే వచ్చిన ఆలోచన కాదు. రైతు దీక్షల్లో, రైతు యాత్రల్లో, ఓదార్పులో, ముఖ్యంగా పాదయాత్రలో రైతులతో

ఎక్కువ సమయం గడిపి వారితో మమేకం అయ్యి పొలాలు చూడడమే కాకుండా వ్యవసాయాధారిత పంటలు పండాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు రైతు భరోసా కేంద్రాలను తీసుకువచ్చారు. చిన్న రైతు కావచ్చు, సన్నకారు రైతు కావచ్చు, కౌలు రైతు కావచ్చు, ఏ రైతైనా కావచ్చు, రైతులతోపాటు ఏనాడో ఉన్న యువత కూడా వ్యవసాయం వైపు వెళ్లడానికి అన్ని సదుపాయాలు కల్పిస్తామంటూ ఈ రైతు భరోసా కేంద్రాలు తీసుకువచ్చారు. ఈ రైతు భరోసా కేంద్రాలను మూడు రకాలుగా తీసుకున్నారు. పంట పండించడానికి ముందు ఏమి చేయాలి? పంట చేతికి వచ్చే ముందు ఏమి చేయాలి? పంట ముందుకు, పంట తరవాత సమన్వాయం ఎవరు చేయాలి అనే ఆలోచనతో రైతు భరోసా కేంద్రాలు వచ్చాయి. రైతు భరోసా కేంద్రం అంటే ఒక కార్యాలయం కాదు, అందులో మొత్తం ఐదు రకాల అధికారులను ఒక గ్రామంలో పెట్టి, రైతులకు క్రాప్ లోన్ కావాలన్నా, విత్తనాలు కావాలన్నా తన ఇంటి వద్దకి తీసుకువచ్చి అందిస్తారు. రైతులకు పంట పైన అవగాహన లేకపోతే అడ్వైజరీ ఆఫీసర్లను పెడుతున్నాం, పల్లెల్లో రైతులకు అగ్రికల్చర్ అడ్వైజర్ సలహాలు ఇస్తారు. ఏ భూమిలో ఏ పంట పండుతుందో తెలుసుకోవాలంటే భూసార పరీక్షలు కూడా కొత్తగా వచ్చిన గ్రామ సచివాలయ ఉద్యోగులే నిర్వహిస్తారు. రైతులు కేంద్రీయ వ్యవసాయం చేస్తారంటే ఆ రకమైన ట్రైనింగ్ అందిస్తారు. సస్యరక్షణ పద్ధతులపై ట్రైనింగ్ కావాలంటే ట్రైనింగ్ ఇస్తారు. ఇంత చేసిన తరవాత రైతులు ఏ సమయంలో ఏ పంట పండిచాలనే సమాచారం ఇస్తారు. వాతావరణ సమాచారం కూడా రైతు భరోసా కేంద్రాల్లో అందిస్తారు. ఈ వాతావరణ సమాచారంతోపాటు రైతులు ఒక పంట పండించాలంటే మామూలుగా పల్లెల్లోనుంచి వచ్చే వాళ్లు ఏమి చేస్తారు. ఎరువు, నత్రజని, డిఏపిగాని ఒక పద్ధతిగా కాకుండా ఎలా అంటే అలా వేసేస్తుంటారు. ఎంత మోతాదులో నత్రజని వేయాలి, ఎంత మోతాదులో యూరియా వేయాలి, ఎంత మోతాదులో డిఏపి వేయాలి. కాంప్లెక్స్ ఫెర్టిలైజర్స్ రైతులకు ఎలా వేయాలనే వాటిపైన కూడా గైడ్ చేస్తారు. రైతుగా తయారు కావాలనే వ్యక్తికి ట్రైనింగ్ ఇస్తారు. రైతులకు సహకారం అందిస్తారు. దీంతోబాటు వారికి కావలసిన పెట్టుబడి సహాయం కూడా ఈ రైతుకు రూ.13,500లు ప్రతీ రైతుకు అందజేస్తారు. చిన్న, సన్నకారు, అందరికీ ప్రభుత్వం అందజేస్తోంది. సబ్సిడీ ఇన్‌పుట్స్ రైతు భరోసా కేంద్రాల్లో తీసుకున్న తరవాత ఆ సబ్సిడీ పోను మిగతా మొత్తం కడితే సరిపోతుంది. నాన్ సబ్సిడీ కింద ఉంటే ఆ రైతుకు క్వాలిటీతో కూడుకున్న ఎరువులు, విత్తనాలను అన్నింటిని కూడా అందించడానికి ఈ ప్రభుత్వం రైతు భరోసా కార్యక్రమాన్ని తీసుకువచ్చింది. ఖరీఫ్ ప్రారంభయ్యేనాటికి ఇవన్నీ యుద్ధ ప్రాతిపదికన అందచేయబడుతుంది. ఈకార్యక్రమాలకు మా నాయకుడు శ్రీకారం చుట్టారు.

బిందుసేద్యం పల్లెల్లో వ్యవసాయం మనకు ఎందుకు అన్నవారు, వ్యవసాయం చేస్తే ప్రయోజనం లేదని అన్నవారు, తల్లిదండ్రులు మేము కష్టపడ్డాం వ్యవసాయంలో నష్టపోయి చాలా ఇబ్బందులు పడ్డాం, నీకెందుకు వ్యవసాయం, నువ్వు పట్టణానికి వెళ్లి జీవించు అనే తల్లిదండ్రులు ఇలాంటి రైతు భరోసా కేంద్రాలు వచ్చిన తరవాత ఈరోజు మన ఊర్లో ఐదు ఎకరాల భూమి ఉంది, నువ్వు ఏమి

చేయనవసరం లేదు, ఎలా పండించాలో కూడా రైతు భరోసా కేంద్రాల వారు చెబుతున్నారు. పంటకు కావలసిన పెట్టుబడి వారే ఇస్తున్నారు. పెట్టుబడితోపాటు పంట పండించిన తరవాత కావలసిన సపోర్టు చేస్తారు. పంట పండించిన తరవాత పంటకు గిట్టుబాటు ధర దొరికితే, రైతుకు నచ్చిన ఏ రేటుకైనా అమ్ముకోవచ్చని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. పంటకు గిట్టుబాటుధర రాకపోతే మా నాయకుడు కేటాయించిన రూ.3000కోట్లు ధరల స్థిరీకరణ నిధుల నుంచి అతను పెట్టిన గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. ఒకవేళ విపత్కర పరిస్థితుల్లో పంట నష్టపోతే, ఆ రైతు ఏమి చేయాలనే ఆలోచన వచ్చినప్పుడు నష్టపరిహారం కూడా ఇస్తామని చెప్పారు. రైతులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ముందు పంట పండించి సొసైటీకి అందిస్తే రైతులను కాపాడే బాధ్యత నాదీ అన్నారు. గిట్టుబాటు ధర వస్తే రైతులు అమ్ముకోండి, ఒకవేళ గిట్టుబాటు ధర రాకపోతే ప్రభుత్వం కొంటుంది. రెండూ రాకపోతే నష్టపరిహారం ఇస్తామన్న ముఖ్యమంత్రి ఈ రాష్ట్రంలో ఉండటం ఈ రాష్ట్ర ప్రజల అదృష్టం. (బల్లలు చరిచారు) అందులోనుంచి పుట్టినవే రైతు భరోసా కేంద్రాలు. గ్రామ సచివాలయాలు పెట్టారని మొన్నటివరకు అన్నారు. వీళ్లకు ఏం పని చెబుతారు? ఎందుకు గ్రామ సచివాలయాలను పెట్టారని చాలా వెటకారంగా మాట్లాడారు. ఈరోజు ఆ పిల్లలు అంటున్నారు, పల్లెల్లోకి వెళ్లినప్పుడు మాకు జీవనోపాధి చూపించిన ముఖ్యమంత్రి మాకు బాధ్యతలు కూడా ఇచ్చారు, మేము పదిమందికి సహాయం చేసే అవకాశం ఇచ్చారు, మేము చదివిన చదువును సద్వినియోగం చేసే అవకాశమిచ్చారని అంటున్నారు. ఈరోజు ఐదు రకాల డిపార్ట్‌మెంట్లు వ్యవసాయ, వ్యవసాయాధారిత పంటలకు సంబంధించి రైతులను వ్యవసాయానికి మళ్లించడంలో ముందుకు నడుస్తున్నారు. ఇలా చేయడం వల్ల రైతులకు ఇన్‌పుట్స్ కావాలనుకుంటే ఇంతకుముందు పట్టణాలకు వెళ్లి అక్కడ కొనుగోలు చేసేవారు, వాళ్లు ఎలాంటి క్వాలిటీ విత్తనాలు ఇస్తారో తెలియదు, అసలు ఇస్తారో, లేదో తెలియదు, సకాలంలో వస్తాయో రావో తెలియదు, అప్పు చేసి కొనాలి, అది ఎంత ఉంటుందో తెలియదు. ఈ పరిస్థితుల్లో ఉన్న రైతులకు ఏరకమైన ఇన్‌పుట్ కావాలనుకుంటారో ఆ రకమైన ఇన్‌పుట్ తన గ్రామంలోని గ్రామ సచివాలయంలో దొరుకుతాయి.

మ.12.30

రైతులు పంట మొదలుపెట్టిన దగ్గర నుంచి ఇన్‌పుట్స్ కోసం పట్టణాలవైపు పరిగెత్తే అవసరం లేకుండా తను ఉన్న గ్రామంలోకే వచ్చి చేరతాయి. ఇన్‌పుట్స్ చేరిన తరవాత విత్తనాలకు సంబంధించి ఒక్కొక్క మండలానికి ఒక్కో మాస్టర్ గోడౌన్ పెడుతున్నారు. ప్రస్తుతం ఒక్కో నియోజకవర్గానికి ఒక ఆపరేటర్‌ని పెట్టి, 175 లేబొరేటరీలు పెట్టి పూర్తి స్థాయిలో నాణ్యతాపరమైన పరీక్షలు జరిపి తరవాత వాటిని మాస్టర్ గోడౌన్స్‌లో పెట్టి, అక్కడ నుంచి తీసుకువచ్చి రైతులకు అందించే కార్యక్రమం చేస్తున్నారు. క్వాలిటీ ఇన్‌పుట్స్ వస్తాయి. రవాణా ఛార్జీలు తగ్గుతాయి. పెట్టుబడి తగ్గుతుంది. ఆ రైతులు పంటను వదలిపెట్టి, సేద్యాన్ని వదలిపెట్టాల్సిన అవసరం లేకుండా ఇప్పుడు ఇన్‌పుట్స్ తన ఇంటికే వచ్చి చేరడం సమయం కలిసిరావడంతో రైతులు పంటలు పండించడానికి వీలు పడుతుంది.

అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించి ఏ రకమైన పనిముట్లు అయినా రైతు భరోసా కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉంటాయి. సబ్సిడీ, నాన్‌సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు, పెస్టిసైడ్స్ ఏదైనా కానీ గ్రామంలోకి చేరే కార్యక్రమాన్ని దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే శ్రీకారం చుట్టబడిందని, ఆ కార్యక్రమాన్ని మా నాయకుడే తీసుకువచ్చారని తెలియజేస్తున్నాను. రైతు వ్యవసాయంపైనే కాదు, వ్యవసాయంతోపాటు పశువుల పైన కూడా ఆధారపడతారు. దేశంలో ఇలాంటి ఆలోచన ఎవరికైనా వస్తుందా అంటే నిజంగా వచ్చే అవకాశం లేదు. ప్రత్యక్షంగా రైతులతోనో, ప్రజలతోనో, ప్రజల కష్టసుఖాలలోనో భాగస్వామ్యం అయిన వ్యక్తికే అటువంటి ఆలోచన వస్తుంది. పశువులకు కూడా హెల్త్‌కార్డ్‌లు ఇస్తున్నారు. ఏదైనా అనారోగ్యం వస్తే నోరు లేని జంతువులు చెప్పుకోలేవు కాబట్టి వాటి అనారోగ్యానికి సంబంధించి చికిత్స చేయడానికి హెల్త్‌క్లినిక్‌లు కూడా పెడుతున్నారు. ఈ హెల్త్‌క్లినిక్‌లో అవసరమైన మందులను కూడా రైతుభరోసా కేంద్రాలలోకి తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతోంది. ఇదే కాదు పశువులకు గడ్డి కావాలంటే కూడా అందజేసే కార్యక్రమం జరుగుతోంది. రైతులు, యువతను అందరినీ పట్టించుకుని పల్లెల వైపు నడవాలనే ఆలోచనకు శ్రీకారం చుట్టిన వ్యక్తి మా నాయకుడు అని గర్వపడుతున్నాను.

అందరూ పల్లెలకు వెళ్లాలి. మొన్న మీరు కూడా చూసి ఉంటారు. పల్లెలకు వెళ్లి పంటలు పండించండని ఇంతకముందు సినిమాలలో వచ్చేవి. . సినిమాలలో చూసి ఇటువంటిది జరుగుతుందా, ఎవరికైనా సాధ్యమవుతుందా, ఎవరైనా చేయగలుగుతారా? ఇది సినిమాకే పరిమితం అని ఈ రాష్ట్రం అనుకున్న పరిస్థితుల నుంచి అంతకన్నా వందరెట్లు ఎక్కువగా రైతులను ప్రోత్సహించే కార్యక్రమం చేశారు. 4.50లక్షల మంది యువతకు ఉద్యోగాలు ఇచ్చిన ముఖ్యమంత్రి మా నాయకుడు. మిగిలిన యువత ఖాళీగా ఉండకుండా రైతులతో పాటు వ్యవసాయం చేయడానికి కావలసిన ట్రైనింగ్, సదుపాయాలు, ప్రోత్సాహం, గిట్టుబాటుధర ఇచ్చి అన్ని రకాలుగా ముందుకు తీసుకువెళుతున్న ముఖ్యమంత్రి మా నాయకుడు అని చెప్పడానికి గర్వపడుతూ, రాష్ట్రంలో మా నాయకుడు పెట్టిన రైతుభరోసా కేంద్రాలు అనే కార్యక్రమం భారతదేశంలో ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుంది. చాలామంది అనుకుంటారు భారతదేశంలోనే కాదు ఈ ప్రపంచంలో ఉన్న వ్యవసాయమంతా ఎలా ఉంటుందని ట్రైనింగ్ కావాలనుకున్న ప్రతీ విద్యార్థి, దేశంలో ఉన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెళ్లాలి, అక్కడ చూడాలి, రైతులకు ప్రోత్సాహం అందిస్తున్న నాయకుడిని ముందు కలవాలని, దానిని చూసి మేం నేర్చుకోవాలని, మా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని అనుకుంటున్నారు. భారతదేశమే కాదు మొత్తం వ్యవసాయం గురించి ఆలోచించే ప్రతీ ఒక్కరికి ఈ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని, మా నాయకుడు ఆదర్శంగా నిలుస్తాడని, రైతుభరోసా కేంద్రాల ద్వారా ఈ రాష్ట్రంలో రేపటి నుంచి పంటలతో, పచ్చదనంతో నిండుతుందని తెలియజేస్తూ, ఇలాంటి కార్యక్రమాన్ని తీసుకువచ్చిన మా నాయకుడికి మనసారా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికారపక్షపార్టీ సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు(SRI BOLLA BRAHMA NAIDU) (వినుకొండ): అధ్యక్షా, నేను ఒక రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని. మా ప్రాంతంలో దాదాపుగా 50వేల మంది రైతులకు రైతు భరోసాలో అవకాశం కల్పించిన ఈ ప్రభుత్వానికి రైతులందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. వారందరూ చాలా ఆనందంగా ఉన్నారు. వినుకొండ ప్రాంతంలోనే రైతులు ఇంత బాగుంటే, మిగిలిన అన్ని ప్రాంతాలలో రైతులందరూ ఈ పథకం ద్వారా ఎంత బాగుంటారో అని అంటున్న పరిస్థితిని మనం చూస్తున్నాం. నాలుగు సంవత్సరాల నుంచి ఏ మాత్రం వర్షాలు లేక అనేక కష్టాలలో ఉన్న రైతులకు రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి రూపంలో మంచి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రిగారికి రైతులు అందరూ అభినందనలు తెలియపరచారు. గతంలో మా ప్రాంతంలో రైతుల కోసం హార్టీకల్చర్ హబ్ పెట్టినా దానిని ఏమాత్రం పట్టించుకోని ప్రభుత్వాలను చూశాం. ఈనాడు ఈ ప్రభుత్వం రైతులకు మంచి అవకాశం కల్పిస్తుందని రైతులందరూ ఎదురుచూస్తున్న పరిస్థితి ఉంది. అదేవిధంగా రైతు భరోసా విషయంలో ఏ ఒక్క రైతు కుటుంబం కూడా నాకు రైతుభరోసా అందలేదని అన్న పరిస్థితి లేదు. మా ఒక్క నియోజకవర్గంలోనే దాదాపుగా 50వేల మంది రైతులకు రైతుభరోసా పథకం బ్యాంకు ద్వారా చెల్లించడం చాలా గొప్ప విషయం. ఇంత మంచి కార్యక్రమాలు రైతులకు అందించిన జగన్మోహన్‌రెడ్డిగారి పాలనలో మేము కూడా శాసనసభ్యులు కావడం మా అదృష్టంగా భావిస్తూ ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇంకొక చిన్న విన్నపం. మా ప్రాంత రైతులకు సంబంధించి ఒక హార్టీకల్చర్ కాలేజ్‌ను, ఒక అగ్రికల్చర్ కాలేజ్‌లను మంజూరు చేయవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈ అవకాశం కల్పిస్తే మా ప్రాంత రైతులందరూ సుభిక్షంగా ఉంటారని, అదేవిధంగా మా జిల్లాకు బొల్లాపల్లి రిజర్వాయరు ఇవ్వడం జరిగింది. బొల్లాపల్లి రిజర్వాయరు, వరికపూడిశల ప్రాజెక్టుల ద్వారా ప్రకాశం, రాయలసీమ, గుంటూరు జిల్లాలకు నీటి సమస్య పరిష్కారమయ్యే అవకాశం కల్పించారు. అసలు పల్నాడు ప్రాంతం ఒకటే కాదు. గుంటూరు మొత్తం కూడా గ్రౌండ్ వాటర్ లెవల్ పెరిగే అవకాశం కల్పించారు. రూ.69,000 కోట్లతో బొల్లాపల్లి రిజర్వాయరు ద్వారా ప్రకాశం జిల్లాకు నీరు ఇచ్చే మంచి ఆలోచన చేసారంటే ఇది చిన్న విషయం కాదు. గుంటూరు జిల్లాకు అన్యాయం జరుగుతుందని మాకు కొంతమంది చెబుతున్నారు. గుంటూరు జిల్లాకు అన్యాయం జరగలేదు, కేవలం కొంతమంది స్వార్థపరులకు మాత్రమే అన్యాయం జరుగుతుంది. గుంటూరు జిల్లాకు బ్రహ్మాండమైన పాలన అందిస్తున్న గౌరవ ముఖ్యమంత్రిగారిని గుంటూరు జిల్లా ప్రజలందరూ హర్షధ్వానాలతో అభినందిస్తున్నారు. మేమందరం కూడా గ్రామాలలోకి వెళితే సభలో రోజూ అల్లర్లు ఏంటి, గొడవలు ఏంటి, స్వార్థ రాజకీయాలు చేస్తున్న వాళ్లందరినీ చూసి ఇదెక్కడ గోల అని మమ్మల్ని అడుగుతుంటారు. ఇది అంతా కూడా వాళ్ల స్వార్థపూరితమైన కుల మతాల గోలగా సృష్టిస్తున్నారని చెప్పడం జరిగింది.

రూ.69,000కోట్లతో బొల్లాపల్లి రిజర్వాయరు ద్వారా గుంటూరు జిల్లాకు అవకాశం రావడం చిన్న విషయం కాదు. మాకే వరికపూడిశల, తంగిరాల డ్యామ్‌లతోబాటు కాలేజ్‌లు ఇస్తుంటే గోల ఏమిటని ప్రజలు అనుకుంటున్నారు. ఇంత మంచి గొప్ప అవకాశం కల్పించిన మీకు, మా గౌరవ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.40

శ్రీ పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ (SRI PARVATHA SRI PURNACHANDRA RASAD) (ప్రత్తిపాడు): అధ్యక్షా, ముందుగా రైతు భరోసాపై మాట్లాడే అవకాశం కల్పించిన మీకు, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలోనే గాకుండా దేశవ్యాప్తంగా రైతే దేశానికి వెన్నెముక అనే నినాదం ఉన్నా కూడా రైతుల గురించి ఆలోచించిన ప్రభుత్వాలు ఎక్కడా కనపడడంలేదు. దివంగతనేత రాజశేఖరరెడ్డిగారు రైతుల గురించి ఆలోచించిన వ్యక్తిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. కొత్త ప్రభుత్వం వచ్చాక గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు మాత్రమే రైతుల గురించి ఆలోచిస్తున్నారని చెప్పడానికి మేం సంతోషిస్తున్నాం. ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రంలో రైతులు పంట పండించడానికి మంచి కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగింది. రైతు భరోసా కేంద్రాలలో రైతు విజ్ఞాన కేంద్రాలు, రైతు ఉత్పాదక కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నారు. మా ప్రత్తిపాడు నియోజకవర్గంలోనే రైతు భరోసా కేంద్రాలద్వారా 29,957 మంది రైతులకు, 900మంది కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపజేయడం జరిగింది. రైతుల సంక్షేమం చూస్తున్న ప్రస్తుత పరిస్థితిలో మా నియోజకవర్గంలోని రైతులందరూ చాలా సంతోషంగా ఉన్నారు. నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చినవాడినే. రైతుల కష్టనష్టాలు మాకు తెలుసు. మేం కూడా వ్యవసాయం చేసుకుంటూ రాజకీయాలలోకి వచ్చి ఈ సభకు ఎన్నికైనాం. మా నాయకుడు రైతు భరోసా ఇవ్వడంతోబాటు గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి రైతులు పంటలు పండించడానికి కావలసిన సూచనలు, సలహాలు, అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించడంకోసం, వ్యవసాయంలో అధునాతన పోకడలు తీసుకురావడంతోబాటు యాంత్రీకరణ చేయాలని అనేక సంస్కరణలను తీసుకొచ్చిన మా నాయకుడిని మేం అందరం అభినందిస్తున్నాం. రైతు భరోసా కింద సంవత్సరానికి రూ.12,500 ఇస్తానని చెప్పిన మా నాయకుడు ఈరోజు రూ.13,500 అందించడంతో రైతులందరూ సంతోషిస్తున్నారు. పార్టీలు, కులాలు, మతాలతో సంబధం లేకుండా ఏ పంట పండించుకున్నా ప్రతి రైతుకూ రైతు భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో అందిస్తున్న ఈ ఫలాలను రైతులందరూ అందుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కౌలురైతులకు కూడా రూ.13,500 వారి ఖాతాలలో జమచేయడం జరిగింది. తొలకరి తరవాత దుక్కి దున్నుకోవాలన్నా, విత్తనాలు కొనుగోలు చేయాలన్నా వారికి డబ్బులు ఇవ్వాలన్న ఉద్దేశంతో రైతు భరోసా కార్యక్రమం ద్వారా వారికి రూ.13,500 ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారిది గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడుగారి పరిపాలనను కూడా మనం చూశాం. 2014లో జరిగిన ఎన్నికలలో రైతులను మోసగించి ఏవిధంగా వారి ఓట్లు

వేయించుకొన్నారో మనం గమనించాం. రైతుల రుణాలను మాఫీ చేస్తానని, డ్వాక్రా అక్కచెల్లెమ్మల రుణాలను మాఫీ చేస్తానని, బ్యాంకులలో తనఖా పెట్టిన బంగారాన్ని తెచ్చి మీ మెడలో వేస్తానని వారిని మోసంచేసినా వారి పాలనాకాలంలో రైతులను ఆదుకున్న దాఖలాలు ఎక్కడా లేవు. రైతులను మోసంచేసిన గత తెలుగుదేశం ప్రభుత్వాన్ని చూశాం, ప్రస్తుతం ప్రజలకోసం పాటుపడుతున్న జగన్మోహన్‌రెడ్డిగారి పాలనను ప్రస్తుతం చూస్తున్నాం. ప్రభుత్వం వచ్చిన ఆరునెలల కాలంలోనే రైతులకోసం మంచి కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. భారతదేశంలోని ప్రజలకు అన్నం పెట్టే రైతులు సుభిక్షంగా ఉండాలని, వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతులు సుభిక్షంగా ఉంటే రాష్ట్రం, దేశం కూడా సుభిక్షంగా ఉంటుందని పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందాక రైతు భరోసా గురించి చర్చిస్తున్న సమయంలో తెలుగుదేశం సభ్యులు చేసిన అలజడిని ఈ సభలోని సభ్యులతోబాటు రాష్ట్ర ప్రజలందరూ గమనించారు. రాష్ట్ర ప్రభుత్వం తన విధానాలను, కార్యక్రమాలను ఈ సభలో వినిపిస్తున్న తరుణంలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు అన్ని కార్యక్రమాలకు అడ్డు తగులుతున్నారు. అలా అడ్డు తగులుతున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ నాకు ఈ అవకాశం కల్పించిన మీకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి నమస్కారాలు, కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చిర్ల జగ్గిరెడ్డి (SRI CHIRLA JAGGIREDDY) (కొత్తపేట) : అధ్యక్షా, ధన్యవాదాలు. రైతు భరోసా కార్యక్రమం గురించి మాట్లాడడం ఒక అదృష్టం. ఇంతకు ముందు రెండుసార్లు ఈ సభలో సభ్యునిగా ఉన్నాను. మూడోసారి శాసనసభ్యునిగా ఎన్నికైనాను. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వంలో తీసుకొచ్చిన మంచి బిల్లుపై చర్చలో పాలుపంచుకోవడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. రాజకీయ నాయకులు మాట్లాడుతూ రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అని చెప్పిన చాలామందిని చూశాం. కానీ వారికి న్యాయం చేసి ఆచరణసాధ్యం చేసిన నాయకుల గురించి చెప్పాల్సి వస్తే మొట్టమొదటగా చెప్పాల్సినది రాజశేఖరరెడ్డిగారి పేరు మాత్రమే. ఆ తరువాత చెప్పే పేరు జగన్మోహన్‌రెడ్డిగారిదని చెబుతున్నాను. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు రైస్ బౌల్ ఆఫ్ ఇండియాగా గుర్తించబడ్డాయి. అటువంటి జిల్లాలలో చంద్రబాబు నాయుడుగారి పరిపాలనా కాలంలో ఆ జిల్లాల ప్రజలు క్రాప్ హాలిడే ప్రకటించడం కూడా మనం చూశాం. ఆ తరవాత జగన్మోహన్‌రెడ్డిగారు తన పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన అంశాలపై దృష్టిపెట్టి అధికారంలోకి వచ్చిన తరవాత రైతు భరోసా కార్యక్రమం పెట్టి రైతులకు పెట్టుబడి అవసరమైన సందర్భంలో అతని చేతిలో డబ్బు పెట్టే చక్కని కార్యక్రమం చేశారు. రైతులకు పెట్టుబడి పెట్టే సమయంలో పరపతి లభించక ప్రైవేట్ వడ్డీ వ్యాపారులనుంచి పది రూపాయలకు వడ్డీ తెచ్చుకునే సందర్భంలో రైతులు వడ్డీకి తెచ్చుకొనే అవసరం లేకుండా చక్కగా తన వ్యవసాయ పనులు చేసుకొనే అవకాశం కలిగింది. రైతులకు రాజశేఖరరెడ్డిగారి కుటుంబం ఎపుడూ అండగా ఉంటుందన్న బ్రాండ్ ఇమేజ్‌ను జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకొచ్చారు. రైతు భరోసా కల్పించడంతోబాటు రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగులు మందులు కూడా

రైతు భరోసా కింద అందించే కార్యక్రమం చేస్తున్నారు. రైతులు అప్పు తీసుకున్నందుకు వడ్డీతో కలిపి చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని గమనించి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించడానికి ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. ఏ రాజకీయ నాయకుడైనా ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవి చేసి వదలివేస్తారు కానీ జగన్మోహన్‌రెడ్డిగారు పాదయాత్రలో రైతు భరోసా కింద సంవత్సరానికి వచ్చే మే నెల నుంచి రూ.12,500 ఇస్తామని మాట ఇచ్చినా దానిని ఎనిమిది నెలలు ముందుకు తెచ్చి మొత్తాన్ని కూడా రూ.13,500లకు పెంచి నాలుగు సంవత్సరాలకు కలిపి రూ.67,500 ఇవ్వడం చాలా చక్కటి కార్యక్రమని మనవిచేస్తున్నాను. గతంలో ప్రభుత్వం నుంచి ఇలాంటి సహాయం ఏదైనా వస్తే రైతులకు బ్యాంకులో రుణం ఉంటే దానికి చెల్లు చేసుకొనేవారు. అలా కాకుండా రైతు భరోసా కింద వచ్చే మొత్తాన్ని రైతుకు అందించే విధంగా పాత లోన్లకు జమ చేసుకోకుండా చేయడం అభినందనీయం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కౌలురైతులకు జగన్మోహన్‌రెడ్డిగారు ధైర్యం కల్పించారు. గతంలో కౌలు రైతులు సాగుచేసుకుంటున్నా ప్రభుత్వంనుంచి అందే రాయితీలు భూయజమానులు పొందేవారు.

మ.12.50

అధ్యక్షా, ఈరోజు అటువంటి రైతులందరికీ ఎస్సీ, ఎస్టీ డిఫార్మ్ పట్టాదారులకు, కౌలు రైతులందరికీ ధైర్యాన్ని ఇచ్చి వారికి కూడా రూ.13,500 ఇచ్చిన మొట్ట మొదటి నేత జగన్మోహన్ రెడ్డి గారు. 9గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వడమేకాక 55 లక్షల మందికి ఇన్సూరెన్స్ ప్రీమియమ్ చేయించారు. వాస్తవంగా మనమందరం ఇన్సూరెన్స్ చేయించుకుంటూ ఉన్నాము. అలాగే ఏదైతే రైతు పంట నష్టపోతే ఇన్సూరెన్స్ వస్తే అతను ఆత్మహత్య చేసుకోడనే ఉద్దేశంతో ఒక్క రూపాయి రైతుల నుంచి కట్టించుకుని ఈ రాష్ట్రంలో సుమారు రూ.2164 కోట్లు రైతుల పేరిట ఇన్సూరెన్స్ చేశారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రూ.3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు వస్తాయి. అటువంటి సందర్భంలో కూడా మీకు నేనున్నాను అనే ధైర్యాన్ని ఇచ్చి ఎక్కడైనా రైతులకు గిట్టుబాటు ధరలు రాని సందర్భంలో ప్రతీ నెల శాసనసభ్యులను కూడా మార్కెట్ యార్డుల మీటింగులలో కూర్చోబెట్టి అక్కడ ధరల స్థిరీకరణ లేకపోతే వాటికి వెంటనే ధరల స్థిరీకరణ నిధి నుంచి డబ్బు కేటాయించే మంచి కార్యక్రమాన్ని ఇవాళ జగన్మోహన్ రెడ్డి గారు చేస్తున్నారు.

అధ్యక్షా, ముఖ్యంగా ఉల్లిపాయల విషయంలో ఈ రాష్ట్రం ఈ దేశానికే ఆదర్శంగా నిలబడింది. ఉల్లిపాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నప్పుడు ఆంధ్ర రాష్ట్రం చేసినంత ఘనంగా ఎక్కడా చేయలేదు. కేజీ ఉల్లిపాయలు రూ.25/-లకే ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి గారికే దక్కుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గ్రామ సచివాలయాల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి, సాయిల్ టెస్టింగ్, సీడ్ టెస్టింగ్, స్ప్రేయర్లు అందించే కార్యక్రమం, రైతుకు కావలసినవన్నీ వాళ్లకు ఆ

కేంద్రాల నుంచి అందించే కార్యక్రమం చేయడం జరిగింది. నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేసి రైతులకు కావలసిన నాలెడ్జ్‌ను అవసరమైతే ఎక్స్‌పర్ట్స్‌ను ఆన్‌లైన్‌లో మాట్లాడించి వారి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, నేను మూడవసారి ఎంఎల్‌ఏగా ఈ శాసనసభకు సభ్యుడిగా వచ్చాను. బలహీన వర్గాలకు చెందిన గౌరవ సభాపతిని చంద్రబాబు నాయుడు గారు నేరుగా ఒక మాటన్నారు. రాజధాని మీద ఉన్న **ambiguity** లో మీరు కూడా దీనిమీద ఒక కమిటీ వేసి నిర్ణయం తీసుకోవాలి, ఎంక్వైరీ చేయాలనే మాట స్పీకర్ గారు చెబితే **who are you** అన్న మాట మాట్లాడారు. అంటే స్పీకర్ గారికి తమ అభిప్రాయాన్ని ఒక జడ్జిగా చెప్పే అవకాశం లేదా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. గౌరవ సభాపతి మీదకు దాడికి వెళ్లే కార్యక్రమం, గతంలో జగన్మోహన్ రెడ్డి గారు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఇదే సభలో **voice of the voiceless** అనే విధంగా కనీసం చెప్పడానికి కూడా అవకాశం లేకుండా ఆరోజు మమ్మల్ని చేసిన సందర్భాలున్నాయి. ఈరోజు వారు స్పీకర్ గారిని కొట్టే విధంగా కార్యక్రమాలు చేయడం పట్ల సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవలసిన పరిస్థితి. సభ్యులు మెట్లు ఎక్కకుండా నిలువరించేందుకు అవసరమైతే ఎప్పుడూ ఇద్దరు మార్షల్స్‌ని పోడియం వద్ద ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఆఖరుగా మా కోనసీమ ప్రాంతాల్లోని నియోజకవర్గాల్లో ఉన్న ప్రజలు వారికున్న విలువైన లంక భూములన్నీ కూడా నదీపాతం అయిపోతున్నాయి. గతంలో నేను అధికారపక్షంలో లేకపోవడంతో మా నియోజక వర్గంలోని ఏజెన్సీలో కాళ్లవాపు వ్యాధులు వస్తే కొత్తపేట నియోజకవర్గం నుంచి అంబులెన్స్‌ను తెప్పించి అక్కడ పెట్టేవారు. మాకు పంచాయితీ సెక్రటరీలు లేకపోతే తీసుకుని వెళ్లి అధికార పార్టీ సభ్యులు ఉన్నచోట వేసుకునే కార్యమ్రం చేసేవారు. అలా ఏర్పాటు చేయడంలో వారు ఎప్పుడైతే ఆలస్యం చేశారో అక్కడున్న విలువైన లంక భూమి నదీపాతాలు అయిన సందర్భాలు. అయినప్పటికీ జగన్మోహన్ రెడ్డి గారి దృష్టిలో పెట్టిన వెంటనే వీటన్నింటి మీద చర్య తీసుకునే కార్యక్రమం చేయడం పట్ల మా నియోజక వర్గం తరఫున వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియచేస్తూ రైతు భరోసా కేంద్రాలపై మాట్లాడటం ఒక అదృష్టంగా భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మద్దిశెట్టి వేణుగోపాల్ (SRI MADDISETTI VENUGOPAL)(దర్శి): ధన్యవాదాలు అధ్యక్షా, రైతు భరోసా కేంద్రాల మీద మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి కూడా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. చిన్న క్లారిఫికేషన్ చెప్పదలచుకున్నాను. ఎక్కువ మంది రైతు భరోసా గురించి మాట్లాడారు. కానీ రైతు భరోసా పథకం వేరు, రైతు భరోసా కేంద్రాలు (RBK) వేరు. రైతు భరోసా కేంద్రాలనేవి ప్రతీ గ్రామంలో అంటే దాదాపు 11,158 ఆర్‌బికె సెంటర్లను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్నారు. మంత్రివర్యులు కూడా

దానిమీద చర్చ పెట్టారు. రైతు భరోసా కేంద్రాల వలన మన రైతులకు ఉపయోగం ఏమిటి, అక్కడ వాళ్లకు ఏమేమి సౌకర్యాలున్నాయి అనే దాని గురించి రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. మనం రైతు భరోసాగా రైతులకు ఉచిత విద్యుత్, పెట్టుబడి కోసం రైతు భరోసా ఈ విధంగా చాలా పథకాలు పెట్టాము. కానీ ఎక్కడో కొంచెం లోపమనేది కూడా మనకు తెలుస్తుంది. కన్వెన్షనల్ ఫార్మింగ్ నుంచి కొంచెం ముందుకు వెళ్లి మోడర్న్ ప్రాక్టీసెస్ ఏ విధంగా ఉన్నాయి, రైతులకు అవుట్‌పుట్ పెంచడం, ప్రొడక్టివిటీ పెంచడం లేదా సకాలంలో వాళ్లు ఏ పంటలు వేసుకోవాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాల మీద ఆలోచించి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. రైతు భరోసా కేంద్రాల్లో ప్రధానంగా రైతులకు సమాచారం ఇవ్వడం, అంటే వాళ్ల పొలాల్లో సాయిల్ ఏ విధంగా ఉందో తెలుసుకునేందుకు సాయిల్ టెస్టు చేసుకోవచ్చు. లేదా ఆ భూసారాన్ని బట్టి ఎలాంటి పంటలు వేసుకోవచ్చు, లేదా వాటికి ఎలాంటి ఫెర్టిలైజర్స్ కావాలి, లేదా ఎలాంటి పెస్టిసైడ్స్ వాడాలి అనే ఒక సమాచారం ఇవ్వడం, రెండవది నాలెడ్జ్ పెంచడం. చాలా ఇంపార్టెంట్. ఎందుకంటే రైతులకి ఎక్స్‌పర్ట్స్‌ని కలిసే అవకాశం ఉండదు. ఎక్కడో రూరల్ ఏరియాలో వాళ్లు ఉంటారు. కానీ ఎంతో నాలెడ్జ్‌ను ఆన్‌లైను ద్వారా గానీ, ఎక్స్‌పర్ట్స్ ద్వారా గానీ వాళ్లకు తెలియచేసే అవకాశం రైతు భరోసా కేంద్రాల నుంచి కలుగుతుంది. ఎందుకంటే ఇంటరాక్టివ్ టీవీలు పెట్టి, రైతులకు వర్క్‌షాపులాగా పెట్టి ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడించి వాళ్ల సలహాలు, సూచనలు కూడా ఇవ్వడం జరుగుతుంది.

మూడవది, ప్రధానమైన అంశం ఏమిటంటే రైతులకు కావలసిన సీడ్స్, ఫెర్టిలైజర్స్ లేదా పెస్టిసైడ్స్‌ను రైతు భరోసా కేంద్రాల నుంచి కొనుగోలు చేసుకోవచ్చు. ప్రతీ జిల్లాలో 5 హబ్స్ పెట్టడం జరుగుతుంది కాబట్టి ఈ హబ్స్‌లో వాళ్ల ఆర్డర్ నమోదు చేసి వాళ్లకు కావలసిన సీడ్స్, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ రైతు భరోసా కేంద్రాల వద్ద వాళ్లకు డెలివరీ ఇవ్వడం జరుగుతుంది. డెలివరీ ఇచ్చినప్పుడే వాళ్లు పే చేయవచ్చు. అంటే దీనివలన రైతులకు ఏది మంచి ఎరువు, ఏది మంచి సీడ్ అని తెలుసుకునే విధంగా మధ్యలో దళారీ వ్యవస్థను తొలగించి నేరుగా మాన్యుఫ్యాక్చరర్ నుంచి రైతుకు చేరవేసే కార్యక్రమం జరగడం వలన రైతులకు చాలా బెనిఫిట్ ఉంటుంది. ఒరిజినల్ ఫెర్టిలైజర్స్ వాడేందుకు అవకాశం ఉంటుంది. మంత్రి గారు ఇంకో విషయం కూడా చెప్పారు. వచ్చే సంవత్సరం ఖరీఫ్ సీజనుకు ఇదే సెంటర్ల నుంచి కొనుగోలు కేంద్రాలలో టెక్నాలజీ కియోస్క్‌లు పెడుతున్నారు కాబట్టి ఆ కియోస్క్‌ల ద్వారా వాళ్లు పండించిన పంటను అక్కడనే విక్రయించుకునే సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. ఎందుకంటే టెక్నాలజీ అనేది అన్‌లిమిటెడ్. మనం ఎంత కావాలంటే అంత వాడుకోవచ్చు. ఈ కియోస్క్‌ల్లో స్మార్ట్ కార్డు వాడుకుని ప్రతీ సంవత్సరం రైతు భరోసా కింద కొంత ఫండ్ ఇస్తున్నామో దానిని వాళ్లు ఫెర్టిలైజర్స్‌కు గానీ, పెస్టిసైడ్స్‌కు గానీ లేదా సీడ్స్ కొనుగోలు చేసేందుకు వాడుకోవచ్చు. ఈ విధంగా రైతులకు కావలసిన ఇన్‌పుట్ గానీ, వాళ్లు పండించిన పంటలను విక్రయించుకోవడానికి రెండు విధాల ఉపయోగపడే కేంద్రాలు కాబట్టి ఈ రైతు భరోసా కేంద్రం చాలా మంచిది. రైతులకు దీనివలన

చాలా మేలు జరుగుతుందని నేను నమ్ముతున్నాను. రేపు జూన్ లోపల అన్ని సెంటర్లు ఓపెన్ అయ్యి రైతులు దీనిని ఉపయోగించుకుని బాగుపడతారని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రాపాక వరప్రసాద రావు (SRI RAPAKA VARAPRASADA RAO) (రాజోలు): ధన్యవాదాలు అధ్యక్షా, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుపై చర్చలో అవకాశం కలుగచేసినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. రైతు భరోసా కేంద్రాలలో భూసార పరీక్షలు నిర్వహించుకోవచ్చు. మా ప్రాంతంలో ఇటువంటి పరీక్షలు లేవు. నాటు పద్ధతిలో ఆ భూమిలో కొబ్బరి తోటలు గానీ లేదంటే సరుగుడు తోటలు పెంచడం జరుగుతోంది.

మ.1.00

అది తీర ప్రాంతం అక్కడ వేరుశనగ గతంలో పండించేవారు. ఇప్పుడు అది ఏమి లేకుండా కేవలం సర్వి తోటల మీద ఆధారపడితే, ఈ తోటల ద్వారా వచ్చిన సర్వి బారులను గతంలో సెంట్రింగ్‌కి ఉపయోగించేవారు. ఇవాళ పైపులు రావడంతో సెంట్రింగ్‌కి సర్వి కర్రలను ఉపయోగించక పోవడంతో రేటు పూర్తిగా పడిపోయింది. కేవలం పేపర్‌కి మాత్రమే ఈ కర్రలను ఉపయోగించడంతో రైతులు చాలా సంక్షోభాన్ని అనుభవిస్తున్నారు. గిట్టుబాటు ధర వచ్చే పరిస్థితి లేదు కాబట్టి వాళ్లు వేరే పంటలను వేసుకునే విధంగా ఈ రైతు భరోసా కేంద్రాలు వచ్చినట్లయితే తప్పనిసరిగా భూసార పరీక్షలను నిర్వహించి అక్కడ ఏ పంటలు పండుతాయో, రైతు ఏ పంటను సాగు చేస్తే లాభదాయకంగా ఉంటుందో అవన్నీ నిర్వహించడానికి ఉపయోగపడుతుంది. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రిగారు వ్యవసాయం దండగని ప్రకటించిన తర్వాత మళ్లా దివంగతనేత డా.వైఎస్. రాజశేఖరరెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయాన్ని పండుగగా చేయడం జరిగింది. అదేరకంగా ఆయన కుమారుడైన జగన్‌మోహన్‌రెడ్డి గారు కూడా ఇవాళ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్లడం జరుగుతోంది. మొన్న రైతు భరోసా కార్యక్రమాన్ని చూశాము. రూ.13,500 లను రైతు భరోసాగా ఇవ్వడం, అదే విధంగా రైతుకు కావల్సిన అన్ని కార్యక్రమాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులు బాగుండాలి, రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు ముందుకెళుతున్నారు. ఒక ముఖ్యమైన అంశం పైన చర్చ జరుగుతుంటే, తెలుగుదేశం పార్టీ వారు చేస్తున్న అల్లరి చాలా దారుణంగా ఉంది. శాసనసభలో వారు తక్కువ మంది ఉన్నప్పటికీ ఎక్కువ అల్లరి చేయడం జరుగుతోంది. నేను గతంలో 2009లో కూడా శాసనసభ్యుడిగా ఉన్నాను. ఎప్పుడు కూడా ఇటువంటి అల్లరి లేదు. అప్పుడు తెలంగాణ విభజన గొడవ ఉండేది, కానీ ఇటువంటి పరిస్థితి లేదు. ఇంత దారుణంగా వాళ్లు ప్రవర్తించిన పరిస్థితి లేదు. కానీ చాలా దారుణంగా స్పీకర్ చైర్‌ను అవమానిస్తూ, మరి అక్కడికి వచ్చి చేతులు ఊపుకుంటూ అక్కడి వాతావరణం చూస్తే స్పీకర్ గారిని కొడతారేమో అని భ్రమకలిగించే విధంగా అక్కడ ప్రవర్తించడం జరుగుతోంది. దీని పైన చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ప్రజలందరు మనల్ని చూస్తున్నారు. ఇక్కడ సభలో వాళ్ల సమస్యల పైన చర్చిస్తారని వాళ్లు భావిస్తున్న

నేపథ్యంలో ఇక్కడ ఉన్న కేవలం 20 మంది, ఇవాళ అయితే 12 మందే ఉన్నారు. ఈ 12 మంది చేసిన అల్లరి చాలా దారుణంగా ఉంది. 151 మంది ఇవతల అధికార పక్షంలో ఉండి కూడా వాళ్లను ఏమి చేయలేని పరిస్థితి. బల నిరూపణ చేసుకోవాలంటే కనీసం నిలబడటానికి కూడా సరిపోరు. కానీ వాళ్లకు అవకాశం ఉంది కాబట్టి కేవలం చర్చ జరగకూడదు, ఈ సభ జరగకూడదు, సభ జరిగితే ముఖ్యమంత్రి గారు చేసే కార్యక్రమాలన్నీ ప్రజల్లోకి వెళతాయి, సభ జరగకూడదనే ఆలోచనతో కేవలం ఈ సభను డిస్టర్బ్ చేసే విధంగా వాళ్లు ప్రవర్తించడం జరుగుతోంది. వాళ్ల పైన కఠిన చర్యలను తీసుకోవాలి. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు జరగకుండా వారి పైన చర్యలు తీసుకోవాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రాన్ని బాగు చేయాలని కృతనిశ్చయంతో ఉన్నారు. ముఖ్యంగా రైతులను దృష్టిలో పెట్టుకుని రైతు సంక్షేమమే ధ్యేయంగా వారు పని చేస్తున్నారు. కాబట్టి ఆయనకు మద్దతునివ్వాల్సిన అవసరం ఉంది. వీళ్లు చేస్తున్న ఈ ఆగడాలను ఆపి, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలన్ని ప్రజలకు తెలిసే విధంగా చూడాలి. ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంది. ప్రతిపక్షపార్టీ సభ్యులు సభలో మాత్రమే అల్లరి చేస్తున్నారు. దీనిని కంట్రోల్ చేయమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కుందూరు నాగార్జునరెడ్డి (SRI KUNDURU NAGARJUNA REDDY)(మార్కాపురం)ః ధన్యవాదాలు అధ్యక్షా, ఈ రోజు రైతు భరోసా కేంద్రాల గురించి మాట్లాడటానికి మంచి అవకాశం కలిగింది. రైతు భరోసా కేంద్రాన్ని మైల్‌స్టోన్‌గా మనం కన్సిడర్ చేయొచ్చు. ఎందుకంటే ఇది రైతు పక్షపాత ప్రభుత్వం దానితోబాటు రైతు కోసమే ఈ ప్రభుత్వం ఎన్నుకోబడింది. ఒక మంచి ఆలోచనతో నిన్న మంత్రిగారు రైతు భరోసా కేంద్రాల గురించి చెప్పారు. ప్రతి గ్రామ సచివాలయంలో ఒక రైతు భరోసా కేంద్రం రాబోతోంది. దాని ద్వారా రైతులకు ఎన్నో మంచి కార్యక్రమాలు వాళ్ల దగ్గరకు రాబోతున్నాయి. గ్రామ సచివాలయం ఏ విధంగా మారబోతుందో అందరూ ఒక్కసారి గమనించాలి. మొదట గవర్నమెంటు సర్వీసెస్ అన్నీ ఆఫర్ చేస్తున్నాము. దాని తర్వాత చిన్నగా ఒక్కొక్కటి ఒక్కొక్కటి రైతులకు, ఊర్లో ఉండే ప్రతి ఒక్కరి అన్ని అవసరాలను సమకూర్చే విధంగా గ్రామ సచివాలయం రోజురోజుకు రూపుదిద్దుకుంటుంది. రైతు భరోసా కేంద్రం ద్వారా దానిని మనం One Shop Stop క్రింద కన్సిడర్ చేస్తున్నాము. ఈ One Shop Stop లో రెండు అంశాలు ఉన్నాయి. అగ్రి ఇన్‌పుట్స్, ఇంకొకటి farmers knowledge centre. అగ్రి ఇన్‌పుట్స్ ద్వారా సీడ్స్, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్‌ని రైతులు తీసుకునే అవకాశం ఉంటుంది. రైతులకు ఉండే సమస్యలను అక్కడక్కడ మండలంలో ఉండే కొన్ని సెంటర్లలో సీడ్ డిస్ట్రిబ్యూషన్ జరుగుతుంది. వాళ్లు అక్కడికి వెళ్లి వాళ్ల పంచాయితీ కాకపోయినా మారొక పంచాయితీకి వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి. కానీ ఈ రోజు ఈ రైతు భరోసా కేంద్రం ద్వారా గ్రామ సచివాలయం దగ్గరకు వెళ్లి వాళ్ల ఇంటి దగ్గర ప్రశాంతంగా వాళ్లు తీసుకునే పరిస్థితిని కల్పిస్తున్నారు.

అదేవిధంగా వాళ్లకు ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సర్టిఫైడ్ అండ్ క్వాలిఫైడ్ ప్రోడక్ట్స్‌ని అప్రూవ్డ్ బై ది గవర్నమెంటు అనేది చాలా చాలా అవసరం. ఎందుకంటే డూప్లికేట్ ప్రోడక్ట్స్ మార్కెట్లో చాలా ఉన్నాయి. ఈ డూప్లికేట్స్ ప్రోడక్ట్స్ అన్నింటినీ పూర్తిగా ప్రక్కకు తీసేసి గవర్నమెంటు అప్రూవ్ చేసిన ప్రోడక్ట్స్‌ను మాత్రమే రైతులు వాడినట్లయితే పంట వారి అంచనాలకు మించి వారి చేతికి వస్తుంది. దానితోబాటు ఈ రైతు భరోసా కేంద్రంలో, **Village Agriculture, Sericulture, Horticulture and Animal Husbandry Assistants** ఉంటారు. ఈ రోజు గ్రామాల్లో పశువుల్ని ఒక పంచాయితీ నుంచి మరొక పంచాయితీకి తీసుకెళ్లి వాక్సినేషన్ చేయించడం, వైద్య సేవలను చేయించుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పుడు గ్రామ సచివాలయంలోనే ఫస్ట్ ఎయిడ్ మెడిసిన్ అందుబాటులోకి వస్తుంది. ఇంకా ఏదైన అవసరాలు ఉంటే, వాళ్ల ఆసుపత్రికి తీసుకువెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది. ఇంటువంటి మంచి మంచి కార్యక్రమాలను ప్రభుత్వం చేస్తోంది. మరికొన్ని సర్వీసులను మనం గమనిస్తే, మార్కెట్ ఇంటెలిజెన్స్, ప్రైసెస్ గానీ, ప్రొక్యూర్‌మెంట్ డీటైల్స్‌గానీ, వాళ్ల క్రాప్‌కి ఏ విధంగా మార్కెట్లో ప్రైసెస్ ఉన్నాయి? ఏ విధంగా వాటిని కొనుగోలు చేస్తున్నారు? ఆ కొనుగోలును బట్టి ఎంఎస్‌పి డిసైడ్ అవుతుంది. ఆ ఎంఎస్‌పిని బేస్ చేసుకుని గవర్నమెంటు ఎంతవరకు హెల్ప్ చేయగలము అనేది ఆలోచించడానికి ఆస్కారం ఉంటుంది. దానితోబాటు సాయిల్ టెస్టింగ్, సీడ్ టెస్టింగ్ కొరకు మంచి మంచి ల్యాబ్స్‌ని ఎస్టాబ్లిష్ చేసి, ఫార్మర్‌కి తన భూమిలో ఏ పంటలను పండించొచ్చు? ఆ పంటతోబాటు వారు పండించిన సీడ్‌ని కూడా టెస్ట్ చేస్తారు. ప్రతి ఒక్క ఫార్మర్ పండించిన పంటలకు సీడ్ టెస్టింగ్ ఉంటే క్వాలిటీ ఆఫ్ సీడ్ కూడా అక్కడే మనం డిఫైన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఇటువంటి మంచి కేంద్రాలను మొదలుపెట్టి ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే విధంగా చూడటం జరిగింది. మరొకటి ఫార్మర్స్‌కి ఎనాలసిస్ చాలా చాలా అవసరం. ఎందుకంటే రాష్ట్రంలో ఎంతో మంది రైతులు వివిధ పంటలను పండిస్తుంటారు. మనం ప్రీవియస్ ఇయిర్ డేటాబేస్ ఎనాలసిస్ తీసుకుని, పోయిన సంవత్సరం ఎంత మంది రైతులు ఆ పంటను సాగు చేశారు? దానిని బట్టి ఆ పంటకు ఎంత రేటు వచ్చింది ఈసారి ఎంత మంది సాగు చేస్తున్నారు ఆ పంట రేటు పెరుగుతుందా తగ్గుతుందా అనేది కూడా అంచనా వేయాల్సిన అవసరం ఉంది.

మ.1.10

మంత్రి గారిని రిక్వెస్ట్ చేసేదేమిటంటే భవిష్యత్తులో ఇంత మంది రైతులు ఇన్ని ఎకరాల్లో పంటలు వేస్తే ఇంత దిగుబడి ఆదాయం ఉంది, దాని పైన రైతులు ఇంకా పంట పెంచుకుంటూ పోతే ప్రైస్ తగ్గుతూ పోతుందన్న **analysis** కూడా రైతుల ముందు ఉంచేట్టుగా చర్యలు తీసుకోవాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. దానితో పాటు రైతులకు ఎంత చేసినా మంచిదే. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ప్రతి రోజు రైతుల గురించే ఆలోచన చేస్తోంది. ఈ ప్రభుత్వం గురించి మరొకసారి మనమందరం ఆలోచన చేయాల్సింది ఒకటి. ఏమిటంటే వై.ఎస్.ఆర్.సి. పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయి, వై.ఎస్.ఆర్.సి. పార్టీ అధికారంలోకి వస్తే ఆశలు, ఆశయాలు అన్నీ

నెరవేరుతాయనే ఆలోచనతో ప్రజలు 151 మంది ఎమ్మెల్యేలను మన పార్టీ తరఫున ప్రజలు గెలిపించారు. కచ్చితంగా ప్రజల ఆలోచన మేరకు రైతులకు కావల్సినప్పుడల్లా వర్షం కురిసింది. రైతు పొలాల్లో ప్రతి పంట పుష్కలంగా పండింది. అందువల్ల రాష్ట్ర రైతాంగం, ప్రజానీకం చాలా చాలా సంతోషంగా ఉన్నారు. నవరత్నాలన్నీ ఒక్కొక్కటిగా, ఒక్కొక్కటిగా గడచిన ఏడు నెలల్లో నెరవేరుతున్నాయి. ముఖ్యంగా చెప్పాలంటే రైతాంగం చుట్టే నవరత్నాలన్నీ తిరుగుతున్నాయి. రైతు భరోసాతో ఆ తంతు మొదలైంది, అందులో భాగంగానే రూ.13,500/- లు ప్రతి రైతు ఇంటికి చేరాయి, అమ్మఒడి పథకం ద్వారా ప్రతి ఇంటికి రూ.15 వేలు చేరాయి, ఆరోగ్యశ్రీ పథకంలో చేసిన మార్పుల వల్ల వైద్యపరంగా చాలా మంది లబ్ధి పొందుతున్నారు, జలయజ్ఞంతో సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఉగాది పండుగ నాటికి అర్హులైన పేదలందరికీ గృహాలు అందబోతున్నాయి. అదే విధంగా ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకం వంటి కార్యక్రమాలు కూడా ప్రతి రైతు కుటుంబం చుట్టే నవరత్నాలన్నీ తిరుగుతున్నాయి. ఏదీ వదిలిపెట్టకుండా ప్రతి రైతుకు పూర్తిగా న్యాయం జరిగేట్టుగా ప్రభుత్వం కార్యక్రమాలను ముందుకుతీసుకుపోవడం జరుగుతోంది. గ్రామ స్థాయిలో రైతులు ఎంపిక చేసుకున్న ప్రకారం ధ్రువీకరించబడిన వ్యవసాయ, అనుబంధ రంగాల ఉత్పత్తుల సరఫరా ముఖ్యమైనది. రైతు భరోసా కేంద్రంలో రైతులందరూ కూర్చొని వాళ్లకు ఇంతకు ముందు ఏ విధమైన ఉత్పత్తులు సహాయపడ్డాయో వాటిని మాత్రమే ఎంపిక చేసుకోవడమనేది చాలా చాలా అవసరం. డిజిటల్ సిగ్నేటరీస్‌తో స్మార్ట్ టి.వి. ద్వారా శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులతో ప్రత్యక్ష ముఖాముఖి అని చెప్పారు. ఇది చాలా అవసరం ఎందుకంటే ఎప్పుడో ఆరు నెలలకో, సంవత్సరానికొకసారో రైతు సదస్సు జరిగే సందర్భంలో రైతులు నేరుగా శాస్త్రవేత్తలతో ముఖాముఖి మాట్లాడే అవకాశం ఉంటుంది. కానీ ఇప్పుడు రైతులు శాస్త్రవేత్తలతో ముఖాముఖి మూడు రోజులకొకసారో లేదా వారానికొకసారో చర్చించుకోవడం చాలా అవసరం. రైతులకు ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలను చేస్తోంది. ప్రభుత్వం స్పందన కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహిస్తోంది కాబట్టి ఆ కార్యక్రమంలో రైతులకు వ్యవసాయపరంగా ఇంకా ఎన్నో సమస్యలున్నాయి, స్పందన డ్యాష్ బోర్డ్‌లో Farmers Category క్రింద తీసుకుని రైతులతో వ్యవసాయపరమైన సమస్యలు కాకుండా వాటితో పాటు ఇంకా ఇతర ప్రభుత్వ శాఖలతో ఎదురయ్యే సమస్యలుంటే వాటిని కూడా జోడించి అన్నింటినీ కలిపి స్పందన డ్యాష్ బోర్డ్‌లో ప్రత్యేకంగా ఒక కేటగిరీ క్రింద చేర్చగల్గితే మరింత ప్రయోజనం చేకూరుతుంది. మంత్రి గారిని మరియు ముఖ్యమంత్రి గారిని మరొకసారి కోరుతున్నాను. మార్కాపురం నియోజకవర్గ ప్రజల తరఫున వెలిగొండ ప్రాజెక్టు మరియు వాటర్ గ్రిడ్ పనులను వేగవంతంగా ముందుకు తీసుకుపోతున్న గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన చేసిన గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. థాంక్యూ.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి (SRI KAPU RAMACHANDRA REDDY): ధన్యవాదాలు అధ్యక్షా. సందర్భం కాకపోయినా ఒక విషయం ఇక్కడ చెప్పాలి. మేము మా మిత్రులందరం కలిసి ఒకసారి అమృత్‌సర్ వెళ్లాం. అక్కడ జలియన్‌వాలా బాగ్ అనే ప్రదేశం ఉంటుంది. ఆ జలియన్‌వాలా బాగ్ ఉదంతమేమిటో తెలుసుకోవాలనే ఆలోచనతో మేమంతా ఒక గైడ్ నుంచి తెలుసుకోవడం జరిగింది. ఆ సందర్భంగా ఆ గైడ్ మాకు చెప్పినదేమిటంటే ఒక బ్రిటీష్ జనరల్ అయినటువంటి General Reginald Dyer గారు 13th April, 1919 నాడు బ్రిటీష్ అధికారిగా ఉంటున్న కాలంలో వేల మంది భారతీయుల పైన కాల్పులు జరిపి అందరినీ అక్కడికక్కడే అంతమొందించిన కారణంగా ఒక చారిత్రాత్మక తప్పిదం చేశాడు. అక్కడ చూసి, చరిత్ర తెలుసుకున్న తరవాత మాకందరికీ ఒకటి గుర్తుకు వచ్చింది. ఆనాడు బషీర్‌బాగ్‌లో చంద్రబాబు నాయుడు గారి హయాంలో రైతులు విద్యుత్ ఛార్జీలు తగ్గించండి అని వాళ్లు తమ గోడు వెలబోసుకోవడానికి ఉద్యమిస్తున్న తరుణంలో పిట్టలను కాల్చినట్టుగా రైతులపై కాల్పులు జరిపిన వ్యక్తిగా నిలిచిపోయాడు. ఆనాడు Dyer గారు చేసిన ఉదంతమే చంద్రబాబు నాయుడు గారి హయాంలో కూడా జరిగిందని మేమంతా గుర్తుకు తెచ్చుకున్నాం. అక్కడ మాకు Dyer ఉదంతం గుర్తుకు వచ్చినప్పుడల్లా 28th August, 2000 నాడు చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రానికి, దేశానికి అన్నం పెట్టే రైతుల వెన్నముకను విరగ్గొట్టి కాల్పులు జరిపిన సంఘటన ఈ చరిత్ర ఎన్నటికీ మర్చిపోలేదు. అలాంటి చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్నంతవరకూ రైతుల రక్తాన్ని పీల్చాడు. ఇంతకుముందు కూడా సభలో నేను చెప్పాను. రైన్‌గన్స్ పేరుతో లక్షల ఎకరాల్లో పంటను కాపాడుకోవచ్చని చెప్పి వందల కోట్లు దోచుకున్న *** వాళ్లు. మా ప్రాంతంలో ఇప్పటికి కూడా రైన్‌గన్స్ అంటే అందరికీ చంద్రబాబు నాయుడు గారే గుర్తుకు వస్తారు. రైతుల పేరు చెప్పి రైతుల రక్తాన్ని పీల్చిన జలగలు తెలుగుదేశం పార్టీ ***.

అధ్యక్ష, ఒకసారి రైతుల సంక్షేమం గురించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆలోచన చేసిన వ్యక్తి ఆనాడు పాలించిన డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి పాలనను ఎవరూ మర్చిపోరు. ఆరోజున చంద్రబాబు నాయుడు గారు రైతుల పైన ఫైరింగ్ చేయించిన విషయాన్ని గుర్తుపెట్టుకున్న రాజశేఖరరెడ్డి గారు రైతులకు ఒకటే చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని వారు చెప్పారు. కానీ ఆనాడు కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎగతాళిగా మాట్లాడుతూ కరెంటు తీగలు బట్టలు ఆరేసుకోవడానికి మాత్రమే పనికివస్తాయనే విధంగా ఎన్ని మాటలు మాట్లాడినా, పట్టించుకోకుండా రాజశేఖరరెడ్డి గారు అధికారంలోకి రాగానే రైతులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసిన మహానుభావుడు రాజశేఖరరెడ్డి గారనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. అదే విధంగా రైతులకు రుణమాఫీ చేసినప్పుడు కొంత మంది రైతులు ఆరోజున బాధపడ్డారు. తీసుకున్న రుణం కట్టని రైతులకు రుణమాఫీ చేశారు, అదే విధంగా

*** Expunged as ordered by the Chair

సక్రమంగా కట్టిన రైతులకు కూడా ఏమి చేయబోతున్నారో అని రైతాంగం బాధపడుతుంటే రాజశేఖరరెడ్డి గారు ఒకటే చెప్పారు. ఎంత గొప్ప మనస్సు వారిదంటే సక్రమంగా బ్యాంకుల నుండి తీసుకున్న అప్పును తిరిగి చెల్లించిన రైతులు ఎవరైతే ఉన్నారో వాళ్లకు కూడా ప్రోత్సాహకంగా రూ.5వేల చొప్పున నగదు ఇచ్చిన ఘనత డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారిదని తెలియజేస్తున్నాను. అక్కడే రాజశేఖర రెడ్డి గారి పాలనకు చంద్రబాబు నాయుడు గారి పాలనకు ఉన్న వ్యత్యాసం ఎవరికైనా తెలుస్తుంది.

అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం చెప్పుకోవాలి. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి రాగానే నాలుగు సంవత్సరాల పాటు రైతులకు సంవత్సరానికి రూ.12,500/- ల చొప్పున ఇస్తానని చెప్పి, ఆ కాలాన్ని ఐదు సంవత్సరాలకు పెంచి, ఇచ్చే మొత్తం కూడా రూ.13,500/- లకు పెంచి ఐదేళ్లకు కలిపి మొత్తం రూ. 67,500/- లు అర్హులైన రైతులకు ఇస్తానని చెప్పిన వ్యక్తి గౌరవ ముఖ్యమంత్రి గారు. ఎవరు ఈ కాలంలో ఆ విధంగా ఇచ్చేందుకు ముందుకు వస్తారు? అది కేవలం మన గౌరవ ముఖ్యమంత్రి గారేనని తెలియజేస్తున్నాను. మామూలుగా పల్లెల్లో అందరూ చెప్పుకుంటూ ఉంటారు. అడగనిదే అమ్మ అయినా అన్నం పెట్టదు అని అంటారు. అడగనిదే అమ్మ అయినా అన్నం పెడుతుందో, లేదో గానీ అడగకుండానే పెట్టే వాడు అన్న,అది మన జగనన్న అని ఈ రోజున రాష్ట్ర ప్రజలందరూ అనుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరవాత ఏమేమి చేశారని ఎవరినైనా అడిగితే చెప్పలేనటువంటి, లెక్కకులేని విధంగా పథకాలను అమలు చేస్తున్నారు. ఆ పథకాల పేర్లను పేపరు, పెన్ను ఇచ్చి ఎవరినైనా వ్రాయమంటే ఎవరూ వ్రాయలేరు. ఆరోజున కూడా రాజశేఖరరెడ్డి గారి పాలనలో వారు ప్రవేశపెట్టిన పథకాలు, కార్యక్రమాల వివరాలను పేపరు, పెన్ను తీసుకుని మేము కూడా వ్రాయలేకపోయాం. ఆయనతో పాటు నేను ఎమ్మెల్యేగా ఆనాడు పనిచేసినప్పటికి కూడా రాజశేఖరరెడ్డి గారు ప్రవేశపెట్టిన పథకాలన్నీ ఒకసారి పేపర్ మీద వ్రాయమంటే నేనే కాదు ఎవరు కూడా వ్రాయడానికి చేత అయ్యేది కాదు. ఈరోజు కూడా మళ్లీ అదే పరిస్థితి పునరావృతమైంది. జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరవాత ఏమేమి పథకాలు ప్రవేశపెట్టారో పెన్ను, పేపర్ ఇచ్చి పది నిమిషాల టైమ్ ఇచ్చి నన్ను వ్రాయమంటే, నేనూ వ్రాయలేను. చెప్పాలంటే ఎన్నో ఉన్నాయి. అందులో నాలుగు లక్షల ఉద్యోగాలు, ఆటోవాలాలకు, రైతు భరోసా పథకం, చేనేత కార్మికులకు, మత్స్యకారులకు, అమ్మఒడి వంటి పథకాలతో పాటు వైద్యపరంగా ఎవరైనా డయాలసిస్ చేయించుకునే రోగులకు, జూనియర్ లాయర్స్‌కు, అగ్రిగోల్డ్, మునిసిపల్ కార్మికులకు, ఆశా వర్కర్లకు ఇలా చెబుతూ పోతే చాలా ఉన్నాయి. బయట హైస్కూల్, జూనియర్ కాలేజీల్లో, కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అయ్యే వాళ్లకు పేపరు, పెన్ను ఇచ్చి వ్రాయమంటే కూడా అన్ని పథకాల పేర్లను వ్రాయలేరు. అన్ని పథకాలు ఆయన మనస్సులో ఎట్లా వచ్చినాయో తెలియదు, ఆ విషయం అనుకుంటేనే మాకు ఆశ్చర్యమేస్తోంది. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటైతే చాలావరకు రైతుల సమస్యలు తీరుతాయి. ముఖ్యంగా ఏయే టైమ్‌లో ఏ పంటకు సంబంధించిన విత్తనం, నార పోయాలి అనే

విషయాలు తెలుస్తాయి. చాలా సందర్భాల్లో మనం చూశాం. గ్రామంలో ఒక రైతు శనగ పంట వేస్తే ఊరంతా శనగ పంటనే వేస్తారు. గ్రామంలో ఎవరైనా రైతు వేరుశనగ పంట వేస్తే ఊరంతా రైతాంగం వేరుశనగ పంటనే వేస్తారు. ఏ రైతైనా పొగాకు పంట వేస్తే మిగతా రైతులంతా పొగాకు పంటనే వేస్తారు, అలాగే మిర్చి పంట ఒక రైతు వేస్తే, మిగతా రైతులంతా మిర్చి పంటనే వేస్తారు. అలాంటి పరిస్థితుల్లో రైతుకు ఏ పంట వేస్తే రేటు వస్తుంది, ఏ పంట వేసుకోవాలనే విషయంలో సలహాలు, సూచనలు ఇవ్వడానికి రైతు భరోసా కేంద్రాలు ప్రయోజనం చేకూరుస్తాయి. అదే విధంగా రైతులకు సకాలంలో విత్తనాలు, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, మైక్రో న్యూట్రియంట్స్‌తోబాటు వ్యవసాయ పనిముట్లు కూడా సబ్సిడీతో రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుంది. ఒక మాటలో చెప్పాలంటే ఒక తల్లి బిడ్డను కాపాడుకున్నట్టుగా రైతు విత్తనం వేసిన రోజు నుంచి కూడా పంట చేతికి అందే వరకూ బిడ్డలాగా తోడు ఉండి అన్ని విధాలుగా రైతుకు సహకరించడానికి ఈ రైతు భరోసా కేంద్రాలు ఉపయోగపడతాయి. పంట రైతు చేతికి వచ్చిన తరవాత కూడా తల్లిదండ్రులు ఎదిగిన బిడ్డకు ఏ విధంగా పెళ్లి చేయాలని సంబంధాలు చూస్తుంటారో ఆ విధంగానే రైతు పండించిన పంటకు మంచి రేటు రావాలని చూడటం జరుగుతుంది. ఒకవేళ పండించిన పంటకు బయట మార్కెట్లో రేటు ఎక్కువగా ఉంటే అమ్ముకునే వెసులుబాటు, బయట ధర లేకుంటే ఆ పంటను మంచి ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుగానే బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధికి నిధులు కేటాయించడం జరిగింది.

(గౌరవ సభాపతి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

భారతదేశంలో ఎన్నో రాష్ట్రాలు ఉండొచ్చు, ఎంతో మంది ముఖ్యమంత్రులుగా పనిచేసి ఉండొచ్చు కానీ రైతుల సంక్షేమం విషయంలో ఇంతటి ఆలోచన చేసిన ఘనత ఆనాడు రాజశేఖరరెడ్డి గారికి ఆ తరవాత మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి మాత్రమే దక్కింది. అదే విధంగా నవరత్నాలంటే జగన్మోహన్ రెడ్డి గారు అందరికీ గుర్తుకు వస్తారు. నవరత్నాలు తొమ్మిది, నవగ్రహాలు కూడా తొమ్మిదే. కానీ దశమ గ్రహం అని ఒకటి ఉంటుంది. అదే నారా చంద్రబాబు నాయుడు గారు. వారికి పిల్లనిచ్చిన ఎన్.టి.రామారావు గారు దశమ గ్రహంగా చంద్రబాబు నాయుడు గారని చెప్పారు. చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్నంత కాలం రైతులను ముప్పుతిప్పలు పెట్టారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలకు కూడా పెద్దపీట వేయడం జరిగింది. ఎందుకంటే రైతులకు పొలం ఉన్నప్పటికీ కూడా వర్షాభావం వల్ల విత్తనం వేసినప్పటికి కూడా సరైన పంటలు పండకపోవచ్చు, కానీ ఎకరం పొలంలో పశువులకు గడ్డి పెట్టుకుంటే, పశువులు పెట్టుకోవాలనుకునే సందర్భంలో కూడా రైతుకు ప్రయోజనం చేకూరే విధంగా రైతు భరోసా కేంద్రాలు ఉపయోగపడతాయి.

మ.1.20

గతంలో వ్యవసాయంతోపాటుగా అనుబంధ కార్యకలాపాలు జరగలేదు. పాడి రైతులకు కర్ణాటక తరహాలో ప్రోత్సాహకాలు ఇద్దామని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురాగా అంగీకరించారు. దీనిపట్ల వారికి ఎంతటి చిత్తశుద్ధి ఉందో గుర్తుంచుకోవాలి. అంతేకాదు రైతులు ఏ కారణంతో చనిపోయినా రూ.7.00లక్షలు పరిహారం ఇచ్చేందుకు సిద్ధపడ్డారు. మా నియోజకవర్గంలో ఒక రైతు ఆత్మహత్య చేసుకుని చనిపోతే దానిని భార్యతో కొట్లాడి చనిపోయారని చూపించి ఆ నష్టపరిహారం కూడా అందకుండా చేశారు. రైతుల ఆత్యహత్య అంటే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని కుటుంబ కలహాలనీ ఇతరత్రా కారణాలు చెప్పి రైతులకు పరిహారం అందకుండా చెప్పిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే. రోగాల బారినపడి పశువులు చనిపోయిన సందర్భంలో బీమా సదుపాయం ఈ ప్రభుత్వం కల్పించింది. రైతులకు పెట్టుబడి ఖర్చులు, విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు, పరీక్షా కేంద్రాల కల్పన వంటి సదుపాయాలను జగనన్న ప్రభుత్వం కల్పించింది. ఇవన్నీ రైతుల పాలిట వరాలు. దేవుడు కోరుకుంటే వరాలు ఇస్తారు అంటారు కానీ అడగకుండానే వరాలు ఇచ్చే దేవుడు జగన్మోహన్ రెడ్డి గారు అని రైతులందరూ సంతోషిస్తున్నారు. కరవుకు పుట్టిల్లు అయిన అనంతపురం జిల్లాలో మేము పుట్టి పెరిగాము ఇటువంటి ముఖ్యమంత్రులు లేనందున కరవు కారణంగా మేమంతా వలసపోయి బ్రతికాము. అనాడే ఇటువంటి ముఖ్యమంత్రి ఉండి ఉంటే మేము ఊరు వదలి వలస పోయేవారము కాదు. ఏది ఏమయినప్పటికీ సంతోషంగా ఉండే రైతులు ఎక్కడైనా ఉన్నారా అంటే అది ఆంధ్రప్రదేశ్‌లోనే అని చెప్పవచ్చు. జగన్మోహన్ రెడ్డి గారికి రైతన్నలంతా జీవితాంతం రుణపడి ఉంటారు. అందుకు వారికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. భైరవానితిప్ప ప్రాజెక్టు ద్వారా రాయదుర్గం నియోజకవర్గానికి నీరు ఇస్తామని అడిగిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుతో రైతన్నలకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు (SRI SAMBANGI VENKATA CHINA APPALANAIDU): అధ్యక్షా, రైతు భరోసా అంశంపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు. రైతన్నల ఖాతాలకు రైతన్న భరోసా సొమ్ము జమ చేయడం బహుశా ఈ భారతదేశంలో ఎక్కడా లేదని, మన రాష్ట్రంలోనే జరిగిందని నేను భావిస్తున్నాను. గౌరవ సభ్యులంతా చెప్పినట్లు ప్రభుత్వం తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగానే రూ.12,500 చొప్పన నాలుగు సంవత్సరాల పాటు రూ.50,000 ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పి అధికారంలోకి వచ్చిన తరవాత రైతన్నల బాధలను పూర్తిగా అవగాహన చేసుకున్న వ్యక్తిగా మొదటి సంవత్సరం రూ.13,500 ఇచ్చారు. ఐదు సంవత్సరాలకు రూ.67,500 ఇచ్చి ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి గారికే దక్కుతుందని తెలియజేస్తున్నాను. తిండి తినేందుకు పంటలు పండించేదే రైతన్నలు అయితే ఆ రైతులకు చాలా దౌర్భాగ్యమైన పరిస్థితులు నెలకొన్నాయి. రుణమాఫీ అని చెప్పిన గత ముఖ్యమంత్రి రైతన్నలను తమ

భూమి తాలుకు పాసుపుస్తకాల జిరాక్స్‌లంటూ జిరాక్స్ సెంటర్ల చుట్టూ తిప్పేందుకే పరిమితం అయ్యారు తప్ప రుణమాఫీ జరగలేదు. అటువంటి సందర్భంలో ప్రతి రైతు ఖాతాలో వ్యవసాయ ఖర్చులకు రూ.13,500 ఇచ్చినందుకు చాలా సంతోషపడుతున్నారు. వ్యవసాయం చేసినందుకు మనకు కూడా ప్రభుత్వం జీతాలు ఇస్తే బాగుంటుంది అని రైతులంతా అనుకుంటున్నారు, దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ అటువంటి పరిస్థితులు వచ్చే అవకాశం కూడా ఉంది. స్వాతంత్ర్యానంతరం రైతుల గురించి ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి మన జగన్మోహన్ రెడ్డి గారు. ఈరోజు ఎరువులు, పురుగు మందులు అన్ని విషయాల్లో రైతులు దగాకు గురైన పరిస్థితులు ఉన్నాయి. గ్రామ సచివాలయ కేంద్రంలోనే తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు స్వచ్ఛమైన ఎరువులు, పురుగుమందులు అందించడం ఎంతో గొప్ప విషయం. రైతుకుటుంబంలో జన్మించిన వ్యక్తిగా వారికి నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, ఒక గుండు సూది తయారు చేసే పారిశ్రామిక వేత్త అందుకు అయ్యే పెట్టుబడి, ఉత్పత్తి, మార్కెటింగ్ ఖర్చులకు తోడు లాభాన్ని కలిపి అమ్ముకునే వెసులుబాటు ఆ పారిశ్రామిక వేత్తకు ఉండగా, తినేందుకు తిండి గింజలు పండించే అన్నదాతకు ఆ వెసులుబాటు లేదన్న విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. రైతు పగలు, రాత్రి అని తేడా లేకుండా నెలలపాటు కష్టించితే కానీ ఆ పంట చేతికి రాదు. వాతావరణ పరిస్థితులు అనుకూలించి చేతికందిన పంటను అమ్ముకునేందుకు గిట్టుబాటు ధర లేకుండా ఉంటున్న పరిస్థితులను మనం చూస్తున్నాం. ఆ విషయాన్ని గ్రహించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు, మద్దతు ధరలను కల్పించినప్పటికీ సరిపోదు. రైతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. చిన్న రైతులకు, పెద్ద రైతులకు సహాయాలు అందుతున్నాయి కానీ మధ్యతరగతి రైతాంగం మాత్రం అటు కూలి పనులకు వెళ్లలేక, వ్యవసాయం చేసుకునేందుకు తగినంతగా పొలం లేని కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ మధ్య తరగతి రైతాంగం గురించి ఆలోచించాల్సిన అవసరం గౌరవ ముఖ్యమంత్రి గారిపై ఉందని నేను ఒక రైతు కుటుంబీకునిగా తమద్వారా తెలియజేసుకుంటున్నాను. ఈరోజు పంటలు వేసే సమయంలో ఉన్న ధరలు పంట చేతికందే సమయానికి ఉండటం లేదు. అందుకు ఉదాహరణగా మన ప్రభుత్వం కిలో వంద రూపాయలకు ఉల్లి కొనుగోలు చేసి ఇరవై అయిదు రూపాయలకు సరఫరా చేస్తున్న సందర్భం ఉంది. భవిష్యత్‌లో పంటలు చేతికి అందేనాటికి ఉండే ధరను ముందుగానే నిర్ణయించేందుకు ఈ ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు రాష్ట్రంలోని రైతాంగం చాలా అదృష్టంగా భావిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు తీసుకుంటున్న నిర్ణయాల పట్ల రైతులంతా ఆనందంగా ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారికి తమద్వారా విన్నవించుకునేది ఏమనగా మధ్యతరగతి రైతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవల్సిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.30

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః ముఖ్యమంత్రిగారు రిప్లై ఇవ్వాల్సి ఉంది, నాగేశ్వరరావుగారూ, మీరు తొందరగా పూర్తిచేయండి.

శ్రీ కారుమూరి వెంకట నాగేశ్వరరావు (SRI KARUMURI VENKATA NAGESWARA RAO) (తణుకు)ః అధ్యక్షా, రైతులు బాగుండాలి. రైతులు బాగుంటేనే కూలీలు బాగుంటారు. కూలీలు బాగుంటేనే రైతులు బాగుంటారని ఆరోజున రాజశేఖరరెడ్డిగారు ఉచిత విద్యుత్ ఇచ్చే కార్యక్రమం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చారు. ఆరోజున అప్‌ల్యాండ్‌లో ఎకరాల పొలాలు ఉన్నా గానీ పండించుకోలేని పరిస్థితిలో రైతులు ఉంటే ఆరోజు రాజశేఖరరెడ్డిగారు ఉచిత విద్యుత్ ప్రకటించగానే నాలుగైదు ఎకరాలు పండించుకునేవారు. ఆరోజు చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు యాభై రూపాయలు కరెంటు బిల్లు కట్టలేదని ఫీజులు కూడా పట్టుకుపోయి పంటలు ఎండిపోయే పరిస్థితిలో ఉంటే, రాజశేఖరరెడ్డిగారు ఉచిత విద్యుత్ ప్రకటించగానే వందల ఎకరాలు పంటలు వేసుకున్నారు. ఆరోజున అప్‌ల్యాండ్ ఏరియాలో వలస కూలీలుగా ఉండేవాళ్లు. కానీ వాళ్లకు అక్కడే ఎక్కువ రోజులు పని కల్పించి వాళ్లకు ఎక్కువ డబ్బులు వచ్చేవిధంగా చేసి అటు రైతు బాగుండేలాగా, ఇటు కూలీలు కూడా బాగుండేలాగా ఆరోజు తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం అని ఈ సందర్భంగా మీకు మనవిచేస్తున్నాను. ఆనాడు రాజశేఖరరెడ్డిగారు రైతులకు ఏరకంగా పెద్దపీట వేశారో అంతకన్నా రెండు అడుగులు కాదు, నాలుగు అడుగులు ముందుకేసి ఇవాళ జగన్మోహన్‌రెడ్డిగారు రైతు భరోసా విషయంలో, రైతు భరోసా కేంద్రాల విషయంలో ఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చి రైతుకు నేను ఉన్నాను, మీరు పంటలు పండించుకోండి అని చిన్న, సన్నకారు రైతులందరికీ భరోసా ఇచ్చి ముఖ్యమంత్రి భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి జగన్మోహన్‌రెడ్డిగారే అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇవాళ రైతులందరూ కూడా చాలా ఆనందంగా, హాయిగా ఉన్నారు. రైతు భరోసా అన్నారు. అన్న ప్రకారంగా ఇలా క్లిక్ నొక్కారు, మా అకౌంట్లలో అలా డబ్బులు పడ్డాయని రైతులు చెప్పారు. జగన్మోహన్‌రెడ్డిగారు రైతుల్ని కాపాడతారు, రైతులను మేలుగా చూసుకుంటారు అనే ఒక నమ్మకం, ఒక భరోసా. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏ రకంగా లబ్ధి చేకూరుతుందనేది చాలామంది రైతులకు తెలియదు. రైతు భరోసా కేంద్రాలు పెట్టి అన్ని రకాలుగా రైతులకు మద్దతు ఇచ్చి, ఏ పంటలు వేసుకుంటే వారికి ఎక్కువ ఆదాయం వస్తుంది, మేలైన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, రైతులు మోసపోకుండా, కల్తీ విత్తనాలు కొనకుండా, మంచి మెటీరియల్ అందించే విధంగా రైతు భరోసా కేంద్రాల్లో పెట్టి ఆ భూమి సారవంతంగా ఉందా, లేదా అని పరీక్ష చేసి, రైతులు ఎన్ని రకాలుగా అభివృద్ధి చెందాలో, ఎన్ని రకాలుగా పంటల్లో లాభాలు రావాలో, ఎన్నిరకాల మెలకువలు తెలియజేసే విధంగా ఇవాళ రైతు భరోసా కేంద్రాల్లో పెడుతోన్న ఈ కార్యక్రమం

ఒక మహోత్తర కార్యక్రమం. జగన్మోహన్‌రెడ్డిగారు రైతుల గుండెల్లో నిలిచిపోతారనటానికి ఇదే నిదర్శనం అని తెలియజేస్తున్నాను.

ఇవాళ రైతే రాజు. ఇవాళ శుభ్రంగా తిని వచ్చి ఇక్కడ కూర్చున్నాము. రైతు లేనిదే మానవాళి లేదు. ఎందుచేతంటే ఒక ఊరిలో ఒక నర్తకి నాట్యం చేయకపోయినా ఫర్వాలేదు, ఒక విమానం ఎగరకపోయినా ఫర్వాలేదు, ఒక రైలు వెళ్లకపోయినా ఫర్వాలేదు, ఒక బస్సు నడవకపోయినా ఫర్వాలేదు, ఒక సినిమా యాక్టర్ లేకపోయినా ఫర్వాలేదు, కానీ రైతులు లేకపోతే మానవాళి లేదు. రైతులు పొరపాటున కాడి పడేసి పంటలు పండించకపోతే ఇవాళ మన పరిస్థితి ఏంటి? రూ.100కోట్లతో పరిశ్రమను పెడితే వెంటనే ఆ పరిశ్రమకు నష్టం వచ్చిందని రూ.100కోట్లో ఎంతో బీమా ఇచ్చేస్తున్నాము. కానీ రైతులను ఇవాళ చూసుకునేది, రైతులతో చిరస్థాయిగా ఉంటారనే నమ్మకం, భరోసా మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు మాకు ఉన్నారు, ఏదైనా సరే చేయడానికి సిద్ధంగా ఉన్నారని రైతులు భావిస్తున్నారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే ఇందాక చెప్పాను. మనం భోజనం చేశాకే ఊళ్లో నర్తకి నాట్యం చేస్తుందంటే చూడటానికి వెళ్తాం, అలాగే ఒక సినిమా ఆడుతుందంటే మా తణుకు బస్సెక్కి ఆ సినిమా చూసి భోజనం చేయటానికి వస్తారు, అదే హైదరాబాదు వెళ్లాలంటే ట్రైన్ ఎక్కి భోజనం చేయటానికి వస్తారు, అదే విమానం ఎక్కి ఢిల్లీ వెళ్లాలంటే భోజనం చేసిన తర్వాతనే విమానం ఎక్కుతారు. అదే రైతు పండించిన పంటే లేకపోతే ప్రతిఒక్కడూ కడుపులో కాలుపెట్టుకుని బ్రతికినంతకాలం బ్రతకవలసిందే. అది గుర్తించిన మన ముఖ్యమంత్రిగారు ఇవాళ రైతే రాజు, ఈ రాష్ట్రానికి, దేశానికి రైతే వెన్నెముక అని గుర్తించి వాళ్లకు ఇంత సపోర్ట్ ఇస్తున్నందుకు ముఖ్యమంత్రిగారికి చేతులెత్తి దణ్ణం పెడుతున్నాను. ఇవాళ అన్ని రంగాలనూ కూడా సమృద్ధిగా, చక్కగా, మంచి సుపరిపాలన అందిస్తోన్న ముఖ్యమంత్రి భారతదేశ చరిత్రలో ఈ జగన్మోహన్‌రెడ్డిగారే మిగిలిపోతారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎవరైనా ఒక ముఖ్యమంత్రి వస్తే ఒక సబ్జెక్టునే పట్టుకుని దానిమీదే వెళ్లిపోతూ ఉంటారు. కానీ జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయినప్పటినుంచీ ఆయన చెప్పిన మాటలన్నీ కూడా నెరవేరుస్తూ అన్ని వర్గాల వారికి మేలు చేసే కార్యక్రమాలు చేస్తోన్న మా ముఖ్యమంత్రిగారు చల్లగా ఉండాలి, ఇంకా పది పథకాలు పెట్టి ప్రజలను చల్లగా చూడాలి. సమయం లేదు అంటున్నారు కాబట్టి మరొకసారి మాట్లాడతాను. గౌరవ ముఖ్యమంత్రిగారికి చేతులెత్తి నమస్కరిస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ పీడిక రాజన్న దొర (SRI PEEDIKA RAJANNA DORA) (సాలూరు) : ధన్యవాదాలు అధ్యక్షా. మా ప్రభుత్వం వచ్చాక గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన నవరత్నాలలో మొట్టమొదటిది "రైతు భరోసా". రైతుకు భరోసా ఇస్తేనే ఏ కార్యక్రమమైనా జరుగుతుంది. ఆ భరోసాను అమలుచేయడానికి వ్యవసాయానికి సంబంధించిన అన్ని అంశాలకు రైతులు వేర్వేరు చోట్లకు

వెళ్లక్కర్లేదు. అన్నీ కూడా ఒకేచోట జరిపించడం కోసమే ఈ రైతు భరోసా కేంద్రాలను గౌరవ ముఖ్యమంత్రిగారు ఏర్పాటుచేస్తున్నారు. మనం గతంలో చూశాం. ఇదే తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబునాయుడుగారు వ్యవసాయం అంటే దండగఅన్నారు. కానీ అప్పుడు మహానుభావులు, రైతు బాంధవుడు, ఆపద్బాంధవుడు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు రైతుల గురించి ఒక మాట చెప్పారు. వ్యవసాయం అంటే దండగ కాదు, వ్యవసాయం పండగ అని చెప్పారు. రైతు భూమి పుత్రుడు. ప్రతి రైతు కూడా భూదేవి కొడుకు. భూదేవిని సంరక్షించినప్పుడు రైతులందర్నీ కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదుకుంటున్నారంటే భూదేవికి పెద్ద కొడుకుగా ఆ భూదేవిని పూజించి మంచి ఫలాలు తీసుకురావడం కోసం రైతు భరోసా కల్పించడంతోబాటు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగింది. అంతేకాదు, డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు రైతుల కోసం మొట్టమొదటిగా ఉచిత విద్యుత్ ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి. దానిని నిరాటంకంగా మా ముఖ్యమంత్రివర్యులు కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా, రైతులు ఇబ్బందిపడుతున్నారని ఆనాడు కేంద్రప్రభుత్వంతో కూడా మాట్లాడి 2008లో రైతు రుణాలన్నీ మాఫీ చేసి రైతులకు అండగా రాజశేఖరరెడ్డిగారు ఉన్నారు. ఈరోజు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి బిడ్డ, రైతు బిడ్డ అయిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు దానిని ఆచరిస్తున్నారు. ఆరోజు రాజశేఖరరెడ్డిగారు రైతును రాజు చేస్తే, ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారు రైతును మహారాజు చేశారు. ఆరోజు రాజు, ఈరోజు మహారాజు. రైతు భరోసా ద్వారా మొన్ననే మనందరం కూడా ఒక్కొక్క రైతుకు రూ.13,500లు చొప్పున ఇవ్వడం జరిగింది. ముందు రూ.12,500లు అని హామీ ఇచ్చినా రైతు కష్టాలు, బాధలు, సమస్యలు, ఇబ్బందులు చూసిన తరవాత మరో రూ.1,000లు పెంచి రైతులకు ఇవ్వడం జరిగింది. దానితోపాటు ఇంకా రైతులందరికీ కూడా విత్తనాలు, ఎరువులు, అలాగే ధరల స్థిరీకరణ నిధి, పంటల బీమా, అలాగే తొమ్మిది గంటలు పగటిపూట విద్యుత్ ఇవ్వడం, ఇవి కాకుండా ఎక్కడైతే వ్యవసాయం కోసం నేల అనువుగా ఉంటుందో అక్కడ బోర్లు తవ్వించి రైతులు నిరాటంకంగా వ్యవసాయం చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారు. అలాగే మొన్న రైతు భరోసా ఇచ్చేటప్పుడు కూడా కొంతమంది రైతులకు కొన్ని కారణాల వల్ల డబ్బులు అందలేదని, ఎవరైతే ఇబ్బందుల్లో ఉన్నారో, సమస్యల్లో ఉన్నారో వారందరూ రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి వారికున్న సమస్యలన్నింటినీ రైతు భరోసా కేంద్రాల ద్వారా పరిష్కరించుకోవచ్చు. ముఖ్యంగా, రెవెన్యూలో వెబ్‌ల్యాండ్ సిస్టం వల్ల కొందరి రైతుల భూములు తప్పుగా రికార్డు అయినందున వాటిని సవరిస్తే రైతుకు అన్నివిధాలా మేలు జరుగుతుంది. వెబ్‌ల్యాండ్ సిస్టంలో కొన్ని పొరపాట్లు జరగడం వల్ల కొంతమంది రైతులకు రూ.13,500లు అందకపోవడం, అలాగే కొన్నిచోట్ల కౌలురైతులకు, సన్న, చిన్నకారు రైతులకు, ROFR కింద గిరిజన రైతులకు రైతు భరోసా మొత్తం అందలేదు.

మ.1.40

ఈ **Web Land system** కూడా సక్రమంగా **digitalization correct** చేస్తే రైతు భరోసా కేంద్రాలను రైతులందరూ సక్రమంగా వినియోగించుకొని వారి అవసరాలను వెబ్‌ల్యాండ్‌ని నిర్వహించే అధికారికి చెప్పి నివృత్తి చేసుకోవచ్చు.

గిరిజన ప్రాంతాల్లో పోడు భూముల్లో, బీడు భూముల్లో అనేక రకాల పంటలు, మిల్లెట్స్ పండిస్తారు. మన రాష్ట్రంలో పండించే మిల్లెట్స్‌కు భారతదేశంలో, ప్రపంచంలో ఎంత గిరాకీ ఉందో మనందరికీ తెలుసు. రైస్ కన్నా మిల్లెట్స్‌కు మనమంతా ప్రాధాన్యతను ఇస్తున్నాం. కొర్రలు, ఊదలు, సామలు, అరికలు తింటే మంచి ఆరోగ్యంగా ఉంటారని మనందరకూ తెలుసు, అందుకే ఆ పంటలు పండిస్తున్నారు. ఈ పంటలను గిరిజన ప్రాంతాల్లో పండిస్తున్న వారికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలని కోరుతున్నాను.

పది మందికి అన్నం పెట్టే వాడు, మానవత్వం ఉన్న మంచి మనిషి రైతు. వారికి ఉన్న ఇబ్బందులు, బాధలు, సమస్యలు బహుశా ఎవరికీ ఉండవు. విత్తనాలు వేసినప్పటి నుంచి పంట చేతికి అందేవరకు కూడా అతివృష్టి, అనావృష్టి కారణాల వల్ల రైతులు ఇబ్బందులు పడతారు. పంట కోసం తీసుకున్న రుణం తీర్చడం కోసం ఇబ్బందులు పడతారు. వీటన్నింటి నుంచి రైతులకు ఉపసమనం కల్గించడానికి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల్ని ఆదుకోడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు వీటిని పెట్టారు. వీటిని అన్ని నియోజకవర్గాల్లో, మండలాల్లో ఏర్పాటుచేయాలి. రైతులకు ఎటువంటి సమస్య వచ్చినా రెవెన్యూ ఆఫీస్‌కు, వ్యవసాయాధికారుల దగ్గరకు వెళ్లడానికి అక్కర లేకుండా రైతు భరోసా కేంద్రానికి వెళితే మా సమస్యలు తీరుతాయని నమ్మకం కలిగేటట్లు రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖలు ప్రయత్నించాలని తెలియజేస్తున్నాను. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. జైహింద్, జై జగన్.

శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి (SRI KATASANI RAMBHUPAL REDDY) (పాణ్యం): అధ్యక్షా, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా దివంగతనేత రాజశేఖర్ రెడ్డి గారి గురించి చెప్పాల్సిన అవసరం ఉంది. వైఎస్ కుటుంబం అంటేనే రైతులకు అన్ని విధాలా సాయం చేసే కుటుంబంగా ఈరోజు రైతు భరోసా కేంద్రాలను తీసుకువచ్చారు.

దివంగతనేత రాజశేఖర్ రెడ్డి గారు 2004 ఎన్నికల్లో పాణ్యం నియోజకవర్గంలో ప్రచారంలో 'అన్నా, రేపు మన ప్రభుత్వం వస్తే ఇక్కడ గోరకల్లు రిజర్వాయర్ చాలా రోజుల నుండి పెండింగ్‌లో ఉంది, దానిని కచ్చితంగా పూర్తి చేయాలని ఆనాడు చెప్పాను. అధికారంలోకి వచ్చిన తరవాత అసెంబ్లీలో గోరకల్లు రిజర్వాయర్ గురించి లిస్ట్‌లో చేర్చకపోతే, ఆ లిస్ట్ చదివిన తరవాత నేను డైరెక్ట్ రాజశేఖర్ రెడ్డి

గారితో అన్నా, మనం ఆనాడు ఎన్నికల ప్రచారంలో చెప్పాం, గోరకల్లు రిజర్వాయర్ గురించి లిస్ట్‌లో లేదని అంటే వెంటనే పొన్నాల లక్ష్మయ్య గారికి చెప్పి లిస్ట్‌లో చేర్చిన నాయకుడు దివంగతనేత రాజశేఖర్ రెడ్డి గారు.

ఈ టాపిక్ నేను ఎందుకు ప్రస్తావించానంటే రాజశేఖర్ రెడ్డి గారి తనయుడు జగన్మోహన్ రెడ్డి గారు రైతులను అన్నివిధాలా ఆదుకొనే విధంగా, ఈరోజు రైతు భరోసా కేంద్రాలను, వైఎస్సార్ రైతు భరోసా ఇచ్చారు. ఈ రాష్ట్రంలో ఉండే రైతులందరికీ కూడా నిర్భయంగా, కచ్చితంగా వారు వ్యవసాయం చేసుకోడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ధైర్యాన్ని కల్పించారు. కష్టపడి పంటలు పండించండి, పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర ఇచ్చే పూచీ నాది, మార్కెట్‌లో సరైన గిట్టుబాటు ధర రాకపోతే కచ్చితంగా మంచి రేటు కల్పిస్తానన్న నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు.

తండ్రి, కొడుకులు ఇద్దరు ఈ రాష్ట్రంలో రైతు కుటుంబాలు బాగుండాలని కోరుకున్నారు. నేను అవధూత కాశిరెడ్డి నాయన దగ్గరకు పోయినపుడు ఏదైనా కావాలనుకున్నప్పుడు మనసులోదృఢమైన సంకల్పం ఉందా లేదా అని మాట్లాడేవాడు. కానీ ఒక రాజకీయ నాయకుడికి ప్రజలకు, రైతులకు సేవచేయాలనే దృఢమైన సంకల్పం ఉంటే తప్పకుండా చేస్తాడు. అటువంటి ఆనాటి నాయకుడు రాజశేఖర్ రెడ్డి గారు, ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి గారు. ప్రజలకు, రైతులకు మంచి చేయాలనే దృఢమైన సంకల్పం వారికి ఉంది. ఈ దృఢమైన సంకల్ప బలానికి దేవుడు, ప్రకృతి ఇద్దరూ కరుణించి మంచి వర్షాలు వచ్చాయని ఈ ఆరేడు నెలల పరిపాలన చూస్తే తెలుస్తుంది.

గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పరిపాలనలో వర్షాలు లేక ఎంతోమంది రైతులు ఇబ్బందిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరవాత దేవుడు, ప్రకృతికరుణించి మంచి వర్షాలు వచ్చి రాష్ట్రంలోని రిజర్వాయర్లు అన్నీ నిండాయి. రైతులకు మంచి పంటలు పండాయి.

ఈ సభాముఖంగా ముఖ్యమంత్రి గారికి ఒక విజ్ఞప్తి చేయదలచాను. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఇచ్చే సలహాలను, పల్లె సృజన అనే వాళ్లను కూడా రైతు భరోసా కేంద్రాల్లో భాగస్వాములు చేయాలని కోరుతున్నాను. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలానికి సంబంధించి పొదుపు లక్ష్మి గ్రూపు సభ్యులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. ఎక్కడైతే ప్రకృతి వ్యవసాయం చేస్తున్న వారికి ఎంకరేజ్ చేసి, ఇతర రైతులకు ఉపయోగపడే విధంగా వారి సలహాలు, సహాయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు నా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S. JAGANMOHAN REDDY): అధ్యక్షా, గ్రామాల్లో రెండు వేల జనాభాకు గ్రామ సచివాలయాన్ని నెలకొల్పాం. అందులో భాగంగా 11,158 గ్రామ సచివాలయాలు వాటి పక్కనే రైతు భరోసా కేంద్రాలను నెలకొల్పుతున్నాం. 20 ఫిబ్రవరి 2020 నాటికి

3,300 కేంద్రాలు, మార్చి నాటికి 5,300 కేంద్రాలు, ఏప్రిల్ నాటికి 7,300 కేంద్రాలు ఆపరేషన్‌లోకి వస్తాయి. రాబోయే ఖరీఫ్ నాటికి మొత్తం 11,158 కేంద్రాలు ఆపరేషన్‌లోకి వస్తాయి.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో రైతు భరోసా కేంద్రాలను నెలకొల్పడం చాలా ముఖ్యమైనది. రాబోయే రోజుల్లో రైతుల అవసరాలు ఆ గ్రామంలోనే పరిష్కారం అయ్యేటట్లుగా చేసే పరిస్థితి ఉంటుంది. రైతు భరోసా కేంద్రాలల్లో గ్రామ సచివాలయాల్లో ఆల్‌రెడీ రిక్రూట్‌మెంట్ అయివున్న వాళ్లు, agriculture, horticulture, sericulture కు సంబంధించి అసిస్టెంట్లు, Animal Husbandry కు సంబంధించి వెటర్నరీ అసిస్టెంట్లు, వెటర్నరీ డాక్టర్లు అక్కడే కూర్చుంటారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన పర్సన్ గ్రామ సచివాలయంలో ఉంటారు కనుక అవసరమైనపుడు వచ్చిపోతుంటారు. Village levelకు సంబంధించి bank correspondent కూడా అక్కడే జరుగుతుంది.

రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు సంబంధించిన ప్రతి అంశాన్ని అక్కడే అడ్రస్ చేస్తారు. వీటిల్లో రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడమే కాకుండా పక్కన live workshop కూడా ఉంటుంది.

మ.1.50

వ్యవసాయంలో best agricultural practices ను రైతులకు నేర్పించి వారికి అవగాహన కల్పించే కార్యక్రమం కూడా చేస్తారు. రైతులకు నేర్పించడమే కాకుండా, రైతులకు ఏదైనా డౌట్ ఉంటే వెంటనే రైతు భరోసా కేంద్రానికి రావొచ్చు. తనకున్న డౌట్‌ను అడగొచ్చు. ఆ క్వశ్చన్‌కి వెంటనే ఆన్సర్ చేయడానికి group of experts ని కూర్చోపెడుతున్నాం. డైరెక్టుగా కాల్‌సెంటర్ వ్యవస్థను క్రియేట్ చేస్తున్నాం. రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానం చేస్తున్నాం. డైరెక్టుగా వీడియో స్క్రీనింగ్ చేసే కార్యక్రమాలు కూడా చేస్తున్నాం. నిపుణులు సూచనలు, సలహాలు కూడా ఇస్తారు. ఇదొక్కటే కాదు రైతు భరోసా కేంద్రంలో రైతులకు వ్యవసాయానికి సంబంధించి అవగాహన కల్పిస్తారు, ఇవి కల్పిస్తూనే ప్రతీ అంశంలోనూ రైతులకు తోడుగా ఉంటారు. రైతు భరోసా కేంద్రాల నుంచే క్వాలిటీతో కూడిన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు స్టాంప్ వేసి అమ్ముతారు. రైతులు ఎక్కడా కూడా నష్టపోయే పరిస్థితి రాకూడదు, విత్తనాలకు, పురుగుమందులకు, ఎరువులకు సంబంధించి క్వాలిటీ ఉన్నాయా లేదా అనే విషయం రైతులకు తెలియనే తెలియదు. ఎవరో వ్యక్తి విత్తనాలు అమ్మేవారు చెప్పింది రైతులు విని తీసుకొచ్చి పొలంలో వేశాక అవి కల్తీ విత్తనాలని తెలుస్తుంది. కొన్ని విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు కల్తీవి ఇచ్చారని వింటుంటాం. రైతులకు మాత్రం నష్టపోయే వరకు తెలియని పరిస్థితి. ఇటు వంటి పరిస్థితిని పూర్తిగా మారుస్తూ, రైతుభరోసా కేంద్రాల్లో క్వాలిటీ తో కూడిన విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు స్టాంప్ వేసి అమ్ముతారు. ఇదే రైతు భరోసా కేంద్రాల్లో ఇచ్చే సర్వీసులు ఫిష్, ఆక్వా కల్చర్‌కు సంబంధించిన సీడ్, quality tested feed, వాటికి సంబంధించిన బెస్ట్ ప్రాక్టీసెస్ కూడా నేర్పిస్తారు, సప్లై కూడా చేస్తారు. అదొక్కటే కాకుండా పశువులకు మొట్టమొదటి సారిగా హెల్త్ కార్డులు ఇస్తున్నాం. పంటల బీమా, పశువుల బీమా, ప్రభుత్వ స్కీంలకు సంబంధించి అన్నికార్యక్రమాలకు

అవగాహన అక్కడి నుంచే చేస్తారు. రైతు భరోసా కేంద్రాల్లో సాయిల్ టెస్టులు చేస్తారు. సీడ్ టెస్టింగ్ ఫెసిలిటీకి సంబంధించి ఏ రైతన్న కూడా ఇక్కడ నుంచి కొనుగోలు చేసిన విత్తనమే కాకుండా బహుశా తనకు ఎక్కడైనా దొరికితే ఆ క్వాలిటీ ఎలా ఉందో తెలుసుకునేందుకు ఆ గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రానికి వెళ్లి అక్కడ పరీక్ష చేయించుకునే అవకాశం కూడా ఉంటుంది. ధాన్యం రైతులకు మేలు చేయడానికి మాయిశ్చర్ మీటర్స్ కూడా రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకువచ్చే కార్యక్రమం చేస్తున్నాం. రాబోయే రోజుల్లో రైతులకు సంబంధించి, రైతులు పండించిన పంటలు అమ్ముకోవాలని మొట్టమొదటిసారిగా పేపరులో ప్రకటన కూడా ఇచ్చాం. రైతులు పంట వేసేటప్పుడే ఫలాన పంటకు కనీస గిట్టుబాటు ధర నిర్ణయించి ఇంతకన్నా తక్కువ ధరకు ఏ రైతైనా కూడా తెగనమ్ముకోవలసిన పనిలేదు. ఇంతకన్న తక్కువ ధరకు ఎవరైనా కొనుగోలు చేస్తుంటే ప్రభుత్వం ఇంటర్‌వీన్ అయి ప్రభుత్వం ప్రొక్యూర్ చేస్తుందని ప్రకటన కూడా ఇచ్చాం. (బల్లలు చరిచారు) పంటకు కనీస గిట్టుబాటు ధర ఎంత, ఆ పంట ఎప్పుడు వస్తుంది, ఆ ప్రొడక్షన్ వచ్చిన పిరియడ్‌లో రబీకి ఏ పంటను ప్రొక్యూర్ చేస్తామో కూడా రాశాం. రైతు భరోసా కేంద్రాలు రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచి రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసే కార్యక్రమాలు కూడా చేస్తాయి. పండించిన పంటను రైతు అమ్ముకోలేని పరిస్థితి వచ్చినప్పుడు, ఆ రైతు ఎక్కడికి వెళ్లాలి, ఆ రైతు దళారీల చేతుల్లోకి వెళ్లి తెగనమ్ముకునే పరిస్థితి రాకుండా చూసేందుకు రైతు భరోసా కేంద్రాలు, రైతు దగ్గర ఉన్న పంటకు కనీస గిట్టుబాటు ధర నిర్ణయించి ఆ ధర కన్నా తక్కువ రేటుకి ఎవరూ అమ్ముకొనే పనిలేకుండా, ఇంతకన్నా ఎక్కువ రేటు వస్తే బంగారంగా అమ్ముకోండి ఇంతకన్నా తక్కువ రేటు వస్తే మాత్రం ప్రభుత్వమే డైరెక్టుగా కొనుగోలు చేసే పరిస్థితి కూడా రైతు భరోసా కేంద్రాలే తీసుకుంటాయి. రైతుల దగ్గర నుంచి పంటను కొనుగోలు చేయడమే కాకుండా రాబోయే రోజుల్లో రైతు భరోసా కేంద్రాల నుంచే విత్తనాల పంపిణీ కార్యక్రమాలు చేయబోతున్నాం. రైతులకు సంబంధించి ప్రతీ కార్యక్రమం కూడా రైతు భరోసా కేంద్రాల నుంచే ప్రారంభం అవుతాయి. రేప్పొద్దున చెప్పిన ప్రభుత్వ స్కీంలపై ఉంటాయి. ఈ-క్రాప్‌పైన అవగాహన కల్పించే కార్యక్రమం చేయడం, గ్రామంలో ఏ పంట వేస్తే బాగుంటుందో సలహాలు ఇవ్వడం, జిల్లాను యూనిట్ కింద తీసుకొని, ఒక మండలాన్ని ఒక యూనిట్ కింద తీసుకొని, చివరికి గ్రామాన్ని ఒక యూనిట్ కిందకు తీసుకువచ్చి ఆ ఊరిలో వేసిన పంటకు మంచి గిట్టుబాటు ధరలు వస్తాయని, రాష్ట్ర వ్యాప్తంగా పంటల పరిస్థితి పరిశీలించి ఈ పంటకు ఇంత డెఫిసిట్ ఉంటుందని, ఎక్కువ పంట వేస్తే నష్టపోతారని, వేరే పంటలు వేయమని రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చే పరిస్థితి ఈ రైతు భరోసా కేంద్రం చేపడుతుంది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఎక్కడా కూడా రాజీపడకుండా రైతులకు అన్ని రకాలుగా తోడుగా ఉండే కార్యక్రమం చేస్తున్నాం. ఆర్థిక పరిస్థితి అన్యాయంగా ఉన్నా, చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం పోతూ పోతూ విపరీతమైన బకాయిలు పెట్టి పోయినా కూడా ఏరోజు కూడా మాకు ఇన్ని సమస్యలు ఉన్నాయి, ఈ సమస్యలు ఉన్నాయి కాబట్టి మేము ఇచ్చిన మాట వెనకడుగు వేస్తున్నామన్న మాట కూడా దేవుడి దయతో ఏరోజూ చెప్పలేదు. (బల్లలు చరిచారు) దేవుడు సహకరించాడు, ప్రజలు దీవించారు, రైతు భరోసా అనే కార్యక్రమం మామూలుగా అయితే మేము మేనిఫెస్టోలో ఈ సంవత్సరం

ఇస్తామని పెట్టలేదు. మేము అధికారంలోకి వచ్చేసరికి జూన్ దాటిపోయింది. మేనిఫెస్టోలో మేము నాలుగు సంవత్సరాలపాటు ఇస్తామని పెట్టాం. సంవత్సరానికి రూ.12500చొప్పున నాలుగు సంవత్సరాలకు కలిపి రూ.50,000 రైతు భరోసా కింద ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పాం. ఈ సంవత్సరం ఇవ్వాలని మేనిఫెస్టోలో పెట్టలేదు. కానీ రైతులకు మంచి చేయాలనే ఉద్దేశం, తపన, తాపత్రయంతో మేనిఫెస్టోలో చెప్పినవే కాకుండా ఈ సంవత్సరం అక్టోబర్‌లో రైతు భరోసా ఇచ్చాం. (బల్లలు చరిచారు) ఖరీఫ్‌కే కాకుండా రబీకి కూడా వెంటనే అందుబాటులోకి తీసుకువచ్చే కార్యక్రమం చేశాం. మేము మేనిఫెస్టోలో నాలుగు సంవత్సరాలని చెప్పాం, సంవత్సరానికి రూ.12,500లు చొప్పున ఇస్తామని చెప్పాం. కానీ ఇప్పుడు నాలుగు సంవత్సరాలకు బదులుగా ఐదు సంవత్సరాలు చేశాం. సంవత్సరానికి రూ.12,500లని చెప్పినా ఇప్పుడు రూ.13,500 చొప్పున రైతు భరోసా పథకం ఐదు సంవత్సరాల పాటు ఇచ్చే కార్యక్రమం చేశాం. దానిలో భాగంగా రైతులకు, కౌలు రైతులకు దాదాపు 46లక్షల మందికి రూ.13,500లు ఇస్తున్నామని గర్వంగా ఈ వేదిక నుంచి చెబుతున్నాను.

మ.2.00

రైతులకు ఉచితంగా బీమా. రైతులు బీమా ప్రీమియం కట్టే పరిస్థితి నుంచి ఉపశమనం ఇస్తూ, వారు ప్రీమియం కట్టవలసిన అవసరం లేకుండా ప్రభుత్వమే వాళ్లు కట్టాల్సిన ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా చెల్లిస్తుంది. రైతులు ఏమాత్రం ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టాల్సిన పనిలేదు. కేవలం ఒక రూపాయి కట్టి ఈ-క్రాప్‌లో బుక్ చేసుకోండి. తరవాత ప్రభుత్వమే చూసుకుంటుందని రైతులకు భరోసా ఇస్తూ, ఇన్సూరెన్స్ ప్రీమియం కింద రూ.2100కోట్లు రైతుల తరఫున ప్రభుత్వమే భరిస్తుందని గర్వంగా చెబుతున్నాను.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరుస్తూ వారి హర్షం వ్యక్తం చేశారు)

అధ్యక్షా, జూన్‌లో మేము అధికారంలోకి వచ్చాం. వచ్చిన వెంటనే రైతుల కోసం వడ్డీ లేని రుణాలు అనే మరో గొప్ప స్కీంను కూడా లాంచ్ చేశాం. గతంలో కనీసం రైతులకు వడ్డీలేని రుణాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. ఆ స్కీం ఎప్పుడో ఎగిరిపోయింది. అటువంటి పరిస్థితి నుంచి మళ్లీ ఈరోజు వైఎస్సార్ వడ్డీ లేని రుణాలు అని మళ్లీ రైతుల కోసం ఈ సంవత్సరం ప్రవేశపెట్టామని చెప్పి గర్వంగా చెబుతున్నాను. ఈ సంవత్సరంలో ఖరీఫ్‌లో, రబీలో ఎవరైతే క్రాప్ లోన్స్ తీసుకున్నారో వాళ్లందరికీ వడ్డీ లేకుండా రుణాలు ఇస్తాము. ఆ వడ్డీలను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని గర్వంగా చెబుతున్నాను. కాసేపటి కిందట నేను ప్రకటనలను కూడా చూపించాను. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి అని రూ.3000కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని తీసుకువచ్చాం. రైతన్నలకు తోడుగా ఉంటాం. ఏ రైతు కూడా తాను పండించిన పంటను తక్కువ రేటుకు అమ్ముకోవలసిన పరిస్థితి రాకుండా చూస్తామని మరొక్కసారి భరోసా ఇస్తున్నాను.

రైతన్నలకు తొమ్మిది గంటలపాటు పగటిపూటే కరెంటు ఇవ్వాలనే తపన, తాపత్రయంతో అడుగులు ముందుకు వేశాం. అధికారంలోకి వచ్చిన తరవాత విద్యుచ్ఛక్తి శాఖాధికారులతో రెవ్యూలు చేసినప్పుడు రైతులకు ఉచితంగా తొమ్మిది గంటలపాటు కరెంటు ఇచ్చే పరిస్థితిపై మాట్లాడితే రాష్ట్రంలో 6663 అగ్రికల్చర్ ఫీడర్లు ఉంటే ఇందులో దాదాపుగా 40శాతం అగ్రికల్చర్ ఫీడర్లలో తొమ్మిది గంటలు పగటిపూటే కరెంటు ఇచ్చే సామర్థ్యం పెంచాలన్నారు. దానికి రూ.1700కోట్లు ఖర్చు పెడితేనే ఆ ఫీడర్లలో ఆ సామర్థ్యం పెరుగుతుంది, అప్పుడే తొమ్మిది గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతామని అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.1700కోట్లు కూడా వెంటనే అధికారులకు ఇచ్చి ఈ ఖరీఫ్‌కి అయినా మొత్తం 100శాతం అగ్రికల్చర్ ఫీడర్ల ద్వారా తొమ్మిది గంటలు పగటిపూటే కరెంటు ఇచ్చే పరిస్థితి తీసుకురావాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే ఈ జూలై నాటికి 100శాతం అగ్రికల్చర్ ఫీడర్లు ఆ స్థాయిలోకి తీసుకువస్తున్నాం అని విద్యుచ్ఛక్తిశాఖ కన్‌ఫాం కూడా చేసింది. ఇప్పటికే 60శాతం ఫీడర్ల ద్వారా ఈ సంవత్సరం రైతులకు ఉచితంగా కరెంటు కూడా ఇస్తున్నామని చెప్పారు. జూలై నుంచి 100శాతం ఫీడర్ల ద్వారా రైతులకు తొమ్మిది గంటలు పగటిపూట కరెంటు ఇచ్చే పరిస్థితికి వెళతాం.

అధ్యక్షా, రూ.2000కోట్లతో Calamity Relief Fund కార్యక్రమంతో అడుగులు ముందుకు వేశాం. ఇవన్నీ కూడా రైతులందరూ బాగుండాలని, వాళ్లకి మంచి జరగాలని, రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో టెక్నాలజీ సహాయంతో అగ్రికల్చర్ మిషన్ కూడా స్థాపించాం. దానికి చైర్మన్‌గా నేనే ఉన్నాను. చాలా ప్రముఖులు అందులో సభ్యులుగా ఉన్నారు. దాంట్లో రైతులు, స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ వాళ్లు, సాయినాథ్ అనే ప్రముఖ జర్నలిస్ట్ కూడా దాంట్లో ఉన్నారు. అందరం కూడా ప్రతీ నెలా కలుస్తాం. వారందరి సూచనలు, సలహాలు కూడా తీసుకుంటాం. ఇప్పుడు జరుగుతున్న పరిస్థితులు ఏమిటి, రాష్ట్ర పరిస్థితులు ఏమిటి, వీటిని మెరుగుపరచడం కోసం ఏం చేయాలి అన్న ఆలోచనలు అక్కడ జరుగుతాయి. జరిగిన తరవాత వాటిని ఇంప్లిమెంట్ చేస్తూ ఒక మిషన్ మోడ్‌లో వెళతామని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. ఇలా ప్రతీ అడుగు రైతుల కోసం వేస్తామని చెప్పడానికి గర్వపడుతూ, రాబోయే రోజులలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఇంకా మంచి చేసే పరిస్థితి ఎక్కువగా రావాలని నేను ఆశిస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు)

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Home and Disaster Management to move the Government Resolution.

GOVERNMENT RESOLUTION

SMT. MEKATHOTI SUCHARITHA (MINISTER FOR HOME AND DISASTER MANAGEMENT): Sir, I beg to move :

"A Cabinet Sub-Committee was constituted on 26.06.2019 Vide G.O.Rt.No.1411, GA (Cabinet-1) Department, to review major policies, projects and key administrative decisions by the Government since bifurcation of A.P. on June 02, 2014.

According to the Cabinet Sub-Committee, even before the formal announcement regarding the location of the capital at Amaravati was made, it appears large scale insider trading was done resulting in certain individuals and associations acquiring huge extents of landed property for speculative purposes leading to legitimate conclusion that large scale insider trading was done and official secrets were leaked out by responsible persons occupying positions of trust and responsibility. The Cabinet Sub-Committee identified an extent of 4,070 acres and mentioned that some more extent would be identified if a detailed investigation is carried out.

The House, therefore, resolves to request the Government to conduct an immediate and detailed inquiry by entrusting it to an appropriate agency and enquire in to the whole affair and direct the Government to initiate steps to punish the guilt as per the law and in the public interest."

MR.DEPUTY SPEAKER: Motion moved.

మ.2.10

MR.DEPUTY SPEAKER: Let us start a discussion on the subject.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): సార్, సభలో గతంలో పూర్తి స్థాయిలో మనం చర్చ జరిపాము. లెజిస్లేచర్ అఫైర్స్ మినిస్టర్ గారు, సభ్యులు గోవర్ధన్ రెడ్డి గారు దీనిపైన సుదీర్ఘంగా మాట్లాడి ఎక్కడెక్కడ ఎలా జరిగిందో, 4070 ఎకరాలు ఏ రకంగా ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందనే అంశాలు, ప్రతీ ఎకరా ఏ వ్యక్తి తీసుకున్నారనే అంశాలు కూడా పూర్తిగా సభలో చర్చ జరిపాము. సభలో చర్చ జరిపిన దానిని బట్టి ఆరోజు స్పీకర్ గారు కూడా తమ ఆదేశాల్లో దీనిపైన తప్పనిసరిగా ఎంక్వైరీ చేయాలని చెప్పడం జరిగింది. ఈరోజు యునానిమస్‌గా సభ నుంచి ఒక తీర్మానం పాస్ చేయాలని హోమ్ మినిస్టర్ గారి ద్వారా రెజల్యూషన్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఈరోజు సభ అభిప్రాయం తీసుకుని, దానిపైన పూర్తి స్థాయిలో ఎంక్వైరీ జరిపి కచ్చితంగా ఇన్‌సైడర్ ట్రేడింగ్ చేసిన వాళ్లను తప్పనిసరిగా శిక్షించాలని మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్(MR.DEPUTY SPEAKER): సభ్యులు దీనిపైన ఎవరైనా మాట్లాడే వాళ్లుంటే మాట్లాడవచ్చు.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి (SRI KAPU RAMACHANDRA REDDY): అధ్యక్షా, మనము ప్రజలచేత ఎన్నికైనప్పుడు ప్రమాణము చేస్తాము. ఏ సమాచారాన్నైనా కానీ మనము మన కర్తవ్యాన్ని నిర్వహించేందుకు అవసరమైన మేర తప్ప ఏ వ్యక్తికి గానీ, వ్యక్తులకు గానీ దానిని బహిరంగ పరచమని ప్రమాణము చేశాము. కానీ ఇక్కడ పరిస్థితి ఏమి జరిగిందంటే ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి చంద్రబాబు నాయుడు గారు ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉంటూ అతను, అతని సహచరులు అందరూ కలిసి కంచే చేనుమేసినట్లుగా అయింది. సామాన్యంగా పల్లెల్లో చెబుతారు. ఎవరికైతే దేనినైతే బాధ్యతగా రక్షించవలసిన బాధ్యత ఉందో అలాంటి వ్యక్తి బాధ్యతను విస్మరించి తను కాపాడుకోవలసిన దానికి నష్టం కలిగిస్తే కంచే చేను మేసినట్లుగా సామెత చెబుతారు. ఇక్కడ అన్ని రకాల ప్రజలకు, ప్రజల ఆస్తులకు, ప్రభుత్వానికి బాధ్యతగా ఉంటూ రక్షణ కల్పించవలసిన ప్రభుత్వం, ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఆరోజు స్వార్ధ ప్రయోజనాల కోసం వాళ్లకు కావలసిన వాళ్లకు దోచిపెట్టడం కోసం ఎక్కడ రాజధాని వస్తుందో వాళ్లకు ముందే తెలుసు కాబట్టి కావలసిన వాళ్లకు మాత్రమే చెప్పి అక్కడ రైతులను మోసం చేసి, ఆ భూములను వాళ్లు తక్కువ రేటుకి కొని రాజధాని వచ్చిన తరవాత ఎక్కువ రేటుకు అమ్ముకోవాలనే దురుద్దేశం ఉంది. నిజంగా ఇంతకన్నా ఘోరం ఇంకెక్కడా కనబడదు. వాళ్లందరికీ తెలుసు. ఈరోజు దబాయిస్తున్నారు. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చింది, మేము ఎప్పుడు కొన్నాము అని దబాయిస్తున్నారు. నిజంగా మొన్న ఆర్థిక మంత్రి గారు చెప్పినట్లు ఈరోజు కూడా మాకు చుట్టుప్రక్కల ఎన్ని గ్రామాలున్నాయో తెలియదు. ఆ గ్రామాల పేర్లు మాకు తెలియవు. కాబట్టి ఎక్కడెక్కడ ఉన్నవాళ్లో వచ్చి ఎక్కడెక్కడో లోపల మారుమూల ప్రాంతంలో ఉన్న రైతుల దగ్గరకు వెళ్లి వాళ్ల భూములు తక్కువ రేటుకి కొన్నారు. ఈరోజు వాళ్లు అమ్మకానికి పెట్టుకున్నారంటే ఇది చాలా నీచం. దీని గురించి సభలో కూడా సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఇప్పుడే కాదు, చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా కూడా ఏయే రకాలుగా దోచుకోవాలా అని ఎదురుచూస్తుంటారు.

ఒక చిన్న ఉదాహరణ చెప్పాలి. దీనిని ఎక్కువ అనుకోవద్దు. ఒక రాజుకు ఒక అల్లుడు ఉంటాడు. ఆ అల్లుడిని ముఖ్యమైన శాఖలో ఖజానాకు అధిపతిగా రాజు నియమిస్తాడు. ఖజానాకు అధిపతిగా ఉన్న అల్లుడు వచ్చిన ఆదాయాన్ని కొల్లగొడుతూ ఉంటే ఆ రాజు ఆ అల్లుణ్ణి ఉద్యోగం నుంచి తీసేస్తాడు. మరలా వాళ్ల కూతురు వచ్చి నా భర్తను ఉద్యోగంలో నుంచి తీసేస్తే ఎట్లా, వేరే ఉద్యోగం ఇవ్వమంటే ఖజానా వద్ద ఉండి కొల్లగొడుతున్నాడు అని ఆరోగ్య శాఖ ఇస్తారు. అప్పుడు ఆయన ఆరోగ్య శాఖలో ఉంటూ అనవసరంగా ప్రతీ దానికీ డబ్బులు వసూలు చేసి అవినీతి చేస్తుంటాడు. మరలా ఉద్యోగం నుంచి తీసేస్తారు. రెండవసారి వాళ్లు చూస్తే ప్రతీ దాంట్లో అవినీతి చేస్తున్నాడని ఆయనకు మరలా రక్షణశాఖ ఇస్తాడు. అప్పుడు ఆయన ఏమి చేస్తాడంటే ఇక్కడ కూడా డబ్బులు ఇచ్చిన వాళ్లను వదిలిపెట్టి తప్పుచేసిన వాళ్లందర్నీ వదిలిపెట్టి ఎవర్నిబడితే వాళ్లను లోపల వేస్తుంటాడు. అక్కడ కూడా అవినీతి చేస్తుంటాడు. ఇవన్నీ తెలిసిన తరువాత మరలా ఉద్యోగం తీసేస్తారు. మరలా ఆయన కూతురు వచ్చి నా భర్త ఉద్యోగం పోతే ఎలాగ నాన్నా, మరలా ఉద్యోగమివ్వమంటే అల్లుడు ఎక్కడా కూడా అవినీతి

చేయకుండా ఉండాలని ఎందుకంటే ఉద్యోగం తీసేస్తే కూతురు ఊరుకోదు. కాబట్టి కూతురు ఎలాగైనా ఉద్యోగమివ్వాలని చెబితే రకరకాల శాఖల్లో ఉద్యోగాలు ఇస్తారు. ఎక్కడకు వెళ్లినా సరే వెతుక్కుని వెతుక్కుని అవినీతి చేస్తుంటాడు. అప్పుడు అంతా ఆలోచన చేసి ఆ రాజు ఏమి చేస్తాడంటే అల్లుడికి సముద్రం దగ్గరకు పోయి అలలు లెక్కపెట్టి రమ్మంటాడు. ఎందుకంటే ఎలాగైనా జీతం ఇవ్వాలి. ఉద్యోగం తీసేస్తే కూతురు ఊరుకోదు. అందువలన సముద్రం దగ్గరకు ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు అలలు లెక్కపెట్టమని డ్యూటీ వేస్తారు. అప్పుడు అల్లుడు ఏమి చేశాడంటే అక్కడ కూడా అవినీతి మొదలు పెడతాడు. అందరూ రాజు దగ్గరకు వచ్చి మొరపెట్టుకుంటారు. అయ్యా మీ అల్లుడి అవినీతి తట్టుకోలేకపోతున్నాము. మమ్మల్ని రక్షించమని వేడుకుంటారు. అప్పుడు రాజు ఆశ్చర్యపోతాడు. ఎక్కడ అవినీతి చేయకూడదని సముద్రం దగ్గర అలలు లెక్కపెట్టడానికి వేస్తే అక్కడ ఒక రూల్ పెడతాడు. రాజు గారు అలలు లెక్కపెట్టమన్నారు. ఇక్కడకు పడవలు రాకూడదు. చేపలు పట్టేవాళ్లు రాకూడదు. ఎవరూ రాకూడదని ఆదేశాలిస్తాడు. ఎందుకంటే రాజాజ్ఞ అని చెబుతాడు. చేపలు పట్టుకోవాలంటే డబ్బులు, పడవలు రావాలంటే డబ్బులు అక్కడ బీచ్‌లోకి వెళ్లాలంటే డబ్బులు పెడతాడు. అలలు లెక్కపెట్టే ఉద్యోగం ఇచ్చినా కూడా అక్కడ అవినీతి చేస్తారు. అదేవిధంగా ఈ తెలుగుదేశం పార్టీ వాళ్లు ఎక్కడెక్కడ అవినీతి చేయవచ్చో వెతికి వెతికి పట్టుకుంటారు. ఇసుక నుంచి తైలం తీయడం సాధ్యం అవుతుందో కాదో గానీ, ఇసుకలో కూడా వాళ్లు అవినీతి చేయగల సమర్థులు. కాబట్టి తెలుగుదేశం పార్టీ వాళ్లు అధికారంలో ఉన్న రోజులలో చేయని పాపం లేదు, చేయని అవినీతి లేదు, దోచుకోని ఏరియా లేదు. అడుగడుగునా అవినీతి. ఎక్కడబడితే అక్కడ దోచుకున్నారు. కాబట్టి ఈ రాజధాని ప్రాంతంలో భూములకు సంబంధించి ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందనేందుకు ఎన్నో ఉదాహరణలు వచ్చాయి. దానికి సంబంధించిన సమాచారం కూడా వచ్చింది. కానీ వీళ్లు ఎలాంటి వాళ్లంటే ఏ దొంగతనం చేసినా తప్పించుకునే బుద్ధిమంతులున్నారు. కానీ ఈసారి మాత్రం ఇంతవరకూ ఎంత దోపిడీ చేసినా, ఇంతవరకూ *** ఎంత మేసినా కూడా తప్పించుకుని పోతూనే ఉన్నారు. ఇలాంటి వాళ్లు దేశద్రోహులతో సమానం. ఎందుకంటే ప్రజలను మోసం చేసిన వ్యక్తి, దేశానికి మోసం చేసినట్లే కాబట్టి ఈసారి మాత్రం దొంగలు తప్పించుకుని పోవడానికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకూడదు. కాబట్టి అందరూ సభ్యులు కూడా ఏకగ్రీవంగా కోరుతున్నారు కాబట్టి దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఎవరెవరు దీంట్లో ఉన్నారో అందర్నీ వెతికిపట్టుకుని వాళ్లు తెలుగుదేశం నాయకులు అయి ఉండొచ్చు, వాళ్ల బంధువులు అయి ఉండొచ్చు, వాళ్ల బినామీలు అయి ఉండొచ్చు, వాళ్ల డ్రైవర్లు అయి ఉండొచ్చు, వాళ్లింట్లో పనిమనుషులు అయి ఉండొచ్చు, ఎన్నో రకాలుగా అవినీతి జరిగింది. నేరుగా వాళ్లే తీసుకోవడం జరిగింది. కొంతమంది బినామీ పేర్లతో కొనడం జరిగింది కాబట్టి కొంత మంది మా పేరుతో భూమి లేదని ఛాలెంజ్ చేస్తున్నారు. వాళ్ల పేరుతో లేనంత మాత్రాన వాళ్లు చేసిన బినామీ ట్రాన్సాక్షన్లు కూడా తప్పకుండా తప్పే. కాబట్టి ఎవరెవరి పేర్లు వాళ్లు సొంతంగా కొన్నారో, ఎవరెవరు బినామీ పేర్లతో

*** Expunged as ordered by the Chair

కొన్నారో పూర్తి స్థాయిలో విచారించి దొంగలు తప్పించుకోవడానికి అవకాశం లేని విధంగా చర్యలు తీసుకుని వాళ్లకు శిక్ష విధించాలని నేను కూడా నా అభిప్రాయాన్ని చెబుతున్నాను. థ్యాంక్యూ.

మ.2.20

శ్రీ కారుమూరి వెంకట నాగేశ్వరరావు(SRI KARUMURI VENKATA NAGESWARA RAO): అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్ర రాజధాని ఇక్కడ అక్కడ అని లీక్స్ ఇచ్చి చాలా మందిని ఇబ్బంది పెట్టే కార్యక్రమం చేశారు. నూజివీడు ఏరియాలో వస్తుందిని లీక్ ఇవ్వగానే చాలా మంది అభాగ్యులు అక్కడ భూములను కొనుక్కోవడం జరిగింది. ఇంకొకచోట అన్నప్పుడు ఇంకొకచోటకు వెళ్లి భూములను కొనుక్కోవడం జరిగింది. కానీ ఈ లోపల ఆయన ఎక్కడైతే స్థాపించాలని అనుకున్నారో అక్కడ వారి అనుయాయులు ఈ చుట్టూ భూములను కొనుగోలు చేయడం జరిగింది. ఎందుకంటే ఫైనాన్స్ మినిస్టర్‌గారితోబాటు మిగిలిన మంత్రులందరూ ఆ విషయాల గురించి మాట్లాడారు. ఎవరెవరికి ఎంతెంత భూమి ఉందో, వాళ్లందరు ఎవరి మనుషులో కూడా తెలుసు. అందులో ఏ మాత్రం దాపరికం లేకుండా బయటపడింది. ఎందుకంటే అందులో సీపీఎంకి సంబంధించిన వాళ్లెవ్వరు లేరు, వైఎస్ఆర్‌సిపి పార్టీకి చెందిన వాళ్లెవ్వరు లేరు. ఇంకొక పార్టీకి చెందిన వాళ్లెవ్వరు లేరు. అంతా వాళ్ల అనుయాయులే ఉన్నారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందనడానికి ఇది నిదర్శనమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. నేను నిన్న కూడా చెప్పాను ఒక ముఖ్యమంత్రికి పెట్టే బుద్ధి ఉంటే ఒక ముఖ్యమంత్రికి కొట్టే బుద్ధి ఉంటుందని. ఇవాళ జగన్‌మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి ఈ ప్రజలకు ఏ రకంగా మేలు చేయాలి, ఏ రకంగా వారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే ఆలోచనతోనే ఆయన పని చేస్తున్నారు. కానీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఏ రకంగా దోచుకోవాలి, ఏ రకంగా దాచుకోవాలనే ఆలోచనతో ముందుకెళ్లి ఇవాళ ఇక్కడకొచ్చాము. మేము ఇక్కడ చల్లగా బాగానే ఉన్నాము, మాకు ఆహారం పెడుతున్నారు. కానీ మా డ్రైవర్లు, గన్‌మెన్లు అందరు కూడా బయట భగభగమని మండుతున్న ఎండలో ఆహారం లేకుండా బయట కొనుక్కోవడానికి కూడా ఆహారం దొరకని పరిస్థితుల్లో ఒక ఎడారిలో పడేసినట్లు ఇక్కడ పడేశారు. వాళ్ల బాధ అరణ్యరోదన. ఇక్కడ ఎంతసేపు అతను దోచుకునే దాచుకునే విధానానికే అలవాటు పడ్డాడని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇక్కడ చాలా దారుణమైన పరిస్థితులు జరిగాయి. ఈ విషయంలో ఆల్‌రెడీ ఎంక్వైరీ వేశారు. ఎందుచేతంటే వాళ్లు సత్యదూరమైన మాటలు చెప్పడంలో దిట్ట, చంద్రబాబు నాయుడు గారు చెబుతారంట – వేపచిగురు తినగా తినగా తియ్యగా అయిపోతుందని. అలాగే ఏదైనా దొంగా దొంగా అంటే దొంగైపోతారు. అలాంటివి చేయడంలో వారు దిట్ట. ఈ ఎంక్వైరీ వేయాలని నిన్న అధ్యక్షుల వారు కూడా చెప్పారు. దీని మీద సీబీఐ ఎంక్వైరీ వేయాలని నిన్న కౌన్సిల్లో రాజుగారు కూడా అన్నారు. సీబీఐ ఎంక్వైరీ వేస్తేనే కరెక్టు రిజల్ట్స్ వస్తాయి. ఎందుకంటే నిన్న పయ్యావుల కేశవ్ గారు మాట్లాడుతూ వారి అబ్బాయి పేరు మీద భూమి ఉంటే, మేము ఇల్లు కట్టుకోవడానికి అవసరం లేదా, మేము ఇంటి కోసం కొన్నామంటున్నారు. ఎక్కడ ఇల్లు

కట్టుకుంటారు అధ్యక్షా సైట్ అంటే ఒక గుంటూరు నాగార్జున యూనివర్సిటీ ప్రక్కనో, విజయవాడ ప్రక్కనో, గుంటూరు దగ్గరో కొనుక్కుంటారు. ఎన్నో కిలో మీటర్ల దూరంలో వ్యవసాయం చేసుకునే చోట, వరదలు వచ్చే చోట కొనుగోలు చేసి, మేము ఇల్లు కట్టుకోవడం కోసం కొనుగోలు చేశామంటే, ఎన్ని అబద్ధాలైన ఆడగలరు అనడానికి ఇది నిదర్శనమని మీకు తెలియజేస్తున్నాను. దీని విషయంలో సీబీఐ ఎంక్వైరీ వేసి దొంగలందర్నీ బయటకు తీసి ప్రజలకు మేలు చేయాలని కోరుతున్నాను. ఇందాకనే అగ్రికల్చర్ గురించి మాట్లాడుకున్నారు. రాజశేఖరరెడ్డి గారు అగ్రికల్చర్‌కు పెద్దపీట వేస్తే జగన్‌మోహన్‌రెడ్డి గారు కూడా పెద్దపీట వేస్తున్నారు. వ్యవసాయం దండగ అనే మనిషి చంద్రబాబు నాయుడు గారు. అందుకే ఇంత పచ్చగా పండే పొలాల్ని, మూడు పంటలు పండే పొలాల్ని, చుట్టుప్రక్కల టౌన్లకు మంచి కూరగాయలను అందించే ఈ పొలాల్ని, నాశనం చేశారు. అతను వ్యవసాయన్ని చూడలేదు అనడానికి ఇది నిదర్శనం. అందుచేతి దీని పైన ఖచ్చితంగా సీబీఐ ఎంక్వైరీ వేసి దోషులందర్నీ శిక్షించి ఇక్కడున్న రైతులందరికీ మేలు జరిగే విధంగా చూడాలి. జగన్‌మోహన్‌రెడ్డిగారు మూడు రాజధానులు అనే అంశాన్ని తీసుకున్నారో దానికి పూర్తి మద్ధతుగా మా నియోజకవర్గం ప్రజలందరు కోరుకుంటున్నారని తెలియజేస్తున్నాను.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా గౌరవ హోంశాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానం పై - ఒకటి రాష్ట్రంలో ఇక్కడ జరిగిన అవినీతి, అక్రమాలు, రాజధాని పేరిట చేసిన దందాలను ప్రజలందరూ చూస్తున్నారు. దీని మీద అసలు ఏమి జరిగింది, ఏమి జరుగుతుందో చూడమని గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిగారు నియమించిన సబ్-కమిటీలో నేను కూడా ఒక సభ్యుడ్ని. ఆ సబ్-కమిటీలో చర్చిస్తూ లోతుకు వెళ్లేకొద్ది కొన్ని నిజాలు చాలా ఆశ్చర్యంగా ఉన్నాయి. కొన్ని ఆధారాలతో ఉన్నవే తీసుకుంటేనే 4070 ఎకరాలను వాళ్లకు కావాల్సిన వాళ్లు ఇన్‌సైడర్ ట్రేడింగ్ ద్వారా కొనుక్కున్నారనేది బయటకు వచ్చింది. కొన్నిసార్లు మనం ఆశ్చర్యపోతాము. అబద్ధాన్ని కూడా గట్టిగా చెబితే నిజమని నమ్ముతారనే సిద్ధాంతాన్ని మొట్టమొదటి నుంచి చంద్రబాబు నాయుడు గారు అనుసరిస్తుంటారు. మొన్న జరిగిన సభలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ లేచి మాట్లాడుతూ ఎస్, నేను కొనుక్కున్నాను తప్పేముందని మాట్లాడుతూ ఆయనొక సలహానిచ్చారు. ఆ సలహాను కూడా స్వీకరించమని నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆయన ఏమన్నారంటే మోదీ గారు తీసుకొచ్చిన బినామీ ట్రాన్సాక్షన్స్ ప్రొహిబిషన్ యాక్టును ఇంప్లిమెంటు చేయండి, మాకేమి అభ్యంతరం లేదన్నారు. దాని ద్వారా మీరు ఏదైనా యాక్షన్ తీసుకోవచ్చని చెబుతున్నారు. తప్పకుండా ఆ యాక్టును కూడా పరిశీలించి అవకాశం ఉంటే దానిని కూడా తీసుకోమని సూచిస్తున్నాను. దాని తోబాటు చాలా యాక్టులకు తూట్లు పొడిచారు. ప్రధానంగా ల్యాండ్స్‌కి సంబంధించి మన రాష్ట్రంలో ఉన్న యాక్ట్స్‌ని, ఈ రాజధాని ల్యాండ్ పూలింగ్‌కి సంబంధించి ఇష్టానుసారంగా విధ్వంసం సృష్టించినట్లుగా చేశారు. అందులో ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్స్ (ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్) యాక్ట్, 1977 కాకుండా ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటీ ప్రివెంటివ్ యాక్ట్, 1989

కూడా ఉంది. దీనిని చాలా దుర్వినియోగం చేశారు. ఈ యాక్ట్స్ పరిధిలో ఏమేమి అక్రమాలు జరిగాయనేది దీనిలోనికి తీసుకురమ్మని నేను అభ్యర్థిస్తున్నాను. ఎందుకంటే చట్టసభలు చేసిన యాక్ట్స్‌ని ఇంప్లిమెంట్ చేయకపోవడం, వాటిని దుర్వినియోగం విషయంలో చర్యలు తీసుకోకపోతే భవిష్యత్‌లో ఒక రాంగ్ మెసేజ్ ప్రజల్లోకి వెళుతుంది. మనం కొన్ని చట్టాలను చేస్తాం. అసైన్డ్ ల్యాండ్స్‌కి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిగారు ల్యాండ్ పూలింగ్‌లో మొన్న ఒక డెసిషన్ చెప్పారు. అసైన్డ్ ల్యాండ్‌ని కొనుక్కోవడమే తప్పు, కొనుక్కొని తిరిగి ప్రభుత్వానికి ఇచ్చేయడం, ప్రభుత్వం తీసుకోవడం అదొక తప్పు, ఈ అసైన్డ్ ల్యాండ్స్‌ని ఇచ్చిన వారికి ఒరిజినల్ ల్యాండ్స్‌ని ఇచ్చిన వాళ్లకు మధ్యలో వ్యత్యాసం ఉంటుంది. అంటే వీళ్లకు కావల్సినట్లుగా ఇష్టానుసారంగా గీతలు గీసుకుని, రాతలు రాసుకుని వ్యవహారం నడిపించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఒక లీక్ వీరుడు. మనం గ్రీకు వీరుల గురించి చెప్పుకున్నట్లుగా లీకు వీరుల గురించి కూడా చెప్పుకోవాలి. ఆయన ఒక లీక్ ఇస్తారు. ఇప్పుడు కూడా ఇక్కడ సభ జరుగుతుంటే బయట ఒక లీక్ ఇస్తాడు. దానిని మీడియాలో ప్రచారం చేస్తుంటారు. అది చూసి ప్రజలు గందరగోళ పడుతుంటారు. ఇక్కడ కూడా ఏమైయ్యిందంటే, రాజధానిని ఎక్కడ పెట్టాలనే విషయంలో కొన్ని లీక్స్ ఇచ్చి, అవి వారి సొంత మనుషులకు సొంత వ్యక్తులకు మేలు చేసే విధంగా చేశారు. ప్రధానంగా నేను తమరి దృష్టికి తీసుకొచ్చేదేమంటే, ఏ యాక్ట్స్‌నైతే దీంట్లో తుంగలో తొక్కారో వాటిని పరిశీలించమని కోరుతున్నాను. అదే విధంగా కొన్నిసార్లు ప్రతిపక్షం ఇచ్చిన అభ్యర్థనలను కూడా తీసుకోవాలి. బినామీ ప్రొహిబిషన్ యాక్ట్ గురించి గౌరవ సభ్యులు పయ్యావుల కేశవ్ గారు చెప్పారు. దానిని కూడా పరిశీలనలోకి తీసుకోమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.DEPUTY SPEAKER: Government Resolution moved by the Minister for Home and Disaster Management is before the House. The question is:

"A Cabinet Sub-Committee was constituted on 26.06.2019 Vide G.O.Rt.No.1411, GA (Cabinet-1) Department, to review major policies, projects and key administrative decisions by the Government since bifurcation of A.P. on June 02, 2014.

According to the Cabinet Sub-Committee, even before the formal announcement regarding the location of the capital at Amaravati was made, it appears large scale insider trading was done resulting in certain individuals and associations acquiring huge extents of landed property for speculative purposes leading to legitimate conclusion that large scale insider trading was done and official secrets were leaked out by responsible persons occupying positions of trust and responsibility. The Cabinet Sub-Committee identified an extent of 4,070 acres and mentioned that some more extent would be identified if a detailed investigation is carried out.

The House, therefore, resolves to request the Government to conduct an immediate and detailed inquiry by entrusting it to an appropriate agency and enquire into the whole affair and direct the Government to initiate steps to punish the guilty as per the law and in the public interest."

(Pause)

The motion was adopted.

1. THE ANDHRA PRADESH EDUCATION ACT 1/1982 (AMENDMENT) BILL, 2019 (L.A.BILL NO.62 OF 2019)

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Education to move the motion for taking into consideration the Andhra Pradesh Education Act 1/1982 (Amendment) Bill, 2019 as amended by the Legislative Council.

SRI KURASALA KANNABABU (MINISTER FOR AGRICULTURE AND COOPERATION) : Sir, on behalf of the Minister for Education, I beg to move:

"That the amendments made by the Legislative Council to the Andhra Pradesh Education Act 1/1982 (Amendment) Bill, 2019 be taken into consideration."

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, ఇంగ్లీష్ మీడియంలో బోధన అనేది రాష్ట్ర భవిష్యత్ తరాలకు చాలా అవసరమని గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ఉండాలని ప్రకటించారు. దాని కోసం ఏర్పాట్లు చేశారు. గత శాసనసభా సమావేశాల్లో దాని మీద సుదీర్ఘమైన చర్చ జరిగింది. ఆ బిల్లును పాస్ చేసి కౌన్సిల్‌కి పంపించడం జరిగింది. దాని మీద కొన్ని అమెండ్‌మెంట్స్‌ని కౌన్సిల్ సూచించింది. వాటిని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. The following amendments have been made by the Andhra Pradesh Legislative Council for the Andhra Pradesh Education Act 1/1982 (Amendment) Bill, 2019.

IN CLAUSE 2

To include the following provision after Section 7(3) (c) of Clause 2:

"The option may be given to students or parents as to which Medium of instruction i.e. English or Telugu Medium or Mother Tongue in which the students intends to study"

IN CLAUSE 3

To Replace Section 7, Subsection 4(b) II in Clause 3 with the following:

"The attainment of prescribed standards of proficiency in mother tongue, English and Hindi"

IN CLAUSE 4

To delete the Section 4 b II(a) in clause 4

IN CLAUSE 5

In Clause 5 after the words "English Medium" to add "or Telugu Medium or Mother Tongue" and

To replace the Section 99 (XVIII) of Clause 5 with the following:

"The standards of education and courses of study in education institutions including instruction both in mother tongue and English Mediums"

మ. 2.30

అధ్యక్షా, ఈ అమెండ్‌మెంట్స్ చేస్తూ కౌన్సిల్ మనకు తిప్పి పంపింది. అయితే నేను ఈ సభ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నదేమిటంటే చాలా సుదీర్ఘంగా బిల్లు పైన చర్చించిన తరవాత నిపుణుల నుంచి, విద్యారంగంలో నిష్ణాతుల నుంచి చాలా సూచనలు తీసుకున్న తరవాత, చాలా సుదీర్ఘమైన **deliberations** జరిగిన తరవాత గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఈ బిల్లు ఏ విధంగా ఉండాలి, విద్యా బోధన ఏ విధంగా ఉండాలనే దాని మీద వారిచ్చిన సూచనల మేరకు ప్రభుత్వం బిల్లును తయారుచేసింది.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి కుట్రపూరితంగా ఇంగ్లీషు మీడియంను వ్యతిరేకిస్తూ కేవలం ఇంగ్లీషుభాషలో బోధన అనేది కొంత మందికే ఉండాలి, కొన్ని వర్గాలే గ్లోబల్ లెవల్‌లో వస్తోన్న పోటీని తట్టుకోవడానికి సిద్ధం కావాలి, పేద వర్గాలు, నిమ్న జాతులు, దళిత వర్గాలు ఎప్పటికీ వెనుకబడి ఉండాలనే ఒక దురాలోచనతో **English** ను వ్యతిరేకించడం ప్రారంభించి దాన్ని ఒక ఉద్యమంగా తీసుకురావాలని ప్రయత్నం చేశారు. ఎలాంటి ప్రయత్నమంటే పూర్వం మనం చిన్నప్పుడు చదువుకున్న కథలాగా బ్రాహ్మణుడు మేకపిల్ల కథలాంటిది. ఆ కథలాగా దీన్ని కూడా తయారు చేసి ప్రచారం చేశారు. జగన్మోహన్ రెడ్డి గారు మొత్తం తెలుగుభాష పట్ల కక్ష పెంచుకున్నట్లుగా, తెలుగుభాషను ఈ రాష్ట్రం నుంచి **disappear** చేయాలని ప్రయత్నం చేస్తున్నట్లుగా అభూతకల్పనలు చేసి వారికి నచ్చినట్టుగా వారి సొంత ప్రసారమాధ్యమాల్లో, వారి భాజాభజంత్రీలతో విపరీతంగా ప్రచారం చేయించారు. కానీ దీనికి ప్రజల నుంచి వచ్చిన ఆదరణ ఏమిటంటే ఇంగ్లీషు మీడియం కావాలనే ఒక ఆలోచన చివరకు వారినే యూ టర్న్ తీసుకునేలా చేసింది. సాక్షాత్తు ఇదే సభలో ఆయన **2017**లో నేనే కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను తీసుకువచ్చాను, అసలు దానికి ఆద్యుడిని నేనే అని మళ్లీ యూ టర్న్ తీసుకున్నారు. పోనీ ఆయనేమైనా మనసు మార్చుకున్నారేమో, మంచి కోసం ప్రయత్నం చేస్తున్నాడేమో, ఆయన గారి ఆలోచనలో మార్పులు వచ్చి ఉంటాయామోనని మేమంతా అనుకున్నాం. కానీ కౌన్సిల్‌లో మెజార్టీ ఉంది కనుక తమ పార్టీ సభ్యులతో కుట్రపూరితంగా వ్యవహరిస్తూ బిల్లును వ్యతిరేకించాలనే ఆలోచనతో ముందుకు వెళ్లినట్టు కనిపిస్తోంది.

అధ్యక్షా, ఇంగ్లీషు బోధన ఆవశ్యకత అనేది ఇవాళ వచ్చినది కాదు. బాబా సాహెబ్ అంబేడ్కర్ గారు ఎప్పుడో చెప్పారు. ఇంగ్లీషు బోధన అనేది పులి పాలు తాగినట్టు అని చెప్పారు. ఎందుకంటే ఇంగ్లీషు మీడియం నందు చదివితే ధైర్యం వస్తుంది. ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా బయట పోటీని తట్టుకోగలననే భావన వ్యక్తికి కల్గుతుంది. మనం కూడా మిగతా వాళ్లను అధిగమించే స్థాయికి చేరగల్గుతున్నామని, అనుసరించగల్గుతామనే విధంగా ఆత్మ గౌరవాన్ని ముందుకు తీసుకువెళ్లినట్టుగా

ఉంటుంది. కానీ దురదృష్టం. వారు కొంత మందికే ఇంగ్లీషు మీడియం ఉండాలన్నట్టుగా మాట్లాడుతున్నారు. ఈరోజు ఎమ్మెల్సీ నారా లోకేశ్ గారు ఒక సందర్భంలో మీడియాలో చెబుతుంటే నేను చూశాను. నాకు తెలుగుభాషలో మాట్లాడటానికి రాదు, నేను ఇంగ్లీషులోనే మాట్లాడగల్గుతాను, నాకు English comfort అని చెప్పారు. అంటే వారికొక్కరికే ఇంగ్లీషు కంఫర్ట్‌గా ఉండాలి గానీ ఇంక మనకెవ్వరికీ ఇంగ్లీషు అక్కర్లేదు అన్నట్టుగా వారి భావన ఉంది. అలాంటి ధోరణిలో వాళ్లు వెళ్లారు. కుట్రపూరితంగా బిల్లును వ్యతిరేకించడం కరెక్టు కాదు. నిపుణులతో, నిష్ణాతులతో, చాలా మంది ప్రముఖులతో మాట్లాడి దీనికొక వ్యవస్థనే క్రియేట్ చేయడం జరిగింది. టీచర్స్‌కు ఏ విధంగా ట్రైనింగ్ ఇవ్వాలి, విద్యార్థులకు ఏ విధంగా పుస్తకాలు సరఫరా చేయాలి, దాని curriculum ఎలా ఉండాలో రూపొందిస్తున్నాం. ఇంటర్నేషనల్ యూనివర్సిటీలను నాలెడ్జ్ పార్టనర్స్‌గా చేయడం జరిగింది. దానితో పాటు ఐ.ఏ.యస్. అధికారిని స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు. కాబట్టి మేము మీ దృష్టికి తీసుకువచ్చేదేమిటంటే కౌన్సిల్‌లో అమెండ్‌మెంట్స్ ఏవైతే చేశారో అవి బిల్లుకు అవసరం లేదు. ఈ బిల్లును సభ ఏ విధంగానైతే గతంలో పాస్ చేసిందో అదే విధంగా ఈ బిల్లును పూర్తిగా పాస్ చేసి బిల్లును చట్ట రూపంలోకి తీసుకువచ్చేందుకు అనుగుణంగా ఈ సభ ఏకగ్రీవంగా ఆమోదించాలని మీద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: With the permission of the House..... జగన్మోహన్ రెడ్డి గారు బాపట్ల నియోజకవర్గానికి పాదయాత్ర సందర్భంగా వచ్చినప్పుడు నాకు బాగా గుర్తు ఉంది. బాపట్లలోని శ్రీనివాస మహల్ సెంటర్‌లో మీటింగ్ జరుగుతున్నప్పుడు శారదాదేవి అనే ఒక మహిళ మమ్మల్ని కలిసి వారి పిల్లలకు ఇంగ్లీషు మీడియంలో చదివిపించడానికి ఎంతో ఖర్చు అవుతుంది, ప్రైవేట్ స్కూల్స్ మీద నియంత్రణ ఉండాలని చెప్పి ఒక రిక్వెస్ట్ చేస్తూ, గవర్నమెంట్ స్కూల్స్ నందు ఇంగ్లీషు మీడియం లేకపోవడం వల్ల చదువు నిమిత్తం తమ పిల్లలను ప్రైవేటు స్కూల్స్‌కు పంపించాల్సి వస్తోంది కాబట్టి ఇంగ్లీషు మీడియం నందు విద్యా బోధన ప్రభుత్వ పాఠశాలల్లో ఉండేట్టుగానైనా చూడండి, లేకుంటే ప్రైవేట్ స్కూల్స్ నందు ఫీజుల విషయంలో నియంత్రణ ఉండేట్టుగానైనా చూడండి అని ఆ మహిళ జగన్మోహన్ రెడ్డి గారిని అడిగింది. ఆయన తన సుదీర్ఘ పాదయాత్రలో ఎన్నో అనుభవాలను కూడగట్టుకున్న కారణంగానే వారు అధికారంలోకి వచ్చిన తరవాత ఈనాడు ఈ బిల్లును సభ ముందుకు తీసుకువచ్చారని నేను పర్సనల్‌గా ఫీల్ అయ్యాను.Thank you very much.........

(హర్షధ్వానాలు)

డా. సీదిరి అప్పలరాజు (DR. SEEDIRI APPALARAJU): ధన్యవాదాలు అధ్యక్షా. ఇంగ్లీషు మీడియం పైన Education Act కు సంబంధించిన చర్చలో నన్ను భాగస్వామిగా చేసినందుకు ముందుగా మీకు, అలాగే సభా నాయకుడి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వాస్తవంగా ఇంగ్లీషు మీడియానికి సంబంధించి సభలో పూర్తిగా చర్చ జరిగి, బిల్లు కూడా పాస్ అయిపోయిందని మేమంతా

అనుకుంటున్న తరుణంలో కొంత మంది తెలుగుదేశం పార్టీ పెద్దలు ఎలాగైనా ఈ రాష్ట్రంలో ఉన్న పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం దూరం చేయాలి, కొన్ని నెట్ వర్క్ స్కూల్స్ పెద్ద పెద్ద పేర్లు చెప్పుకుంటూ నడుస్తున్నాయో అటువంటి ఆయా సంస్థలకు లాభం చేకూరుస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టకూడదని కోర్టులను సైతం ఆశ్రయించారు. ఈ శాసనసభలో బిల్లుకు బేషరతుగా మద్దతు ఇస్తున్నామని చెప్పిన ప్రతిపక్ష పార్టీ పెద్దలు శాసనపరిషత్తులో ఇదే బిల్లును వ్యతిరేకించడం, కొన్ని అమెండ్‌మెంట్స్ చేస్తూ మళ్లీ తిరిగి ఇక్కడికి బిల్లు పంపించడం చాలా బాధాకరమైన విషయం. ఇది వాళ్ల ద్వంద్వ వైఖరిని సూచిస్తోంది.

అధ్యక్షా, ముందుగా ఇంగ్లీషు మీడియంకు సంబంధించి ఒక చిన్న డేటా మీ ముందు పెట్టదలచుకున్నాను. మన రాష్ట్రంలో ఇంచుమించుగా **44** వేల గవర్నమెంట్ స్కూల్స్ ఉన్నాయి. **Among these 44,000 Government Schools, only 34% of the Schools some of the Z.P.H. Schools, Municipal High Schools, Government Schools** లో కేవలం **34** శాతం స్కూల్స్ నందు మాత్రమే ఇంగ్లీషు మీడియం అందుబాటులో ఉంది. **Rest of the Schools** అన్నింటిలో **only Telugu Medium run** అవుతున్నాయి. అదే మనం ప్రైవేటు స్కూల్స్‌ను పరిగణనలోకి తీసుకుంటే **almost 98% of the Schools only English Medium** తో నడుస్తున్నాయి. అసలు ఈ వేరియేషన్ ఏమిటో నాకు అర్థం కాలేదు. పేదల పైన ఇంగ్లీషు విద్య అనేది చాలా భారమైన పరిస్థితి ఈరోజున గ్రామాల్లో వచ్చింది. ఒకసారి గత ప్రభుత్వ హయాంలో జరిగిన కొన్ని తప్పిదాలు కూడా మీ ముందుకు తీసుకువస్తున్నాను. రేషనలైజేషన్ పేరుతో **almost** ఆరు వేల స్కూల్స్‌ను క్లోజ్ చేశారు. ఉన్నటువంటి ఏ స్కూల్స్ నందు కూడా సౌకర్యాలు మెరుగుపర్చే పరిస్థితి కూడా మనకు కనిపించలేదు. అసలు ఒక మాటలో చెప్పాలంటే ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించడం కోసం సంవత్సరానికి రూ. **50** కోట్లు కూడా ఖర్చు పెట్టిన పరిస్థితి గత ప్రభుత్వ హయాంలో మనకు కనబడలేదు. అలాంటి పరిస్థితుల నుంచి ఈ రాష్ట్రంలో లక్షలాది మంది ప్రజలతో నేరుగా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ఆయన పాదయాత్ర సందర్భంగా లక్షలాది మంది విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి మాట్లాడం జరిగింది. విద్యను ఏ రకంగా ఈ రాష్ట్రంలో సంస్కరించాలనే విషయాల మీద ఆయన పలు సలహాలు సూచనలు తీసుకోవడం, వాళ్ల ఇబ్బందులను నేరుగా గ్రహించడం జరిగింది. తద్వారా బ్రహ్మాండమైన **mandate**తో దేశంలోనే ఎక్కడా లేని విధంగా **151** సీట్లతో ముఖ్యమంత్రిగా గద్దెనెక్కడం మనం చూసిందే. నిన్ననే వారు చెప్పారు.

మ.2.40

ఇపుడు ఆయన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఒక్కో నిర్ణయాన్ని చాలా గట్టిగా చర్యలు తీసుకొన్నారు. పేద ప్రదల గుండె చప్పుళ్ల నుంచి వారికి వచ్చిన ఆలోచనతో ఇవాళ విద్యను పూర్తిగా సంస్కరించే కార్యక్రమాలలో భాగంగా ఆంగ్ల మాధ్యమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరీ ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశపెట్టాలని నిర్ణయించడం జరిగింది. ఆ నిర్ణయంపై పలువురు మేధావులు

రకరకాల వ్యాఖ్యలు చేయడం, తెలుగును చంపేస్తున్నారని మాట్లాడడం మాకు చాలా బాధ కలిగించింది. నా కుమారుడు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నాడు, వాడికి ఇప్పటివరకు తెలుగు రాయడం రాదు. వచ్చే సంవత్సరం నుంచి తప్పకుండా తెలుగు నేర్చుకుంటాడు. అన్ని పాఠశాలల్లో తెలుగు తప్పనిసరిగా ఉంటుంది కాబట్టి ఇక్కడున్న మేధావుల పిల్లలు కూడా తెలుగు నేర్చుకోవలసిన అవసరం వస్తుంది. తెలుగు భాషను అందరూ నేర్చుకోవాలనే నిబంధన ఆంగ్ల మాధ్యమంవలనే వచ్చిందని నేను అనుకుంటున్నాను. ఆంగ్లాన్ని ఒక బూచిగా, తప్పుగా చూసే ధోరణి తప్పకుండా మారాలి. **Now a days, English is a language of Science. It is a language of Computer and Internet. It is a language that entire globe speaks. It is a global language.** మనం డిగ్రీ, పీజీ డిగ్రీ చదవాలన్నా పుస్తకాలన్నీ ఆంగ్ల మాధ్యమంలోనే ఉన్నాయి. మేమందరం చిన్నప్పటినుంచి తెలుగు మాధ్యమంలో చదవడంవల్ల తరవాత ఇంటర్మీడియట్‌లో, ఎంబీబీఎస్‌లో ఆంగ్ల మాధ్యమంలోకి రాగానే మేం పడిన కష్టాలు మాకు తెలుసు. పోటీ ప్రపంచంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అదించాలని, రాబోయే తరాలకు పిల్లలను సంసిద్ధం చేయాలని జగన్మోహన్‌రెడ్డిగారు ఒక మంచి ఆలోచన చేశారు. ఏదోఒక మాట చెప్పి దానిని విడిచిపెట్టకుండా ఒకటో తరగతి నుంచి ఆరోతరగతివరకు ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడానికి బ్రహ్మాండమైన ప్రణాళికను తయారుచేశారు.

వచ్చే జూన్ నుంచి ఒకటి, రెండు తరగతులవారికి మూడు నెలల్లో పది వారాలపాటు ఇంటెన్సివ్ ట్రైనింగ్ ఇవ్వడం, మూడు, నాలుగు తరగతులవారికి జూన్, జూలైలో ఎనిమిదివారాల పాటు ఇంటెన్సివ్ ట్రైనింగ్, ఐదు, ఆరు తరగతులవారికి ఏప్రిల్, మే నెలల్లో వేసవికాలంలో బ్రిడ్జ్ కోర్సు నిర్వహిస్తున్నారు. మన ప్రభుత్వ ఉపాధ్యాయులు శిక్షణ పొంది అర్హత కలిగినవారు. వారికి కూడా ఆంగ్ల మాధ్యమంలో బోధించడానికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. సడెన్‌గా ఆంగ్ల మాధ్యమానికి మారిస్తే ఎలా అని ఆంగ్ల మాధ్యమంలో సరిగ్గా ఇమడగలుగుతారా, లేదా అని కొంతమంది భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇపుడు ఆరో తరగతి చదువుతున్న విద్యార్థికి 2030లో డిగ్రీ పూర్తవుతుంది. ఆ విద్యార్థి డిగ్రీ పూర్తిచేసేనాటికి అతనికి ఆంగ్ల మాధ్యమంలో చదవడంవలన కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీష్ ప్రొఫిషియెన్సీ వస్తుంది. మంచి అవకాశాలు అందిపుచ్చుకోవడానికి ఆంగ్ల మాధ్యమం మంచి వేదికగా ఉపయోగపడుతుంది. ఇపుడు గోలచేస్తున్న సభ్యుల పిల్లలు, మనవళ్లు, మనవరాళ్లు అందరూ ఆంగ్ల మాధ్యమంలోనే చదువుతున్నారు. ఆంగ్ల మాధ్యమం గురించి నిన్ననే తల్లిదండ్రుల మానిటరింగ్ కమిటీ ఆధర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ కూడా జరిగింది. ఒకటి రెండు రోజుల్లో ఆ రిపోర్టు కూడా ప్రభుత్వానికి అందుతుంది. ఈ బిల్లు తిరిగి శాసనసభలో ఆమోదం పొందినచో పేదవారికందరికీ న్యాణమైన విద్య అందుతుంది. నాడు-నేడు కార్యక్రమం కింద పాఠశాలల్లో ప్రభుత్వ ఖర్చుతో ప్రభుత్వ పాఠశాలల్లోనే ఆంగ్ల మాధ్యమంలో చదువుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో మంచి ఉదాహరణగా నిలుస్తుందని చెప్పడానికి ముందంజలో ఉంటుందని భావిస్తున్నాను. నాకు అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ టి.జె.ఆర్.సుధాకర్‌బాబు(SRI T.J.R.SUDHAKAR BABU): అధ్యక్షా, గడచిన రెండు రోజులుగా ఈ సభలో అర్థవంతమైన చర్చ జరిగి సమాజానికి అవసరమైన సూచనలు, సలహాలు చట్టసభలో రావడం, అందులో అనేకమంది భాగస్వాములు కావడం జరిగింది. సుదీర్ఘంగా చర్చ జరిగిన సందర్భంలో నాకు అవకాశం కల్పించినందుకు మీకు, మీద్వారా సభా నాయకుడైన ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలు ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కాదని తెలుగుదేశం పార్టీకి సంఖ్యాబలం ఉన్న శాసనపరిషత్తులో కొన్ని సవరణలు చేసి తిరిగి శాసనసభకు పంపించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఒకటో తరగతి నుంచి ఆరో తరగతివరకు ఆంగ్ల మాధ్యమంలోనే చదువు చెప్పాలని నిర్ణయించినపుడు ప్రతిపక్ష నాయకులందరూ మీడియాలో మాట్లాడారు. ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుగారు పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం పెట్టాల్సిన అవసరం ఏమి వచ్చింది, తెలుగు భాషకు విఘాతం కలుగుతుంది, మనది తెలుగు రాష్ట్రం కాబట్టి రాష్ట్రంలో తెలుగు మాధ్యమంలోనే బోధన ఉండాలని వితండవాదన తీసుకొచ్చారు. వారిని సమర్థిస్తూ ఒక సినిమా నటుడు వారికి వంత పాడుతూ ఎట్టి పరిస్థితుల్లో తెలుగు మాధ్యమాన్ని తీసివేయడానికి వీలులేదని, తెలుగులోనే బోధన చేయాలని సమర్థిస్తూ మాట్లాడారు. వీరిద్దరూ ఇలా మాట్లాడితే ఢిల్లీలో ఉపరాష్ట్రపతిగా ఉన్న మన తెలుగువారైన వెంకయ్య నాయుడుగారు కూడా రాష్ట్రంలో వీరిద్దరూ ఏమి చెప్పారో అదే చెప్పడాన్ని విని మారుమూల పల్లెల్లో ఉన్న సామాన్య ప్రజానీకం కూడా ఆశ్చర్యపోయారు. మన ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారెవరు? ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం ద్వారా నారా చంద్రబాబు నాయుడుగారికి, సినిమా నటుడు పవన్ కళ్యాణ్‌గారికి, ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుగారికి వచ్చిన నష్టం ఏమిటి? అది అర్థం కాక, దానిని అర్థం చేసుకోలేక ఏమి జరుగుతుందోనని ఆలోచించే ప్రజలకు చాలా ఇబ్బందికరమైన వాతావరణం ఉంది. గ్రామాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంతమంది చదువుకుంటున్నారో, వారి తల్లిదండ్రుల ఆర్థిక స్థితిగతులేమిటో, వారు పాఠశాలల నుంచి ఎందుకు డ్రాపౌట్స్ అవుతున్నారో అర్థం చేసుకోలేని దౌర్భాగ్యమైన రాజకీయ నాయకులు మేం రాజకీయ నాయకులమని చెప్పుకోవడం మాకు బాధగా ఉంది.

మ.2.50

అధ్యక్షా, మీరు గమనించండి గౌరవ ముఖ్యమంత్రి గెలిచిన రోజు నుండి ప్రవేశపెట్టిన పథకాల్లో ఒకటైన అమ్మఒడి పథకంపై సభలోచర్చ జరిగింది. ఇంగ్లీషు మీడియం విద్యపైన, నాడు-నేడుపై కూడా చర్చ జరిగింది. ఈ పథకాలు ఒకదానితో ఒకటి సమ్మిళితమైనవిగా మనం పరిగణించాలి. ఈ సభలో సభ్యులు ఎటువంటి పాఠశాలల్లో చదువుకుని వచ్చారో నాకు తెలియదు కానీ నేను మాత్రం మా గ్రామం ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో తెలుగు మీడియంలో నా విద్యను ప్రారంభించాను. మా స్వగ్రామం అయిన తూబాడు జిల్లా పరిషత్తు హైస్కూల్‌లో పదవ తరగతి వరకు చదువుకున్నాను.

నర్సరావుపేటలోని కాసు బ్రహ్మానందరెడ్డి కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకున్నాను. డిగ్రీ వరకు తెలుగు మీడియంలో చదువుకున్నాను. ఎంబీఏ మాత్రం ఇంగ్లీషు మీడియంలో చదువుకున్నాను. ఇంగ్లీషు మీడియంలో చదువుకునే నేను ఆ సమయంలో నా తోటి విద్యార్థులలో కొందరు ఇంగ్లీషు మీడియంలో మొదటి నుండి కాన్వెంట్స్‌లో చదువుకున్నందున వారికి మంచి మార్కులు పొందగా, నేను మాత్రం కొన్ని సబ్జెక్ట్స్ తప్పిపోయాను. అనాటి నా మనసులోని ఆవేదన, బాధను నేడు సభలో ఈ సందర్భంగా బహిర్గతం చేయాల్సి వచ్చింది. రాష్ట్రంలోని పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్యను ప్రవేశపెట్టడం వలన సామాజిక విప్లవం వచ్చింది. ఫీజులు వెచ్చించి ఇంగ్లీషు మీడియంలో చదువుకోలేని గ్రామీణ, పట్టణ పేదలకు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేరి ఇంగ్లీషు మీడియంలో విద్యను అభ్యసించాలనే కోరిక ఉంది. అన్ని స్థాయిల్లో జరిగే పోటీ పరీక్షలలో, ఇంటర్వ్యూలలో నెగ్గుకు రావాలని, ధారాళంగా ఇంగ్లీషు మాట్లాడాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలన్న కోరిక పేద, బడుగు బలహీనవర్గాల పిల్లలకు ఉంది. ఇంగ్లీషు మీడియంలో చదువుకోలేని కారణం గా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్న దురదృష్టకర పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టేందుకు తీసుకువచ్చిన ఈ చారిత్రాత్మక బిల్లుపై శాసన పరిషత్తు సవరణలు కోరుతూ వెనుకకు పంపించిన ఈ బిల్లుపై మాట్లాడుతున్న నావంటి దళిత, పేద, బడుగు బలహీనవర్గాలకు చెందిన వారందరం శాసనపరిషత్తు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. అధ్యక్షా, పేద, బడుగు, బలహీన వర్గాలకు సంబంధించి సభలో ఎటువంటి చర్చ జరిగినా ప్రతిపక్ష సభ్యులు సభలో ఉండటం లే దు. ఎస్సీలకు చెందిన రాజధాని భూములపై మాట్లాడుతున్న సందర్భంలోనూ వారు సభలో లేరు. ప్రభుత్వం చేపడుతున్న నాడు-నేడు, అమ్మఒడి, ఇంగ్లీషు మీడియం విద్య వంటి పథకాలలో అత్యధిక లబ్ధిదారులు ఎవరంటే బడుగు, బలహీన వర్గాలు వారే. ఇటీవల జరిగిన అమ్మఒడి పథకం అమలులో సుమారు 43లక్షల మంది తల్లులకు, సుమారు 82 లక్షల మంది పిల్లలకు లాభం చేకూరింది. ఇందుకు రూ.6,456 కోట్లను ఖర్చు చేయడం ద్వారా ప్రభుత్వం నేరుగా ఆ విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలకు జమచేయడం జరిగింది. ఆ సొమ్ముతో తమ పిల్లల విద్యకు కావలసిన పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ ఇతరత్రా ఖర్చులకు ఉపయోగించుకుంటూ చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆ తల్లుల మనసును చూరగొన్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు. ఇంగ్లీషు మీడియంలో చదువుకునే ఆర్థిక స్థోమత లేని రాష్ట్రంలోని బడుగు, బలహీన, మైనారిటీ, నిరుపేద ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గ పిల్లలు చదువుకునేందుకు డబ్బులు లేక అరకొర చదువులు చదువుకుని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందలేక ఇబ్బందులకు గురవుతూ, కూలీనాలీ చేసుకుని బ్రతుకుతున్న వారందరి కోసమే ఈ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టిందన్న విషయాన్ని ఈ సమాజం తెలుసుకోవాలని తమద్వారా కోరుకుంటు న్నాను. ఆయా వర్గాల అభ్యున్నతిని ఆకాంక్షించేది ఈ ప్రభుత్వం మన ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు అని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలమైన మేము మాకు రాజధానిలో స్థానం ఉందో లేదో తెలియదు కానీ మాకు ఒక రాజధాని ఉంది. రాజధాని అంటే పరిపాలనా కేంద్రం కాదు, కేపిటల్ అంటే పెట్టుబడి. వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని మేమంతా

ప్రేమతో గుండెల్లో గూడు కట్టుకుని ఉన్నాం, కేపిటల్‌లో మా అందరకూ స్థానం ఉంది. మా జీవితాల్లో వెలుగులు నింపాలంటే, సామాజిక, ఆర్థిక, రాజకీయ వెలుగులు కావాలంటే చదువు కావాలి. నారాయణ, చైతన్య విద్యాసంస్థలు మారుమూల ప్రాంతాలకు విస్తరించబడి చదువులను పేదలకు అందని ద్రాక్షగా తయారుచేసిన విధానాలను తుంగలో తొక్కుతూ ఆంగ్ల మాధ్యమంలో విద్యను ఆయా పేద వర్గాల చేరువలోకి తీసుకువచ్చిన ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి. చట్టసభల ద్వారా ఈ నిజాలను తమకు తెలియజేసుకుంటున్నాను. నాటి సమాజంలో కూడా మా బిడ్డలు ఇంకా మురికి కూపాల్లాంటి పాఠశాలల్లో అ, ఆ, ఇ, ఈలు నేర్చుకుంటున్నారు. ఆ స్థానంలో నాడు-నేడు పేరుతో మౌలిక సదుపాయలు లేని మురికి కూపాల వంటి పాఠశాలలను బాగు చేసి, వాటి రూపు రేఖలు మార్చి విద్యార్థులకు ఏ, బీ, సీ, డీ లతో ఇంగ్లీషు మీడియంలో చదువులు చెప్పిస్తాను అంటే నారా చంద్రబాబు నాయుడు గారికి కోపం వచ్చింది. పవన్ కళ్యాణ్ గారికి కష్టం వచ్చింది, వెంకయ్య నాయుడు గారికి కష్టం వచ్చింది. ఎందుకంటే ఆంగ్ల మాధ్యమం విద్య మారుమూల పల్లెలకు చేరితే నారాయణ, చైతన్య వంటి కార్పోరేట్ స్కూల్స్ మూత వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడగలదని భావించారు. ఆ విధంగా ఆర్థిక వనరులను సమకూర్చుకున్న నారాయణ వారి పార్టీకి చెందిన పెట్టుబడిదారులలో ఒకరు కాబట్టి వారికి మంత్రివర్గంలో స్థానం ఇచ్చారు. పాఠశాలల్లో కనీస సదుపాయాలైన మరుగుదొడ్లు లేని కారణంగా విద్యార్థినులు దాహం వేసినా మంచినీరు త్రాగకుండా ఉదయం నుండి సాయంత్రము వరకు ఉంటున్నందున కిడ్నీ, ఊపిరితిత్తుల వంటి సమస్యలు తలెత్తి అనారోగ్యం పాలవుతున్నారు, బడులు అర్థాంతరంగా మానేస్తున్నారు. ఇంతటి దయనీయ పరిస్థితుల్లో మాకోసం రాజశేఖరరెడ్డి గారి కుమారుడు, మా నాయకుడు మా ఆలోచనలకు అనుగుణంగానే మా బిడ్డలకు వెలుగులు నింపారు. ఆ వెలుగులో ఆ రాజధాని అమరావతి అయినా, విశాఖపట్నం అయినా, కర్నూలు అయినా రాజశేఖరరెడ్డి గారి కుమారుడు పరిపాలిస్తే చాలు అని దళిత సమాజం కోరుకుంటుంది. రాజధాని అంటే జగన్మోహన్ రెడ్డి గారు ఎక్కడ కూర్చుంటే అక్కడే రాజధాని మీ ద్వారా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. జరదొడ్డి సుధాకర్ బాబు (DR. JARADODDI SUDHAKAR BABU)(కోడుమూరు): అధ్యక్షా, నాకు ఈ సభలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు తమకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు. నేను కూడా గ్రామీణ ప్రాంతంలో చదువుకున్నాను. పాఠశాలకు ప్రతిరోజు ఎనిమిది కిలోమీటర్లు నడచి చదువుకున్నాను. నేను శాసనసభ్యులుగా గెలుపొందిన తరవాత కూడా సుమారు యాభై గ్రామాలు తిరగడం జరిగింది. అప్పుడు చదువుకునే పాఠశాల విద్యార్థిని, కళాశాల విద్యార్థిని, ఉద్యోగం చేస్తున్న వారిని కూడా విచారించగా వారంతా ఇంగ్లీషు మీడియంలో విద్యాభ్యాసం తప్పనిసరనే వాదన వినిపించారు.

మ.3.00

ఆ సర్వేలో ప్రతి ఒక్క గ్రామీణ విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం నూటికి నూరు శాతం తప్పనిసరిగా అవసరం అన్నారు. కాబట్టి మా జగనన్నగారు చెప్పినది తప్పనిసరి, అది నిజం. తెలుగుదేశం నాయకులు దానిని కూడా రాజకీయం చేశారు. ఎవరికైనా ఒక విద్యార్థికి జాతీయ, అంతర్జాతీయ, ప్రాంతీయ భాష రావడం చాలా ముఖ్యం. ఒక అంతర్జాతీయ భాషను నేర్చుకోవడం ప్రతి విద్యార్థికీ, ఇప్పుడున్న సమాజానికి తప్పనిసరి. ఎమ్మెల్యే అయినప్పటినుంచీ నేను గ్రామాల్లో తిరుగుతున్నాను. ఎస్సీ నియోజకవర్గమైన కోడుమూరులో కొన్ని గ్రామాల్లో అయితే దేవాలయాల్లో స్కూళ్లు నడిపించి పాఠాలు నేర్పించే పరిస్థితి ఉంది. అద్దె భవనాలు ఉన్నాయి, ఇంతకుముందు ఆ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి కూడా ఉన్నారు. కానీ ఎవరూ పట్టించుకోరు. ఇప్పుడు మన జగనన్న ప్రభుత్వం వచ్చిన తరవాత మొత్తం అన్ని స్కూల్స్‌కు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. అందుకు కూడా మన జగనన్నగారికి ధన్యవాదాలను తెలుపుతున్నాను. మా కోడుమూరు నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదు, గుండ్రేవుల ప్రాజెక్టు, గోరంట్ల దగ్గర హంద్రీనదిపై బ్రిడ్జి నిర్మించాలి. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు అధ్యక్షా.

డా. మొండితోక జగన్మోహన రావు (DR. MONDITHOKA JAGANMOHANA RAO) (నందిగామ): ధన్యవాదాలు అధ్యక్షా. డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారు వ్యవసాయాన్ని ఒక ఇండస్ట్రీగా తీసుకున్నప్పుడే ఈ దేశంలో వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. దానిని అక్షరాలా నెరవేర్చేందుకు గత ఆరు నెలలుగా ప్రభుత్వం చేస్తోన్న పనులు రైతుల కోసం, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుకు సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకుని రైతులకు అండదండగా ఉన్న యువ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఇంగ్లీషు మీడియం మీద ఇప్పటికే సుదీర్ఘమైన చర్చ జరిగింది. ఏ దేశంలోనైనా విద్య, వైద్యం అందరికీ సమానంగా లభించినప్పుడే ఆ దేశం అభివృద్ధి చెందిన దేశంగా భావించబడుతుంది. ఆ దిశగా ఇప్పటికే వైద్యం, విద్యలో ఈ రాష్ట్రం ఎంతగా వెనుకబడిపోయిందో అందరికీ తెలుసు. దానిని అందరికీ సమానంగా అందించే స్థాయిలో విద్యను, వైద్యాన్ని ముందుకు తీసుకువెళ్తున్న సంగతి కూడా మీకు తెలుసు. విద్య గురించి ఇప్పటివరకూ నా సహచర మిత్రులందరూ చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్థికంగా వెనుకబడినవాళ్లే చదువుతున్నారు. అక్కడున్న టీచర్స్ ఎంత efficiency ఉన్నప్పటికీ మనం వాళ్ల efficiencyని ఉపయోగించుకోలేకపోతున్నాం. ఈ క్రమంలో ఇంగ్లీషు మీడియమే కాకుండా విద్యా వ్యవస్థనే మార్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. కరికలం, పిల్లలకు కావలసిన వసతులు కల్పించి ఏ ఒక్క విషయంలో కూడా తీసిపోకుండా ప్రపంచ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ ఉండాలని తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. ఇంగ్లీషు మీడియం అంటేే తెలుగు చెప్పరేమోనని చాలామంది అపోహ పడుతున్నారు. కచ్చితంగా తెలుగు నేర్చుకునే విధానంగానే ఈ విద్యా వ్యవస్థ ఉంది.

ఇంగ్లీషు మీడియం అనేది ప్రపంచానికి కిటికీ లాంటిదని ఇప్పటికే చాలామంది చెప్పారు. ఉదాహరణకు ఇప్పుడు నేను మెడిసిన్ తెలుగు మీడియంలో చదువుకుంటే బయటి దేశాలకు వెళితే ఏమి చెప్పగలను, ఏమి మాట్లాడగలను? ఏదైనా సరే, ఉదాహరణకు శరీర భాగాలైనా సరే, మనం తెలుగులో నేర్చుకుని బయటకు వెళితే మాట్లాడగలమా? టెక్నాలజీ కూడా అంతే. ఏ భాష అయినా. ఇది తప్పనిసరి. ప్రపంచంతో మనం పోటీ పడాలంటే ఇంగ్లీషు మీడియం కచ్చితంగా ఉండాల్సిందే. అదేవిధంగా వయసు పెరిగే కొలది కొత్త భాషలు నేర్చుకునే తత్వం తగ్గిపోతుందని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వాళ్ల స్టడీ ప్రకారం క్రిస్టల్ క్లియర్‌గా చెప్పారు. కాబట్టి ప్రపంచంతో సరిసమానంగా మనం అన్ని రంగాల్లో వెళ్లగలగాలంటే ఇంగ్లీషు నేర్చుకోవాలి. కాబట్టి ఎంత తొందరగా ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెడితే అంత మంచిది. అంత ప్రొఫిషియన్సీ వస్తుంది. ఏది మంచిదో తెలియనివాళ్లకు చెప్పాల్సిన బాధ్యత, అలాగే ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి వ్యక్తినీ ముందుకు నడిపించాల్సిన బాధ్యత కూడా ఈ రాష్ట్రాన్ని నడిపించే నాయకుడిదే కాబట్టి ఆ దిశగా అడుగులు వేస్తున్నందుకు మరొక్కసారి మనందరి తరఫున జగన్మోహన్‌రెడ్డిగారికి అభినందనలు తెలియజేస్తూ, ఈ విద్యా వ్యవస్థ ప్రపంచ విద్యా వ్యవస్థతో పోటీపడే విధంగా మారుతున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

శ్రీ మొహమ్మద్ ముస్తఫా షేక్ (SRI MOHAMMAD MUSTAFA SHAIK) (గుంటూరు తూర్పు): అధ్యక్షా, ఇంగ్లీషు మీడియం మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఇంగ్లీషు మీడియానికి సంబంధించి ఇది చాలా గొప్ప నిర్ణయం. ఎందుకంటే ఈరోజు పేదవాళ్లు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు అందరూ కూడా ఇంగ్లీషు చదవక వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు. నాకు సంబంధించిన విషయం నేనే చెబుతున్నాను. నాకు ఇంగ్లీషు రాదు. అర్థం చేసుకుంటాను గానీ ఇంగ్లీషులో మాట్లాడడం రాదు. మొన్న నేను కువైట్‌కు వెళ్లాను. అక్కడ ఏమి చెప్పారంటే, ముందు కేరళకు సంబంధించిన వాళ్లు ఒకటవ స్థానంలో, రెండవ స్థానంలో తమిళనాడువాళ్లు, మూడవ స్థానంలో ఆంధ్రప్రదేశ్‌వాళ్లు ఉన్నారని చెప్పారు. అంటే కేరళకు సంబంధించిన వాళ్లు మంచి మంచి ఉద్యోగాలు చేసుకుంటున్నారు, తమిళనాడు వాళ్లు ఇంటీరియర్ పనులు చేసుకుంటున్నారు, మూడవ స్థానంలో ఆంధ్రప్రదేశ్‌వాళ్లు అక్కడ కూలీనాలీ చేసుకుని బ్రతుకుతున్నారు. అలాంటిది ఈరోజు మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టినందుకు నిజంగా రాబోయే తరాలకు సంబంధించి ఈ కార్యక్రమాన్ని చాలా మంచిగా అమలుచేయాలంటే ఎంతో గొప్ప మనసు ఉండాలి. పేదవారి జీవితాల్లో వెలుగును ఇవ్వటానికి ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టినందుకు నిజంగా ఆయన్ని అభినందిస్తున్నాను. కానీ ఈరోజు ఉన్నవారి పిల్లలే ఇంగ్లీషు మీడియం చదవాలి, లేనివాళ్ల పిల్లలు చదవకూడదు అనే ఉద్దేశంతో ఈరోజు చంద్రబాబునాయుడుగారు, వెంకయ్యనాయుడుగారు తెలుగును చంపుతున్నారని అంటున్నారు. తెలుగును చంపట్లేదు. తెలుగువారి జీవితాల్లో వెలుగును ఇస్తున్నారు. ఈరోజు ఇంగ్లీషు మీడియంలో చదివితే ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగాలు చేసుకోవచ్చు, ఎక్కడైనా బ్రతకొచ్చు. ఎందుకంటే ఈ ఆంధ్ర

రాష్ట్రంలో ఉన్నవారందరూ కూడా చాలా పేదరికంలో ఉన్నారు. ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టడం వలన చాలామందికి చాలా మంచి జరుగుతుందని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఈరోజు చాలామంది పేదవాళ్లు తమ పిల్లలను అప్పు సప్పు చేసి ప్రైవేటు స్కూల్స్‌కు పంపిస్తున్నారు. ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెట్టడం వల్ల పేదవారి పిల్లలు కూడా ఇంగ్లీషు మీడియం చదివి వారు కూడా రేపు రాబోయే రోజుల్లో వాళ్లు కూడా మంచి ఉద్యోగాలు చేసుకోడానికి అన్నివిధాలా బాగుంటుందని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా చిన్న పిల్లలకు కంటి వెలుగు కార్యక్రమం తీసుకొచ్చారు. వారి తల్లిదండ్రులకు తెలుసో, లేదో తెలియదు గానీ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా స్కూల్‌లోని ప్రతి ఒక్క విద్యార్థికీ కంటి పరీక్షలు చేయిస్తున్న ఇలాంటి ముఖ్యమంత్రి మరి ఈ లోకంలో, ఈ భారతదేశంలో ఎవరూ ఉండరు. ఎన్నెన్నో మంచి కార్యక్రమాలు. ఏ కార్యక్రమం తీసుకున్నా కూడా ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ కూడా ఇలాంటి ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదని చాలామంది ఆయన్ని అభినందిస్తున్నాను. ఇంగ్లీషు మీడియానికి సంబంధించి అభినందనలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా రాబోయే కాలంలో కూడా ప్రతి ఒక్కరికీ మంచి జరిగే విధంగా ఈ కార్యక్రమం చేపట్టినందుకు ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియజేస్తూ, దీనిని ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA) (తాడేపల్లిగూడెం): అధ్యక్షా, నమస్కారం. ప్రజల అభిమానంతో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరవాత పరిపాలనలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తూ, ఆయనకున్న దూరదృష్టి అంతా కూడా ప్రతిఒక్కరికీ తెలియజేస్తున్నారు. ఇవాళ ఏ నిర్ణయం తీసుకున్నా దానిని అమలుచేయడానికి ముందు ఎంత ఎక్సర్‌సైజ్ జరుగుతుందో, ప్రజలకు చేరడానికి ఎంత పకడ్బందీగా ఆయన వ్యవస్థను తయారుచేస్తున్నారన్నది ఇవాళ మనందరికీ కూడా తెలుస్తుంది. ఇవాళ ఏంటంటే, రాష్ట్రంలో ఎన్నికలు వస్తేనే నాయకులు హామీలు ఇస్తారు, ఎన్నికలు అయిపోయిన తరవాత ఇచ్చిన హామీలు మరిచిపోతారు అని ప్రజలందరూ సాధారణంగా అనుకునే పరిస్థితి. ఇవాళ ఈ సభలో అనేక బిల్లుల మీద చర్చ జరుగుతున్నది. కేవలం ఓట్ల రాజకీయం చేసే రాజకీయ పార్టీలకు ఈ బిల్లుల గురించి, ఈ రాష్ట్ర ప్రజల గురించి ఏమీ అవసరం లేదు. గత మూడు రోజుల నుంచీ చూస్తున్నాము. ఇక్కడ అనేక బిల్లుల మీద చర్చలు జరుగుతుంటే వాళ్లు ఎంతసేపూ డబ్బు రాజకీయం, వాళ్లు ఇక్కడి రాజధాని భూముల మీద కొంత పెట్టుబడి పెట్టారు. ఆ రాజధాని భూములు అప్రజాస్వామ్యకంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా, వాళ్లు ఏదైతే సీక్రెసీ మెయింటైన్ చేయాలో, ఆ సీక్రెసీని వాళ్ల సొంతానికి వాడుకునే విధంగా, రాష్ట్ర సొత్తు అంతా కూడా దారాధత్తం చేసుకోడానికి చేసిన పన్నాగం ఇవాళ విఫలమైనట్లుగా, వాళ్ల ఆస్తి అంతా

కోల్పోయినట్లుగా, ఇవాళ రాష్ట్ర ప్రజలందరికీ ఏమీ సంబంధం లేనట్టుగా ఇవాళ సభను వదిలేసి వెళ్లిపోయారు.

మ.3.10

ఇవాళ రాష్ట్రంలో నవశకాన్ని ముఖ్యమంత్రి గారు మొదలుపెట్టారు. ఇంగ్లీష్ మాధ్యమాన్ని పెట్టడం నవశకానికి నిజమైన అర్థం. విద్యా బోధనలో ఇంగ్లీష్ మాధ్యమాన్ని తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాలు, పేదవర్గాలకు సంబంధించిన పిల్లల కోసం ఇది చేశారు. ధనికవర్గాల పిల్లలతో పోటీపడాలని, పేదవారి పిల్లల్లో ఎంతో తెలివితేటలు కల వారున్నారు. ఆ తెలివితేటలు ఈ రాష్ట్రానికి, ఈ దేశానికి ఉపయోగించాలని, మనమంతా వారికి అండదండలు అందించాలని చిత్తశుద్ధితో నిర్ణయం తీసుకున్నారు.

ఇవాళ ప్రైవేట్ యాజమాన్యంలో తెలుగు మాధ్యమంలో నడుస్తున్న పాఠశాల ఒక్కటైనా లేదు. తెలుగు మీడియం ఉండాలి, ఇంగ్లీష్ మీడియం వల్ల చాలా నష్టం జరుగుతుందని గగ్గోలుపెడుతున్న నాయకుల స్వార్థపూరితమైన ఆలోచనలు తప్ప మరొకటి కాదు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఉద్యోగాల్లో, చదువుల్లో సమాన అవకాశాలు రావాలి. నాడు-నేడు కార్యక్రమం ద్వారా 44,000 స్కూల్సుకు మూడు సంవత్సరాల్లో వసతులు కల్పించేవిధంగా సదుద్దేశంతో ముందుకు వెళుతున్నారు.

రాష్ట్రంలో ఉన్న ప్రతి విద్యార్థి పూర్తిస్థాయిలో చదువు కోవాలి, చదువుకోవాలని నోటి మాటతో చెబితే అక్షరాస్యత సాధించలేము, అక్షరాస్యత శాతాన్ని పెంచలేం. దానికి ఒక ప్రణాళిక కావాలి. ఇవాళ అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి, ఆ తల్లులు వారి పిల్లలను సక్రమంగా స్కూల్‌కు పంపించి 70 శాతం హాజరు ఉంటేనే అమ్మఒడి కార్యక్రమం వర్తిస్తుందనే నిబంధన ఉంది. ఈ సంవత్సరంలో అటువంటి నిబంధన లేకపోయినా వచ్చే విద్యా సంవత్సరం నుంచి పిల్లలను తప్పనిసరిగా స్కూల్‌కు పంపాలి, ఆ తల్లి శ్రద్ధ తీసుకోవాలన్న ఆలోచనతో అమ్మఒడి కార్యక్రమాన్ని పెట్టారు. తెలుగు మీడియంలో చదువుకునే పిల్లలు ఉన్నత విద్యలో ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయి. సబ్జెక్ట్ నాలెడ్జ్ ఉన్నప్పటికీ కూడా ఇంటర్వ్యూలో సరిగా సమాధానం చెప్పకపోతే ఉద్యోగావకాశాలు కోల్పోయే పరిస్థితులు పేదవర్గాల పిల్లలకు ఉన్నాయి. వారికి ఇంగ్లీష్‌లో విద్యాబోధన చేయించాలి.

ప్రైవేట్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం చదివే పిల్లలకు తెలుగు రాయడం, చదవడం రావడం లేదు. కేవలం ఇంగ్లీష్‌లోనే విద్యాబోధన జరుగుతోంది. రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి తెలుగు రాయడం, చదవడం రావాలనే ఉద్దేశంతో ఒకటవ తరగతి నుంచి ఐదో తరగతి వరకు ఆంగ్ల బోధన ప్రారంభించారు. ఆరవ తరగతి నుంచి ప్రతి సంవత్సరం ఒక క్లాస్ పెంచుకుంటూ పదవ తరగతి, ఇంటర్ వరకు పెంచుకొనే ఒక నిర్దిష్టమైన ఆలోచనతో, ప్రణాళికతో ముఖ్యమంత్రి ముందుకు

వెళుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఇంగ్లీష్ విద్యాబోధన చేస్తేనే విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉంటుంది.

రాష్ట్రంలోనున్న లక్షలాది విద్యార్థుల భవిష్యత్ కోసం ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నారు. ఓట్ల రాజకీయం చేసే ప్రతిపక్ష నాయకుడు ప్రతిదాన్ని రాజకీయం చేస్తున్నాడు. ఇంగ్లీష్ మీడియాన్ని పెడుతున్నారంటే గగ్గోలుపెట్టి అడ్డుకున్నారు. ఇంగ్లీష్ మీడియం పెడితే ప్రతిపక్షానికి ఏమి ఇబ్బంది వచ్చింది? వాళ్ల పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవాలి. వారి మనవడు ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవాలి. పేదవారి పిల్లలు తెలుగు మీడియంలో చదివి, ఎక్కడ ఉన్న వారు అక్కడే ఉండి గుమస్తా ఉద్యోగంతో సరిపెట్టుకోవాలనే దుర్మార్గమైన ఆలోచన ప్రతిపక్షంలో ఉన్న వారు చేస్తున్నారు.

రాష్ట్ర ప్రజలు ఎంతో అభిమానంతో జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి చేశారు. రాష్ట్ర ప్రజలకు ఆయన సంపూర్ణ న్యాయం చేస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం చేయాలి, విద్యార్థులందరినీ పైకి తీసుకురావాలి, భారతదేశంలో ఈ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలి అని ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు చాలా సంక్షేమ పథకాలు పెడుతున్నారు, డబ్బులు ఎక్కడి నుంచి, ఎలా వస్తాయని ప్రజల ఊహకే అందడం లేదు. వ్యవస్థలో ఉన్న లీకేజీలను ప్రజల అండతో అరికట్టవచ్చునని ముఖ్యమంత్రి గారి ధైర్యం.

గత ఐదు సంవత్సరాలు అధికారం చెలాయించిన తెలుగుదేశం ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని విచ్చలవిడిగా రాజధాని, ఇసుక, ప్రాజెక్టులపై దోపిడీ చేశారు, అవినీతిమయం చేశారు. ఆ లీకేజీలను అరికట్టాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు రివర్స్ టెండరింగ్‌కు వెళితే, ఇవాల్టి వరకు జరిగిన రివర్స్ టెండరింగ్‌లో దాదాపు రూ.1,900 కోట్లు మిగిలాయి.

సంక్షేమ పథకాలను అమలు చేయడానికి చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి గారు ముందుకు తీసుకెళుతున్నారు. వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్ది, ఆ పథకాలు సమర్థవంతంగా అమలుచేసే విధంగా ముఖ్యమంత్రి గారి తీరుకు ప్రతిఒక్కరూ జేజేలు పలకాలి. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఇంగ్లీష్ మీడియం సవరణ బిల్లుకు సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తూ ఈ బిల్‌ను పాస్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): సభ్యులు మాట్లాడేముందు మంత్రి గారు ప్రవేశపెట్టిన సవరణ బిల్లును అర్థం చేసుకొని దానికి మద్దతు పలకాలి. ఆ బిల్లును ఇంతకుముందే పాస్ చేసి శాసనపరిషత్‌కు పంపాం. అక్కడ కొన్ని అమెండ్‌మెంట్స్ అడిగారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఆప్షన్ పెట్టమని అడిగారు. గతంలో ఇక్కడ నుంచి అడాప్ట్ చేసి కౌన్సిల్‌కు పంపాం, ఆ సవరణ బిల్లుకు మద్దతు తెలపమని ఇక్కడ ప్రవేశపెట్టాం. దయచేసి సబ్జెక్ట్‌కు పరిమితం అవుతూ, కొంత డీవియేట్ అయినా, కంక్లూడింగ్‌కు వచ్చినపుడు దాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలని కోరుతున్నాను.

శ్రీ పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ (SRI PARVATHA SRI PURNACHANDRA PRASAD): అధ్యక్షా, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ఇంగ్లీష్ ఎంత అవసరమో గమనించి మన రాష్ట్రంలో ప్రవేశపెట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మా పిల్లలు పైచదువులు చదవాలని, ప్రయోజకులు కావాలని, వారి కాళ్లపై వారు నిలబడాలని, మంచి ఉద్యోగాలు చేయాలని, ఉన్నతమైన స్థానంలో వెళ్లాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఇంగ్లీష్ మాధ్యమాన్ని ప్రవేశపెట్టారు. దీనిని తెలుగుదేశం సభ్యులు అపహాస్యం చేస్తున్నారు, అనేక రకాలుగా వక్రీకరిస్తున్నారు. ఈ సందర్భంగా నేను ఒకటి అడుగుతున్నాను, మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారు వారి మనవడిని ఇంగ్లీష్ మీడియం స్కూల్ మాన్పించి తెలుగు మీడియం స్కూల్‌లో చేర్పిస్తానని ఈ సభలో ఆయన చెబితే మేము ఏదోవిధంగా మా ముఖ్యమంత్రి గారికి ఒప్పించి ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం మాన్పించేస్తాం. ఆయన దీనిని ఒకసారి గమనించాలి. ఆయన కొడుకు, మనవళ్లు అందరూ ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవాలని ఆలోచిస్తున్నారు. రాష్ట్రంలో తెలుగులో చదువుకుంటూ ఇంగ్లీష్‌లో కూడా అభివృద్ధి చెందాలి, ఏ రాష్ట్రం, దేశం వెళ్లినా మన పిల్లలు బాగా చదవాలనే ఉద్దేశంతో మంచి నిర్ణయంతో జగన్మోహన్ రెడ్డి గారు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఆనాడు మేము జిల్లాపరిషత్ హైస్కూల్‌లో, ప్రభుత్వ స్కూల్స్‌ల్లో ఆనాడు ఇంగ్లీష్ మీడియం లేక తెలుగు మీడియంలో చదువుకున్నాం. పదవ తరగతి తరవాత మా పెద్దలు ఇంటర్‌లో చేర్పించారు. ఉన్నత చదువులు చదువుకోవాలి, ఇంజనీర్లు కావాలనే ఉద్దేశంతో మా ప్రభుత్వ స్కూల్‌లో చదివిస్తే మాకు ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి దాకా ఇంగ్లీష్ రాక, ఇంటర్‌లో ఇంగ్లీష్ మీడియంలో చదివినా అక్కడ ఏమీ అర్థం అయ్యేది కాదు.

మ.3.20

అలా అర్థంకాక ఆరోజు మేము పరీక్షలు ఫెయిల్ అయ్యాం, మళ్లీ పరీక్ష రాసి పాస్ అవడం జరిగింది. ఈరోజున ప్రతీ తెలుగువాడు కూడా తెలుగును మర్చిపోకుండా ఇంగ్లీషులో కూడా తర్ఫీదు పొందేటట్టు ఇవాళ మా జగన్మోహన్‌రెడ్డిగారు ఏర్పాటు చేసినందుకు చాలా ధన్యవాదాలు. అలాగే నాడు-నేడు అనే కార్యక్రమం కూడా ప్రవేశపెట్టబోతున్నారు. ప్రతీ స్కూలు కూడా ఒక సుందరవనంగా ఉండాలని, ప్రతీ స్కూలుకు అన్ని వసతులు ఉండాలనే ఉద్దేశంతో నాడు-నేడు కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగింది. ఈరోజున తెలుగుదేశం నాయకులకు ఉన్న అన్ని కాలేజీల్లో ఇంగ్లీషు మీడియం బోధన తప్ప తెలుగు మీడియమే లేదని గమనించాలి. ఎక్కడైనా గానీ ప్రైవేటు స్కూల్స్ ఉంటే అవన్నీ ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌గా ఉన్నాయి గానీ ప్రైవేటు పాఠశాలల్లో తెలుగు మీడియం ఎక్కడా లేవు. ఈరోజు తెలుగుదేశం నాయకుల పిల్లలు తెలుగు మీడియం స్కూల్స్‌లో ఎక్కడా చదవడం లేదు. ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌ల్లోనే చదువుకుంటూ వారి పిల్లలు అభివృద్ధి చెందాలి, పేద ప్రజల పిల్లలు ఎవరూ అభివృద్ధి

చెందకూడదు, ఈ రాష్ట్రానికే పరిమితం అవ్వాలనే ఆలోచనతో తెలుగుదేశం నాయకులు అంతా మాట్లాడుతున్నారు. తెలుగుదేశం నాయకుల కుతంత్రాలు ఎలా ఉన్నాయంటే వారు చేసే అవినీతి అక్రమాలు ప్రజలకు తెలియకూడదనే ఉద్దేశంతో, ప్రజలకు ఎక్కువ తెలివితేటలు రాకూడదు, వారంతా ఎప్పుడూ తెలివిమాలిన మనుషుల కిందే ఉండాలని, ఇంగ్లీషు మీడియం చదువుకుంటే వాళ్లకు తెలివితేటలు వచ్చేస్తాయి, వారికి ఆటంకాలు వస్తాయనే ఉద్దేశంతో ఇంగ్లీషు మీడియాన్ని తొక్కిపెట్టడానికి తెలుగుదేశం నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. అందుచేత ఈరోజున జగన్మోహన్‌రెడ్డిగారు ప్రవేశపెట్టిన ఈ నిర్ణయాన్ని శాసనసభ్యులుగా మేమందరం కూడా స్వాగతిస్తున్నాము. ఈయన ప్రవేశపెట్టిన తీర్మానానికి మేమందరం కూడా మనస్ఫూర్తిగా అంగీకారం తెలుపుతున్నాను.

(సభ్యులు శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి అందుబాటులో లేరు.)

శ్రీమతి రెడ్డి శాంతి (SMT. REDDY SHANTHI)(పాతపట్నం): ఈరోజు అసెంబ్లీలో ప్రజాస్వామ్య ఆలయంలో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ప్రజలందరికీ, తల్లిదండ్రులందరికీ ఊరట కలిగిస్తూ, పిల్లలందరికీ ఒకటవ తరగతి నుంచి ఇంగ్లీషు మీడియం అవసరమని చాలా మంచి ఉద్దేశంతో, ఒక మంచి నాయకుడిగా ముఖ్యమంత్రి అయిన మరుక్షణమే ఇంగ్లీషు బోధనను తీసుకొచ్చినందుకు మనస్ఫూర్తిగా చేతులు జోడించి, శిరస్సువంచి నమస్కరిస్తూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా నుంచి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి ఆశీస్సులతో, పాతపట్నం ప్రజల తరఫున నేను ఇక్కడికి ఎమ్మెల్యేగా వచ్చాను. శ్రీకాకుళం జిల్లా మన రాష్ట్రంలో అత్యంత వెనుకబడినది పాతపట్నం నియోజకవర్గం జిల్లా. 175 నియోజకవర్గాల్లో కూడా తలసరి ఆదాయం 2011 సెన్సెస్ ప్రకారం తీసుకున్నా అత్యంత వెనుకబడినది పాతపట్నం నియోజకవర్గం. అక్కడ బడుగు బలహీన వర్గాలు, గిరిజనులు, ఎక్కువగా ఉన్న ఆ ప్రాంతంలో, విద్య చాలా దూరంగా ఉంది. అక్కడ తల్లిదండ్రులు పిల్లల్ని స్కూల్‌కు పంపిస్తున్నారు. తెలుగు మీడియంలో ఇంటర్మీడియట్ వరకూ చదువుకుని తరవాత ఇంజనీరు అవ్వాలన్నా, డాక్టర్ అవ్వాలన్నా, ఒక సైంటిస్ట్ అవ్వాలన్నా, లాయర్ అవ్వాలన్నా, కలెక్టర్ అవ్వాలన్నా, ఎస్పీ అవ్వాలన్నా, సాఫ్ట్‌వేర్ ఇంజనీరు అవ్వాలన్నా, కంప్యూటర్‌లో నైపుణ్యత సాధించాలన్నా ఇంగ్లీషు చాలా అవసరం. కానీ కాలేజీలకు వెళ్లి డబ్బులు కట్టినా ఇంగ్లీషు మీడియంలో చదువుకోలేక రెండు మూడు నెలలల్లోనే మళ్లీ ఇంటికి తిరిగి రావడం జరుగుతోంది. తెలుగు మీడియంలో చదువుకుని ఇంగ్లీషుకు దూరంగా ఉండటం వలన ఇదంతా జరుగుతోంది. ఇక్కడి సిటీస్‌లో చూస్తే ఎడ్యుకేషన్ ఒకలా ఉంటుంది, గ్రామాల్లో చూస్తే ఇంకో విధంగా ఉంటుంది. అక్కడ పిల్లలకు, తల్లిదండ్రులకు ఆత్మవిశ్వాసం లేక, బయటికి వెళ్లి వారి పిల్లలు ఇంగ్లీషు మాట మాట్లాడలేక భయంతో పిల్లలందరూ వెనక్కి తిరిగి రావడం జరుగుతోంది.

ఇంగ్లీషు మీడియం, ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు ఉద్యోగాలు, ఉన్నతమైన స్థానాలు కేవలం ధనికులకు మాత్రమేనా? కేవలం సిటీస్‌లో, టౌన్స్‌లో ఉన్నవాళ్లకు మాత్రమేనా? వెనుకబడిన

నియోజకవర్గాలు, వెనుకబడిన జిల్లాలకు, మాలాంటి వెనుకబడిన తరగతులవారికి, బడుగు బలహీనవర్గాల వారికి, గిరిజనులకు కాదా అని అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్షాన్ని అడుగుతున్నాను, ప్రజాస్వామ్య ఆలయంలో ఈ బిల్లుకు నేను సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నాను. తెలుగుదేశ పార్టీ వాళ్లు ఈ బిల్లుని వెటకారం, అపహాస్యం చేసి మాట్లాడుతున్నారు. 2014-19లో చూస్తే ఒక్కరోజైనా అప్పటి ముఖ్యమంత్రిగారు ఏ ఒక్క స్కూల్‌కు అయినా కప్పు వేశారా? ఏ ఒక్క స్కూల్‌లో అయినా ఫర్నీచర్ పెట్టారా? రాష్ట్రంలోని పాఠశాలల్లోని పిల్లలు ఏమి చదువుతున్నారు, ఆ పిల్లలు చదువుకునే తీరు ఏంటి, ఆ పిల్లలు రానున్న కాలంలో ఏమి చేస్తారని కనీసం ఆలోచించలేదు. మా పాతపట్నం నియోజకవర్గంలో ఎంతోమంది నీట్ పరీక్షలు, ఆల్ ఇండియా పరీక్షల్లో ఫస్ట్ వచ్చినా వాళ్లకు ఏమాత్రం ప్రోత్సాహం ఇవ్వని అప్పటి ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ నేతలు ఈరోజు ప్రజాక్షేత్రంలోకి వెళితే ఇంగ్లీషు మీడియంపై వాళ్లు చేస్తున్న అపహాస్యానికి ప్రజాక్షేత్రంలోని ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తప్పకుండా బుద్ధి చెబుతారని నాకు సంపూర్ణమైన నమ్మకం ఉంది. ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారు విద్యా విప్లవం తీసుకువచ్చారు. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమెరికా వెళ్లినా, లండన్ వెళ్లినా, చైనా వెళ్లినా, జపాన్ వెళ్లినా, ఆఖరికి పోలాండ్ వెళ్లినా, ఎటువంటి చిన్న చిన్న దేశాలకు వెళ్లినా, ఎక్కడ చూసినా, తెలుగు మాట్లాడేవాళ్లు, సాఫ్ట్‌వేర్‌లో పెద్ద పెద్ద ఉన్నత స్థానాల్లో ఉండేవాళ్లని మీరు ఎలా ఇక్కడికి వచ్చారని అడిగితే, వారి తల్లిదండ్రులు మామూలు రైతు కూలీలని, వారు రాజశేఖరరెడ్డిగారి దీవెన వల్ల, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వల్ల వచ్చామని చెప్పారు. కానీ మేము ఈరోజు ఉన్నతమైన స్థానంలో ఉన్నామంటే రాజశేఖరరెడ్డిగారి చలవ అని ప్రతి దేశంలో కూడా తెలియజెప్పేవారు. అలాంటి మంచి కుటుంబం, విద్య అనే విప్లవం, విద్య విలువ తెలిసిన నాయకుడిగా విద్యను ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో రాజశేఖరరెడ్డిగారి బిడ్డ మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ఎంతో అభిమానంతో, తల్లితండ్రుల కళ్లల్లో ఆనందం నింపాలని, తల్లితండ్రుల మనస్సులో ఆనందం ఉంచాలని, ప్రతి తల్లితండ్రుల మొహంలో చిరునవ్వు చిందించాలని, వెలుగు చూపాలని ఇంగ్లీషు మీడియం తేవడం మేమందరం అదృష్టంగా భావిస్తున్నాం. ఇంగ్లీషు మీడియం బిల్లును తప్పకుండా ఈ ప్రజాస్వామ్య ఆలయం అయిన అసెంబ్లీలో భగవంతుడి సాక్షిగా అందరం కూడా దీనిని అంగీకరించాలని, ఇలాంటి మంచి ఆలోచన తెచ్చిన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు భవిష్యత్తులో మంచి నిర్ణయాలు తీసుకునే విధంగా భగవంతుడు ఎల్లప్పుడూ ఆయన్ని ఆశీర్వదించాలని మనసారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY) (పీలేరు): అధ్యక్షా, మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్రంలో విద్యారంగంలో ఒక సమూలమైన మార్పులు, సంస్కరణలకు ఆద్యుడు గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారని మనవి చేస్తున్నాను. నేను కూడా ఈ శాసనసభలో నాల్గవ సారి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాను. ఎన్.టి.రామారావుగారి టైంలో శాసనసభ్యునిగా ఉన్నాను, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాసనసభ్యునిగా

ఉన్నాను, గౌరవ ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు కూడా శాసనసభ్యునిగానే ఉన్నాను. కానీ మొట్టమొదటిసారిగా ఈ విద్యా వ్యవస్థ గురించి ఆలోచన చేసిన వ్యక్తి, ఈ విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావాలనే ఆలోచన చేసిన వ్యక్తి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారే అధ్యక్షా. నేను ఒకటవ తరగతి నుంచి బిఏ వరకూ తెలుగు మీడియంలో చదువుకున్నాను. ఎక్కడైనా పదిమందిలోకి వెళ్లినప్పుడు మంచి ఇంగ్లీషు మాట్లాడే వ్యక్తితో మన భావాలను మన భావవ్యక్తీకరణను ఇంగ్లీషులో వెల్లడించలేము.

మ. 3.30

నేను శాసనసభ్యుడిగా జిల్లా కలెక్టర్లతో, ఎస్పీలతో మాట్లాడినప్పుడు వాళ్లు ఇంగ్లీషులో ఆన్సర్ చేస్తారు. ఎందుకంటే జనరల్‌గా నార్త్ ఇండియన్స్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు చిత్తూరు జిల్లాకు కలెక్టర్లుగా, ఎస్పీలుగా వచ్చేవారు. వాళ్లు వచ్చీ రాని తెలుగులో మాట్లాడేవారు. వాళ్లు ఇంగ్లీషులో మాట్లాడితే మేం తెలుగులో ఆన్సర్ చేసేవాళ్లం. ఆరోజుల్లో చింతచెట్లకింద ఉన్న పాఠశాలలో నేను ఒకటవ తరగతి నుంచి చదువుకున్నాను. మనిషి ఆత్మన్యూనతకు ప్రధానమైన కారణాలలో ఇంగ్లీషు రాకపోవడం ఒకటి. ఎందుకంటే ఈరోజుల్లో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులు ఇంజనీరింగ్ చదివినా బెంగళూరు, చెన్నై, హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ కంపెనీలు పెట్టే ఇంటర్వ్యూలలో ఫెయిల్ అవుతున్నారు. మా ప్రాంతం నుంచి వెళ్లేవాళ్లు ఇంజనీరింగ్, డిగ్రీ మాత్రం విజయవంతంగా పూర్తి చేస్తారు. అక్కడ సాఫ్ట్‌వేర్ కంపెనీలు పెట్టే ఇంటర్వ్యూలో ఫెయిల్ అవుతున్నారు. కారణం ఏమిటంటే ప్రధానంగా ఇంగ్లీష్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ లేపోవడం వల్ల ఇంటర్వ్యూలలో ఫెయిల్ అవుతున్నారు. వారంతా మా శాసనసభ్యుల దగ్గరికి వచ్చి సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఉద్యోగం ఇప్పించమని అడుగుతున్నారు. ఇంగ్లీషు ఇంటర్నేషనల్ లాగ్వేంజ్. మనకు తెలిసినంతవరకూ ఈస్ట్ ఇండియా కంపెనీ బ్రిటీష్ కాలం నుంచి మన భారతదేశానికి వచ్చిన తరవాత క్రైస్తవ మిషనరీలు, ఆసుపత్రులు, పాఠశాలలు ఏర్పాటు చేశారు. మా మదనపల్లెలో బ్రిటీషు కాలంనాటి హాస్పిటల్ ఉంది. ఇంగ్లీషు దొరలు స్థాపించిన ఆసుపత్రి చాలా పురాతనమైనది. ఆ ఆసుపత్రి నెలకొల్పి దాదాపు 150 సంవత్సరాలు అయ్యింది. ఆరోజుల్లో వారు ఇంగ్లీషు భాషను తీసుకువచ్చారు. గౌరవముఖ్యమంత్రిగారు పాఠశాలల్లో ఇంగ్లీషు ప్రవేశపెడితే, ఇంగ్లీషు అనేది కొత్త లాంగ్వేజ్‌గా ఏదో తెలుగుని ఖూనీ చేసినట్టు, చంపేసినట్టు ఈరోజు గగ్గోలు పెడుతున్నారు. తెలుగుదేశం పార్టీకి అనుకూలమైన కొన్ని ప్రసారమాధ్యమాలు, పత్రికలు ఈ రాష్ట్రంలో తెలుగునే భూస్థాపితం చేస్తున్న వైఎస్సార్ ప్రభుత్వం అని చెప్పి చాలా గొప్పగా రాస్తున్నాయి. ఈరోజు ముఖ్యంగా కాంపిటీటివ్ ఎగ్జామినేషన్స్ గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 కానీ, ఏదైనా సరే కాంపిటీటివ్ ఎగ్జామ్స్ నెగ్గాలంటే ప్రధానమైనది ఇంగ్లీషు. ఎక్కడికి వెళ్లినా, ఏ సాఫ్ట్‌వేర్ కంపెనీకి వెళ్లినా, ఏ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ రాయాలన్నా, సర్వీస్ కమీషన్ ఎగ్జామ్స్ రాయాలన్నా ప్రధానమైనది ఇంగ్లీషు. ఈరోజు ఒకటవ తరగతి నుంచి ఆరవ తరగతి వరకూ ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడాన్ని శాసనసభ్యులందరం మూకుమ్మడిగా సంపూర్ణంగా, పరిపూర్ణంగా ఏకగ్రీవంగా ముఖ్యమంత్రిగారి నిర్ణయానికి సంఘీభావం ప్రకటిస్తున్నాం.

అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి చాలా చక్కటి ఇంగ్లీషు మాట్లాడతారు. నేను ఎన్టీరామారావుగారి ఇంగ్లీషు, చంద్రబాబునాయుడు గారి ఇంగ్లీషు, గౌరవ ముఖ్యమంత్రి ఇంగ్లీషు కూడా విన్నాను.

(లోకేశ్‌గారి ఇంగ్లీషు వినలేదా అని అధికారపక్షసభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజా అన్నారు)

లోకేశ్‌గారి ఇంగ్లీషు ఏవిధంగా ఉంటుందో నాకన్నా మీకు బాగా తెలుసు. అందరికీ తెలుసు. లోకేశ్‌గారి ఇంగ్లీషు ఏవిధంగా ఉంటుందో అందిరికీ తెలుసు.

(సభలో నవ్వులు)

ఈరోజు స్కూల్స్‌ను బాగుచేయాలని ఏ ప్రభుత్వం ఆలోచన చేయలేదు. నేను శాసనసభ్యుడిగా స్వయంగా గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలకు వెళ్లి మధ్యాహ్న భోజనం చూసినప్పుడు అన్నం ముద్దలు ముద్దలు, సాంబారు, రసం అయితే అసలు తినలేం. విద్యార్థులు స్కూల్లో చేసిన భోజనం కూడా పక్కన పెట్టి, ఇండ్ల దగ్గర నుంచి క్యారేజీలు తెచ్చుకుని తింటున్నారు. అటువంటిది గౌరవ ముఖ్యమంత్రి ఏ విధంగా సమాచారం తెప్పించుకున్నారో, లేక పాదయాత్రలో విన్నారో, చూశారో నాకు తెలియదు కానీ స్కూల్స్ రూపురేఖలు మార్చాలి అని అనుకున్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరవాత మొట్టమొదటిసారిగా ఇంత భారీగా నిధులు కేటాయించి అమ్మఒడి కార్యక్రమం కావచ్చు, నాడు-నేడు కార్యక్రమం కావచ్చు అద్భుతమైన కార్యక్రమాలు చేస్తున్నారు. ఇక్కడ మన పాఠశాల కమీషనర్ వాడరేవు చినవీరభద్రుడుగారు ఉన్నారు. గొప్ప రచయిత. చాలా పుస్తకాలు చదివారు. ఈ సమాజాన్ని కాచి, వడపోసి, ఔపోసన పట్టిన వ్యక్తి. కమీషనర్‌గారిలాంటి మంచి వ్యక్తులందరూ విద్యారంగంలో ఉన్నారు. ఇంగ్లీషు ల్యాబ్ అనే పదం చాలా కొత్తగా ఉంది. అంటే ఇంగ్లీషు భాషను ప్రోత్సహించడానికి ఇంగ్లీషు ల్యాబ్స్ ప్రవేశపెట్టాలనుకోవడం దానికి సమయం కేటాయించి ప్రతీ విద్యార్థి తప్పనిసరిగా ఇంగ్లీషు నేర్చుకోవాలి, ఇంగ్లీషు పరిజ్ఞానం పెంచుకోవాలి, ఇంగ్లీషు భాష మీద పట్టు పెంచుకోవాలనే ఆలోచనతో పరిశోధన చేస్తున్నారు. నేను 1988 నుంచి కూడా ఈ శాసనసభలో సభ్యుడిగా నాలుగోసారి నేను చూస్తున్నాను. మొట్టమొదటిసారిగా ఈ ఇంగ్లీషు భాషను తప్పనిసరి చేయడం చాలా సాహసోపేతమైన నిర్ణయం అని తెలియజేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం లేకపోవడం వలన శ్రీచైతన్య స్కూల్స్‌కు, నారాయణ స్కూల్స్‌కు వెళుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ఉంటే ఎందుకు కాన్వెంట్లకు, శ్రీచైతన్య, నారాయణ స్కూల్స్‌కు, కళాశాలలకు వెళ్లి ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటారు?

(గౌరవసభాపతి అధ్యక్షస్థానం వహించారు)

ముఖ్యంగా నారాచంద్రబాబునాయుడు గారు నాకు 40 సంవత్సరాల ఇండస్ట్రీ, నేను చాలా గొప్ప వ్యక్తిని అని పదేపదే ఆత్మస్తుతి పరనింద అంటే ఆయనని ఆయన పొగుడుకోవడం, పరులను నిందించడం,. ఇన్ని సంవత్సరాలు అనుభవం ఉన్న వ్యక్తి, ముఖ్యమంత్రిగా పనిచేశాను అన్న వ్యక్తి ఎందుకు ఇన్ని

సంవత్సరాలు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టలేదని ఈరోజు నేను ఈ సభ ద్వారా తెలుగుదేశంపార్టీ వారిని అడుగుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో కాన్వెంట్లకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అప్పు చేసి పంపిస్తున్నారు. టై కొనుక్కోవాలంటే, బూట్లు కొనుక్కోవాలంటే, పుస్తకాల కొనుక్కోవాలంటే, ఫీజు కట్టాలంటే, స్కూల్ బ్యాగ్ కావాలంటే డబ్బు కావాలి. ఇటువంటి పరిస్థితుల్లో అమ్మఒడి కార్యక్రమం ప్రారంభం చేసిన రోజు మేం కూడా ఉన్నాం. అమ్మఒడి కార్యక్రమం ద్వారా మెసేజ్‌లు వస్తుంటే వాళ్ల తల్లుల ముఖంలో ఆనందం వెల్లి విరుస్తోంది. ఈరోజు మగవాళ్లు అయినా వాళ్ల ఒపీనియన్ చెప్పరేమో కానీ, ఆడవాళ్లు మాత్రం సంపూర్ణంగా జగన్మోహన్‌రెడ్డిగారు పదికాలాల పాటు చల్లగా ఉండాలి, మా దీవెనలు వారికి ఉండాలి, ఈ ముఖ్యమంత్రి పదికాలలపాటు పరిపాలించాలని ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతీ తల్లి కోరుకుంటున్నారు. అమ్మఒడి కార్యక్రమం కావచ్చు, నాడు-నేడు కావచ్చు, ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం కావచ్చు, ఈ విద్యారంగంలో సమూలమైన మార్పులు, సంస్కరణలు తేవడం కావచ్చు ఇవన్నీ కూడా కలికితురాయిగా చరిత్రపుటల్లో శాశ్వతంగా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు నిలిచిపోతారు అని చెప్పి తెలియజేసుకుంటూ ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం ద్వారా శాసనసభలో ఏకగ్రీవంగా మేమందరం కూడా పరిపూర్ణంగా, సంపూర్ణంగా సంఘీభావం ప్రకటిస్తూ, మద్దతు ప్రకటిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కిలారి వెంకట రోశయ్య (SRI KILARI VENKATA ROSAIAH)(పొన్నూరు): ధన్యవాదాలు అధ్యక్షా, ఉన్నత కుటుంబాలే ఇంగ్లీషు మీడియంలో చదువుకుని వాళ్లు దేశ, విదేశాలలో కూడా ఉద్యోగాలు సంపాదించుకునే నేపథ్యం మనం చూశాం. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు సమాజంలో అసమానతలు తొలగించాలి, కిందిస్థాయిలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, గ్రామీణ స్థాయిలో ఉన్న కుటుంబాలలోని పిల్లలందరూ కూడా ఇంగ్లీషు మీడియంలో చదువుకుని పట్టణాలు, నగరాలలోని ఉన్నత కుటుంబాలలోని పిల్లలతో సమానంగా ఇంగ్లీషు నేర్చుకుని వాళ్లు కూడా ప్రపంచస్థాయికి వెళ్లాలన్న ఉద్దేశంతో ఉన్నారు. ఇంగ్లీషు మీడియం అభివృద్ధికి పట్టణాలు కూడా కారణం అయి ఉండవచ్చు. పిల్లల్ని చదివించుకోవడానికి చాలామంది పట్టణాలకు వెళ్లి అక్కడ ఇంగ్లీషు స్కూల్స్‌లో చేర్చుకోవడం మనం చూశాం. ఈరోజు ఇవన్నీ కూడా తొలగించడానికి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు కింద స్థాయిలోని వారిని పైకి తీసుకువెళ్లడానికి క్షేత్రస్థాయిలో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం చాలా హర్షణీయం. ఈరోజు అంత దూరదృష్టితో ఈ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి కూడా తీసుకురాలేదు. గ్రామీణ ప్రాంతాలలో కింది స్థాయిలో లక్షలాది యువతీయువకులు నిరుద్యోగులుగా ఉండడం మనందరం చూశాం.

మ.3.40

జగన్మోహన్‌రెడ్డిగారి ప్రజాసంకల్ప యాత్రలో చాలా మంది యువకులు కలిసి మాకు ఉద్యోగాలు లేవని చెప్పినపుడు వారి గురించి ఆలోచించి అధికారంలోకి రాగానే వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారు.

గ్రామాలలో, సెమీ అర్బన్ ప్రాంతాలలో వాలంటీర్లుగా నియమితులైనవారు అందరూ తెలుగు మీడియంలోనే చదువుకున్నారు. వారు ఆంగ్ల మాధ్యమంలో చదవకపోవడంవలనే వారు ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఉపాధికోసం వెళ్లలేకపోతున్నారు. వారికోసం వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి వారికి కూడా ఉపాధి కల్పించారు. ప్రాథమిక పాఠశాలల స్థాయినుంచి ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం చాలా ముఖ్యమైనది. విద్యకు పేదరికం అడ్డు కాకూడదనే ఉద్దేశంతో అమ్మ ఒడి కార్యక్రమం పెట్టి పిల్లలను పాఠశాలలకు పంపించిన తల్లులకు ప్రోత్సాహకంగా అందించడంతోబాటు వారు ఆంగ్ల మాధ్యమంలో చదువుకుంటే డిగ్రీ పూర్తయిన తరవాత వారు నగరాలకు, ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వెళ్లి స్థిరపడానికి వీలు కలుగుతుంది. గ్రామాలలో కేవలం 29శాతం విద్యార్థులు మాత్రమే ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్నారు. అంటే 71శాతం విద్యార్థులు తెలుగు మాధ్యమంలో చదువుకుంటున్నారు. మున్సిపల్ హైస్కూళ్లలో 35శాతం మంది ఆంగ్ల మాధ్యమంలో చదువుతుంటే 65శాతం తెలుగు మాధ్యమంలో చదువుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ఉండడం వలన ఎక్కువ మంది వాటిలో చేరుతున్నారు. 95 నుంచి 98శాతం ప్రైవేట్ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్నారు. ఈ అసమానతలు తొలగించాలని, విద్యకు పేదరికం అడ్డుకాకూడదని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం చాలా గొప్ప విషయం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారిలో ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతోబాటు అగ్రవర్ణాలలోని పేదల పిల్లలు మాత్రమే చదువుకుంటున్నందున వారు ఆర్థికంగా కూడా బాగా వెనుకబడిపోతున్నారు. వారి పిల్లలు కూడా ఆంగ్ల మాధ్యమంలో చదువుకుంటే వారు డిగ్రీ పాసైన తరవాత ఆ కుటుంబాలు కూడా బాగుపడతాయి. తెలుగుదేశం పార్టీ హయాంలో ఇటువంటి బిల్లు తీసుకరాకపోగా ప్రస్తుతం ఈ సభలో ఈ బిల్లుపై చర్చ జరుగుతుంటే పాల్గొనకపోవడం చాలా దురదృష్టకరం. గత మూడు నెలల నుంచి చర్చ జరుగుతుంటే ఈ సభలో ఇపుడు చర్చ జరుగుతున్నా కూడా వారు చర్చలో పాలుపంచుకోలేదు. ఆర్థికంగా దిగువననున్న వారికి పైకి తీసుకురావాలని, సమాజం రూపురేఖలు మార్చాలని వారికి ఏరోజూ ఆలోచన రాలేదు. అమరావతిలో పెట్టుబడి పెట్టినవారికే వారు వెన్నుదన్నుగా ఉన్నారు తప్ప సమాజంలో బాగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకోసం వారు ఏరోజూ ఆలోచించలేదు. నిన్న మొన్న కూడా మేం చూశాం. ఎస్సీ కమీషన్ బిల్లు మీద, ఆంగ్ల మాధ్యమం బిల్లుపై చర్చలో వారు పాల్గొనలేదంటే వారి నైజం అర్థమవుతున్నది. ఆంగ్ల మాధ్యమంకోసం తెచ్చిన ఈ బిల్లుకు మా మద్దతును తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: The House is adjourned for tea break for half an hour.

(The House then adjourned at 3.43pm)

సా.5.50

(విరామానంతరం సభ తిరిగి సా.5.56 గం.లకు ప్రారంభమైనది
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): డా.శ్రీదేవి గారూ, మాట్లాడండి.

డా.ఉండవల్లి శ్రీదేవి (DR. UNDAVALLI SRIDEVI) (తాడికొండ): ధన్యవాదాలు అధ్యక్షా, అందరూ చదవాలి, అందరూ ఎదగాలి. ఇండిపెండెన్స్ వచ్చిన తరువాత మొట్టమొదటిగా విద్యా వ్యవస్థపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. చారిత్రాత్మక నిర్ణయాలతో, ప్రాథమిక విద్య నుంచే గట్టి పునాదులు వేయాలని తపించిపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కల్పించడమే ధ్యేయమని భావిస్తున్నారు. పేదింటి పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి విద్య మాత్రమే. ఎందుకంటే మన దగ్గర డబ్బులుంటే దొంగలు దోచుకుంటారు. కానీ విద్యను ఎవరూ దోచుకోలేరు. అందుకే డా.బి.ఆర్. అంబేడ్కర్ గారు Education is a weapon which can transform the world అని అన్నారు. ఎ.పి.జె.అబ్దుల్ కలామ్ గారు you dream big before the dreams can come true అంటారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు అంటారు. మొక్కై వంగనిది మానై వంగునా అంటారు. అంటే చిన్నప్పుడు ఇంగ్లీషు మీడియం చదవకపోతే పెద్ద అయిన తరవాత వాళ్లు చదవలేరు. కనుక ఇంగ్లీషు మాధ్యమం చాలా అవసరమని, కమ్యూనికేషన్ స్కిల్స్ ఇంగ్లీషుతోనే సాధ్యమని చెప్పడం జరుగుతుంది. దేశంలో ఇంత వరకూ ఎవరూ తీసుకోలేని నిర్ణయాన్ని సి.ఎమ్. జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్నారు. దీనివలన పిల్లల భవిష్యత్తు మారుతుంది. అంతేకాకుండా ఇంగ్లీషు చదవడం పెద్ద కష్టమేమీ కాదు. ఎందుకంటే 6 సంవత్సరాల కంటే చిన్న వయస్సులో వాళ్ల ఐ.క్యూ లెవల్స్ ఎక్కువగా ఉంటాయి. They can even learn multi languages.

అధ్యక్షా, సమస్య ఎక్కడ వస్తుందంటే చంద్రబాబు నాయుడు గారు ఇంగ్లీషు మీడియంను ఎప్పుడూ ప్రోత్సహించలేదు. ఆయన ఎప్పుడూ వెనక్కు వెళ్లేలాగా చేశారు. అందువలన ఈ బిల్లు కూడా మరలా వాపసు రావడం జరిగింది. అయితే ఇంగ్లీషు మీడియం పెడితే మొట్టమొదటిగా మూతపడే స్కూల్స్ శ్రీచైతన్య, నారాయణ స్కూల్స్. అందువలన ఇంగ్లీషు మీడియాన్ని కార్పోరేట్ శక్తులు వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటి వరకూ ఏ పేదవాడైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లో ఎవరైనా ఇంగ్లీషు మీడియంను వ్యతిరేకిస్తున్నారా అనేది ప్రశ్న. ఆంగ్ల మాధ్యమం వద్దని మాట్లాడుతున్న పెద్ద పెద్ద నాయకులందరూ కూడా ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారి కుమారుడు ఎక్కడ చదివారు? వాళ్ల మనవడు ఎక్కడ చదువుతున్నాడు? వాళ్లంతా ఇంటర్నేషనల్ స్టాండర్డ్ స్కూలులో ఇంగ్లీషు మీడియంలో చదువుతున్నారు. పేద పిల్లలు మాత్రమే తెలుగు మీడియంలో చదవాలా? అంతేకాకుండా ఇంగ్లీషులో

చదవడం వలన తెలుగుకు ఏమి ముప్పు వచ్చిందని నేను అడుగుతున్నాను. ఎందుకంటే ఇప్పుడు పేదపిల్లలు తెలుగు మీడియం నుంచి ఇంగ్లీషు మీడియంకు మారితే వాళ్లకు సమానత్వం వస్తుందని వాళ్లు భయపడుతున్నారు. ఎందుకంటే మనకు నాలుగు రకాల వ్యవస్థలున్నాయని నేను మొన్న కూడా చెప్పాను. మొట్టమొదటి వ్యవస్థ ఏదంటే గొప్ప పిల్లలు వాళ్లు ఎప్పుడూ కూడా కార్పోరేట్ స్కూళ్లలోనే చదువుతారు. ఉదాహరణకు మా నియోజకవర్గంలో తాడికొండ నుంచి గుంటూరు వెళ్లి స్కూల్స్‌లో చదువుతున్నారు. మల్టీ ల్యాంగ్వేజెస్ చదువుతున్నారు. 2020లో ఒక పిల్లవాడు ఇంగ్లీషు మీడియంలో మొదటి తరగతి చదివితే 2043 కల్లా వాళ్లకు కమ్యూనికేషన్ స్కిల్స్ వస్తాయి. సివిల్స్ చేయాలన్నా, బి.టెక్, ఎంబీబిఎస్ కోర్సులు అవన్నీ కూడా ఇంగ్లీషు మీడియంలోనే ఉంటాయి.

సా.6.00

ఎందుకంటే మేమందరం చాలావరకు తెలుగు మీడియంలోనే చదివాము. ఒక్కసారి ప్రొఫెషనల్ స్టడీస్‌కి వెళ్లగానే It will be very difficult for us to cope up with the English language. ఇంగ్లీష్ ల్యాంగ్వేజ్ అనేది ఫస్ట్ నుంచి నేర్పిస్తే ఇంగ్లీష్ భాషను మాట్లాడటం స్టార్ట్ చేస్తే తెలుగు భాషను మాట్లాడకూడదని కాదు. అంతేకాకుండా ఇంగ్లీష్ మీడియంలో చదివినంత మాత్రాన తెలుగు మర్చిపోతారని కాదు. ఇప్పుడు చాలా మందిని నేను ఒకటే ప్రశ్న అడుగుతున్నాను. తెలుగు జాతి, తెలుగు సంఘాలు అని చెబుతున్నారు. వాళ్లు ఇంగ్లీష్ మీడియాన్ని ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? వాళ్లు తెలుగు పండిట్స్ ఏమైనా అయ్యారా? ఏమి కాలేదు. కానీ ఇంగ్లీష్ మీడియంలో చదివిన వాళ్లు తెలుగు పండిట్స్ బీఏ లిటరేచర్ చదవొచ్చు. ఎంఏ లిటరేచర్ కూడా చదవొచ్చు. Then they can become Telugu Pandits. ఎందుకంటే తెలుగు సబ్జెక్ట్ అనేది కామన్‌గా ఉంటుంది. కనుక ఇంగ్లీష్ మాధ్యమంలో చదివినంత మాత్రాన తెలుగుకుగానీ ఉర్దుకుగానీ వచ్చిన నష్టం ఏమి లేదు. And it will be compulsory in the Schools. అంతేకాకుండా 90 శాతం బడుగు బలహీన వర్గాల వారు చదువులు మానేస్తున్నారు. ఎందుకంటే they are not able to pay the fees. మరీ ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల వారి పిల్లలు ఇంజనీర్లు, డాక్టర్లు, లాయర్లు కాకూడదా అధ్యక్షా? వాళ్లు ఏమి పాపం చేశారు? కేవలం సంపన్నుల పిల్లలు మాత్రమే ప్రొఫెషనల్ స్టడీస్ చదవాలా? ఇక వీళ్లందరు కూలీలుగా, ఆటోడ్రైవర్లుగా లేకపోతే గుమస్తాలుగా మిగిలిపోవాలా? ఇంకా మార్పు ఎప్పుడు వస్తుంది? నేను ఎందుకు ఈ మార్పును కోరుతున్నానంటే, మన దగ్గర కొంత మంది సంఘ సంస్కర్తలున్నారు. ఆ సంఘ సంస్కర్తల్లో మనం ప్రధానంగా చెప్పుకునేవారు రాజారామ్ మోహన్‌రాయ్ గారు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌గారు, బాబూ జగ్జీవన్‌రామ్‌గారు, జ్యోతిబా పూలే గారు, అలాగే పూలేగారి భార్య సావిత్రీబాయ్ పూల్ గారు. వారికి ఈ మధ్యనే జనవరి 3వ తేదీన మనం 189 జయంతిని చేశాము. She is the first woman teacher. ఆమెకు ఎనిమిది సంవత్సరాల వయసులో వివాహం జరిగింది. పూలేగారికి అప్పుడు 12 సంవత్సరాల వయస్సు. ఆమె మ్యారేజ్ చేసుకుని he was the first teacher for her. తను చదువుకుని 18 ఇయిర్స్ అప్పుడు పూణేలో 1848లో ఒక స్కూల్‌ని స్థాపించింది. తను

స్కూల్‌కి వెళుతున్నప్పుడు మహిళలను మరీ ముఖ్యంగా వాళ్లకు స్త్రీ సాధికారత పెరగాలని స్కూల్‌కు రమ్మని చెబితే ఆమె వెళుతున్న దారిలో రాళ్లేసేవాళ్లంట, బురద చల్లేవాళ్లంట. తను స్కూల్‌కి వెళ్లిన తర్వాత చీర మార్చుకుని, వచ్చేటప్పుడు మళ్లా అదే చీరను కట్టుకుని వచ్చేదంట. అంటే ఆ టైమ్‌లో 1848లోనే అంత సంస్కర్తలు ఉన్నారు. ఒక వ్యవస్థను మార్చడమంటే Jaganmohan Reddy garu is a supreme సంస్కరణకర్తల్లో ఒకరిగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే వ్యవస్థలోనే మార్పు తీసుకురావడమన్నది It will be very difficult. అయితే జగన్‌మోహన్‌రెడ్డి గారు అంటున్నారు Right to learn English. This is our concept of YSRCP Government. అంతేకాకుండా ఇప్పుడు పవన్ కళ్యాణ్ గారు, చంద్రబాబు నాయుడు గారు మేధావులందరికి నేను ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. వారి పిల్లల్ని ఇంగ్లీష్ మీడియంలో చదివించడం మాన్పించి తెలుగు మీడియంలో జాయిన్ చేస్తే తెలుస్తుంది. వారి పిల్లలందరూ ఇప్పుడు ఇంగ్లీష్ మీడియంలో విదేశాల్లో చదవాలి. ఇక్కడ ఎస్సీ ఎస్టీ బీసీల పిల్లలు మాత్రం తెలుగు మీడియంలో చదవాలా? వారందరు తెలుగు మీడియంలో వారి పిల్లల్ని చదివించి అప్పుడు నీతులు చెప్పాలి. ఒక కొటేషన్ కూడా ఉంటుంది చెప్పేవాళ్లకే నీతులు ఉంటాయని. ఎవరైనా ఎదుటి వాళ్లకు చెప్పడం చాలా ఈజీ. కానీ మనవేమి చేయకుండా, మనం పాటించకుండా ఎదుటి వాళ్లను పాటించమని చెప్పడం it is very ridiculous. ముందు వాళ్లు పాటించి, వారి పిల్లల్ని తెలుగు మీడియంలో చదివించిన తర్వాత మనకు చెబితే then we all will accepte and we all will vote for them. But they won't do that and these people, their children and their grandchildren want to study in corporate schools and they are insisting SC, ST, BC and Minorities to study in Telugu language and we can't even accept that.

మరొకటి ఏమంటే మనకు సామాజికంగా అన్‌టచ్‌బిలిటీ ఉంది. కానీ ఈ సమాజంలో ప్రస్తుతం ఎడ్యుకేషనల్ అన్‌టచ్‌బిలిటీ కూడా ఉందని మనం గుర్తు చేసుకోవాలి. ఎడ్యుకేషనే కాదు భాష కూడా It is now becoming a language untouchability and it is also a crime. మాకు కార్పొరేట్ స్కూల్స్‌లో తెలుగు వద్దని చెబుతున్నారు కదా మే, జూన్ రాగానే వెంటనే శ్రీచైతన్య, నారాయణ స్కూల్స్ చాలా యాడ్స్‌ని మనం చూస్తాం. ఒకటి-ఒకటి-ఒకటి, రెండు- రెండు -రెండు, మూడు- మూడు- మూడు అన్నీ ర్యాంక్స్ మావే- మావే- మావే అని చూపిస్తుంటారు. ఆల్‌టైమ్ రికార్డ్స్ జిపిఏలో 10/10 మావే, సైన్స్‌లో మావే, మ్యాథ్స్‌లో మావే. ఇలా రకరకాలుగా చెబుతుంటారు. వాళ్లు చెప్పేదేమంటే ఇక మీరు కళ్లుమూస్తే మేమే కళ్లు తెరిచినా మేమే, ఎక్కడ చూసినా మేమే అంటూ యాడ్స్‌ని చూపిస్తారు. ఇక ఇంటర్మీడియట్‌లో అన్ని ర్యాంకులు మావే- మావే- మావే అంటారు. అంటే ఇక తెలుగు మీడియంలో ఎవరు చదువుతారు? అందరూ ఆ స్కూల్స్‌లోనే చదువుతారు. కనుక ఆ స్కూల్స్ ఎక్కడ మూతపడతాయోనని తెలుగుని వాళ్లు suppress చేస్తున్నారు. కనుక and I request you all to support this. వైసీపీ ప్రభుత్వం అందరు కూడా మనసా వాచా కర్మణా ఈ ఇంగ్లీష్ మీడియానికి సపోర్టు చేయాల్సిందిగా నేను కోరుతున్నాను.

బడుగుబలహీన వర్గాల వారు అంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను మాత్రమే తెలుగు మీడియంలో చదవమంటున్నారు. కానీ ఇతర సామాజికవర్గాల వారు కూడా, మనం ప్రస్తుతం ప్రవేశపెడుతున్న ఈ ఇంగ్లీష్ మీడియాన్ని ఖచ్చితంగా సమర్థించాలి. ఎందుకంటే తెలుగు భాషాభిమానులు, తెలుగు జాతి గొప్పగా ఎదగాలని కోరుకునే వారు కూడా ఈ నిర్ణయాన్ని సమర్థించాలి. తెలుగుకు ఇంగ్లీష్‌కు ఎక్కడా గొడవ లేదు. కానీ తెలుగును ఒకటి నుంచి ఆరు వరకు కంపల్సరీ చేస్తూ 2020 నుంచి 2021 మధ్యలో మనం ప్రవేశపెడుతున్నాం. అయితే there are bridge courses for this అంటే కరికులం కూడా మారుతుంది. అంతేకాకుండా శ్రీ చైతన్యా, నారాయణ ప్రైవేటు స్కూల్స్‌లో వాళ్ల దగ్గర ఇంటర్మీడియట్ గానీ, బిఏ గాని చదివిన టీచర్లు ఉంటారు. కానీ ఇక్కడ సెలెక్ట్ అయిన వారు ఆల్‌రెడీ కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌ని రాసి వచ్చిన వాళ్లు. కనుక వాళ్లకు బ్రిడ్జ్ కోర్సులను లేదా క్రాష్ కోర్సులను ఇస్తే they can cope up with the language because they are all qualified people కనుక తెలుగు అభివృద్ధికి ఎటువంటి ఇబ్బంది రాదు. దానిని చూసుకునేందుకు చాలా ఎకాడమీలు ఉన్నాయి. కనుక తెలుగు మీడియంలో చదివిన పిల్లలంతా తెలుగు భాషా పండితులు కారు. కనుక వారి చదువుల విషయంలో ఇంగ్లీష్ మీడియం అవసరమా తెలుగు మీడియం అవసరమా అనేది మీరు డిసైడ్ చేసుకోవాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పిల్లలందరు ఇక ముందుకెళ్లాలా లేక ఇట్లాగే వాళ్లను సప్రెస్ చేసి and even we are talking about this deployment of children also. downtrodden పిల్లల్ని పైకి లేపి ముందుకు మనం పంపించాలా లేక ఇలాగే మీరు చదువుకోండి, ఇలాగే మీరు కూలీలుగా మారమని చెబుదామా? ఈ విషయంలో మన మనస్సాక్షిని మనం ప్రశ్నించుకోవాలి. అంతేకాకుండా I mainly focussed on yellow media. పత్రికలు మరి ముఖ్యంగా ప్రొగ్రెసివ్‌గా ఉండాలా లేక రిగ్రెసివ్‌గా ఉండాలా? And these leaders also think of themselves whether to be progressive or regressive. కనుక ఇలాంటి చాలా థింగ్స్‌ని మనం గతంలో కూడా చూశాము.

రాజులు, రాజ్యాలు ఉన్నప్పుడు పాలకులు, సేవకులు ఉన్నప్పుడు అధికారాలు ఉన్న వర్గాలున్నాయి, అధికారాలు లేని వర్గాలు కూడా ఉన్నాయి. చదువుకోవడానికి అర్హతలున్న వర్గాలు ఉన్నాయి, చదువుకునేందుకు అర్హతలేని వర్గాలున్నాయి. ఇంటి లోపలికి వచ్చే వర్గం ఉంది, రాని వర్గం కూడా ఉంది. పాత కాలంలో ఒక మనిషిని ఇంకొక మనిషి తాకకూడదనే ఈ అన్‌టచ్‌బిలిటీని కంపల్సరీగా తీసేయాలి. How can we overcome these? We can overcome through education. ఇంగ్లీష్ మాధ్యమం కంపల్సరీగా ప్రవేశపెట్టాలి. అంతేకాకుండా మనం గనుక దక్షిణాఫ్రికా, జింబాబ్వే చూస్తే మూడు శతాబ్దాల క్రితం తెల్లవారు నల్లవారు ఉండేవాళ్లు. అయితే వాళ్లని ఫస్ట్ పౌరులని, తర్వాత ద్వితీయ పౌరులని డిస్క్రిమినేట్ చేసేవాళ్లు. అయితే వీటన్నింటికీ మనం చరమ గీతం పాడి we all should be one. ఎందుకంటే మన వైఎస్ రాజశేఖరరెడ్డి గారు 2004 నుంచి 2009 మధ్య ఫీజ్ రియింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారు. చాలా మంది బీటెక్ చదివారు, ఎంబీబీఎస్ చదివారు. కానీ If they want to go abroad, they cannot communicate.

సమైక్యాంధ్రలో నేను హైదరాబాద్‌లో ఉన్నప్పుడు చాలా మంది అమీర్‌పేట వస్తే మొత్తం స్పోకెన్ ఇంగ్లీష్ మరియు ఇంటర్‌నెట్‌లో కోర్సులను నేర్చుకునేవాళ్లు. సి అని జావా అని అందరూ అక్కడికే వచ్చి నేర్చుకునేవారు. అవన్నీ ఎందుకు రావాల్సి వచ్చింది? **Because nowadays it is a scientific, technological and robotic era.** ఆ ల్యాంగ్వేజీని నేర్చుకోవాలంటే కంపల్సరీగా ఇంగ్లీష్ వచ్చి ఉండాలి. మనం తెలుగును ఇంట్లో మాట్లాడుకుంటాం కానీ ఇంగ్లీష్‌లో మాట్లాడుకోలేము. ఈవెన్ నేను బెంగళూరుకు వెళ్లినప్పుడు ఒక్కసారిగా పెద్దపెద్ద బుక్స్ చూసినప్పుడు, మనం తెలుగు ఎలా మాట్లాడతామో అలాగే కంటిన్యువస్‌గా ఇంగ్లీష్‌లో మాట్లాడాలంటే చాలా కష్టమయ్యేది. ఏదో నేను ఓవర్‌కం చేసుకుని **I have done my P.G. and everything.** కానీ అలా అందరూ చేయాలంటే **It will be very difficult. So,** కంపల్సరీగా ఇంగ్లీష్ మాధ్యమాన్ని ప్రవేశపెడితే, చిన్నప్పటి నుంచి గనుక తెలుగులో మాట్లాడొచ్చు కానీ ఇంగ్లీష్ మీడియం అనేది ప్రవేశపెడితే **definitely they will be No.1 in the world in these competitive exams.**

సా.6.10

అంతేకాకుండా ఈ సమాజంలో కుళ్లిన మనస్తత్వం కల్గిన వారిలో ఈ సమాజంలో మొట్ట మొదట స్థానంలో తెలుగుదేశం పార్టీ ఉంది. ముఖ్యంగా ఎల్లో మీడియా అయితే అందులో నిండా మునిగిపోయింది. ఏ రాజకీయ పార్టీలో ఉన్నా నేను మాత్రం ఉపేక్షించబోనని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చెప్పడం జరిగింది. నాడు నేడు, ఇంగ్లీషు మీడియం, అమ్మఒడి వంటి కార్యక్రమాలతో విద్యారంగంలో పెను మార్పులకు శ్రీకారం చుడుతున్నారు జగన్మోహన్ రెడ్డి గారు. **It is our right to study in English Medium** అని మన ప్రభుత్వం చెబుతోంది. పేదల జీవితాల్లో మార్పులు రావాలంటే తప్పనిసరిగా అందరూ ఇంగ్లీషు మాధ్యమంలోనే విద్యను అభ్యసించాలనేదే జగన్మోహన్ రెడ్డి గారి ధ్యేయం. కనుక మనమందరం కూడా ఏకం కావాలి. **We all should be one and we should support this Bill.** మనం గత చరిత్ర ఒకసారి చూసుకోవాలి. ఐదేళ్ల క్రితం నుంచి సాగిన చంద్రబాబు నాయుడు గారి పాలన గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు నాయుడు గారికి ఎప్పుడూ యూ టర్న్ తీసుకోవడం అలవాటు. ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ అనే విధంగా **different, different packages** ఆయన దగ్గర ఉన్నాయి. అదే విధంగా ఇప్పుడు ప్రతిపక్షంలో ఉంటూ కూడా మరొకసారి యూ టర్న్ తిరిగి అసలు ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెట్టమని నేనే చెప్పాను అని అంటారు. ప్రతిది నేనే చేశాను అని చెప్పడం ఆయనకు అలవాటు. హైదరాబాద్ నేనే కట్టానని అంటాడు, పోలవరం ప్రాజెక్టు నేనే నిర్మించాను, హైటెక్ సిటీ నేనే కట్టాను, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం నేనే చేశాను, పి.వి.సింధు గారికి నేనే టెన్నిస్ నేర్పాను అని చెబుతుంటారు, అదే విధంగా ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం పెట్టమని నేనే చెప్పాను అని చెప్పుకుంటూ యూటర్న్ తీసుకునే అలవాటు తప్ప ఆయన ఎప్పుడు కూడా బిల్లును పాస్ అయ్యేందుకు దోహద పడలేదు. కనుక **This is our turn to pass this Bill.** ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు గారు యూ టర్న్స్ తీసుకోవడం మానుకోవాలి. ఆయన గత ఐదు సంవత్సరాల్లో ఏ మేరకు ఎస్సీ, ఎస్టీ,

బీసీ, మైనారిటీలకు సేవ చేశారనే విషయం అందరికీ తెలిసిందే. ఆయన హయాంలో బడ్జెట్‌లో రూ.50కోట్ల నిధులు కూడా ఐదు సంవత్సరాల్లో మంజూరు చేయలేదు కానీ జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా అమ్మఒడి పథకానికి రూ.6,450కోట్ల నిధులు విడుదల చేయడం, చదువుకుంటున్న విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలకు రూ.15వేల చొప్పున జనవరి 9వ తేదీన జమ కావడం కూడా జరిగింది. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 43 లక్షల మంది తల్లులు లబ్ధిపొందారు. అదే విధంగా నాడు-నేడు అనే కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ మహర్దశ పట్టింది. నేను తాడికొండ నియోజకవర్గ పరిధిలోని చాలా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లాను. చాలా పాఠశాలల్లో కాంపౌండ్ వాల్స్ ఉండని కారణాన రాత్రిపూట దొంగలు పడటం, దొరికిన వాళ్లను కొట్టడమనేది జరుగుతోందని ప్రజానీకం చెప్పారు. మరి కొన్ని పాఠశాలల్లోనైతే ఒకే గదిలోనే రెండు, మూడు తరగతులు నిర్వహించడం జరుగుతోందని, పాఠశాల పనివేళల్లోనే వరండాలో టీకాలు వేసే వాళ్లు వస్తారని, అంగన్‌వాడీ వర్కర్స్ రావడం జరుగుతోందని నేను వెళ్లినప్పుడు ప్రజలు వాపోయారు. జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిననాటి నుంచి ప్రభుత్వ పాఠశాలల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఇక నుంచి ఒక్కొక్క గదిలో ఒకే తరగతి నిర్వహించే విధంగా, తరగతి గదికి అవసరమైతే మరమ్మత్తులు చేసి, రంగులు వేయాలని, విద్యార్థులకు అవసరమైన ఫర్నీచర్ ఉండాలని, గ్రీన్ చాక్‌బోర్డ్ ఉండాలని, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన రుచికరమైన పదార్థాలు ఉండేట్టుగా సోమవారం నుంచి శనివారం వరకు రోజువారీ మెనూ ఉండేట్టుగా చూడటం జరుగుతోంది. అవన్నీ చూస్తుంటే నాడు నేడు, అమ్మఒడి తదితర పథకాలన్నీ కూడా it will be super hit అని చెప్పుకోవచ్చు. కనుక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల enrolment పెరిగి, dropouts rate తగ్గాలని మనం ఆశిద్దాం. ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు రావాలంటే అదొక చర్చి, అదొక మసీదు, అదొక దేవాలయం అని ప్రోత్సహించేందుకు మనమంతా ప్రజానీకంతో మమేకం కావాలి. ప్రభుత్వ పాఠశాలకు చదువు నిమిత్తం వెళ్లే విద్యార్థులు చదువు పూర్తి అయిన తరవాత communication skills పెంచుకుని డాక్టర్లు, ఇంజనీర్లు కావాలని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు భావిస్తోన్న విధంగా మనమందరం కూడా We all should encourage that and I always feel very happy that I am the part of this YSRCP and once again I thank C.M. Sir to have these kind of wonderful Bills.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టి అమలుచేస్తోన్న ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు 119 పథకాలు ఉన్నాయి. పూర్తిగా ఆయా పథకాల పేర్లు ఎవరూ చెప్పలేరు. ఎమ్మెల్యేలు ఎవరూ కూడా అన్ని పథకాల పేర్లు వ్రాయలేరని నేను అనుకుంటున్నాను. అంత కష్టంగా ఆయా పథకాలు ఉన్నాయి, అమలు అవుతున్నాయి. కేవలం ఒక డజన్ పథకాల పేర్లు మాత్రం మనం చెప్పగలమని నేను భావిస్తున్నాను. ఏది ఏమైనాగానీ ఇందాక జరిగిన రైతు భరోసా పథకం అమలు విషయంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన దానికంటే ఎక్కువగా ముందుగా చెప్పకుండానే రైతులకు హామీ ఇచ్చినట్టుగానే ఒక్కో రైతు కుటుంబానికి రూ.13,500/- ల చొప్పున ఐదు

సంవత్సరాల పాటు ఇవ్వడంతో ఆ మొత్తం రూ.67,500/- లు అందేట్టుగా చూడటం జరిగింది. అంటే చెప్పిన దాని కంటే రూ.17,500/- లు ఎక్కువగా అర్హులైన రైతులకు అందుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నింటిలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నారు. కనుక మన దేశంలో అక్షరాస్యత పెరగాలి, నిరక్షరాస్యత శాతం ఎంతైతే ఉందో ఉన్న 33 శాతం జీరో శాతానికి చేరి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంటే ఒక చదువుల బడిగా, అమ్మఒడి అంటే చదువుల బడిలాగా మనం భావిస్తూ ప్రతి తల్లికి ముఖ్యంగా దారిద్ర్యపు రేఖకు దిగువన ఉన్న పేదలందరికీ అడగకుండానే జగనన్న గారు రూ.15 వేల చొప్పున నేరుగా తన పిల్లలను బడికి పంపుతున్న తల్లి ఖాతాకు వేయడం జరుగుతోంది. తల్లి బ్యాంకు ఖాతాకు ఎందుకు అమ్మఒడి పథకం క్రింద రూ.15 వేల చొప్పున ప్రభుత్వం వేస్తుందంటే తండ్రి ఖాతాకు డబ్బు వేస్తే ఆ సొమ్ముతో తాగి తందనాలు ఆడతాడనే ఉద్దేశంతో అమ్మ ఖాతాకు సొమ్ము చేరితే పిల్లలకు అవసరమైన పుస్తకాల కొనుగోలుకు, మంచి తినుబండారాలు కొనేందుకు ఇతరత్రా విద్యార్థికి అవసరమయ్యే విధంగా ఆ సొమ్ము అవసర పడుతుందనే భావించి జగన్మోహన్ రెడ్డి గారు మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపించండి, నేను ఒక మేనమామ లాగా ఉండి చదివిస్తానని తల్లులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఇంత మంచి పథకాలు, కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్‌గా, చదువుల బడిలాగా ఉండాలని నేను మరొకసారి కోరుకుంటూ ఈ బిల్లును మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ అబ్దుల్ హఫీజ్ ఖాన్ (SRI ABDUL HAFEEZ KHAN) (కర్నూలు): ధన్యవాదాలు అధ్యక్షా. English is a global language. ఇంగ్లీషు మీడియం ప్రతి ఒక్కరికీ అవసరం. A language should not become a barrier for the opportunities that man can have to explore in the World. మనం చూస్తుంటాం. ఈరోజు స్పోర్ట్స్‌లో ముఖ్యంగా అథ్లెటిక్స్‌లో ఎక్కువగా రూరల్ ప్రాంతాల నుంచి వెళ్లే వాళ్లే ఎక్కువగా ఎంపిక అవుతుంటారు. వాళ్లే ఎక్కువగా పతకాలను మన దేశానికి తెస్తుంటారు. మనం చూసినట్లైతే రూరల్ ఎకానమీని strengthen చేయడానికి, రూరల్ ఇండియాలో ఉన్న స్టూడెంట్స్‌కు సమాన అవకాశాలివ్వాలంటే ఈ barrier differences పోవాలంటే ఇంగ్లీషు మీడియం చాలా అవసరం. మధ్య, పెద్ద తరగతికి చెందిన వారి పిల్లలు మాత్రమే ఇంగ్లీషు మీడియం నందు చదువుతారని, పేద వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బి.సీ. మైనార్టీ వర్గాలుకు చెందిన పిల్లలు మాత్రమే తెలుగు, ఉర్దూ మీడియం నందు చదువుతుంటారనే ధోరణి చిన్నప్పటి నుంచే వినిపిస్తోంది, అదే అపోహ ఉంది. ఆ విధంగా చిన్నప్పటి నుంచి ఉన్న మానసిక డిప్రెషన్ స్టేజ్ నుంచి బయటకు రావల్సిన అవసరం ఉందని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఎందుకంటే అది ఏదో ఒక రోజు అది పదవ తరగతి నందు కావచ్చు, ఇంటర్మీడియట్ విద్య నందు కావచ్చు the language of Sciences, the language of Technology is english. So we have to change and change is inevitable for them. అటువంటి పరిస్థితుల్లో ఉన్నత విద్యనభ్యసించే సమయంలో చాలా మంది బ్రహ్మాండమైన ఫలితాలతో చదివి వచ్చిన విద్యార్థులు కూడా మొదటి సంవత్సరం చదివే సమయంలో ఆ విధంగా

language difficulty వల్ల పరీక్షల్లో ఫెయిల్ అయ్యే పరిస్థితి కూడా మనం చాలా మందిలో చూశాం. చిన్నప్పటి నుంచే ఆ విధంగా language barrierను తీసివేసి సమానంగా ప్రతి ఒక్కరికీ ఇంగ్లీషు మీడియంలోనే చదువుకునే అవకాశం కల్పిస్తే ఎవరైతే భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న excellent students greater heights achieve చేయగల్గుతారని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించి అటువంటి వాళ్లకందరికీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఒక ప్లాట్‌ఫార్మ్ ఇవ్వడం జరిగింది. మనం నిత్యం చూస్తుంటాం. ఈరోజున ప్రభుత్వ పాఠశాలలకు కేరాఫ్ అడ్రస్ పేద పిల్లలు మాత్రమే. గ్రామాల్లో, పట్టణాల్లో ఎవరైనా పేదవాడు ఒక పిల్లవాడిని ప్రైవేట్ స్కూల్‌కు పంపిస్తే ఇంకో పిల్లవాడిని గవర్నమెంట్ స్కూల్‌కు పంపిస్తుంటారు. నేనే స్వయంగా చూశాను. ఎందుకు ఆ వ్యత్యాసం అని కూడా నేను కొంత మంది విద్యార్థుల తల్లిదండ్రులను అడిగాను. ఆ సందర్భంగా చెప్పినదేమిటంటే డబ్బులు లేని కారణంగా ప్రైవేటు పాఠశాలకు పంపలేకపోతున్నామని, గవర్నమెంట్ స్కూల్‌కు వెళ్లితే తెలుగుమీడియం చదువుతాడు, తెలుగుమీడియం నందు చదివితే అంతగా ఉద్యోగావకాశాలు రాకపోవచ్చు కాబట్టి కనీసం ఒక పిల్లవాడినైనా ఇంగ్లీషు మీడియంలో చదివిస్తే, చదువు పూర్తి చేశాక ఆ అబ్బాయి మా కుటుంబానికి ఒక ఆసరాగా మారుతాడని తల్లిదండ్రులు చెప్పడం జరిగింది. అయితే ఈరోజు చాలా మంది విద్యార్థులు కూడా ప్రైవేట్ స్కూల్స్ నుంచి they are willing to go back to the Government Schools with this English Medium as a medium of instruction అని నేను మీకు తెలియజేస్తున్నాను. ప్రత్యేకించి మా మైనారిటీ వర్గాల్లో సచార్ కమిటీ, రంగనాథ్ మిశ్రా కమీషన్ వంటి వాటిని గత ప్రభుత్వాలు ఏర్పాటుచేసి నివేదికలు తెప్పించుకున్నా కూడా ప్రయోజనం చేకూరలేదు. ఆయా నివేదికల్లో ముస్లిమ్స్ చాలా వెనుబడి ఉన్నారని, ముఖ్యంగా ఎస్సీ వర్గాల కంటే కూడా బాగా వెనుకబడి ఉన్నారనే విషయాన్ని గుర్తించడం జరిగింది. కానీ ఆ వర్గానికి చేయాల్సిన remedial measures మాత్రం ఇంతవరకు ఏ ప్రభుత్వం తీసుకోలేదు. ప్రత్యేకంగా విద్యాపరంగా చాలా వెనుకబడిన కుటుంబాలు మైనారిటీ వర్గాల్లోనే ఉన్నారు. అటువంటి వాళ్లందరికీ కూడా ఒక common platform to grow, to explore the World, to know the World and to do their best that is possible only because these English Medium Schools అని చాలా గర్వంగా నేను చెప్పదలచుకున్నాను. Everywhere in the World if you have that strength of language you can explore the World in a more proper way and you can communicate in a better way. భారతదేశం మొత్తానికి మన రాష్ట్రం మున్ముందు ఆదర్శంగా నిలువబోతోంది, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం చాలా మంచి నిర్ణయం.

సా.6.20

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా మంచి నిర్ణయం. పూర్వం మనం బ్రిటీష్ పరిపాలనలో ఉన్నప్పటి నుండి మనకు ఇంగ్లీషు పరిచయం ఉంది. కాబట్టి మనం తూర్పు మధ్య

దేశాలలో కానీ అమెరికాకు వెళ్లి ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం వచ్చింది. నేను అమెరికాలో చూశాను, ఇండియన్ ప్రోగ్రామర్స్ కంటే చైనీస్ ప్రోగ్రామర్స్ బెటర్‌గా ఉండే వారు. But due to the problem of medium of English language, Indian programmers can communicate in a better way with Americans. కాబట్టి వాళ్లకు ఎక్కువ అవకాశాలు వచ్చేవి. ఈ విషయాలన్నీ చంద్రబాబు నాయుడు గారికి తెలుసు. ఎందుకంటే వారు అమెరికా చాలా సార్లు వెళ్లి వస్తుంటారు. అక్కడ వారితో మీరంతా వచ్చారంటే నా వలనే వచ్చారు అని చెబుతుంటారు. హైటెక్ సిటీ నేను నిర్మించాను, కంప్యూటర్స్ నేను తీసుకువచ్చాను మీకు ఈ రోజు ఉద్యోగాలు నావలనే వచ్చాయని చెబుతుంటారు. కానీ ఏనాడు అయినా ఇంగ్లీషు మీడియం కావాలి, English medium is the language of the global world. This is the medium of instruction for any competitive examination for sciences, for technology. Yes, we should do it. A young Chief Minister of Andhra Pradesh is doing an excellent job. We should all support him అంటూ ఒక్క మంచి మాట వారి నోటి నుండి రాదు. ఏది మాట్లాడినా దానికి అర్థం ఉండదు. అధ్యక్షా, మీరు మొన్న సభలో గంట సేపు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు రాజధాని గురించి ఏమన్నా చెబుతారు అనుకున్నాను కానీ ఏమీ చెప్పలేదు. అమరావతిని చెప్పరూ, కర్నూలుకు ఇవ్వద్దు అంటారు విశాఖపట్నంకు వద్దని చెప్పరు. అలాగే ఇంగ్లీషు మీడియం కావాలా, వద్దు అని చెప్పరు. ఏది స్పష్టత ఉండదు. మేము ఏమన్నా నేర్చుకుందాము అని సభకు వస్తే ఏదీ చెప్పరు. black and white లో మాట్లాడరు, అంతా Grey నే ఉంటది. ఎట్లా అర్థం చేసుకోవాలి అధ్యక్షా? ఆయన స్టాండ్ అసెంబ్లీలో ఒక మాట బయట ఒక మాట. జిల్లాలో ఒక మాట, గ్రామాల్లో ఒక మాట. వారికి పూటకు ఒక మాట మాట్లాడే అలవాటు. గౌరవ ముఖ్యమంత్రి గారు పాదయాత్రలో పేదల కష్టాలు చూసి ఆ కష్టాలు తీర్చేందుకే ఆరోగ్యశ్రీ పథకం తీసుకువచ్చారు. జబ్బుచేస్తే డబ్బు ఉన్నవాడు బ్రతుక గలుగుతున్నాడు, లేని వాడు బ్రతక లేక పోతున్నాడు. డబ్బు ఉన్నా లేకున్నా ప్రాణంపై అందరకూ ఉండే విలువ ఒక్కటే ఆరోగ్యశ్రీ పథకంతో పేదలకు ఆసరాగా నిలబడాలని విప్లవాత్మకమైన పథకం తీసుకువచ్చి దేశంలోనే కాదు ప్రపంచంలోనే అందరూ ఆరోగ్యశ్రీ పైన మాట్లాడుకునే విధంగా ఆరోగ్యశ్రీ పథకం తీసుకువచ్చారు. ఆ విషయాన్ని గర్వంగా చెప్పగలుగుతున్నాం.

జగన్మోహన్ రెడ్డి గారు అంటేనే గవర్నమెంట్ స్కూల్స్, జగన్మోహన్ రెడ్డి గారు అంటేనే ఇంగ్లీషు మీడియం. Government schools are changed more than a private school అనే విధంగా నిరక్షరాస్యతను తగ్గించి, అక్షరాస్యతను పెంచే విధంగా ఎడ్యుకేషన్‌లో ఒక రోల్ మోడల్‌గా జగన్మోహన్ రెడ్డి గారు నిలచిపోతారని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా, మీ అనుమతితో నేను ఉర్దూలో మాట్లాడాలనుకుంటున్నాను.

آج اگر آپ ہمارے مسلم بھائیوں اور بہنوں کے گھروں میں جا کر دیکھیں تو آپ کو نظر آئے گا کہ وہ بہت ہی چھوٹے چھوٹے گھروں میں رہ رہے ہیں۔ ایک گھر میں پانچ تا آٹھ افراد رہتے ہیں جن میں اکثر بچے ہوتے ہیں۔ اگر آپ بچوں کی صحت اور تعلیم کے سلسلہ میں سروے کروائیں گے تو آپ معلوم ہوگا کہ ہم لوگ سب سے پیچھے ہیں۔ آج جس طریقہ سے جگن موہن ریڈی صاحب صحت کے شعبہ میں بہتری لا رہی ہیں، آروگیہ شری میں extra procedures کو بڑھائے ہیں، سرکاری دواخانوں کو اور زیادہ مستحکم کرنے کی بات کرر ہے ہیں، اسی طریقہ سے اسکولس کے سلسلہ میں بھی کام کرر ہے ہیں۔ جب انگریزی میڈیم اسکولس آجائیں گے تو ایک برابر کا پلیٹفارم ہمارے لئے آجائے گا۔ ہمارے طلبہ نہ صرف ریاستی و مرکزی سطح کے مسابقتی امتحانات لکھ سکیں گے بلکہ جس طریقہ سے میں امریکہ جا کر پڑھ سکا، وہ طلبہ بھی وہاں جا کر پڑھ سکیں گے۔ تو تعلیم ایک ایسی چیز ہوتی ہے کہ وہ اگر کسی شخص کو ایک بار دید جائے تو اس کو زندگی بھر اس کے مرنے تک وہ تعلیم اس کے کام آتی ہے۔ تو ہمارے جگن موہنریڈی صاحب طلبہ کو جو تعلیم دے رہے ہیں، میں ان کا شکریہ ادا کرتا ہوں۔ سچر کمیٹی اور رنگناتھ مشرا کمیشن نے ہمارے طلبہ کی تعلیمی پسماندگی کو صاف طور پر ظاہر کیا ہے، لیکن جس کام کو کانگریس پارٹی نہ کر سکی، وہ کام آج ہمارے جگن موہن ریڈی صاحب ہماری ریاست آندھرا پردیش میں اتنے بڑے پیانہ پر کرر ہے ہیں۔ بچوں کو پندرہ ہزار روپے دینے کے وجہ سے وہ بچے نہ کسی چائے کی اسٹال پر در نہ ہی کسی میکانک کی دکان پر کام کرنے کے لئے جا رہے ہیں بلکہ آج ان بچوں کو اسکول بھیجا جا رہا ہے۔

صاحب! ہمیں تعلیم کی ضرورت ہے۔ یہ ہمارا حق ہے۔ لیکن آج تک کسی نے ہمیں ہمارا حق نہیں دیا۔ جگن موہن ریڈی صاحب پہلے شخص ہیں جو ہمیں نہ صرف انگریزی میڈیم دے رہے ہیں بلکہ ہمارے بچوں کو پندرہ ہزار روپے دے کر اسکول میں داخلہ دلوانے کے لئے ان کی ہمت افزائی کرر ہے ہیں اور ہماری شرح خواندگی میں اضافہ کرر ہے ہیں۔ اسی طرح آج جانگی اسکولس کی ہمت پست کرر ہے ہیں۔ اگر پچھلی حکومت کی کارکردگی کا جائزہ لیا جائے تو آپ کو معلوم ہوگا کہ اس وقت نارا ینا صاحب کی وجہ سے سرکاری اسکولس کو بند کرنے اور انھیں فردخت کرنے کے تجاویز بنائے جا رہے تھے۔ مگر آج ناڈو نیڈو پروگرام کے تحت ان ہی سرکاری اسکولس کو خانگی اسکولس سے زیادہ بہتر بنانے کی کوشش کی جا رہی ہے۔ ہم ہمارے جگن موہن ریڈی صاحب اور اس حکومت کا شکریہ ادا کرتے ہیں اور ہم اس بل کی پوری طرح سے تائید کرتے ہیں۔

آپ نے مجھے بات کرنے کا جو موقع دیا، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ بہت بہت شکریہ صاحب۔

శ్రీ జక్కంపూడి రాజా(SRI JAKKAMPUDI RAJA)(రాజానగరం): ధన్యవాదాలు అధ్యక్షా, సహజంగా ఎక్కడైనా యజ్ఞం జరుగుతుంది అంటే అటువంటి మహోత్తరమైన కార్యక్రమంలో మనం కూడా భాగస్వాములం కావాలని చాలా దూరం వెళ్లి ఆ కార్యక్రమంలో పాల్గొంటుంటాము. మన రాష్ట్ర భవిష్యత్తు, పిల్లల తలరాతలను మార్చేటటువంటి గొప్ప నిర్ణయం మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు తీసుకున్నారు. ఇంగ్లీషు మీడియం చదువులన్నవి ఒక హక్కు కిందకు వచ్చేవిధంగా

చట్టాన్ని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుంటే ఇదే ప్రాంగణంలో ఉన్నటువంటి ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు గౌరవంగా వచ్చి సభలో కూర్చోవడం మానేసి *** వెళ్లి శాసనపరిషత్తు గ్యాలరీలో కూర్చోని వారి సభ్యులను రెచ్చగొట్టే కార్యక్రమం చేస్తున్నారు. దాదాపు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి ఏ స్థాయికి దిగజారిపోతున్నారో తెలుస్తుంది. రాష్ట్ర ప్రజల గురించి, వారి మంచి గురించి ఆలోచించడం మానేసి ప్రతీది రాజకీయ కోణంలో చూస్తున్నారు. ఎక్కడ జగన్మోహ న్‌రెడ్డి గారికి మంచి పేరు వస్తుందో రాజశేఖరరెడ్డి గారి లాగా ప్రజలకు ఎక్కడ చేరువకు వస్తారో అన్న భయంతో చేస్తున్న చేష్టలు చాలా నీచంగా ఉన్నాయి. రాజశేఖరరెడ్డి గారికి ఎందుకు అంత మంచి పేరు వచ్చింది, వారు చనిపోయినప్పటికీ ఇన్నికోట్ల మంది హృదయాల్లో ఇంతటి మంచి స్థానం సంపాదించు కున్నారు అని మనం ఆలోచన చేస్తే వాస్తవంగా ఏ పేదవాడు అయినా అప్పుల పాలు ఎప్పుడు అవుతారు అంటే ఒకటి పిల్లలను మంచి పాఠశాలలో చేర్పించి మంచి చదువులు నేర్పించాలి, వారి భవిష్యత్తు బాగుండాలని కోరుకుని అప్పు చేస్తారు. రెండవది ఉండేందుకు శాశ్వత గృహం ఉండాలని ఇల్లు కట్టుకు నేందుకు అప్పు చేస్తారు. మూడవది ఎవరైనా తన ఇంట్లో వ్యక్తికి జబ్బు చేసి ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకునేందుకు అప్పు చేస్తారు. ఈ మూడు సందర్భాల్లో అప్పుల పాలవుతున్న పేదలను చూసి జాలిపడిన అప్పటి ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి గారు ఏ ముఖ్యమంత్రిగారికి రాని ఆలోచనతో ఒక గొప్ప ఆలోచన చేశారు.

సా.6.30

ఈ మూడింటిని కూడా గమనించిన రాజశేఖరరెడ్డిగారు ఒక గొప్ప పరిపాలన అందిస్తూ, యావత్తు ప్రపంచ దేశాల్లో ఏ నాయకుడికి, ఏ ముఖ్యమంత్రికి రానటువంటి ఒక గొప్ప ఆలోచన ఆనాడు చేశారు. ఆనాడు పిల్లల చదువుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకొచ్చి ఎన్ని లక్షల రూపాయలు ఖర్చు అయినా పూర్తిగా ఆ ఖర్చు అంతా కూడా ప్రభుత్వమే భరిస్తుందని ఒక కొత్త పథకానికి శ్రీకారం చుట్టిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు.

అదేమాదిరిగా ఆరోగ్యశ్రీ తీసుకొచ్చి పేదవాడికి ఆరోగ్య భరోసా, ఎవరైనా ఒక పేదవాడు ఇల్లు కట్టుకోవాలంటే భరోసా కల్పించారు. ఎవరైనా ఇల్లు కట్టుకోవాలంటే పాపం అప్పులపాలు అయిపోయి రోడ్డున పడే పరిస్థితి మన చంద్రబాబునాయుడుగారి హయాంలో చూశాం. అదే రాజశేఖరరెడ్డిగారి టైంలో ఇల్లు కట్టుకోవాలనే ఆలోచన వస్తే ఆరోజు సాయంత్రానికే ఆ పేదవాడి ఇంటిదగ్గర ఒక టన్ను ఐరన్, రెండు లారీల ఇసుక, సిమెంట్ దిగే పరిస్థితి ఉండేది.

ముఖ్యంగా చదువులకు సంబంధించి రాజశేఖరరెడ్డిగారు ఒక గొప్ప ఆలోచన చేసి ప్రతి పేదవాడి ఇంటిలో కూడా ఉన్నతమైన చదువులు చదువుకున్నట్లయితే గనుక ఒక డాక్టరో, ఒక ఇంజనీరో అయితే

*** Expunged as ordered by the Chair

ఆ కుటుంబం ఆర్థికంగా స్థిరపడే అవకాశం, అప్పుడు మాత్రమే ఆ కుటుంబానికి ఒక శాశ్వతమైన మార్గం చూపించిన పరిస్థితి ఉంటుందని ఆలోచన చేసి ఆనాడు రాజశేఖరరెడ్డిగారు ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. అనేక సందర్భాల్లో మా ప్రియతమ నాయకులు జగన్మోహన్‌రెడ్డిగారు పాదయాత్రలో, అనేక వేదికల ద్వారా, అనేక సభల్లో నా తండ్రి కంటే ఇంకొక వంద అడుగులు ముందుకు వేస్తాను అని అన్నప్పుడు వాస్తవంగా చాలామందికి రాజశేఖరరెడ్డిగారు చేసిందే చాలా గొప్ప, ఇవాళ జగన్మోహన్‌రెడ్డిగారు అంతకంటే చేయగలిగింది ఏమి ఉంటుందనే ఆలోచన చాలామందికి వచ్చేది. మరి ఏ సమయంలో ఆయనకు టైం దొరుకుతుందో ఇటువంటి ఆలోచనలు, మరి రాత్రిళ్లు ఆలోచిస్తున్నారో, పగలు ఆలోచిస్తున్నారో, లేకపోతే మధ్యాహ్నం ఆలోచిస్తున్నారో, ఏ సమయంలో ఆలోచిస్తున్నారో తెలియదు గానీ ఇలాంటి చాలా గొప్ప ఆలోచనలు. బహుశా ప్రపంచ దేశాల్లో ఏ నాయకుడికి కూడా వచ్చి ఉండదు. ఇవాళ విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తూ ప్రతి పేదవాడు కూడా మంచి చదువులు చదువుకోవాలి, మంచి ఉన్నతస్థానంలో ఉండాలి, ఆ కొడుకునో, కూతురినో చూసినప్పుడు తల్లిదండ్రులకు ఒక రకమైన భరోసా. రేపు నా కొడుకో, కూతురో ఒక మంచి స్థానంలో ఉంటుంది, మంచి చదువులు చదువుకుంటున్నారు కాబట్టి కచ్చితంగా వాళ్లు స్థిరపడతారు. రేపు నా వయస్సు పెరిగిన తరవాత నాకు వారు భరోసాగా ఉంటారనే ఒక ధైర్యాన్ని తల్లిదండ్రులకు ఇచ్చే విధంగా ఇవాళ పూర్తిగా విద్యావ్యవస్థను ప్రక్షాళన చేస్తూ, అమ్మఒడి పథకం, నాడు-నేడు పథకం, గోరుముద్ద, ఇంగ్లీషు మీడియం చదువులు అని ఈ చట్టాన్ని తీసుకురావడం నిజంగా ప్రతి పేదవాడి జీవితాల్లో ఒక పెను మార్పు తీసుకొచ్చే పథకాలు.

నేనే ఒక డిగ్రీ కళాశాలను దాదాపు 13 సంవత్సరాల నుంచి మెయింటైన్ చేస్తున్నాను. నాకు ప్రత్యక్షంగా తెలుసు. ప్రతి సంవత్సరం అడ్మిషన్స్ ఎన్ని అవుతాయో ఆ అడ్మిషన్స్ అయిన రెండు, మూడు నెలల తరవాత దాదాపు 10 నుంచి 15శాతం డ్రాపవుట్ అయ్యే పరిస్థితి ఉంటుంది. మళ్లీ ఇంకొక ఆరు నెలలకో, సంవత్సరానికో మళ్లీ ఇంకో 10శాతమో, 5శాతమో డ్రాపవుట్ అయ్యే పరిస్థితి ఉంటుంది. చాలాసార్లు ఎందుకు ఇంత శాతం డ్రాపవుట్స్ అవుతున్నాయి, దీనికి ప్రధానమైన కారణం ఏంటి, అసలు మనదగ్గర ఎక్కడైనా లోపం ఉందా, ఏంటి అని లోతుగా దానిమీద అధ్యయనం చేసినప్పుడు అర్థమైన విషయం ఏమంటే, చాలామంది రాజమండ్రి పరిసర ప్రాంతాలలోని చాలా గ్రామాల నుంచి వచ్చి జాయిన్ అవుతూ ఉంటారు. వాళ్లందరూ ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియంలో మాత్రమే చదువుకుని సడెన్‌గా డిగ్రీకి వచ్చేసరికి, రేపు ఏదైనా ఒక ఉద్యోగం కావాలన్నా, లేకపోతే ఏదన్నా వ్యాపారం చేయాలన్నా కచ్చితంగా ఇంగ్లీషులో చదువుకోవాల్సిన అవసరం ఉందన్న ఉద్దేశంతో ఇంగ్లీషు మీడియంలో చదువుకోడానికి డిగ్రీలో జాయిన్ అవుతారు. వాళ్లు జాయిన్ అయిన తరవాత మొదటి 10, 15 రోజులకే ఒక రకమైన కన్ఫ్యూజన్ ఏర్పడి వాళ్లకు ఏం అర్థం కాదు, ఫాకల్టీ ఏమి చెబుతున్నారో అర్థంగాక, పక్కనున్న పిల్లల్లో ఎవరైనా కాస్త బాగా చదువుకున్నవాళ్లు, లేకపోతే ఇంగ్లీషు మీడియంలో చదువుకుని వచ్చిన పిల్లల్ని చూసి వీళ్లల్లో ఒక రకమైన inferiority complex వచ్చి

వాళ్లళ్లో వాళ్లే మనం క్లాసులో అవమానం పడతామేమో, 50మంది పిల్లల్లో ఫ్యాకల్టీ లేపి ఏదన్నా మనల్ని క్వశ్చన్ చేస్తే మనం ఆన్సర్ చేయగలమో, లేదో అనే ఒక అభద్రతా భావంతో కంటిన్యూ చేయలేక డ్రాపవుట్స్ అవుతోన్న పరిస్థితిని నేనే ప్రత్యక్షంగా చూశాను. ఇవాళ కచ్చితంగా జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రేపు ఏ పిల్లవాడూ కూడా అభద్రతా భావానికి గురవ్వడం, రేపు ఏంటి అనే ప్రశ్న వాళ్లళ్లో వారికి ఉత్పన్నం అవ్వడం కచ్చితంగా జరగదు. డెఫినేట్‌గా వాళ్లల్లో కాన్ఫిడెన్స్ లెవల్స్ మరింత పెరిగి నేను ఏదైనా చేయగలను అనే ఒక కాన్ఫిడెన్స్ వాళ్లల్లో పెరిగే అవకాశం కచ్చితంగా ఉంటుంది.

నాకు సంబంధించిన ఉదాహరణ ఇంకొకటి చెప్పాల్సిన అవసరం వస్తే మా నాన్నగారు జక్కంపూడి రామ్మోహన్‌రావుగారు మీ అందరికీ కూడా సుపరిచితులు, బాగా తెలుసు. నాన్నగారు విద్యార్థిగా ఉన్నప్పటి నుంచి కూడా రాజశేఖరరెడ్డిగారితో ఆయన అడుగులో అడుగు వేస్తూ రాజకీయాల్లో ఉన్న వ్యక్తి. చాలా మాస్ లీడర్, ఎవరికి ఏమి కష్టమొచ్చినా, ఇబ్బంది వచ్చినా నిలబడే వ్యక్తి. అయితే ఉండవల్లి అరుణ్‌కుమార్‌గారు నాన్నగారికి చాలా ఆప్తులు, రాజశేఖరరెడ్డిగారికి మంచి ఆత్మీయులు కూడా. అనేక సందర్భాల్లో, అనేక సమావేశాల్లో నాన్నగారు మీటింగ్స్ ఏర్పాటుచేసి వందల మందిని, వేల మందిని తీసుకొచ్చి ఒక సభకు కూర్చోబెట్టి అక్కడికి అరుణ్‌కుమార్‌గారిని తీసుకొచ్చి స్పీచ్‌లు ఇప్పించేవారు. అనేక సందర్భాల్లో రాజశేఖరరెడ్డిగారు కూడా అరుణ్‌కుమార్‌గారిని ప్రతిపాదించి అప్పుడున్న రాజీవ్‌గాంధీగారి, ఇందిరాగాంధీగారి ఉపన్యాసాల ట్రాన్స్‌లేషన్స్‌కు ఉపయోగించేవారు. ఇవాళ అరుణ్‌కుమార్‌గారిని చాలా సందర్భాల్లో, చాలా ప్రెస్‌మీట్లు పెట్టినా సహజంగా చాలామంది శాసనసభ్యులుగానో, పార్లమెంట్ సభ్యులుగానో ఒకసారి చేసి, పదవి అయిపోయిన తరవాత మనం చాలామందిని మరిచిపోతూ ఉంటాము. కాలగర్భంలో కలిసిపోతూ ఉంటారు. మరి ఇవాల్టికి కూడా అరుణ్‌కుమార్‌గారు ఏదైనా ఒక ప్రెస్‌మీట్ పెడితేనో, లేకపోతే ఎక్కడైనా ఒక సమావేశంలో మాట్లాడితేనో చాలామంది వచ్చి ఆయన ఏమి మాట్లాడుతున్నారనేది పాయింట్ టు పాయింట్ చూస్తారు. కేవలం రీజన్ ఏంటని చూస్తే కచ్చితంగా ఆయనకు భాషల మీద ఉన్న పట్టు, ప్రత్యేకించి ఇంగ్లీషు మీద ఆయనకున్న పట్టే ఆనాడు రాజీవ్‌గాంధీలాంటి చాలా పెద్ద నాయకులకు, దేశ నాయకులకు ట్రాన్స్‌లేటర్ కింద ఉండే అవకాశం ఆయనకు దొరికింది.

అలాగే ఈ చట్టాన్ని మనం గత శాసనసభలోనే ఆమోదించిన తరవాత కౌన్సిల్‌కు పంపించడం జరిగింది. వాస్తవంగా ఇవాళ మండలిలో ఏం జరుగుతుందో మనం చూస్తున్నాము. చంద్రబాబునాయుడుగారికి, లేక చంద్రబాబునాయుడుగారి కొడుకు లోకేశ్‌గారు ఎక్కడో ప్రజల్లోకి వెళ్లి ప్రజల మద్దతుతో వారి ఆశీస్సులతో గెలిచే పరిస్థితి లేదు కాబట్టి ఆరోజు చంద్రబాబునాయుడుగారు ఆయన కొడుకు లోకేశ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ఆయనను ఆరోజు మంత్రిగా చేసుకోవడం జరిగింది. ఇవాళ లోకేశ్‌గారి లాంటి వ్యక్తులు కౌన్సిల్‌లో ఎమ్మెల్సీలుగా ఉండి, ఎక్కడ జగన్మోహన్‌రెడ్డిగారికి మంచి పేరు వస్తుంది, ఎక్కడ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది అనే ఒక దుర్బుద్ధితో,

విశాలమైన ప్రయోజనాలను ఆలోచన చేయకుండా, రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద పిల్లాడి భవిష్యత్తు బాగుండాలనే ఆలోచన చేయకుండా కేవలం జగన్మోహన్‌రెడ్డిగారికి ఎక్కడ మంచి పేరు వస్తుందో, అని ఆలోచిస్తున్నారు. రాబోయే తరాల్లో, చదువుకునే పిల్లలు ఇవాల్టి నుంచి మొదలుపెడితే, ఇవాళ సుమారు 42లక్షల మందికి పైగా అమ్మఒడి పథకం ద్వారా జగన్మోహన్‌రెడ్డిగారు తల్లుల అకౌంట్లలో డబ్బులు జమ చేశారు. అంటే దాదాపుగా ఈ పిల్లలందరూ కూడా రాబోయే రోజుల్లో జగన్మోహన్‌రెడ్డిగారిని వాళ్ల మనసుల్లో ఎక్కడ పెట్టుకుంటారో, వాళ్లు మళ్లీ ఓటర్లు అయిన తరవాత పర్మినెంట్ ఓటర్స్ కింద రేపు జగన్మోహన్‌రెడ్డిగారికి జీవిత కాలం ఫ్యాన్ గుర్తుకే, లేకపోతే జగన్మోహన్‌రెడ్డిగారికే ఎక్కడ ఓటు వేస్తారనే ఒక దుర్బుద్ధితో ఇవాళ ఈ బిల్లు ఆమోదం పొందకుండా ప్రయత్నం చేస్తున్నారు. అయితే, ఒక్కటి మాత్రం వాస్తవం.

చివరిగా చెప్పాల్సిన అవసరం ఉంది. ఇవాళ చాలా పాఠశాలల్లో సరస్వతీదేవి ఫొటోలు, లేక సర్వేపల్లి రాధాకృష్ణగారి ఫొటోలు మనం చూస్తూ ఉంటాము. పిల్లలు మాత్రం వారి జీవితకాలం, వారి చివరి ఊపిరి వరకూ జగన్మోహన్‌రెడ్డిగారు చేస్తోన్న కార్యక్రమాలకు జగన్మోహన్‌రెడ్డిగారి ఫొటోలను వాళ్ల మనసుల్లో పెట్టుకుంటారు అని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

MR.SPEAKER: The House is adjourned for Tea Break for 10 minutes.

(The House then adjourned at 6.40pm.)

రా.7.40

(THE HOUSE RE-ASSEMBLED AT 7.46 PM WITH HON'BLE SPEAKER IN THE CHAIR)

శ్రీమతి కె.వి. ఉషశ్రీచరణ్ (SMT. K.V. USHASRICHARAN)(కళ్యాణదుర్గం): Hon'ble Speaker Sir, I was totally shocked to learn that the Bill of the English Medium of Instructions was not accepted in the Upper House and our school children who are the Children are the block building structures of Andhra Pradesh tomorrow ఎవరైతే ఈ బిల్లును రిజెక్ట్ చేశారో వారి పిల్లలకు ఒక న్యాయం, వేరే వాళ్ల పిల్లలకు ఒక న్యాయం అనే విధానాన్ని కౌన్సిల్‌లో బిహేవ్ చేస్తున్నారు. తన మన అనేది లేకుండా ఈరోజు..

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : ఈ చర్చను రేపు కూడా కొనసాగిద్దాం. Now, the House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(The House then adjourned at 7.48P.M. to meet again at 10.00 A.M. on Thursday, the 23rd of January, 2020)

***

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”